విశ్వనాథ సత్యనారాయణ

ధూమరేఖ



ద్వితీయ ముద్రణ
అక్టోబరు 1980
ప్రతులు - 1000

ముఖచిత్రం : బాపు

వెల : రూ. 15-00

ముద్రణ
"వికాస్ ప్రింట్, - విశ్వనాథ్ బుక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ"
స్వామివీధి, గాంధీనగరం, విజయవాడ - 3.

ప్రతులకు :
విశ్వనాథ పావనిశాస్త్రి, B. Com.,
V. S. N. & Co.,
మారుతీనగర్, విజయవాడ - 4.

పీఠిక

ఇది పురాణవైర గ్రంథమాలలో మూఁడవ నవల. మన సర్వ పురాణములయందు భారతయుద్ధానంతరమున మగధ రాజ్యముయొక్క చరిత్రము క్రమణికగా సం॥రముల నిర్ణయములతోఁ జెప్పఁబడినది. అది మనదేశములోని పండితుల వ్రాఁతలవలన నార్యభటుఁడు మొదలయిన ఖగోళశాస్త్రవేత్తల వలన యథార్థగుణనముచేసి నిర్ణయింపఁబడినది. జరాసంధుని మనుమడైన మార్జాలి గిరివ్రజపురమున మగధరాజ్య మేలుచుండెను. అతని వంశము 1006 సం॥లు పాలించెను, తరువాత ప్రద్యోత వంశము రాజ్యమునకువచ్చెను. వంశము 138 ఏండ్లు పాలించెను. మొదటి వంశపు కథ భగవంతుని మీఁది 'పగ'లో జెప్పఁబడెను. ఈ ప్రద్యోత వంశపు కథ నాస్తికధూమములోఁ జెప్పఁబడెను. ఇది మూఁడవ నవల. ప్రద్యోతవంశమైన తరువాత గిరివ్రజపురము రాజధానిగా మగధరాజ్యము శిశునాగవంశము క్రీస్తు పూర్వము 1394 మొదలు 1634 వఱకు రాజ్యము చేసెను. శిశునాగవంశము 360 ఏండ్లు రాజ్యము చేసెను. ఈ రాజులు పదిమంది. చివరివాఁడు మహానంది. మొదటి వాఁడు శిశునాగుఁడు, ఈ శిశునాగవంశములో 5వ వాఁడు బిందుసారుఁడు, 6వ వాఁడజాతశత్రువు. పాశ్చాత్యులు వ్రాసిన చరిత్రలో మౌర్య వంశములోనున్న యజాతశత్రువునకు నీ యజాతశత్రువునకు భేదములేనట్లు వ్రాయఁబడినది. ఆ పాశ్చాత్యులు వ్రాసిన చరిత్ర అదియొక తలయు తోకయు లేని వ్యవహారము. గౌతమబుద్ధుఁడు శిశునాగవంశములోని యజాతశత్రువు రాజ్యము చేయుచుండగా అతని రాజ్యముయొక్క 8వ ఏట బుద్ధుని 80వ ఏట నిర్యాణము పొందెనని బౌద్ధగ్రంథములయందు వ్రాయబడియున్నది. ఈ బిందుసారుడు క్రీ. పూ. 1852 మొదలు 1814 వఱకు రాజ్యము చేసెను. అజాతశత్రుఁడు, క్రీ. పూ. 1814 మొదలు 1787 వఱకు రాజ్యము చేసెను. బౌద్ధ కథలయందు బౌద్ధ సారస్వతమునందు మగధ రాజ్యము బౌద్ధుల కోటపట్టుగా చెప్పఁబడుచు వచ్చెను. ఈ నవలలో మొదటి

అధ్యాయమునకు, తరువాత నవలకు సంబంధములేదు మొదటి. అధ్యాయమునందు నిద్దఱు యువతులయొక్క మనఃప్రవృత్తి వర్ణింపఁబడి యున్నది. మాయా యన్న స్త్రీ, బుద్ధుని తల్లి.

ఇట్టి ప్రవృత్తికి హేతువుగా తొలుతటి 2 నవలలోవి యొక భగవద్విరోధభావ లక్షణమును చెప్పుటకుఁ గల్పింపబడిన యొకే సన్నివేశమును తీగగా లాగి దానియందు నిరూపింపఁబడినది. ఈ నవలలో బుద్ధుని కథ లేదు. కాని సూచనయున్నది. దానికి పునాదిగా ఈ నవలలోని కథ వ్రాయఁబడినది.

ఈ పురాణవైరమన్న పేరుతో వ్రాయబఁడుచున్న 12 నవలలలో మొదటి ఈ 3 నవలలు ప్రత్యేకమైన లక్షణములు గలవి. దీనియందు నాధునిక సాహిత్య విమర్శకులు చెప్పెడి అభౌమికత (Supernatural) విషయము వర్ణింపఁబడినది. తక్కిన నవలలో ఈ ప్రసక్తి. రాదు వచ్చిననిట్లు ననుస్యూతముగా రాదు. సృష్టియందేభావమును దైవతముగా దైత్యముగా తొలుతనే విభక్తమైయున్నది. అవి రెండు గోళములు. సృష్టి లక్షణమే యది. దానినే ఈ 3 నవలలయందు విస్తరింపచేయుట యయినది. ధర్మము సమృద్ధముగా నున్నప్పు డధర్మమునుగూర్చి చెప్పవలయును. అధర్మము ప్రబలముగా నున్నపుడు ధర్మము ప్రత్యేకముగా చెప్పఁబడును. అందుచేత ఈ 3 నవలలయందు భగవద్విరోధ భావమునకు ప్రాధాన్యమీయఁబడినది. భారత యుద్ధము జరిగిన తరువాత 36 ఏండ్లకు కలికాలము ప్రవేశించినది. ఆ తరువాత సుమారు 2000 ఏండ్లవఱకు ధర్మము చెడిపోలేదు. కనుక నానాఁటి చరిత్రనుఁగూర్చి వ్రాయుచున్నపుడు ధర్మమునకు భగవంతునకు నవినాభావ సంబంధ మగుటవలన భగవద్విరోధభావము

ఏయే త్రోవల విజృంభించినదో చెప్పుటయే ప్రధానము. అందుకని ఈ 3 నవలలు తద్విషయమును పురస్కరించుకొని వ్రాయఁబడినవి.

నవల వ్రాసెడివాడు గారడివాని వంటివాడు. ఒక టెంకను చూపించి మామిడిచెట్టును నిర్మించునట్లు, శిశునాగ శబ్దములోనుండి యొక అర్థము తీసికొని మగధరాజ్యము పెద్దది, కాశీ రాజ్యము చిన్నది యగుటచేత నొక చిన్న రాజ్యపు రాజు పెద్ద రాజ్యమును గెలుచుటకు కృత్రిమోపాయములో లేక యా రాజ్యము నీ రాజ్యమునందుఁగల వ్యక్తులకుఁ గల పరస్పరమైన కొన్ని సంబంధములో యాధారము తీసుకుని కథాకల్పనము చేయును. అట్లే చేయఁబడినది. నవలయు నొక కావ్యమే. కావ్యముయొక్క యాత్మ పాఠకునియొక్క మనస్సును సృష్టిలో జరుగు వంశములయందు వ్యక్తమగుచున్న మానవ హృదయమునందలి భావములయొక్క సంఘర్షణల వలన ననుభూతమౌ నొక హృదయానుభూతియో, చిత్తవృత్తియో అగును. అట్టి హృదయానుభూతియో చిత్తవృత్తియో కలుగుటకు కథ యాలంబము. కథాంశములు దానికి రూపము. ఆ రూపమున కాధారము మన పురాణములయందున్న యల్పములైన విషయములు. ఈ కథయందు మొదటి యధ్యాయమున బుద్ధుని యవతారము సూచింపఁబడినది. ఆ సూచన పరిపుష్టము కాలేదనికూడ రచయితకు తెలియును. అంత పరిపుష్టముగా నా సూచన చేయఁబడక పోవుటకు హేతువులు గలవు. ఈ రచయితకు మన పురాణములయందున్న యథార్థమైన చరిత్రమునందలి భిన్న రాజవంశములయొక్క రాజ్య పరిమితి చెప్పుటయు, దానిని సూచించుటయు తగిన మనసులలో పాశ్చాత్య చరిత్రకారులు చేసిన యబద్ధపు కాల నిర్ణయమును తొలఁగించుటయు ప్రధానముగాని మత విషయములైన యభిప్రాయములు వెల్లడించుట ప్రధానముగాదు. ఇంకొక నవలలో మత విషయమునకు ప్రాధాన్యము చెప్పవలసి వచ్చుచోఁ జెప్పబడవచ్చును. ఈ 12 నవలల పథకములోఁ బ్రధాన విషయ మది కాదు.

ధూమ రేఖ

౧

అమావాస్య. సూర్యాస్తమయమై రెండు గడియలు కావచ్చును. అంధకారము క్రమ్మినది. పశ్చిమదిశయందు చిక్కని నల్లని మబ్బులు వ్యాపించినవి. ఆ మబ్బులలోఁ గొంత యెత్తున చారగా నొక యెడ మున్నది. ఆ ప్రదేశము మిక్కిలి తెల్లగా నున్నది. వెనుక తెల్లమబ్బు లుండి యా తెలుపు కనిపించవచ్చును. తెల్లమబ్బులకు తెల్లఁదనము సహజము కాదుగదా? అస్తమించి భూపరిధికి చాల దిగువపోయిన సూర్యదేవుని దూరకిరణములు మింటిలో నంతదూరము వ్యాపించి యా తెల్లమబ్బును తెల్లమబ్బును చేసినవి. ఆ నల్లమబ్బులు లేనిచో నీ తెల్లమబ్బు తెల్లమబ్బుగా కనిపించునా? ఈ నల్లమబ్బులచేత నా తెల్లమబ్బులయొక్క తెల్లఁదనము దూరగుఁడైన సూర్యదేవుని కాంతి ప్రసారమని తెలియఁజేయుచున్నది. నల్లమబ్బులు లేవు. అది తెల్లమబ్బని తెలియదు. దానిపైన సూర్యకాంతి ప్రసారము జరిగినదని తెలియదు. ఒకానొక వెలుఁగు తానొక ప్రదేశమునం దభివ్యాప్తమై యుండును. ఆ వెలుఁ గభివ్యాప్తమై యున్న దన్న యూహ కలుగనే కలుగదు. ఆ వెలుఁగుయొక్క పలుచని తనముచేత నా వెలుఁగు లేదనియే యనుకొనుచుందుము. కాని యా వెలుఁగుయొక్క యునికి యొక చీఁకటిరేక వచ్చి దానిని తొలఁగించి మనకు విస్పష్టపఱచును. సర్వసృష్టియు నిట్టి పరిస్థితులమీఁదనే నడచుచున్నది. అచ్చముగా వెలుఁగులేదు. అచ్చముగా చీఁకటిలేదు. ఒకదాని యపేక్షచేత రెండవదాని స్థితి భాసించుచుండును. చిక్కన - పలుచనలు స్థితికి నస్థితికి హేతువు లనిపించును. మరియును వెలుఁగు - చీఁకట్లలో వెలుఁగభిమతమైనది; చీఁకటి యనభిమతమైనది. ఒకానొక చీకటియొక్క యొత్తిడిచేత నొకానొక వెలుఁగుకూడ నస్వీకార్యమన్నట్లుండును. ఆ యాకాశములో నా రెండు నల్లమబ్బుల నడిమి తెల్లచార దృష్టికి సుఖాపాదకమా? సంతోష

హేతువా? నేత్రోన్మీలన హేతువా? ఒకదృష్టితో చూచినచో నా తెల్లని చార మింటిలో వెగటనిపించును. కాని దానియం దొకానొక సౌందర్యము భాసించుచుండును. ఒక శిల్పి తన వర్ణ సామరస్య రచనా సామర్థ్య నిరూపణము కొఱకు త దాకాశమును స్వీకరించవచ్చును. ఎవఁడా యాకాశమును చూచి యా తెల్లని మబ్బురేక బాగుగా లేదనుకొనునో వాఁడే శిల్పి చిత్రమును చూచి పరమ రమణీయముగా నున్న దనుకొనవచ్చును. ఆ రమణీయత వస్తుగతము కాక శిల్పి చాతుర్య జనిత మనవలసివచ్చును. లేదా యథార్థ వస్తువునకును; తత్ప్రతిబింబమునకును చాల భేద ముండును. ప్రతిబింబమునందుఁ గల రామణీయకము బింబమునందు భాసింపక పోవచ్చును. భాసించదు - బింబమునందలి రామణీయకము చూచుటకు నొక విలక్షణమైన జీవగత యాథార్థ్యముండవలయును. ప్రతిబింబ గత రామణీయకము చూచుటకు జీవుఁడు ప్రతిబింబించిన మనోవీధులయందు గల యొక సౌకుమార్యము చాలును. జీవలక్షణము వేరు. మనోలక్షణము వేరు. జీవునకుఁ గల శక్తి తానైన యచ్ఛమైన సర్వ భూతాంతర్వ్యాప్తమైన సర్వసృష్టికి మూలహేతుకమైన ఈ సర్వము యదుద్భూతమో తల్లక్షణమైన యొక మూలభూత జ్ఞానమునకు సంబంధించినది; మనస్సునకు గల శక్తి తచ్చైతన్యముయొక్క యల్పాంశ సంక్రమించిన మనస్సు, లోకమునందలి చిన్న విషయములు పరిశీలించి, బహు విషయములయొక్క కించి త్కించి త్పరిజ్ఞానమువలన నొక జ్ఞానముగా నేర్పడి, ఆ జ్ఞానము ముద్ద ప్రతిబింబ రూపమై పలు విషయములను తెలిసికొని, మరల వానియందు రమించునట్టి లక్షణము కలది. ఇందుకనియే మనస్సునకు రెండు భాగములు కలవని చెప్పవచ్చును. ఒకటి యూర్ధ్వభాగము, రెండవది యధోభాగము. ఊర్ధ్వభాగము మూల చైతన్య స్పృక్కుగా నుండును. అధోభాగము ప్రపంచకగత బహువిషయ స్పృశముగా నుండును. మానవుఁడు మనస్సుయొక్కయీ యధోభాగమునం దుండును. ఆ యూర్ధ్వభాగము పొంతఁబోఁడు. ఇవి రెండు నొకదాని రెండు సగములైనను రెండును కలసియే యున్నను నొకదాని కొకఁడు సంబంధము లేనట్లుండును. ఈ రెండవ రకమైన మనస్సు

స్పష్టియొక్క విలాసము; సృష్టియొక్క వికాసము ; దానియందది రమించుచుండును. దీనిలో బహ్వంశలు కలవు. ఒక యంశయందు రెండవయంశ రమించుచుండును. దాని రమణముయొక్క స్వరూపము దానికే తెలియును. ఈ రెండవరకమైన మనస్సులో బహువిధములైన భేదములు కలవు. ఈ భేదములు దేనికది యన్నట్లు భాసించుచుండును. ఒక యంశలో సర్వము లౌకికమై రేఖామాత్రముగా నొక పారలౌకికత్వము భాసింపఁ జేసికొనుచు తానొక విలక్షణత్వము కలిగిన యొక వ్యక్తివలె నుండుచుండును. పారలౌకిక లక్షణము కొంచెముగా దానియందు సంక్రమించుటచేత దానికొక విశిష్టత్వమున్నట్లు ప్రకాశించును. అది నూరుపాళ్ళ మనోంశము. అందులో తొంబదిపాళ్ళు లౌకికము. పదిపాళ్ళే పారలౌకికము. అయినను సంపూర్ణముగా పారలౌకిక మన్నట్లు మెరపించుచుండును. నిజమునకు దాని పోషణ యంతయు లౌకికమైనదానిచేతనే జరుగుచుండును. ఇదియొక విలక్షణమైన సృష్టిరేఖ. దీనివలన పరలోకములు పోషింపఁబడునా ?

ఆనాఁ డాకాశ మట్లున్నది. మింటిలో నా తెల్ల రేక కనిపించుచున్నది· ఆ రాజ్యమునకు రాజధానీ నగరమున నదీతీరమున నున్న యుత్తాలమైన రాజభవన శేఖరమున నిద్ద ఱక్కసెల్లెండ్రు తదంధకార తరంగ సముపలాలిత హేమతనూయష్టులై విహరించుచుండిరి. వారిద్దరు రాజపుత్రులు. ఇద్దరు యౌవనవతులు. ఇద్దరు హేమశలాకలు. ఇద్దరు నంధకారప్రియులు. చెల్లెలుమాత్ర మా తెల్లని మబ్బు బాగుగానున్నదనెను. అక్క బాగుగా లేదనెను. చెల్లెలు పేరు మాయాదేవి. అక్కపేరు నీలాంబరి. వారొకరితో నొకరు పోరాడుకొనరు. వారియందు రాచపట్టింపులు లేవు. ఇద్దరు మధుర ప్రకృతులు. ఒక రన్నమాట మఱొకరు కాదన్నచో రెండవవారు వివదించరు. ఆమె యిష్టమామెదని యూరకుందురు. కాని యెప్పుడైన సుంత వివాదాభిముఖముగా ప్రసంగము నడచినచో మూడవమాటలోననే నెవ్వతెయో యొక్కతె రెండవయామె ననుసరించును. మాయ ఆ తెల్లనిమబ్బు చాల రమ్యముగా నున్నదనెను. నీలాంబరి కాదనలేదు. కాదన్నచో శతవిధముల మాయ యూరకుండును. మాయ యూరకుండక 'కాదు, నిస్సంశయముగా రమణీయముగా నున్నదన్న' దనుకొందము. వెంటనే

నీలాంబరి నిజమే యనును. ఊరకుండినంతమాత్రముననుగాని, నిజమే యన్నంతమాత్రముననుగాని యామె యభిప్రాయము నీమె యంగీకరించినట్లు గాని యీమె యభిప్రాయము నామె యంగీకరించినట్లుగాని కానేకాదు. ఆ యక్కసెల్లెండ్రట్టివారు. తమ యభిప్రాయములతో సంబంధము లేకుండ వారొకరి నొకరనుసరింతురు. ఇంతకును వారి యభిప్రాయములలోఁ దాత్కాలికములు సుపాధ్యాశ్రయమై భేదములు భాసించుచున్నట్లు కనిపించినను వారి జీవలక్షణములు రెండు నొక్కటియే కావలయును. వారియందున్న జీవులుకూడ తల్లక్షణపరిజ్ఞాతలు కావలయును. జీవలక్షణ పరిజ్ఞానము విచిత్రముగా నుండును. ఆ పరిజ్ఞానము కలవారు యోగులు కానక్కఱలేదు. ఆ పరిజ్ఞానము తమకు కలదని వారికి వారికే తెలియదు. వారి మాటలచేత వారి క్రియలచేతవారి కాపరిజ్ఞానము కలిగినట్లు తెలియును. మానవులలో నెట్టిపరిస్థితులలోనైన నొకానొకఁడు సర్దుకొని పోవును. ఒకఁడు ప్రతి చిన్నవిషయమునందు వివాదము పెంచుకొనును. ఆ సర్దుకొనిపోయెడివానిని సత్పురుషుఁడందుము. సత్పురుషుఁడనగా జీవలక్షణ పరిజ్ఞానము కలవాఁడని యర్థము. జీవలక్షణమనగా నిత్యమైన వస్తువుయొక్క వస్తుత్వము. ఇట్టి జీవలక్షణ పరిజ్ఞానములో నీ యక్కచెల్లెండ్ర జీవలక్షణ పరిజ్ఞానము భిన్నమైనది. వారి జీవలక్షణ పరిజ్ఞానము సత్పదార్థాభిజ్ఞానము కలదియో కాదో తమ యిద్దరియొక్క జీవలక్షణములందున్న సామాన్యధర్మము నెఱిఁగియున్నది. అది వారి విశిష్టత.

ఆ యిద్ద ఱక్కసెల్లెండ్రయందు మరియొక సామ్యమున్నది. నీలాంబరి కిరువదియేండ్లు. మాయాదేవికి పదునెనిమిదేండ్లు. వారిద్దరకు చిన్నప్పటినుండియు నెప్పుడును స్వప్నములు వచ్చుచుండును. వారిద్దరి సౌహార్దమునకు పరస్పర స్వప్నకథన మొక పునాది వంటిది. ఆ కలలు చిత్ర చిత్రములుగా నుండును. వారొకరికల లొకరికి చెప్పుకొనుటయేకాని వానిలోని యర్థములను వారెప్పుడును విచారించరు. మాయాదేవికి తిరిగి తిరిగి యొకవిధమైన స్వప్నము వచ్చుచుండును. పరిస్థితులు మారినను చివరకు పర్యవసాన మొకరీతిగానే యుండును. మాయ యొక తోటలో తిరుగుచున్నది. ఆమెతో కొందరు చెలికత్తెలు కలరు. అదియొక పర్వ

తము, దానిచుట్టును పెద్ద యడవి. ఆ యడవిలో వారంచరును విహరించు చుండిరి. ఇంతలో నొక మహా భయంకర ధ్వని వినిపించెను. అందరును బెదరిపోయిరి. ఏమిచేయవలయునో తోచలేదు. గుబ్బిసలాడిపోయిరి. ఇంతలో నొక సింహము దంష్ట్రికరాళవదన గహ్వరముతో విదారిత గజ కుంభర క్తసంలగ్న నవారుణనఖరసంతానముతో చీకిరి - బీకిరిగానున్న జూలుతో వారికి కొంచెము దవ్వున నిలుచుండి వారివంక నిరీక్షింప నారంభించెను. వారందరు నిలుచున్నవారు నిలుచున్నట్లు నీరైపోయిరి. పారిపోవుదమన్న యూహయైన వారికి పుట్టలేదు. ఇంతలో నా పంచాస్యము మరల గర్జించి వారిమీఁదికి దూకఁబోయెను. వారప్పుడు పారిపో నారంభించిరి. ఆ కంఠీరవము తక్కిన చెలికత్తెలందరను వదలిపెట్టి మాయ వెంటఁబడెను. మాయ పరుగెత్త నారంభించెను. సింహము తరుము చుండెను. సింహమున కందకుండ మాయ కొంత దవ్వు పరుగెత్తఁగా ఇంతలో సింహము సమీపించినట్లు తోఁచెను. ఆమె సింహ మాకాశము నందు సంచరించలేదుగదా నే నెగిరిపోదమనుకొన్నది. ఆమె యా పాటున మింట లేచి గాలిలో పారిపో నారంభించెను. కొంత సేపటికి సింహము కనిపించలేదు. తా నాకాశములో చాల దవ్వు ప్రయాణించి మరల దిగివచ్చెను — ఇదియొక స్వప్నము. మరియొకస్వప్న మిట్లేయుండును. ఒకప్పుడు మహావాయువు వీవ నారంభించెను. వృక్షములు కదిలిపో నారంభించెను. ఏ వృక్షముక్రింద నిలుచుండ నేశాఖ విరిగివడి తల పగిలిపోవునో యన్నట్లుండెను. ఈ మహాప్రళయమునకు భయపడి పట్టణములోని ప్రజలందరు నొకచోట గుమికూడిరి. ఒక స్థలము భద్రము మఱియొకఁ డభద్రమన్న యూహ కలుగుటకు వీలులేని పరిస్థితిగా నుండెను. నదీజలములు పొంగి వచ్చి నేల నాక్రమించు చుండెను. జలములు జలములుగా లేవు. ఒక్కొక్క బిందువు దానిలోపల గాలి యెట్లు ప్రవేశించెనో బుడగయై యట్టి బుడగలు శంఖములు, న్యర్బుదములు రోదసీకటాహము నంతయు నావరించెను కనుచూపాగుటలేదు. కాని యాకాశము కనిపించుచునేయున్నది. వారున్న ప్రదేశ ముయ్యాలవలె నూగ నారంభించెను. పట్టరానంతమంది జనమెక్కిన పడవ వరదల మీఁదనున్న నదిలో ప్రయాణము చేయుచుండఁగా కెరటముల

తాకిడికి పడవ యొక దెస కొద్దిగిలగా జనము భయపడి మరియొక దెసకు చేరి పడవ నుయ్యాలలూపి మునిఁగించుకొన్నప్పటివలె తత్పురీధారుణి యంతయు నెడ్డగెడవుగా లేచి నదిలో మునిఁగిపోవునో యన్నట్లుండెను. ఇంతలో పటపటాత్కారముతో నొక మహాధ్వని భూగర్భమునుండి విన వచ్చెను. ఇంకేమున్నది ? భూమి పగిలిపోవుచున్నది, ఆ పగులుటలో జన మందరు పడి యిరుకుకొనిపోయి యడక త్తెరలోని పోకలవలె నలిగిపోదు మని భయపడ జొచ్చిరి. అనుకున్నట్లే భూమి తూర్పుదెసనుండిఁ బీటీయ నారంభించెను. ఆ బీటు మాయ నిలుచున్న స్థలమువరకు వచ్చెను. మాయ వెంటనే యాకాశమున కెగిరెను. ఆ రోదసీకుహరమునందు నభివ్యాప్తమై యున్న నదీ మహా ప్రవాహ జలబుద్బుద సహస్రములలోని కెగిరిపోయెను. ఆమె యొడలు చల్లబడెను. చెమ్మగిల్లెను. శరీరము సుఖముగా నుండెను. మనసులోనున్న భయముమాత్ర మట్లే యుండెను. ఆ బుద్బుద ప్రతిశీకరమున తానెచ్చటనుండెనో మాయకు తెలియలేదు. భూగర్భమున మృత్సార ణువుల యందు తగుల్కొనుటకు బదులు రోదసీగర్భమున పాథోమాయాణువులయందు తగుల్కొన్నట్లుండెను. కొంత సేపటికి భూమి కనిపించెను. పట్టణము పట్టణముగానే యుండెను. నది పొంగలేదు. భూమి బీటీయలేదు. ఆమె నెమ్మదిగా దిగివచ్చెను.

మరి యింకొక స్వప్నము. ఒక నిశావేళ. అది ప్రళయకాలము. సముద్రములు పొంగివచ్చెను. సర్వధాత్రియు జలమయ మైపోయెను. తా నొక చిన్న ద్వీపముమీఁద నిలుచుండెను. ఆ ద్వీపము మాత్రము మునఁగ లేదు. అకాశమంతయు చిత్ర చిత్రములైన వర్ణములతో వర్ణ రమ్యమైన చిత్రములతో బహు పురాణ కథా సంతానగత చమత్కార సన్నివేశ రచనా మనోహర దృశ్యములతో నలంకరింపఁబడి యుండెను. ఇంత యాకాశము చిత్రపటము. దానిలోని చిత్రములు అపరిమేయ ప్రమాణములు. ఆ బొమ్మ యింత యెత్తున్నదని చెప్పుటకు వీలులేదు. అది రచించినవాఁడు గగన ప్రమాణ దేహుఁడై యుండవలెను. ఆ చిత్రము పై భాగమున వర్ణ సామరస్యము కలిగించుటకు పైకి పోవలయునన్న నిచ్చెన కావలయునుగదా ?

ఆ నిచ్చెన వంద తాళ్ళ యెత్తున నుండవలయును. నిచ్చెనకు రెండు కఱ్ఱలుండును. అట్లే రెండు తాళ్ళు కావలయును. అట్టి తాళవృక్షములు సహస్రము లైనగాని యా యెత్తు కుదరదు. ఇంతకు నా నిచ్చెన దేని కానించవలయును ? పట్టి నిచ్చెన యాకాశమున నట్లే నిలఁబడి యుండునా ? ఈ బొమ్మలు గీసిన దెవరు ? ఎట్లు గీసిరి ? దేనిమీద గీసిరి ? ఆ బొమ్మలన్నియు నేవో కథలను చెప్పుచున్నట్లుండెను. ఆ కథ లివియని స్ఫురించుట లేదు. పురాణ కథలవలె నున్నవి. కాదన్న ట్లున్నవి. తానొక్కర్తుకయు నా ద్వీపమునందు నిలుచున్నది. ఇంతలో నెవఁడో యొక పసిపాప కేకలు పెట్టినట్లుండెను. ఆ పసిపాప కనుపించలేదు. వాఁడు తన బిడ్డయేమో యనిపించెను. తా నవివాహిత. తాను గర్భము ధరించలేదు. తనకు బిడ్డ యెట్లు పుట్టును ? తన బిడ్డయైనచో తనకు కనిపించఁడా ? ఈ మహా ప్రళయ సముద్రమునందు నొక పసిపాప యన్నట్లు పురాణములలో వినికిడి. వాఁడేడ్చుచున్నాఁడా ? వాఁడెవఁడు ? ఏ తల్లి కొడుకు ? తానే ఆ తల్లియా ? తాను తల్లియేమిటి ? ఇట్లుండఁగా నాకాశము పెళపెళలాడి సముద్రములు కళపెడలాడి తాను నిలుచున్న ద్వీపముకూడ మునిఁగిపోనారంభించెను; ఇంతలో నాకాశమంతయు స్వచ్ఛమయ్యెను. ఏ బొమ్మలును లేవు. సముద్రముమీఁద తా నెగిరిపోవుచుండెను. ఆ యెగిరిపోవుట యెంతవరకు రమణీయముగా నుండెను ? సముద్రపు కెరటము తాడియెత్తున నున్నచో నా కెరటముపైన తాను పది గజముల యెత్తున పోవుచుండును. అంత యెత్తు కెరటము లేనిచో పట్టి సముద్రముమీఁదనే పది గజముల యెత్తుననే యెగిరిపోవుచుండును. ఆమెకు వచ్చిన వందల స్వప్నములలో నామె యెప్పు డెగిరిపోవుచనే యుండును. ఆ యెగిరిపోవుట యెప్పుడును భూమికి పది పదేను గజముల పైననే యుండును. ఆకాశము యొక్క దొక్కలోనికి చొచ్చుకొనిపోవుట యెప్పుడును లేదు. పర్వత మడ్డము వచ్చినది. ఆ పర్వతముపైన పదేను గజము లెగురుచుండును. పులి తరుముకొనివచ్చినది. ఆ పులికి పైన పదేనుగజము లెగురుచుండును. ఏనుగు వెంటపడి తరుముచున్నది. ఆ యేనుగపైన పదేను గజములయెత్తు గగనమునందు తానెగురుచుండును. ఇట్టి వామె స్వప్నములు.

నీలాంబరికి స్వప్నములు వచ్చుచుండును. ఆమె స్వప్నములు వీనికంటె భిన్నములుగా నుండును. ఒక స్వప్నమిది. ఆమె యొకనాఁడు తన తండ్రి యిల్లు వదలి నేను తపస్సు చేయుదునని లేచిపోయెను. ఒక యడవిలో కూర్చుండెను. తెల్లని చీర గట్టెను. ఆ చీరకు నల్లని యంచుండెను. ఒడల నగ లేమియు లేవు. ఆ కూర్చున్న స్థలము పెద్ద బండ. ఆ బండ యచ్చటి కెట్లు వచ్చినది ? అట్టి బండలు మహా పర్వతములయందుండునుగాని పట్టిచోట నుండవే. ఆ బండ నానుకొని యొక నది ప్రవహించుచుండెను. ఆ నది పొంగి యీ బండను ముంచవలయునని చెప్పరాని ప్రయత్నములు చేయుచుండెను. నదియు జలములను కెరటములవలె పొంగివచ్చుటయుగాఁ గనిపించునేగాని యథార్థమునకు భయంకర దంష్ట్రాశేఖర జటాలమైన యొక మూర్తి పైకివచ్చి యీ బండను జలములోనికి లాగికొనఁ బోవుచున్నట్లుగా నామెకుఁ గనిపించెను. ఈ మహాశిలమీఁద నా మహానది కెందుకో అంత విరోధము ? ఈ మహాశిలయొక్క ప్రతిఘటనము చాల విచిత్రముగా నుండెను. ఈ బండకుఁగూడ చేతులు వచ్చినట్లు గోరలు మొలిచినట్లు అవి యన్నియు ఖడ్గములవలె యా నదీ దంష్ట్రానఖములను చీల్చి చెండాడుచున్నట్లు తనకు కనిపించెను. నిరాభరణ తనూసితచ్ఛవి తా నచ్చట తచ్ఛిలాకృతిగా నున్నట్లు తనకు నా శిలకు నభేద ప్రతిపత్తియైనట్లు తా నా నదితో పోరాడుచున్నట్లు నెట్లయినగాని యా నదీ సర్వప్రవాహ జలమును శిలామూర్తియైన తనలో నింకించుకొనుటకు తానొక ప్రయత్నము చేయుచున్నట్లు నామె యనుకొనుచుండెను. తా నెవరు ? ఆ శిల యేమి ? ఈ నది యేమి ? ఆ నదితో తనకు విరోధమెందుకు ? ఆమెకేమియు తెలియలేదు —ఈ స్వప్నమె యామెకు పలుసారులువచ్చుచుండును. వచ్చిన ప్రతిసారియు మాయతో చెప్పుచుండును. మాయ నవ్వుచుండును. అదే అదే స్వప్నము వచ్చుచున్నట్లు కనిపించునుగాని యాస్వప్నములో భేదము లేకపోలేదు. ఒకప్పుడాశిల బహూత్తాలభూజసంతానపరివేష్టితమైభాసించును. ఒకప్పు డాశిల ఏకాకిగాకనిపించును. ఒకసారిమాత్రముతన్మహాప్రస్తరము నదీజలమును త్రాగివేసినట్లు కనిపించెను. నీలాంబరికి భయమువేసెను. అయ్యో! ఈనదిని త్రాగివేసితినే? నేనెంత దుర్మార్గమైనశిలను? నాకీనదితో విరోధ

మెందుకు? పాప మీ నది నన్నేమి చేసనది? వర్షాకాలమునందు వానలు కురిసి వరదలు వచ్చుట సహజముకదా? ఆ వరదలు వచ్చినపుడు నదులు పొంగును. రాళ్ళను ముంచును. ఆ నది కొక రాతిమీఁద విరోధము కలదా? ఒక రాయి తన్ను ముంచెనని నదితో విరోధము పెట్టుకొనవచ్చునా? ఇది సృష్టి సహజమైన లక్షణముకాదే? అది వట్టి రాయి. నది పొంగినప్పుడు మునిఁగిపోవును. పొంగనపుడు కనిపించును. ఆ రాతి దాఁక నెందులకు? ఈ మహానదియే లోకాతీత ప్రభావవంతముగా కనిపించుచున్నదిగదా! వాన కాలములో పొంగును. వేసవిలో క్రుంగును. ఏ నదియైనను స్వీయోత్తాల తరంగ సంతాన శిఖర డిండీరవళక్ష ప్రభా కబళితాకాశమని చెప్పినచో నది వర్షాకాలపుమాట. వేసంగినాఁటి మాట కాదు. ఆ నదికూడ తన ధర్మమునే తా నవలంబించుచున్నది. అది యవలంబించిన ధర్మము మహోచ్చస్థితిని ప్రాపించినప్పుడు దానిని వర్ణించి ఆ ధర్మము దానికి నిత్యమన్నట్లు లోకము చెప్పును. దోషము లోకమునందలిది. ఆ నకిది కాదు. ఆ నదితో విరోధించిన శిలయందు దోష మున్నదేమో కాని యా నదియందు కనిపించుటలేదు. అయ్యో! ఈ నదినంతయు నేను త్రాగివేసితినే. ఇంక నీ నది ప్రవహించదు కాబోలు, అని నీలాంబరి యనుకొనుచుండగా దూరాన నా నది శారదికహంసీ గరుదంతాష్టాపద సుషమా మనోహరమైన యొక నీటి పాయగాఁ గనిపించెను. నీలాంబరి యెడఁదలో నొక యానందరేఖ పొడసూపెను. నది యింకిపోలేదు. అదుగో! దూరమునుండి ఇంతలో మరల మహానది మహోన్నత తరంగ వాళ్ళుంచిత వియత్కూటాహ్వయై తనమీఁదికి వచ్చినది. నీలాంబరి యెడఁదలోని జాలి నిముసములో మాత్సర్యముగా మారినది. ఈ నది నెంత చంపఁదలచుకొన్నను చచ్చుటలేదు. ఎంత యింకింప దలచుకొన్న నింకుటలేదు. తాను వట్టి శిలయైనది. తానొక సీమసుద్ద పర్వతమైనచో సులభముగా నీ నదీజలమును పీల్చియుందును. కాని సీమసుద్దయైనచో తడిసిపోయి విడిలిపోవును. తాను శిలగానే యుండవలయును. ఈ స్పర్ధ స్పర్ధగానే యుండవలయును. కాని దానికి మంచిరోజులు వచ్చినపు డది విజృంభించును. నాకు మంచిరోజులు వచ్చినపుడు నేను విజృం

భింతును. చిట్టచివర కెవరు గెలుతురో చూతును - అనుకొనుచుండగా నీలాంబరికి మెలకువ వచ్చెను. ఆ మెలకువ వచ్చినవేళ నీలాంబరికి మెలకువ వచ్చెనో రాలేదో యన్నట్లుండెను. అట్లుండుటకు కారణము మెలకువ వచ్చినదని నీలాంబరికి తెలియును; కాని శిలా తాదాత్మ్యము త న్నిమేషమునందు నీలాంబరికి పోలేదు. ఆమె యిట్లూహింప నారంభించెను. చిట్టచివర కెవరు గెలుతురో చూచెదను. చిట్టచివర కనగా నెప్పుడు, దేనికి చిట్టచివర? దానికి మొట్టమొదలేది? దేనికైన మొట్టమొదలు చిట్టచివర యుండును గదా? ఈ నేలయం దీ శిలయున్నది. దానిప్రక్క నీ నది ప్రవహించుచున్నది. ఈ రెండును తద్ధరాశ్రయములు. ఈ ధరా ఖండమునకు చిట్టచివర యన్నమాట. ధరాఖండమునకు చిట్టచివరయేమి? ఈ ధరాఖండముయొక్క స్థితికి నస్థిత కలుగుట. ఇది చమత్కారముగా నున్నది. ఒక శిల అచ్చటనున్న నదితో విరోధము పెట్టుకొనుటయేమి? ఆ విరోధము కొఱకు ధరాఖండమే నశించిపోవుటయేమి? ఏమి స్వార్థము? స్వార్థము కానిచో శిల యెందుకున్నది? నది యెందుకున్నది? ఎందుకుండవలయును? ఉండుటతోడనే స్వార్థమున్నది - నీలాంబరికి జాగ్రదవస్థ సంపూర్ణముగా వచ్చినది. కనులు తెఱచినది. ఒ తిగిలి పండుకొన్నది. కాలుసేతు లాడించినది. తాను శిలకాదే. స్వప్నములో తాను శిలయగుటయేమి? సీ! సీ! మాయతో చెప్పిన మరల నవ్వును. ఈసారి చెప్పవలదు - కాని చెప్పును.

ఆ యిద్ద రొకరి స్వప్నము లొకరికి చెప్పుకొనుచుందురు. లోకములో జనులకు స్వప్నములు వచ్చుట పరులతో చెప్పుట నున్నవే కాని అన్ని స్వప్నములను చెప్పుదురా యని ప్రశ్న. స్వప్నములలో రహస్యముండవా. మనుజులు జీవితములోనున్న కొన్ని రహస్యము లెట్లు దాచికొందురో స్వప్నములలోని రహస్యములు నట్లే దాచికొందురు. తానొక యబద్ధ మాడెను. తా నెవరినో యన్యాయము చేసెను. తనకొక పరాభవము జరిగెను. తానొక యధర్మమైన కార్యమును చేసెను. లోకము వీనిని పరులతో చెప్పదు. తన ప్రతిభ యొకచోట ప్రకాశించును. తానొక ధర్మమును

చేసెను. తనకొక గౌరవము జరిగెను. తనవలన నెవరికో యుపకారము జరిగెను. వీనిని లోకము పరులతో చెప్పును. స్వప్నములో నొక పరాభవము జరిగెను. తానొక యధర్మ కార్యమును జేసెను. వీనినికూడ లోకము పరులతో చెప్పునా? పురుషుఁడు స్వప్నములోఁ దనకొక పరస్త్రీ సంగమము కలిగినట్లు భావించెను. దానిని మరునాఁడు పరులతో చెప్పునా? అప్తులైన మిత్రులతో చెప్పవచ్చును. పరస్త్రీ సంగమము తన జీవితములో నొక మహాభాగ్యమైన విషయముగా భావించువాఁడు మరల నట్లే భావించు చెలికానితోఁ జెప్పవచ్చును స్త్రీకి స్వప్నమునందు నిట్టిది కలుగును. తన చెలికత్తియతోఁ జెప్పునా? ఇద్దఱు చెలికత్తెలు జారిణులైనచో, జారిణులు కానక్కఱలేదు. తాదృశమైన భావ పరంపరయందు రమించెడి వారైనచో వారట్లు చెప్పికొనవచ్చును. ఇది సకృత్తయిన విషయము. వీనిమాట యట్లుంచి స్వప్నములలో జరిగిన కొన్ని విషయములు తామట్లు జరిగెనని పరులతో చెప్పుటకు నెవ్వరైన లజ్జపడుదురా? తమకు పరాభవ హేతువులైనచో లజ్జపడవచ్చును. కలలో జరిగిన పరాభవమునైనను పరులు వెక్కిరింతురుగదా? ఆ యథార్థమైన విషయముకూడ నీకు సంబంధించిన యొక యగౌరవమునకు హేతువుగానో సంబంధిగానో కనిపించుటకూడ కొందరు మైత్రీ విరహిత భావనా బుద్ధులకు పరిహాసాస్పదము కావచ్చును. అదియుఁగాక యొక్కఁడేవిధమైన స్వప్నము మంచియో చెడ్డయో తిరిగి తిరిగి నీకు వచ్చుచుండును. దానిని చెప్పకుండ నుండలేవు. వినెడివారికి విసుగు నీయందున్న ప్రేమచేతనో గౌరవముచేతనో నీవు దాని నెన్నిసార్లు చెప్పినను వారు వినుచుందురు. వారికి విసుగుగా నున్నదని నీకు తెలియును. దానిని నీవు చెప్పకుండ నుండలేవు. అప్పుడు నీవు లజ్జింతువా? లజ్జింపవా? లజ్జకాని యొకానొక లజ్జ నీయెడఁదయం దది పొతుకొనియుండును. తాదృశమైన లజ్జాభావము మాయా నీలాంబరుల హృదయములయందు కలదు. అదే కల. అదే కల. వారియందీ లజ్జాభావ ముదయించియు గుప్తమైయున్నది. ఆ లజ్జను మీరి యొక ధైర్యము వారి హృదయములయందు సమాక్రమించి యుండును. ఏలయనగా ఇద్దరికిని వచ్చెడి స్వప్నము

లట్టివే. ఆమె స్వప్నము లామె చెప్పుచున్నది. ఈమె స్వప్నము లీమె చెప్పుచున్నది. అందుచేత లజ్జ పడనక్కరలేదు. బెరుకు పొందనక్కఱలేదు. కాని యిందులో నొకఁటున్నది. ఆ స్వప్నములు చెప్పినచో చెప్పవచ్చును. మరల నట్టిదే స్వప్నము వచ్చినదియని నవ్వి తేల్చివేయవచ్చును. కాని వారు తమ స్వప్నములగూర్చి తేల్చివేయు నభిప్రాయములు లేనివారు. ఇద్దరును వచ్చిన స్వప్నములే వచ్చుచున్నను చెప్పినవే చెప్పుచున్నను వానినిగూర్చి తేలికగా భావించుటలేదు. తేలికగా భావించక వానియందేవో యర్థములను కల్పించుకొని వానియందొక మమకారము కలిగి యా మమకారము యొక్క హేతు విదియనికూడ నిర్ణయించుకొనలేక వారి యెదలొక బరువును మోయుచుండెను. ఆ బరువు మోయుటలో నొక సుఖమనుభవించుచుండిరి. ఆ బరువు యొక్క స్వరూప మిదియని వారికి తెలియదు. ఒక చెరుకుగడల మోపు మోసికొనిపోవుచున్నావు. బరువుగానే యున్నది. మెడ నరాలు నొప్పిపెట్టుచున్నవి. ఇంటికిపోయిన తరువాత పిల్లలు వానిని తిందురనియో నీవుకూడ వాని నాస్వాదింతువనియో లేదా వాని నమ్మి కొంత డబ్బు చేయుదువనియో మొదలైన భావముతో లోకమునందు బరువు మోయుట కలదు. బరువును సహించుట కలదు. ఆ భార సహనమునకు తత్ఫలితము హేతువు. ఆ చెరుకుగడలు నీ వనుభవించునవి కావు. కూలికి మోయుచున్నావు. దానివలన కూలి వచ్చుట యనునది యా బరువుయొక్క స్వభావ పరిజ్ఞానము. ఊరకే బరువు మోయుదువు. ఎవ్వరును మోయరందువా? లోకమున నందరును మోయుదురు. ఎవఁడో యొక వస్తువును తెచ్చిపెట్టుమనును. దానివలన నీకేమియు ప్రయోజనములేదు. కాని వానియందలి మొగమాటముచేతనో అతనియందలి గౌరవముచేతనో ఉపకారబుద్ధిచేతనో దానిని చేయుదువు. ఆ మనోభావమే యాభారమును నీవు వహించినప్పుడు తద్భారస్వభావ పరిజ్ఞానముక్రింద జమకట్టబడును. ఈ యిద్దరక్కసెల్లెండ్రు మోయుచున్న ఈ స్వప్నవృత్తాంత మహాభారము ఏది దేనిక్రిందికిని రాదు. ఇది చాల విలక్షణముగా నున్నది. నది ప్రవహించుచున్నది. దాని నెవ్వరును త్రవ్వలేదు. ఇరుపైపుల నెత్తుగా

ఘున్నది. పైనుంచి వచ్చిన జలములీ పల్లమును తమ ప్రవాహమున కుప యోగించుకొన్నవి. అదియంతయు కలసి యొక నదిగా భాసించుచున్నది. ఆ రెండు మిట్టల నడిమి ఈ పల్లము పైనుంచివచ్చునా మహా ప్రవాహ మును సహించుచున్నది. ఆ నీరు వర్షాకాలమున బోలెడంత బురదను తీసి కొనివచ్చి ఇంతపొడుగు పల్లపుమేర జేర్చుచున్నది. నత్తగుల్లలు మొద లైనవి ప్రవాహ మచట నుండుటచేత పుట్టుచున్నవి. నీరెండిపోయినపుడు ప్రవాహాపతితములైన సర్పమత్స్యాదులు పేరికొనియున్న బురదలో బొరి యలతో నుండుచున్నవి. ఆ వట్టి నేలకు నీ బరువు సహేతుకమైన భార వహనగుణమును సంక్రమింపజేయునా ? ప్రవాహ విరహితమైన యొక భావము తత్ప్రదేశమునకుఁ గలదా ? ఆ ప్రదేశమే తాను చైతన్యవంత మైనచో నట్లూహించునేమో ! అది నదియని అది నదియొక్క కడుపని పరజనేరితమైన విషయముగాని తత్ప్రదేశకృత స్వయంభావనా విషయము కాదు. ఆ యక్కాసెల్లెండ్రు తా మట్టినది కడుపుల మనుకొనుచుండిరా ? అనుకొనినచో నదీ వేణికలకంటె భిన్నమైన ప్రకృతి కలవారగుదురు. ఏల యన నదీవేణికల కా యూహ యుండదు. వీరికున్నవి. కనుక వీరి మన స్సులు వీరి యాత్మలు వీరి జీవితములు నదీవేణికా సదృశములై వీరు చైతన్య లక్షణములు కలవారగుటచేత తద్భిన్నత భాసించుచున్నది; గాని లేనిచో భిన్నత్వము లేదు. అహో ! స్త్రీయొక్క లక్షణమే యిది. నదీ ప్రవాహమును సాగించు పల్లపునేలవలెనా నదికంటె భిన్నతలేని యా ప్రదే శమువలెనా ప్రవాహము ప్రవహించుటచేతనే యా రెండాడు లనిపించు కొన్న మెట్ట ప్రదేశముల నడిమి దీర్ఘమైన యీ పల్లపు ప్రదేశము వాహినీ నామక న స్వయికదేశముగా నుండిపోయినట్లు, అట్లుండుట తత్ప్ర దేశ చరితార్థతా హేతువైనట్లు, దానికొక పావిత్ర్యము వచ్చినట్లు, లోకము నందు స్త్రీ ఈ సర్వజగత్సంసార భావనా మహావాహినీ వేణికాభూతమై ప్రకాశించుచున్నది. ఆ ప్రవాహములందు భిన్నత్వములు కలవు. గంగ యొకచోట ప్రవహించును. యమున యొకచోట ప్రవహించుచున్నది. లోకమునందలి సర్వనదులును ప్రవహించుచునే యున్నవి. ఒకనేలమీదనే

ప్రవహించును. ఆ ప్రవాహమునకు నా వేణికాభూతమైన నేలకును నవినా భావ సంబంధము. మింట మందాకిని ప్రవహించుచున్నది. దాని కొడ్లు కలవా ? వేణిక కలదా ? ఆ ప్రవాహమునకు హద్దు లెవ రేర్పరచిరి ? ఇది చమత్కారమైన విషయము. వట్టి యాకాశమునందు మందాకిని ప్రవహించు చుండగా నామె కొడులు లేక వేణికలేక ప్రవాహము ప్రవాహముగా సాగు చున్నదే. అందుచేత లోకమునందలి నదులుకూడ వేణికయని యొడ్డులని పెట్టికొని ప్రవహించుచున్న వేకాని వాని ప్రవాహమునకు వీనికిని సంబం ధము లేదన్నమాట. లేదన్నమాట యెంతయో నిజము. ఈ నిజమును లోకము గ్రహింపలేదు. ఒకొక్కప్పుడా ప్రవాహములే దాని నిజమును ఋజువు చేయును. ఒక కొండ సెలయే రున్నది. ఒక వాగున్నది. ఒక యేరున్నది. సామాన్యముగా నవి కొన్ని హద్దులలో ప్రవహించుచుండును. వరదలు వచ్చును. ఆ యొడ్లు లేవు. ఆ హద్దులులేవు. అవి యెంతమేర నాక్రమించునో యెవరికిని తెలియదు. వరదలు వచ్చినపుడా యేఱు పొంగిన మేరయంతయు వాని కడుపులు కావుగదా ? కాని అది ప్రవాహమే, ఆ ప్రవాహమునకు హద్దులు కలవు. ఈ దృష్టితో చూచినచో మందాకినీ స్వరూపము బోధపడగలదు. అది ధాత్రికనుక దానియందు ప్రవాహము ప్రవహించినదే కాని ధాత్రికి సంబంధములేని ప్రవాహము తనయంతట తా నొకఁ డున్నదని యర్థము, తాదృశమైన యెవో రెండు ప్రవాహములు మాయా నీలాంబరీ జీవలక్షణములయందు ప్రవహించుచుండెను. వా రా బరువును మోయుచుండిరి. మోయుచున్నా మనుకొనుచుండిరి. అనుకొను చుండుటయులేదు. లజ్జాభార మనుభవించుచుండిరి. అనుభవించుచుండు టయులేదు. తాదృగ్విశిష్టమైన స్థితిలో నా యక్కాసెల్లెండ్రు స్వచ్ఛభావలు, పరమేశ్వర నిర్మితలు, సంజనిష్యమాణ వికారానభిజ్ఞాత చిత్తవృత్తులు, కన్యాత్వరమణీయ భావనా ప్రవిష్ట కలుషితై తాదృక్స్వప్న పరంపరాపరి స్పృష్టా పరిస్పృష్టహృదయలు, వారిద్దరు రెండు నదులవలె ప్రవహించు చుండిరి. మాయ మందాకినివలె నున్నది. నీలాంబరి భాగీరథివలె నున్న దందమా ? యమునవలె నున్నదందమా ? కాళియ సర్పము నివాసముగా నేర్పరచుకొన్న పెద్ద మడుగుగా నున్నదందమా ? నీలాంబరి ప్రవాహము

కాదా ? తన జలములను మాయయందు నిక్షేపించి తానొడ్డిగిలునా ? ఒక మహా ప్రవాహము వరదలెత్తి వెనుకకు తీసినపుడు తానొక యగాధమైన స్థలమునందు నిలిచి యొక పెద్ద మడువుకట్టును. కొన్ని మహా సరస్సులలోని నీళ్ళు పొంగి వాగులుకట్టి మహా నదులలో ప్రవేశించును. పుష్కలావర్తకాది మహాపయోధరములు వర్షమును కురియును. కురిసినవాన సూటిగా వాగులుగా మహా నదులలోనికి ప్రవహించుట కలదు. కొన్ని వర్షములు మహా సరస్సులలో నిండియుండి యా చెరువులు పొంగినపుడు వాని జలములు వాగులుకట్టి నదీ జలములను ప్రాపించుట కలదు. నీలాంబరి అట్టి మహాసరస్సు కావచ్చును. మాయ మాత్రము నిస్సందేహముగా మహాప్రవాహమే యగును. వారి స్వప్నముల లక్షణము లట్టివి.

ఆనాఁడు పశ్చిమమునం దావరించిన నల్లమబ్బుల నడిమి తెల్లచార రమణీయముగా నున్నదని యీమె లేదని యామెయు ననుకొన్న యారాత్రి నీలాంబరి యొక బరువైన గుండెతో నిదురపోయెను. ఆమెకొక స్వప్నము వచ్చెను. ఆ స్వప్నము తొల్లింటి స్వప్నములతో నేమియు సంబంధము లేనిది. ఆ స్వప్నములో మేలుకొన్నప్పుడువలెనే తానును మాయయు మేడమీఁద నిలుచుండిరి. ఆ నల్లమబ్బుల నడిమి తెల్లచారను చూచుచుండిరి. తానా తెల్లచారను భావించుచుండెను. అది తెల్లచారకాదు, అస్తమించిన సూర్యదేవుని భూపరిధి రేఖాదూరాధో దేశమునుండి విదిలించబడిన సూర్యకిరణ ప్రసారముకాదు. ఆమెకొక యూహ తోచెను. ఆ వెనుక నదో యొక మహాశ్మశాన మున్నది. ఆ శ్మశానములో నొక శవము దహింపఁబడుచున్నది. ఆ శవదహన కార్య కృచ్ఛితా సముద్గతమై యొక మహా ధూమము చెలరేఁగుచున్నది. ఆ ధూమము రేఖగా ప్రయాణించుచున్నది. అది వచ్చి యా రెండు మబ్బుల నడుమ దూరినది. ఈ భావమామెకు కలిగెను. ఈ భావ మామెయంతట నామెకు కలిగెనా ? కాదు, ఎవరో కలిగించినట్లున్నది. ఆ ఎవరో తన గుండెలోని కెట్లు చొచ్చిరి ? ఆమెకు తెలియలేదు మరల నాలోచించెను. తన చిన్ననాఁటినుండియు వచ్చుచున్న యా స్వప్నములు తనలో నున్నట్లు ఆ స్వప్నములయొక్క మూలహేతువు తనలోనే యొక పురుషుఁడుగా నున్నట్లు, వాఁడే యా స్వప్నములు కలిగించుచున్నట్లు, వాఁడే యీ యూహ కలిగించినట్లు నామెకు తోచెను. ఇన్నాళ్ళను వాఁడు తనలో నుండెనా ? లేదా ? యీ స్వప్నముల నాధారము చేసికొని వాఁడు తనలో ప్రవేశించెనా ? వాఁడొక భావనామూర్తియా ? ఆమె గుండెలో నొక భయ మంకురించెను. ఇంతలో నా ధూమరేఖ మింటినుండి సన్నసన్నగా లేత రెబ్బలు గాలిలోనికి చొప్పించుచున్న యొక తీగవలె తన పైపునకు ప్రయాణించుచుండెను. ఆ తీగయొక్క షన్నని ప్రవర మెలికలు తిరిగికొనుచు వట్టి యాకాశమున యాశ్రయమునకు వెదకుచుండును. అట్లు వెదకికొంచు నీ ధూమరేఖ మొగము కనిపించని యొకానొక స్త్రీ యొక్క ముంగురులవలె చివళ్ళ వంకరలు తిరిగి లతా శేఖర పరమ సుకుమార తంతురూప రజ్జువువలె వచ్చుచుండెను. ఆ స్త్రీ ముఖము కనిపించుటలేదు. ఆమె దేవతయో ? పిశాచమో ? ముంగురులచేత నామె స్వరూపము నిర్ణయించుటకు వీలులేకుండ నున్నది. ఆ ముంగురులు తైల సంస్కృతములై పరిమళ భరితములై యున్నట్లుండెను. పిశాచ కేశములు మాత్రము తైల సంస్కృతము లేలకాకూడదు ? సహజ సౌందర్యవంతము లేల కాకూడదు ? ఆ ధూమరేఖ వచ్చివచ్చి తన మనస్సులో చొచ్చెను. తన గుండెలో చొచ్చెను. అది తనలో ప్రవేశించినంతనే నీలాంబరికి భయము పోయెను. ఒకానొక సుఖభావము కలిగెను. సుఖభావమని చెప్పుటకు వీలులేదు. భయముపోవుటచేత సుఖమనిపించెను. భయరాహిత్యము సుఖమా? సుఖమను వస్తువు ప్రవాహమువలె నిరుపాధికమై యుండునా ?

౨

మహాభారతయుద్ధమైన తరువాత ధర్మరాజు ముప్పదియారేండ్లు రాజ్యము చేసెను. అప్పుడు కలియుగము ప్రారంభించెను. గిరివ్రజపురమున సహదేవుని కుమారుఁడైన సోమాధి మహాభారత యుద్ధమైన తరువాత రాజయ్యెను. అతఁడు ఏబదియెనిమిదేండ్లు రాజ్యము చేసెను. అనఁగా కలి ప్రవేశించిన తరువాత నిరువది రెండేండ్లు రాజ్యము చేసెనని యర్థము. జరాసంధుఁడు, వాని కుమారుఁడు సహదేవుఁడు, వాని కుమారుఁడు సోమాధి, వీరి వంశమునకు బార్హద్రథ వంశమని పేరు. ఈ బార్హద్రథ వంశము వారు యుధిష్ఠిరుని తవువాత వేయిపైన నారేండ్ల వరకు రాజ్యము చేసిరి. అప్పుడు ప్రద్యోతవంశము మగధ సింహాసనముపై ప్రతిష్ఠింపఁ బడెను. ఆ వంశము కలియుగమున పదునొకండు వందల నలుబది నాలుగేండ్లవరకు గిరివ్రజపురమున రాజ్యము చేసెను. అప్పటినుండి పదునేను వందల నాల్గు వరకు శిశునాగవంశము రాజ్యము చేసెను. ప్రద్యోతులలో చివరివాఁడు నందివర్ధనుఁడు. శిశునాగులలో మొదటివాఁడు శిశునాఁగుడు. ప్రద్యోతులైదుగురు. శిశునాగవంశము కలిలో పదునొకండు వందల నలుబదినాల్గు మొదలు పదునేను వందల నాలుగు వరకు రాజ్యము చేసెను. అనఁగా క్రీ. పూ. పందొమ్మిదివందల తొంబది నాల్గు మొదలు పదునారువందల ముప్పది నాలుగువరకు ఈ శిశునాగవంశమున పదిమంది రాజులు కలరు. వారిలో మూఁడవరాజు పేరు క్షేమవర్మ. నాల్గవవాఁడు క్షేమజిత్తు. ఐదవ వాఁడు బింబిసారుఁడు. ఆరవవాఁ డజాతశత్రువు. బింబిసా రాజాత శత్రువుల నామములు నేటి చరిత్రయందు ప్రసిద్ధములే. బింబిసారుఁడు గౌతమ బుద్ధునికంటె నైదేండ్ల చిన్నవాఁడు. అనఁగా సిద్ధార్థుఁడును బింబిసారుఁడును సమకాలికు లగుటయే కాదు; కొంచెము వ్యత్యాసముగా సమవయస్కులు. ఈ బింబిసారుఁడు కలియుగము పంద్రెండువందల యేనుబదియారు మొదలు పదమూఁడుపందల ఇరువదినాల్గువరకు రాజ్యముచేసెను. అనఁగా క్రీ॥ పూ॥ పదునెనిమిది వందల యేఁబది రెండు మొదలు పదునెనిమిది వందల పదునాలుగువరకు. పాశ్చాత్యులువ్రాసిన చరిత్ర ప్రకారము గౌతమ

బుద్ధుఁడు క్రీ. పూ. ఆరువందల ఏండ్ల క్రిందట నున్నట్లు నేటి చరిత్రలలో వ్రాయఁబడుచున్నది. మన పురాణములలోనున్న లెక్కలకును పాశ్చాత్య చరిత్రకారుల లెక్కలకును పంద్రెండువందల యేండ్ల వారడి కనిపించుచున్నది. పాశ్చాత్యులలెక్క న్యాయమైనదికాదు, వారు బుద్ధిపూర్వకముగ మన పూర్వకాల చరిత్రమునందలి సంవత్సరముల లెక్కను తారుమారు చేసిరి. వారి ప్రయోజనము వారిది. తదనుయాయుల వివేకము తదనుయాయులది.

శిశునాగవంశము మగధరాజ్యము నాక్రమించుకొనుటకు పెద్ద కారణమున్నది. శిశునాగుఁడు కాశీరాజు. ప్రద్యోత వంశములోని చివరి రాజు నందివర్ధనుఁడు. నందివర్ధనుఁడును శిశునాగుఁడును పినతల్లి పెదతల్లి బిడ్డలు. నందివర్ధనునకు పురుష సంతానము లేదు. అతని కొక్కతెయే కుమార్తె. ఆమె పేరు వేదమరీచి. వేదమరీచి చిన్ననాఁటినుండి విచిత్రమైన మనఃప్రవృత్తి కలది. ఆమె యెక్కువభాగము గిరివ్రజపురమున పెరిగెను. వేదమరీచి జన్మించినంతనే యామె తల్లి చనిపోయెను. ఆమెను కాశీరాజు తల్లి దుఃఖమును మరచిపోవుటకు తీసికొనిపోయెను. అప్పటికి శిశునాగుఁడు కొంత చిన్నవాఁడు. శిశునాగుఁడును వేదమరీచియుఁ గలసి యాడుకొనిరి. వయస్తారతమ్యమున్నను క్రీడా సాహచర్యముచేత వారొకరి నొకరు మిక్కిలిగా ప్రేమించికొనిరి. తొలుత నా ప్రేమ పినతండ్రికి నన్నగారి కూతునకు నడుమ గలిగిన తండ్రికూతుండ్ర ప్రేమయే. శిశునాగుఁడు వయసుచేతనేకాక ప్రకృతిచేతఁగూడ శిశునాగుఁడు. కాశీరాజ్యము చిన్నది. మగధరాజ్యము పెద్దది. మగధరాజ్యము భారతయుద్ధమునాఁటినుండి ప్రసిద్ధమైనది. అప్పటికి సుమారు రెండువేల యేళ్ళ గడచినప్పటికి బార్హద్రథ వంశ మంతరించినప్పటికీ జరాసంధుని మర్యాద గిరివ్రజపురమున మరచి పోఁబడలేదు. ఈ భారతదేశము విలక్షణమైన దేశము. వేలయేళ్ళ గడచును; లక్షలు గడచును. తత్పూర్వమందున్న మహాపురుషుని కథలు నిన్న మొన్నటి వానివలె చెప్పికొనుచుందురు. మాంధాత యేనాఁటివాఁడు. రాముఁ డేనాఁటివాఁడు. ధర్మరాజాదు లేనాటివారు. మహాభారత యుద్ధము జరిగి యైదువేల యేండ్లు గడచినవి. నేటికిని భారతదేశములో నా కథలు దైనందినముగా గృహకృత్యములయందు సామాన్య వ్యవహారములయందు వాడు

కొనుచునే యుందురు. పురాణ కథలలోని బహువిషయములు నిత్య వ్యవహారములయందు ప్రాసంగికముగా వ్యవహారానుకూలముగా ఉదాహరణప్రాయముగా సామ్యముకొరకుగా చెప్పికొంచునే యుందురు. పరదేశములకు నీదేశమునకు నిదియే భేదము. పరదేశములో వర్తమానమునకున్న ప్రాధాన్యము భూతమునకు లేదు. ఈ దేశములో భూతమునకున్న ప్రాధాన్యము వర్తమానమునకు లేదు. ఎంత అసన్నిహిత భూతమైనను సన్నిహిత భూతమువలెఁగాదు, వర్తమానమువలెనే భారతీయులు వ్యవహరింతురు. దీనిలోని రహస్యమేమనగా భారతీయులకు జీవితమునందలి సారభూతమైన విషయము ప్రధానముకాని కాలము ప్రధానము కాదన్నమాట. లక్ష యేండ్ల పూర్వము జరిగినదైనను వారును మనుష్యులే. వారికిని కోపతాపములు కలవు. వారికి నాలుబిడ్డలు కలరు. ఆలుబిడ్డలు కోపతాపములు కలిగియుండుట సార్వకాలికముగా మానవజాతి లక్షణము. వ్యక్తులు భిన్నులగుట మానవుల యాయుస్సులయొక్క యల్పతమీఁద నాధారపడియున్నది. జనన మరణము లెంత నిత్యములో ధర్మాధర్మము లంతనిత్యములు. జనన మరణములు జీవులయొక్క తత్త్వాధమత్వమునకు సంబంధించినవి. జనన మరణములకు ప్రాధాన్యమిచ్చినచో నెప్పటికప్పటికి వర్తమానమునకు ప్రాధాన్యము వచ్చును. ధర్మాధర్మములకు ప్రాధాన్యమిచ్చినచో భగవంతునకు ప్రాధాన్యము వచ్చును. జీవునియొక్క నిత్యత్వమునకు ప్రాధాన్యము వచ్చును. అనంత శరీరములయం దనుస్యూతమై ప్రయాణించుచున్న జీవునియొక్క జీవత్వమునకు ప్రాధాన్యమా? కాలకర్మవశమున తత్కాల సమాసన్న శరీరమునకు ప్రాధాన్యమా? శరీర ప్రాధాన్య వివక్ష భారతదేశమునందు లేదు. లేదనగా నధికమైన ధర్మబుద్ధిచేతనే లేదని యర్థము. అన్నాది సంగ్రహణమునందు తత్తత్కాలానుకూల సుఖసాధన సామగ్రీ సంయోజనమునందు లేదన్న యర్థమే లేదు. కృతకబుద్ధులు దుర్వ్యాఖ్యాదుష్టమతులు తద్వ్యాఖ్యాపరిణతబుద్ధులై ప్రతారణపరులై చెప్పవచ్చును. ప్రాధాన్యాప్రాధాన్యములు రెండు నొకటి. అదియొక కక్ష. అప్రాధాన్యమును స్వీకరించినప్పుడు దానియందే కొంతభాగము ప్రధానమైనది. తక్కినభాగ మప్రధానమైనది. దానియంతటనది పరిశీలింపఁబడినపుడు తద్గత ప్రధాన విషయముల

యందు శ్రద్ధ చూపింపఁబడకపోవుట మానవుని స్వభావములో లేదు. మానవ స్వభావగత తత్కాల గాఢత్వము పరామర్శించని బుద్ధిదుర్వ్యాఖ్యాకౌశలముగా నుండును. కనుక సర్వ పురాణములు భారతీయుని బుద్ధికి నైనందిన వ్యవహార సముపేతములై నిన్న మొన్నటివానివలె భాసించుచు తద్గతధర్మబోధక సామగ్రి భారముగా నుండుచున్నవి. ఇతర దేశస్థుల చారిత్రిక బుద్ధికి భారతీయుల చారిత్రికబుద్ధికి గల వ్యత్యాసము దీనియందున్నది. అనఁగా భారత దేశమునందు జీవించుచున్న మానవులయొక్క జీవగతమైన విశిష్టతమీఁద నాధారపడియున్నది. జీవుఁడు నిత్యుఁడన్న భావము భారతదేశ నివసత్సర్వమానవ హృదయపరినిష్ఠా రమణీయమైన విషయము.

అందుచేత నాఁటి భారతదేశము నందలి యల్పరాజ్యములకు మగధరాజ్యముమీఁద కన్ను. ఎవఁడు మగధరాజ్యమును పాలించునో వాఁ డధికుఁడు. మహాభారత యుద్ధానంతరమున పాండవులయొక్క ప్రశస్తి వంద యేండ్లకు దాటి లేదు. పరీక్షిత్తు జనమేజయుఁడు వారితో నించుమించుగా వంశరించెను. జనమేజయుని కొడుకు శతానీకుఁడు. యుధిష్ఠిరుని తరువాత శతానీకుఁడు నాల్గవరాజు. ఇరువదియైదవ రాజు దయనుఁడు. అతని కొడుకు కిన్నరుఁడు. శతానీకుడే హస్తినాపురమును వదలిపోయెను. నాటినుండి పాండవుల ప్రశస్తి తగ్గిపోయెను. సృష్టిలో నిదియొక రహస్యము. సృష్టి ఒక మహానది వంటిది. ఈ యేడాది వరదలు వచ్చును. వరదలు పూర్వమున్న లంకను ముంచివేసి యా యిసుక నెత్తిపోసి మరియొకచోట పేర్చును. రాజ్యము లక్షణ మిట్టిది. రాజ్యపాలనము రాజ్యముల స్థితియు లంకలోని వ్యవసాయము వంటివి. ఏఁటి కడుపులో పొలముదున్ని నాటుదురు. ఏరు పొంగి రాలేదు. పంట కోసికొని యనుభవింతురు. ఏరు పొంగి వచ్చి యూడ్చిన యూడుపంతయుఁ గుద్దాలించి యెక్కడిదానినక్కడ నేల మట్టము చేయును. ఈ స్థితి కృతయుగాదులనాటికంటె కలియుగ రాజవంశ చరిత్రలయందు మరియు సువ్యక్తమైన విషయము. ఒక దేశము మరియొక దేశమును జయించి యాచంద్ర తారముగ తా నచటఁ బీటవెట్టి కొని కూర్చుందునని మేరు పర్వతములవంటి సౌధములను నిర్మించును.

తాను రాజ్యము చేయుచున్న వందయో రెండువందలో యేండ్లలో తన రాజ్యమస్థిరమని యెవనినో వచ్చినను వాని నోట కరకకాయ కొట్టును. భగవంతుఁడా రాజ్యము నోటనే తుదకు దానిని కొట్టును. ఈ రీతిగా ఏఁటి కమువు లోని వ్యవసాయమువంటి రాజ్యములు పెరుగుచుండును. కాని మగధ రాజ్యము భారతయుద్ధము నాఁటినుండి మూఁడు వేల యేండ్లవరకు స్థిరముగానున్న రాజ్యము. తక్కినవాని కింత స్థిరత్వము లేదు. అందుచేత పురాణములలో కలియుగమునందలి భారతదేశ చరిత్ర చెప్పఁబడునపుడు మగధ రాజ్య చరిత్ర యనుస్యూతముగా చెప్పఁబడినది. కలి ప్రవేశించిన తరువాత మూఁడువేల యేండ్లు మగధరాజ్య మవ్యవచ్ఛిన్నముగా సాగినది. ఇతర రాజులందరు మగధరాజ్యము నాక్రమించినచో భారతదేశమున చక్రవర్తుల మగుదు మనుకొనుచుండిరి. బార్హద్రథ వంశ మంతరించిన తరువాత ప్రద్యోత వంశము వచ్చెను. ప్రద్యోతుని తండ్రి బార్హద్రథవంశపు తుది రాజైన రిపుంజయునికి సేనాధిపతియై యుండెను. అతని పేరు మునీకుఁడు. ఆ మునీకుఁడు తన కుమారుఁడైన ప్రద్యోతునకు మగధ రాజ్యమును సంక్రమింపఁ జేసెను. వంశము భేదమైనను రాజ్య వ్యవస్థ మారలేదు. రాజ్యాధిపత్యము మారలేదు. బార్హద్రథ వంశ మర్యాద చెడలేదు. ప్రద్యోతవంశము బార్హద్రథ వంశము కావన్న మాట లేదు. కలి యారంభించి యప్పటికి వేయియేండ్లు గడచెను. ప్రద్యోతవంశము నూటముప్పది యెనిమిదేండ్లు రాజ్యము చేసెను. శిశునాగుని నాఁటికి మగధరాజ్యము పరహస్తగతమైనదని చెప్పవలయును. శిశునాగుఁడు తా నాక్రమించినప్పుడు గూడ మగధరాజ్య సింహాసనము పరహస్తగతము రాలేదని యాశపడెను. కలియుగములో పదమూఁడుయేండ్లు గడచునప్పటికి కలిపురుషుఁడు కొంత కొంత శక్తి సంపాదించికొన నారంభించెను. అతఁడు తన విలాసమును చూపింప నారంభించెను. నాల్గు యుగము లున్నవిగదా! యుగపురుషు లున్నారు. వారు ధర్మాధర్మ స్వరూపులు. వారు నిత్యులు. వారు కాలాకృతులు. ఎవనికి వీలైనప్పుడు వాఁడు విజృంభించును. కాలాకృతులు తేజోరూపధరులైన దేవతాత్మలు పాంచభౌతిక శరీరములుగా మానవుల నాశ్రయించి తమ లక్షణములను లోకమునందు వెలయింతురు. కలిపురుషుఁడు

బృహద్రథునియందు తాను తొలుత సంక్రమించెను. తాను విస్తరించుటకు వాఁడు కాల మనుకూలముగా లేదు. పదుమూఁడు వందల యేండ్లు తాను నిష్క్రియుఁడుగా నుండిపోవలసి వచ్చెను. శిశునాగుని నాఁటికి వానికిఁ గొంతబలము సమకూరెను. వింధ్యగిరిస్వామి తన శరీరమును వింధ్యగిరి పర్వత గుహా సమీపమున దగ్ధముచేసి వేలార్చిన ధూమ సంతానమునందు కలి విడంబించెను. ఆ ధూమరేఖలతో కలి తాదాత్మ్యమును పొందెను. మేఘములు ధూమజ్యోతిస్సలిల మరుత్తుల సన్నిపాతములుగదా! భారత దేశమునందు గగనమునందుఁ గ్రమ్ముకొనిన వర్షామేఘములయం దీ ధూమాకృతియైన కలి ప్రవేశించెను. ఆ మేఘములు వర్షించును. అవి సస్యములగును. అది యన్నమగును. ఆ యన్నమును భుజించి మానవు లగుదురు. ఆ మానవులయందు నీ ధూమరేఖా లక్షణము నిస్సందేహముగా భాసించునుగదా! వింధ్యగిరి స్వామి శరీర నిర్గత మహాధూమ సంతానమున ప్రవేశించిన కలి వర్షారూపమున మేఘద్వారమున భారతదేశ జంతువుల యందుఁ బ్రవేశింప నారంభించెను. ఇట్లు ప్రయాణముచేయుచున్న ధూమము వంటి వస్తువు సహజముగా నొకచోట గుమ్మగా నుండును. ఒకచోట పలచగా నుండును. ఎక్కడ నెందు కెట్లుండునో మనకు తెలియదు. పొలములో నెరువు తోలుదురు. తోలిన యెరువు పారలతో రైతు పొలములో సమముగానే విరజిమ్మును. దున్ని యూడ్చిన తరువాత సస్య మొకచోట పెద దుబ్బు కట్టును. మరియొకచోట సస్యమొక్క బలముగా నుండదు. అట్లే యీ ధూమమును కొన్నిచోట్ల నధికముగా ఫలించి కొన్నిచోట్ల ఫలించదు. శిశునాగునియందు నధికముగా ఫలించెను. శిశునాగుఁడును వేద [illegible]యును పినతండ్రియు కుమార్తెయును. తండ్రికి కుమార్తెకును వయస్తారతమ్య ముండును. పినతండ్రికిని కుమార్తెయైన యొక స్త్రీకిని వయస్తారతమ్య ముండకపోవచ్చును. లేకపోయినను వయస్సు ముదిరినకొలఁది లోకమునందు వారు వారు తమయొక్క యీ రక్తసంబంధమైన మర్యాదలు పాటించుకొందురు. జీవుఁడు జన్మించినపుడు వానికేమియుఁ దెలియదు. గర్భమునందున్న జీవునకు తెలియునందురు. అయ్యో! నేనీ గర్భనరకము ననుభవించుచుంటినని వాఁ డనుకొను చుండునట. తల్లి గర్భమునుండి

వెలికి వచ్చినంతనే - భూపతనము జరిగినంతనే వానికి పూర్వస్మృతి పోవు
నని చెప్పుదురు. వాఁడీ భూలోకయాత్ర తత్క్షణము ప్రారంభించును.
అప్పుడు వానికున్న తెలివి యెట్టిది? వానికి లోకమేమియుఁ దెలియదు.
పూర్వస్మృతి లేదు. ఉన్నదేమి? దేనికిని సంబంధించని వట్టి తెలివి. నిర్వి
షయకమైన యా తెలివి తెలివిగా మాత్రమే యుండును. లోకమునం
దొకఁడు వివేకి యందుము. అనఁగా భిన్న పరిస్థితులయందు భిన్న సంవి
ధానములయందు భిన్న విషయములయందు సంయోజింపఁజేసి పరామర్శించి
తాను చేయు నొక కార్యమునకు నధికాభిముఖ్యము, నధికానుకూలతయు నా
పరిస్థితులయందు కలుగునట్లుగా వాఁడు వ్యవహరించును. వానిని వివేకి
యందుము. అనగా లోకమునందలి యొక పురుషుని వివేకము బహిస్సన్ని
వేశముల బహిర్విషయముల నాశ్రయించి యుండును. తత్సన్నివేశ తద్వి
షయ విరహితమైన వాని బుద్ధిలో నీ వివేకమున్నదిగదా! కనుక వివేకము
నకు దాని స్థితి దానికున్నది. అది బహిర్విషయ సంపర్కముచేత లోకము
నకు భాసించుచున్నది, అట్లే మానవుడు జన్మించుటచేతనే వానికి స్ఫురణ
యన్న వస్తువున్నది. దీనిని స్ఫురత్త యందము. ఈ స్ఫురత్త పరమేశ్వ
రుని చైతన్యము. ఈ స్ఫురత్తకు మూలభూతమైన చైతన్యము జన్మించక
ముందు బహు పూర్వజన్మగత విషయ సంబంధకమైయుండి జన్మించుట
తోడనే నది యంతయు విస్మృతి పథమునబడి యప్పటినుండి యీ లోకము
నకు సంబంధించిన విషయములను సంగ్రహించికొనుచు క్రమ క్రమముగా
పెద్దవాఁడగువరకు నీ సంగ్రహణము పరిణతిబొంది యప్పటికి వివేకవంతుఁ
డని చెప్పఁబడుటకు తగిన స్థితికి వచ్చును ఇది మానవుని చరిత్రము.
కాని జీవుని లక్షణ మెట్టిదనగా వివేకము వచ్చియు రాకముందటి సమ
యమునం దుండియు తానైన చైతన్యమునందుగల యొక సంస్కారమును
భద్రపరచికొని పచ్చుచునేయుండును. లోక పరిజ్ఞానము సరిగాలేని చిన్న
పిల్లలయందుకూడ బాలురయందుకూడ ధర్మవ్యక్తి మనకుఁ గనిపించు
చుండును. ఆ పిల్లవానికది యనుభూతిలోనున్న విషయము కాదు. వాఁడు
దానిని చెప్పును. తలిదండ్రులును బంధువులును వీనికిది యెట్లు తెలిసినదని
యాశ్చర్యపడుదురు. వాఁడు తెలివిగలవాఁడని సంతోషింతురు. అట్టి

ప్రకాశ మా పిల్లవాని కెచ్చటినుంచి వచ్చినది? అది వాని జీవసంపుటి
యందలి యొక విశేష లక్షణము. ఒక ధర్మము గాలుఁడైనవాడు తగిన
వయస్సులేక యనుభూతిలేక భాసింపఁ జేసికొని చెప్పఁగలిగినచో నది వాని
జీవసంపుటిగత పురా సంస్కృతి కలితమని వ్యాఖ్యానించినచో మరి యొక
జీవునియందు నధర్మముకూడ నిట్లు భాసింపవచ్చును. అట్టి యధర్మము
శిశునాగుని జీవసంపుటియందు కలదు. దానికి హేతువు వింధ్యగిరిస్వామి
యొక్క దగ్ధశరీర సంగత ధూమసంతానవాహినీ సమాక్రాంత కలిపురుష
లక్షణోపహితమైన యొక గుమ్మ వాని తత్పూర్వ జన్మకృతాభ్యవ్యవహార
పానాన్నాదిక ద్రవ్యసంపన్నమైన యా ధూమరేఖ. లేదా వాని తల్లి వానిని
గర్భమునందు వహించినపు డభ్యవహరించిన యన్నాదికములకు హేతువు
లైన సస్యమునందు సంక్రమించిన మేఘ జలాంతర్గత తత్కలిపురుష
మహస్సంతానము. ఈ శిశునాగుఁడు చిన్నప్పటినుండియు పెడతలవాఁడు.
ఈ మాటకు వాచ్యార్థముకాదు.

వేదమరీచియొక్క తండ్రియైన నందివర్ధనునకు తల్లిలేని బిడ్డను
తన కూతును వదలియుండుట యిష్టమైన పనికాదు. కాని యతని పదినగా
రైన కాశీరాజు భార్య పిల్ల మగ పెంపకములో నెదిగినచో చెడిపోవునని
యుక్తవేళ వచ్చినపుడు పరామర్శ చేసినట్లుగాఁగూడ నుండునని బాలికను
తన వెంటఁ గొనిపోయెను. ఆమెను పంపించుట నందివర్ధనున కేమియు
నిష్టము లేదు. అతనికి పురుష సంతానము లేదు. రాజ్యమున కొక యధి
కారి యని యున్నచో వేదమరీచియే కావలెను. వేదమరీచి నాఁటికి పసిపిల్ల
యనియే చెప్పవలెను. సర్వజనులును వేదమరీచిని నందివర్ధనుఁడు పంపిం
చుటలో నందివర్ధనుఁడు మరల పెండ్లి చేసుకొనునని భావించిరి. సహజమే
కదా! నందివర్ధనుఁడు వయసుమీరినవాఁడు కాఁడు. అతఁడు తన భార్యను
మొగలులోని మెరపుతీఁగనువలె, గంగానది యొడ్డున విరియఁబూచిన తమ్మి
మొగ్గనువలె, రసాలతరుశాఖాశిఖాగ్రమున పొడుచుకొనివచ్చిన చిరు
పూఁతవలె, వర్షా సాయంసంధ్యా ప్రాచీదిశా సమావృతారుణ జలదరేఖాంత
ర్గతమైన సిత కాంతి రేఖనువలె, తానము పాడుచున్న గాయకుని కంఠము

నుండి సముద్గతమైన తీవ్ర పంచమస్వరమువలె ప్రేమించెను. భార్య బ్రతికి యుండగా నతడు రాజకార్యములే చూడలేదు. ప్రద్యోతవంశము నందివర్ధనునితో మగధరాజ్య సింహాసనమునం దుండుట పూర్తియగునని కార్తాంతికుల మాట. భార్యయందు లగ్నమనస్కుఁడైన నందివర్ధనుఁడు జ్యోతిషము నిలబెట్టునన్నట్లుండెను. రాజు భార్యామనస్కుఁడై రాజ్యమునందు విమనస్కుఁడై యిట్లుండఁగా నెవరో పరరాజులు వచ్చి రాజ్యము నాక్రమింతురని ప్రకృతులు తలఁచిరి. ప్రజలు నట్లే యూహించిరి. కాని వేయియేండ్ల నుండి మగధరాజ్య సైన్యము భారతదేశమున తన పరాక్రమమునకు ప్రసిద్ధికెక్కినది. మంత్రులు సర్వదా నీతిశాస్త్రనిపుణులు. రాజు స్త్రీలంపటుఁడైనంతమాత్రమున రాజ్యమునకు సేఁగిలేదు. ఆ జ్యోతిషము ఫలించు మార్గ మిట్లుండునని యెవ్వరికిని తెలియదు. మంత్రులు మాత్రము రాజ్యము పరహస్తగతము కాదనియే యనుకొనుచుండిరి. అంతియేకాదు: పరహస్తగతము కానీయ మనియే యనుకొనుచుండిరి. భార్యావిముక్తుడైన నందివర్ధనుని దుఃఖమునకు బడబాగ్ని యెందుకలదో, ఆ సముద్రము చాలలేదు. ఒనుజగ్రస్తమైన ఇంద్ర పరాక్రమరేఖ చాలలేదు. అతఁడు బ్రతుకునని యెవ్వరు ననుకొనలేదు. అతఁడా సముద్రమును నిస్తరించెను. అతఁడు మరల పెండ్లియాడు ననుకొనిరి. పెండ్లియాడలేదు. రాజ్యమునకు వేదమరీచియే యధికారిణి కావలసిన స్థితి కలిగెను. స్త్రీ రాజ్యాధికారమును పొందవలయునా ? వలదా ? యన్న ఇట్టి సందర్భములలో ప్రజలెట్టి యూహలు కలిగియుందురో యట్టి యూహలే మగధరాజ్య ప్రజలును పొందిరి. సులభముగా మేము స్త్రీపాలితులము కాఁజాలమని చెప్పవచ్చును. కాని మానవ ప్రకృతియందొక విలక్షణమైన రేఖ యున్నది. రాజును రాజభార్యయు నొకరినొక రంతగా ప్రేమించి యొకరిలో నొకరు చొచ్చుకొనిపోయిననాఁటి లంపటత్వ మెంత ప్రజల కనంగీకారముగా నుండెనో వారి యొక్క పరస్పర ప్రేమభావము నూహించిన ప్రజలకు దానియందలి యనురాగము నభిమానము నంత మిక్కుటముగా నుండెను. అట్టి ప్రేమగల దంపతులకు సముద్భవించిన సంతాన మెంతటి యుదారమో, యెంతటి దివ్యభావనా సమన్వితమో, యెంతటి మధుర లక్షణమో యన్న భావము ప్రజల

యందును ప్రకృతులయందును నిగూఢముగా నున్నది. పై మాటకు వేదమరీచి యాడుది. ఆమె రాజ్యమున కధికారిణి యెట్లగును ? అని యందరనుచుండిరి. అనుచునే చిరునవ్వులు నవ్వుదురు. అన్నవాఁడును విన్నవాఁడును దానిని నమ్మినవాఁడు కాఁడు. వేదమరీచి కాశీపట్టణమున పెరుగుచున్నది. వారణాసీ నగరము ప్రళయము నందైనను మునిఁగిపోనిది. శివజటాజూటికా నర్తకియైన భాగీరథి తన్నగర సౌధ పార్శ్వముల నొరసికొని పావిత్ర్యము విరిసికొని సద్గుణములు మెరసికొని దేవతాలోకము లొరసికొని ప్రవహించుచున్నదికదా ! అచట పెరిగిన వేదమరీచి యెంత పరమోదాత్త ప్రకృతి కావలయును ? తల్లి గర్భమున నెన్నాళ్లుండురో అన్నాళ్ళు వారణాసీ నివాసము చేసినచో మరణవేళ నెడమకు తిరిగి పండుకొనియున్న మానవుని చెవిలో పరమేశ్వరుఁడు వచ్చి తారకోపదేశము చేయునట. తొమ్మిది నెలలు కాదు. తొమ్మిదేండ్లున్నచో ? పందొమ్మిదేండ్లున్నచో ? ఆ జీవి చరితార్థమైనది. వేదమరీచి పందొమ్మిదేండ్లు వచ్చువరకు కాశీ నగరముననే యున్నది. నడుమ నడుమ గిరివ్రజపురమునకు వచ్చుచుండును; పోవుచుండును. ఒకసారి యేడాదికి వచ్చును. మరియొకసారి రెండుమూఁడేండ్లాగి వచ్చును. ఆమె వచ్చుట యాలస్యమైనచో గిరివ్రజ పౌర సంతానము తన్నుఁదాఁ బట్టుకొనలేక పోయెడిది. మా రాణి మము వచ్చి చూచి పోవలయును. ఆమెను దర్శించకుండ మేము మనఁజాలము. ఇంకెన్నాళ్ళు మా రాణి వారణాసీనగరమునం దుండును. ఆమెకు పందొమ్మిదేండ్లు వచ్చినవి. ఆమె వచ్చి తన రాజ్యమును తాను పాలించుకొనవలయును మొదలుగా శిశునాగునివద్దకు తత్పుర ప్రజానాయకులు పోయి చెప్పికొన నారంభించిరి. ఈ ప్రజల యొత్తిడి పడలేక వేదమరీచి యప్పుడప్పుడు గిరివ్రజ పురమునకుఁ బోవును. ఆ పోయినప్పుడు గిరివ్రజము సుమస్రజము, పటవాస సముదయ బాలారుణ ప్రభామిళిత ప్రాతస్సూర్యాతప రమణీయచ్ఛవిసంతాన దంతురిత వాయువీచి సమీచీన పరిమళ సంభార రంభాద్యప్సరోవాక్య ప్రాకట్య విముగ్ధ మనస్కమై, తత్పురీప్రజ నూతనవస్త్రాభరణాలంకృతులై, సెలవులను మీరిపోయిన నవ్వులతోడి మొగములు చేటలంత చేసికొనినవారై రథముమీఁద వచ్చుచున్న రాణిని బలవంతముగా

దింపి పల్లకీ లెక్కించి బజాలు మార్చి మోసికొంచు పండిముగ్గి మధు స్రావముగల పండ్లతో నిండిన మాకంద వనమునందు క్రొత్తగా ప్రవేశించిన వానర సమూహము చేసిన కిలకిలారవముల యార్భాటము కలుగునట్లు విడంబించుచుండిరి. ఈ దృశ్యోత్సవముల దర్శనముచే నందివర్ధనుని మనస్సు శాంతి పొందెను. తనకు పురుష సంతానము లేకపోయినను తన కుమార్తెయే రాజ్యమున కుత్తరాధికారిణి యగును. ఆమె పెండ్లియాడును. తానే పెండ్లి చేయును. ఆమె కడుపున నొక కాయ కాచును. అతఁడు రాజ్యమునకు వచ్చును. ఇదియే కార్తాంతికుల వాక్యములకు ఫలము. తన దౌహిత్రుడు రాజ్యమునకు వచ్చినచో వానిది ప్రద్యోతవంశము కానక్కఱ లేదు. అతనిది మరియొక వంశము. జ్యోతిష మిట్లు ఫలించును. అని నందివర్ధనుఁడు మనసులో నూహించుకొనుచుండెను.

ఇట్లుండఁగా నెప్పటికప్పుడు వేదమరీచి తన రాజ్యమునకుఁ దావచ్చి తన యధికారము తాను స్వీకరించవలయునని మగధరాజ్య మంత్రులయు ప్రకృతులయు ప్రజలయు విన్నపములు ప్రబలమయ్యెను. ఆమెకును తన రాజ్యమునకు తాను పోవలయుననియే యనిపించెను కాని శిశునాగుని వదలి పోలేకున్నది. ప్రజల యొత్తిడి యెక్కువైనకొలఁది వేదమరీచీ శిశునాగులు పరస్పరము వేయి యాలోచనలు చేయ నారంభించిరి. వేదమరీచి యాలోచన కంటె శిశునాగుని యాలోచనయే యధికమయ్యెను.

ఒకనాఁడు మగధరాజ్య మంత్రులలో వృద్ధులైన యిద్దరు వారణాసీ పురమునకు వచ్చి మేము వృద్ధులమైపోయితిమి. మహారాజైన నందివర్ధనుఁడు భార్యావిరహముచేత కుమారికా విరహముచేత చిక్కి శల్యమైనాఁడు. కూతురు వచ్చి రాజ్యము నాక్రమించినంతనే యాయన వైరాగ్యమును పొంది సన్యసింప నెంచినాఁడు. మహారాణీ ! నీవు రాకతప్పదని బతిమాలి బలవంతముచేసి నేను వత్తునని యామెచేత ననిపించుకొని వెళ్ళిరి. వారు వేదమరీచితో మాటాడినంత సేపు శిశునాగుఁ డచ్చటనే యుండెను. ఇట్టి సమావేశములు జరిగినప్పుడెల్ల శిశునాగుఁడు కూడ నుండును. అతఁడెప్పు

డును మాటాడఁడు. ఇది న్యాయమా ? కాదా ? మీరే చెప్పుడని శిశునాగుని వారడుగుదురు. అతఁడు శిరము పంకించి యూరకుండును గాని నోటితో చెప్పనని యనఁడు. ఆ మగధరాజ్య మంత్రులో ప్రజలో వెడలిపోయిన తరువాత శిశునాగుడుఁను వేదమరీచియు కాశీరాజ సౌధాంతర్భాగముననున్న యొక ప్రత్యేకపు గదిలో వేదమరీచి గిరివ్రజపురమునకు పోవుటనుగూర్చి విచారించుటకు కలసికొందురు. వారిద్దరు నొక రెండు గడియలో మూఁడు గడియలో యొకరితో నొకరు మాటాడకుండఁ గూర్చుందురు. చివర కామె దారి నామె బోవును. ఇతనిదారి నితఁడు బోవును. అది వారి చర్చా సారాంశము. ఇట్లు పూర్వ మెన్నియోసారులు జరిగినది. ఈసారి మరల గలిసికొనిరి. సామాన్యముగా శిశునాగుఁడేదియో చెప్పునని యామె యూరకుండును. ఆమె చెప్పునని యతఁ డూరకుండును. 'వేదమరీచీ ! వ్యవహార మిట్లున్నదిగదా నీ వెందుకుపోరాదు ?' అని యతఁ డనునని యామె ప్రతీక్షించుచుండును. అతఁడననే యనఁడు. ఎందుకనఁడు ? ఎందుకనఁడో తనకు తెలియదా ? తనకు తెలియును. అందుచేత తాను బలవంతము చేయదు. తా నేమాటయన్నచో నతఁడేమాట యనునో ? తుదకది విరసమునకుఁ బరిణమించునేమో. ఈ సందర్భము కాని పెరసందర్భములయందు వారిద్దరొకరి నొకరుమాట్లాడుకొనుట యుండనే యున్నది. ఒకరి నొక రాక్షేపించుకొనుట యున్నది. ఒకరి నొకరు నిందించుకొనుట యున్నది. తన జీవితము నతఁడు పాడుసేసెనని యామె యాతని నుపాలంభించి ఏడ్చి తుద కతనిచేత నొకవిధమైన లాలనముపొంది తృప్తియని చెప్పుటకు వీలులేని యొక తూష్ణీంభావము నవలంబించి వెడలిపోవుట కలదు. అట్టి పరిస్థితి గిరివ్రజపురమునకు పోవుటకు సంబంధించిన సమయములయం దెప్పుడును జరుగలేదు. ఇపు డామెకు పందొమ్మిదేండ్లు వచ్చినవి. ఆమెకుఁగూడ నెడలోఁ దానుపోయి తన రాజ్యమును దాను సంబాళించుకొనవలయునని యున్నది పోవలదని యున్నది. పోయి లాభము లేదని యున్నది. అచ్చటికిఁ బోవుటకంటె తా నాత్మహత్య యేల చేసికొనరాదు ? ఆత్మహత్య చేసికొన్నచో జను లేమనుకొందురు ? దానికి హేతువేమని చెప్పికొందురు? దానికి శిశునాగుఁడు హేతు వనుకొందురేమో ! మగధరాజ్యము పెద్దది.

కాశీరాజ్యము చిన్నది. మగధ సైన్యము వచ్చి కాశీరాజ్యము నాక్రమించు కొనునేమో ! శిశునాగుని సంహరింతురేమో ! సంహరించినచో సంహరింపనిమ్ము. అతఁడు నిజముగా సంహరింపఁబడఁ దగినవాఁడే. అచ్చముగా దోష మతనిదా ? తనది మాత్రము కాదా ! ఆ మహా పాపములో తాను తక్కువ చేసినదా ? తక్కువే చేసినది. యథార్థముగాఁ దనచేత నా పాప మతఁడు చేయించెను. తాను చేసెనా ? లేదా ? తన యంగీకారమున్నదా లేదా ? తత్కాలమున సుఖాశ తన్నుఁ బట్టుకొన్నదా ? లేదా ? అతఁడెంత పాపియో తాను నంత పాపిని. అందుచేత మగధసేనలు వచ్చి కాశీరాజ్యము నాక్రమించరాదు. ఈ మహాపాపము బహిర్గతము కాకుండుటకు తాను గిరివ్రజపురమునకుఁ బోవలయును. రాజ్యాధికారమును స్వీకరించవలయును. తాను వెళ్ళినచో శిశునాగుఁడు బ్రతుకగలఁడా ? శిశునాగుని యూహ లెట్టివో తనకు తెలియవు. అతఁడు చెప్పఁడు. ఇందులో మరియొక యాపద కలదు. తాను గిరివ్రజపురమునకుఁబోయిన తన తండ్రియు తన మంత్రులును తన కిదివరకే యెన్నో సంబంధములు మాటాడి యుంచిరి. వారిలో నెవరినో యొకరిని తాను పెండ్లియాడక తప్పదు. తాను పెండ్లియాడుట శిశునాగుఁ డంగీకరించఁడు. తాను పెండ్లియాడినచో శిశునాగుఁడు విషముత్రావి చచ్చును, లేదా కత్తితో పొడిచికొని చచ్చును. లేదా యేదో సాకుపెట్టి తాను గిరివ్రజ పురమునకువచ్చి తన్ను కత్తితో పొడిచి చంపి తాను పొడిచికొని చచ్చును. ఇంతకును దానే పెండ్లియాడుట కిష్టపడుటలేదు ? తా నెందుకు పెండ్లియాడవలయును ? ఇది రెండవ పాపము. తాను పెండ్లియాడదు. పెండ్లియాడక యేమిచేయును ? తండ్రి కేమి సమాధానము చెప్పును ? ప్రజల కేమి సమాధానము చెప్పును ? తన యంతరాత్మలోఁ దనకుఁ దానేమి సమాధానము జెప్పికొనుచున్నది ? ఏమైనను సరే. ఈసారి తమరిద్దరు నా సౌధాంతర్భాగమున నీ సంగతినిగూర్చి చర్చించుటకు సమావేశమైయుందురు ? పూర్వమువలె కాదు. తానే మాటాడును. ఏదో తేల్చికోకపోయినచో మరల మగధరాజ్య మంత్రులు పూర్వమువలె కాదు. నాల్గయిదు దినములలో మరల వత్తుమని చెప్పిపోయిరి. వారు రాకముందే నిర్ణయ మేదో జరిగితీరవలెను. కనుక తానే మాటాడును అనుకొన్నది. కాని గుండె దిటవు చాలలేదు. ఇద్దరును చాలసేపు నిర్వాక్కులై కూరుచుండిరి. అది యలవాటే, కొంత సేఁపటికి శిశునాగుఁడే ముందు లేచిపోవును. అతఁడు లేచిపోవుననగా నొక యరగడియకు మున్ను వాని శరీర [illegible]ము వాఁడు లేచిపోవుట కుత్సహించుచున్నాఁడన్న విషయమును చెప్పును. అట్లు జరిగినది. వేదమరీచి మేల్కొన్నది. మాటాడినది. 'శిశునాగా ! నేను మగధరాజ్యమునకు పోవలయును' అన్నది. శిశునాగుఁడు "నీ యిష్టము" అని వెడలిపోవుటకు లేచి నిలుచుండెను. నిలుచుండుటయు బయలుదేరుటయు రెండు కార్యములు కాకుండ నిలుచుండుటయే బయలుదేరుటగాఁ జూచి యామె యతని చేయిపట్టుకొని నిలబెట్టెను. "ఇది న్యాయము కాదుకదా ! నేను పోకపోయినచో మరల నాల్గు దినములలో వారు వత్తురు. ఇది యప్రతిష్ఠకు హేతు వగును. నాకు పందొమ్మిదేండ్లు వచ్చినవి. నా తండ్రికి ముద్దు మురిపెములు దీర్చిన దాననుగాను. రాజ్యమునకు త్తరాధికారిని సమకూర్చిన దాననుగాను. ప్రజలను సంతోషపెట్టిన దానను గాను. జరాసంధుఁడు పాలించిన ధరాఖండమునకు నప్రతిష్ఠను తెచ్చినదాననుగాని ప్రతిష్ఠను తెచ్చిన దాననుగాను. నీ వేమందువో నాకు తెలియును ? నీవు జరాసంధుని సంతానమవుకావు. ప్రద్యోతుని సంతానము. ప్రద్యోతుఁడు బార్హద్రథ వంశస్థుఁడు కాఁడు. వాఁడు మునీకుని కొడుకు. మునీకుఁడు సామాన్యుఁడు. ప్రద్యోతుఁడు రిపుంజయుని కూతుని పెండ్లియాడెనేకాని వాని కొడుకైన పాలకుఁడు రిపుంజయుని దౌహిత్రుఁడు గాడు. బార్హద్రథ వంశమునకును నీకును సంబంధములేదు. మఱల నట్టే [illegible]మ్మ ? నీవిట్లు వాదింతువు. నాకుఁ దెలియును. మరల నట్టే యీ మగధరాజ్యమున నేల సంభవింపవలయును ? ఎట్లు జరుగునో ! ఎట్లు జరుగనో మనకెందుకు ? నీదొక వేదాంతము. మన యిద్దరి బ్రతుకులకుఁ [illegible] మనకు వేదాంత మెందులకు ? మనము చెడిపోయితిమి. నీవు నన్ను [illegible]చేసితివని నేనన్నచో నీకు గిరివ్రజపురమునకు చుట్టున నెన్ని పర్వతము లున్నవో యంత కోపము వచ్చును. నే నా మాట యనబోవుటలేదు. [illegible] ప్రయోజనము లేదు. నీవు నన్నాక్షేపింతువు. నాదికూడ దోషమందువు.

దోషము నా యందు లేనేలేదని నేనన్ను. ఓయీ ! ఒక నది ప్రవహించు చున్నది. దారిలో నొక పర్వతమున్నది. ఆ నది వచ్చి పర్వతమును కొట్టు కొన్నది. అచట పర్వతముండుట దోషమా ! ఆ పర్వత మచ్చట నుండ వలయునని తాను గూర్చున్నదా ? ఈ పర్వతమున కెదురుగా నేను పోదు నని యా నది సంకల్పించినదా ? ఇది మన యిద్దరి పాప బుద్ధ్యనుకూల స్వభావ చర్చ. వాని నన్నింటి నట్లు బెట్టుము. నేను మగధరాజ్యమునకు [illegible] బోదును. వెళ్ళిన తరువాత నక్కడి వ్యవహారము లెట్లుండునో నాకుఁ దెలి యును. నీకు దెలియును. మన యిద్దరి రహస్యమునకు నెప్పుడో నెక్కడో యొక చివరయని యుండవలయును. ఆ చివర దానియంతట నది సంభ[illegible] వించదు. దానికి మనమే తుది నేర్పరచవలయును. అది ఎట్లుపరిణమించునో మనకు దెలియదు. పరిణామ ఫలమేదైన గానిమ్ము. నేనిప్పుడు పోకతప్పదు. నీవు వలదనరాదు. ఏదియైనచో నది గానిమ్ము. నేను దానికి సిద్ధము. నీవును సిద్ధముకమ్ము."

3

"ఆ రాజ్యముమీఁద నంత ప్రేమ యెందులకు ? శరీరమున్నది. మనస్సున్నది. శరీరముతో నొక భోగ మనుభవించవచ్చును. మనస్సుతో [illegible] వేయి భోగము లనుభవించవచ్చును. ఈ శరీరములేనిచో మనస్సు లేదు. శరీరముతో వచ్చిన మనస్సునకు శరీరమునకంటె నెక్కువ ప్రాముఖ్య[illegible] మెందులకు ? నిజముగా సుఖమన్నచో శరీరమునకు సంబంధించినదే సు[illegible] మగును. మనస్సులేనిచో శరీరముతోడి సుఖము మాత్ర మెట్లనుభవించ[illegible] గలఁడని కొంద రందురు. శరీరమునంటికొని మనస్సున్నది. శరీరము[illegible] మనస్సును రెండు కావు. ఒక్కొక్కపుడు మనస్సు లేకుండకూడ శరీ[illegible] ముండవచ్చును. ఉన్మత్తు లున్నారు. వ్యాధిగ్రస్తు లున్నారు. వారి శరీ[illegible] ములు మనస్సునకు సంబంధములేకుండ పనిచేయవచ్చును. అందుచేత ని[illegible] రెండును విడివిడివని చెప్పుటలో తర్కపు గడుసుఁదన ముండవచ్చునుగా[illegible]

[illegible]ార్త్ర ముండనక్కరలేదు. ఈ శరీరములో నెవఁడో యొకఁడున్నాఁ[illegible]డము. వానికే శరీరము కలదుగాన వానిని 'శరీరి' యందము. వాని [illegible]టిపేరు శరీరి. శరీరము కలిగియుండుట వానికి ప్రధాన లక్షణము. [illegible] యీ శరీరముతో వాఁడు సౌఖ్యమును సంపాదించును, ఈ శరీరము [illegible]వే వాని మనుగడ. అట్టి శరీరమునుండి ఏ సుఖము ననుభవించు [illegible]డో ఆ సుఖముకంటె మనోజన్యమైన సుఖ మధికమనుట శరీరి [illegible] శబ్దముయొక్క యర్థమును సరిగా భావించకపోవుట. వేదమరీచి [illegible]కంటె తన రాజ్య మెక్కువ దనుకొన్నది. మంత్రులు వచ్చి నీవే మా [illegible]వి. నీవు లేకుండ మగధరాజ్యము లేదు. ప్రజలు నీకోస మత్తెత్తి [illegible]చున్నారు మొదలైన మాటలు చెప్పిరి. ఆ రాజ్యము, ఆ భోగము, [illegible] మాటలలోని వ్యామోహము తన శరీర సుఖముకంటె నెక్కువని యని [illegible]. ఇది శరీరికి శరీరముయొక్క ప్రాధాన్య మెరుఁగనితనము. ఆ [illegible] మంత తీపియా ? ఆ రాజ్యము పోయినచో నేమి చేయును ? ఎన్ని [illegible] పోవుటలేదు ? రాజ్యములు స్థిరములా ? మరియు మగధ [illegible] నందివర్ధనునితో ప్రద్యోత వంశాంతమగునని పెరరాజుల గొడుగు [illegible] పోవునని కార్తాంతికులు చెప్పుచునే యుండిరి. ఇది పంద్రెండు [illegible] యేండ్ల నాటినుండి వచ్చుచున్న ప్రథ. దానియం దవిశ్వాసము నెర [illegible]ను నూట యిరువదియేండ్ల క్రింద బార్హద్రథ వంశము పోయి [illegible]వంశము మగధరాజ్య సింహాసనము నాక్రమించుకొనెనని చెప్పఁ [illegible] మాట యథార్థమైనది. దాని బలము దీనికిని గలదు. ఈ వేదమరీచి [illegible]. క్రొత్తలో మరిపెముకొలది మాగధు లీమెను రాజ్ఞిగా నంగీక [illegible] రనుకొందము. ఈమె వివాహమాడదు. ఎందుకాడవని ప్రశ్నిం[illegible]. ఏమి సమాధానము చెప్పును ? వివాహ మాడనిచో నీమెకు సంతా[illegible] కలుగదు. రాజ్యమునకు వారసులెవ్వరు ? ఎవ్వనినైన పెంచికొనునా ? [illegible] లీమెను దత్తత చేసికొమ్మందురా ? ఇప్పుడీమె పందొమ్మిది [illegible]ది ? ఇంక కనీసము ముప్పది యేండ్లయిన దాటకుండ దత్తత [illegible]క్తి రాదు. ఈ ముప్పదియేండ్లలో దినదినము వివాహము చేసికొమ్మని [illegible] లీమెను బలవంత పెట్టుదురు. ముప్పది మూఁడువందల యరువది

దినము లీమె యీ యొత్తిడికి తట్టుకొనఁగలదా ? అప్పుడప్పుడు వచ్చి నన్ను చూచిపోవుచుండునా ? కాక నేనే పోయి యామెను చూచి వచ్చు చుండవలయునా ? ఆమె యెవనినో పెండ్లియాడక తప్పదు. గరళము మ్రింగించినట్లు వేదమరీచి చేతఁ బెండ్లియాడింతురు. అది యేమిచేయును? ఎట్లాడును ? నా కర్థమగుటలేదు. మా యిద్దరి పరిస్థితి యెట్టిది ? మా ప్రమాణము లెట్టివి ? మా పాప మెట్టిది ? ఈ పాపములో మే మొక గట్టి ముడి కట్టితిమి. ఆ ముడి త్రెంచరానిది. సర్వ పాపములకు మూలభూత మైన ముడి. ఈ పాపమును మేము సమర్థించుకొనవలయును. ఈ పాపము నందు మేము జీవశక్తులను మహాంధకారమునందు మునిఁగించవలయును. ఈ పాపము మహాంజనముగా నిర్మించి మా యొడళ్ళఁ బులిమికొని మేము పిశాచ తాండవము సేయవలెను. మా తాండవము మాకే తెలియును. పరు లకు తెలియదు. అచ్చరవోని వేదమరీచియొక్క దేహ ధాళధళ్యమునందు, రాజకుమారుఁడైన శిశునాగుని రాజవంశ మర్యాదానుకూలమైన వేష భా ణాదులయందు, లోకమా యంజన ప్రభలను చూడలేదు. ఆ యంజన ప్రభలు మా యిద్దరికే కనిపించును. పెద్ద శిలలుగా నేర్పడిన యా కాటుక తెరల్ల నడిమి భాగములో మేము దూరి యుంటిమి. అది మా త్రెంచరాని సంబంధము. జ్ఞానముతో కూడిన సంబంధములో పుణ్యముతో కూడి సంబంధములో నెడ ముండును. పాప సంబంధములో నెడముండదు. అ యంతటి చిక్కన. నాలుగు చెసల నదుముకొని క్రిక్కిరియునట్లుగా ప్ర క్షణ సముపజాయమాన మహాభయ విచిత్రానుభూతిమయమైన యొక పా సంబంధము లోకములోని సర్వమైన యజ్ఞానమునకు మూలకందమువంటి దానిని మే మిరువురము కౌఁగిలించుకొన్నాము. ఆ పాపము మా యిరువు శరీరములయందు ప్రత్యణువునందు బహిరంతఃప్రదేశముల నత్తుకొని విడ దీయరానిదిగా నున్నది. వేదమరీచి వెడలిపోవునని నే ననుకొనలేదు ఆమెకుఁ దన తండ్రియొక్క రాజ్యము నంతటి మమకార మెందులకు ఈ మహాపాపమునకు నా మమకారమున కేమి సంబంధము ? ఈ పాప శరీరము నంటుకొని యున్నదాయెను. ఇది యిచ్చటి నిచ్చటనే బుగు

కొని సగులుకొని తగులుకొన్న వహ్నిచేత తెగులుకొన్న చిత్తముచేత తెప్పరిల్లుకోరాని యొక పరిస్థితి. రాజ్య మనుభవించవలయునన్న భోగాశ తో సంబంధము లేనిది. శరీరముయొక్క యచ్చమైన పాశవమైన, పాపభూయిష్ఠమైన సృష్ట్యధోగతమైన యొక భావమునకును, మనస్సునం తెరపి గలిగి బహు ప్రజా సుఖసమ్మిళితమైన భావనతో కూడుకొనిన సంస్పర్శ కలిగిన ధర్మసంబంధమైన రాజ్యాధికార వాంఛకు నెంతటి ? అది యెచ్చటనో స్వర్గలోకపు పొలిమేరల లోనిది. ఇది నరక లోకపు నడిమి ప్రదేశమునఁగల మూల సౌధములోని యంతఃపుర ప్రదే శము వంటిది.

"నేను వలదనలేదు. అందుకని వెళ్ళినదా ? నేను వెళ్ళుమనలేదు. అందుచేత వెళ్ళరాదు. ఇదివర కెన్నిసార్లు మగధరాజ్య మంత్రులు వచ్చి మే మిద్దర మా ప్రసంగము చేయుటకు నేకాంతముగా కూర్చుండెడివారము? ఏమియు పలికెడివారము కాదు. పలుకుట కేమియున్నది ? మా యిద్దరి మన స్సులకును మా ప్రమాణములయు, నస్మదనుబంధములయు, అస్మత్సంబం ధము యొక్క పరమాధోలోక నివసన స్థితియు గట్టిగా తెలియును, మాటా డుట కేమియున్నది ? అట్లే మొన్నను జరిగినది. తానేదో యుపన్యాసము చెప్పినది. పోదునన్నది. అట్లా పూర్వ మెన్నడు ననలేదు. నా కాశ్చర్య మైనది. బహిః పరిస్థితుల యొత్తిడిచేతఁ దాత్కాలికముగా చీఁకటి యొత్తి గిలవచ్చు ననుకొంటిని. అరే ! ఈ చీఁకటి వెలుఁగు రేకలచేత తాడితమై విశ్లథము కాఁదగినది కాదే. అచ్చటికి వెలుఁగురేకలు రానే రాకూడదు. ఆ యంచులందు వెలుఁగు రేకలు తాకినను తక్కిన చీఁకటివలె నీ చీఁకటి చెదరిపోవునది కాదు. ఇది శిలాభూతమైన యాంధ్యము. చీఁకటి కొండ మీఁద సూర్యుఁడు పడి యేమిచేయును. ఆ నల్లఁదనమును మరింత నల్లఁ దనముగా ప్రకాశింపఁ జేయఁగలఁడేమో కాని కొండయొక్క నల్లఁదన మును విరువలేఁడు. కొండగా కట్టిన మా పాపపు చీఁకటి యిట్లు వేద మరీచి యొక్క రాజ్యాధికార వాంఛ చేత బెల్ల యూడిపడునని నే నను కొనలేదు.

"నాలు గెఱ్ఱని గుఱ్ఱములు కట్టిన రథము. సహదేవుఁడు పార్థుని మీఁది విరోధముతో నతడు శ్వేతవాహనుఁ డగుటచేత తా నరుణ వాహను డనిపించుకొనుటకు తన బండి గుఱ్ఱము లెఱ్ఱవానిని చేసెను. నాఁడు మొదలు బార్హద్రథ వంశముననేగాక ప్రద్యోతులుకూడ నా సంప్రదాయమునే పాటించుచు వచ్చిరి. ఆ యెఱ్ఱని గుఱ్ఱములు కట్టిన తేరిమీఁద మంత్రులు వేదమరీచిని తీసికొనిపోయిరి. అది రాజ రథము. చండీపతాకాభిరామమైనది. రథము ముందర నేనుమీఁద రాజ ఖడ్గమును నడిపించిరి. ఆ యేనుఁగు పరంపరా ప్రాప్తమైనది. అది సుప్రతీక సంతానము. మరియు నెన్నియో మగధరాజ్య మర్యాదలతోడి భోగములతో నామెను తీసికొనిపోయిరి. ఆ యెఱ్ఱని గుఱ్ఱములు కట్టిన రథముమీఁద, పరంపరగా వచ్చుచున్న బార్హద్రథ పూర్వరాజ చరిత కథా చిత్రములచేత నలంకరింపఁబడిన తిరిగి తిరిగి మణులలో బంగారముతో నామా చిత్రములను నిత్య ప్రత్యగ్రములుగా సంస్కరించుటచేత కనులు మిరుమిట్లు గొలుపుచున్న రథముమీఁద. నిత్య పరిపోషణచేత నీగకాలు జారెడి నునుపు గలిగి బహు మణి విచిత్రమైన బహువర్ణ రమణీయ పీతాంబర మనోజ్ఞమైన గుఱ్ఱాలు కట్టిన రథముమీఁద నా నెక్కి వెడలుటకు వేదమరీచియొక్క మనస్సులోని వ్యామోహమెట్టిది? ఆ రథముమీఁద నెక్కి పోవలయునని యాశపడినది. పూర్వము జరాసంధుఁడు భూమియందు కల సర్వ రాజులను జయించి వారిని దెచ్చి బందీ చేసి దిన దిన మొకొక్కని చండీదేవికి బలి యిచ్చుచు నే కత్తితో నరకెడి వాఁడో ఆ కత్తి మగధ రాజుల రథము పోవుచుండగా ముందు చనుచున్న యేనుమీఁద బార్హద్రథవంశ మహాప్రతాప పతాకగా ముందు సాగింపఁజేయుట మరియొక మహాభోగమని మహా మగధరాజ్య సింహాసనస్థుల యభిప్రాయము. ఆ యభిప్రాయమే వేదమరీచికి కలిగినది. నందివర్ధనుఁడు ముసలివాఁడైనాఁడు. ఆయన ఇంకెన్నాళ్ళు బ్రతుకునో తెలియదు. వేదమరీచి గిరివ్రజము చేరినంతనే యాతఁడు వానప్రస్థాశ్రమము స్వీకరించునేమో! ఈ వేదమరీచికి రాజనీతి తెలియునా? నా మర్యాదలు తెలియునా? అంతఃపుర మర్యాదలు తెలియునా? నాతో నాడుకొనినది. ఉద్యానవనములోని వంద పుష్పముల పేర్లు తెలియును. చల్లని గాలి కెరటముల తాకులలోని భిన్న భిన్న స్పర్శ

[illegible]ములు తెలియును. కోకిలల కూఁతలోని మాదక లక్షణము తెలియును. సీలమండల లోతు సికతా ప్రవాహముల నంచరించు చిరు చేపల [illegible] మీసాల తళ తళలు తెలియును. మే మిరువురము పోయి గంగానది నెప్పుడును స్పృశించలేదు. గంగలోనుండి చెడునీళ్ళుకూడ బుద్ధిపూర్వకముగా త్రాగలేదు. ఎప్పుడో ముప్పదియో నలుబదియో యేండ్లు దాటిన తరువాత నిద్దరము కలసి పాదములయందు మమ్ము నీళ్ల పైకి తేలించ [illegible] రాళ్ళు గట్టుకొని గంగలోనికి దిగి నడచిపోవుద మనుకొంటిమి. [illegible] మమ్ము తేల్చలేదు. అందుచేత మేము తేల్చఁబడ నెంచలేదు. అంత [illegible] గంగానదిని తాకవలదని ప్రతినలు చేసికొంటిమి.

"వేదమరీచికి రాజ్యాశ యెందులకు? మంత్రులు వచ్చి బలవంతము చేసినారని తాను మెత్తఁబడినదా? మెత్తపడెడు లక్షణమే సన్నిహితము కాకుండ నుండిన యొక విచిత్ర పరిస్థితియందున్న జీవి యెట్లు మెత్తఁబడును? అది యసంభవమైన విషయము సంభవమైనది. అనఁగా వేదమరీచి మా నడుమఁ గల పరిస్థితులచేత నెట్టి రూపు కట్టవలయునో అట్టి కట్టలేదని యర్థము. ఈ పాపము నాయందు సాధించినంత ద్రఢిమ ఆమెయందు సాధించలేదనియా? అధిక పాపము నాది. నా పాపపు టూహల యొత్తిడిచేత నామె మనసు మృదూకృతమైనదనియా? ఆ దోషము నాయం దధికముగా నారోపించుటయా?"

ఇట్లూహించుచు శిశునాగుఁడు సాయంకాల ప్రతీచీదిశా సమావృత [illegible]లాంభోధరచ్ఛటా పరితాడిత పశ్చిమ దిక్పరివ్యాప్త నీలకాంతి గహ్వరములయందు చొచ్చుకొని పోవుచున్న వానివలెఁ దద్దిశా ప్రమాతుఁ డగుచుండెను. రాజకుమారుఁడు కాలినడకన బయలుదేరుటకు సేవకులు తత్తరపడి రథము సజ్జము చేయుటకు ననుసరించి వచ్చుటకు నొకరి నొకరు కనుసన్నలతో హెచ్చరించుటకు నాయత్తపడుచుండిరి. శిశునాగుఁడు కోటగవను దాటి వెడలిపోయెను. అతని పోవుచున్న లక్షణములలో తదనుసరణమతని [illegible]మతమని తెలిసెను. వారిలో వారే తాము వెనుకకు తగ్గిరి. శిశు

నాగుఁడు భాగీరథి ప్రవహించని ఇతర దిశాభిముఖముగా పోవుచుండెను. రాజు కొడుకు కాల్నడఁ బురివీధులందు పోవుట పలుమంది పౌరులచేఁ సామీప్యమునందు శిరసులు వంచుకొనుటయు, కొంత దవ్వు పోయిన తరువాత వెనుతిరిగి నివ్వెరపోయి చూచుటయుఁ జేయించినది. శిశునాగుఁడు పురముయొక్క చిట్టచివరి ఇల్లుఁ గూడ దాటిపోయెను. దాటిపోయిన తరువాతఁ గ్రమముగా చీఁకట్లు బలియఁజొచ్చెను. ఇంతలో తిరిగివచ్చునను కొన్న రాచకొడుకు ఎంతలోనను రాకపోవుటచేత ననుసరించని సేవకుల యెడఁదలు కళవళ పడెను. శిశునాగుఁడు పోవుచుండెను. చీఁకట్లు ముదురుచుండెను. ఎరుపు చిక్కఁగా నంటుకొన్నచోటఁ బొలములో గట్టిన వరిదుబ్బు ముదిరి నలుపెక్కినట్లు తరిగిన యూచ మరునాఁటికి బిరుసెక్కి చేతుల కంటికొనునట్టి శ్యామలత్వమునకుఁ దిరిగినట్లు, పాంసులా సాయంకాల విటప్రతీక్షా శకలితాపాంగ సన్నిహిత గాఢాంజనరేఖ యట్లు, బ్రహ్మదండి గింజ నూనెచేత బిరుసెక్కి నునుపెక్కి యొక మెత్తదనముతో పొడిపొళ్ళాడు మాతంగకన్యా శిరోజములట్లు, దుష్ట భర్తృదత్తగాఢ చపేట వికృతాసృగ్ఘనీభవద్బిందు సంచయ సమాలోకిత సాధు భార్యా సితచ్ఛటాకలిత మృదుకపోల దృశ్యమాన శలాకారేఖయట్లు, కలిపురుష వికటాట్టహాస విపరీత కాంతిరేఖా ప్రసారమట్లు, ఆదర్శనీయాగ్ని సంజనిత బహు ధూమరేఖా సమాహారఘాత నీలమేఘమునట్లు, ఇదమిత్థమ్మని నిర్ణయింపరాని స్పష్టతలేని చిక్కపడిన కలుష భావముల కలయికచేత కలిగిన యొక యూహా పటమువోలెఁ జీఁకట్లు క్రమ పరిణామమును పొందెను. శిశునాగున కా ప్రదేశములన్నియు పరిచితములే. నేఁ డపరిచితములవలె నున్నవి. ఆ చీఁకటిలోఁ దూలుచు లేచుచు నతఁ డట్లే పోవుచుండెను. అత డేదిశగా పోవుచున్నాడో యతనికి దెలియదు. ఎంత దవ్వు పోయినాడో తెలియదు. యదభిముఖముగా పోవుచున్నాడో తెలియదు. కొంత ప్రొద్దుపోయినది. ఆతనికి దవ్వున నొక చిన్న నిప్పువలె కనిపించినది. అచ్చట నెవ్వరో మనుష్యులుండవచ్చునని దానిని గూర్చి నడువ నారంభించెను. ఆ యగ్ని కొంత సేపు కనిపించుచున్నది. కొంత సేపు కనిపించుట లేదు. మరల గనిపించువరకు నట్లే నిలుచుండి మరల నడచుచుండెను.

ఒకచోట చిన్న నీటిపడెలో బడెను. ఆ నీరు స్వచ్ఛమైనదా ? పంకిలమైనదా ? ఎట్టిదో తెలియదు. తాను కట్టిన వసనము తడిసెను. అతనికి వెనుదిరిగి పోవలయునన్న యూహయే రాలేదు. వెనుదిరిగి పోఁదలచికొన్నను వానికి వెనుకతట్టేదియో తెలియదు. తన దేహమునకు వెనుకతట్టు కలదు. ఆ వెనుక నేమున్నదో తెలియదు. తాను ముందరికి బోవుచుండెను. అదియే వెనుకతట్టేమో ? ముందర వెనుక అన్న యీ రెండు మాటలు తన శరీరమునకు సంబంధించినవి మాత్రయే యయ్యెను. తా నెచ్చటనుండి వచ్చెనో తా నెచ్చటికి పోవుచుండునో తద్భావములయొక్క స్వరూపాభిజ్ఞానము కలవానికి వెనుక ముందరలన్న శబ్దములకు లౌకికార్థము కలదు. వేరే యుద్ది[illegible]ము కలదు. తా నెక్కడ నుండెనో తెలియనివానికి వెనుక ముందరలు శారీరక సంబంధములైనవి. అట్టి యయోమయస్థితిలో దూరముగా కనిపించుచున్న నిప్పు వెనుకయైనను ముందరయైనను నిస్సందేహముగా ముందరయే. తదభిముఖముగా పోవుటయే చేయఁదగినది. మరియొకటి లేదు. ఆ యగ్ని కొంత సేపేల కనిపించును ? కొంత సేపేల కనిపించదు ? ఎవడైనను కూర్చుండి తిరిగి తిరిగి యెండుటాకులో యెండుకనవో వేసి దానిని ప్రజ్వలింపఁ జేయుచుండెనా ? వాఁడేదైన పొదలో కూర్చుండెనా ? ఆ పొదను గ్రమ్మిన యాకులు గాలికి తొలగినపుడు కనిపించి తొలగనపుడు కనిపించుటలేదా ? ఆ యగ్ని యొక పల్లములోనుండి చీకటిలో దనకు తెలియకుండ తాను మెట్ట పల్లములయందు నడచుచుండుటచేత మెట్ట ప్రదేశమునం దున్నప్పుడు కనిపించి పల్లమునకు దిగినప్పుడు కనిపించుటలేదా ? తాను కొంతదూరము నడచెను. ఆ నిప్పు తనకుఁ గొంత దగ్గరకు రావలసియుండెను. మొదట నెంతదూరమున్నదో యిప్పుడు నంతియే దూరమున్నట్లున్నదే. దూరమనునది నడచుటచేత తగ్గవలయును. తన మనస్సులో నున్న దూరభావమునకు తగ్గుట లేదేమో ! ఆ దూరభావ మెప్పుడు నిట్లే యుండునేమో ! ఆ దూరభావమునకట్టి లక్షణము కలిగియున్నచో దాని దూరము దూరము కాదు. అది దూరముగా నున్నట్లుండునుగాని నిజముగా దగ్గర నున్నదియే. కనుక తాను నిప్పుదగ్గరకు వచ్చియే యుండవలయును.

మరియుఁ జీఁకటిలో వట్టి బయలు ప్రదేశమున నిర్జనమైనచోట మాటిమాగ
కనిపించు నిప్పు దగ్గరకుఁ జేరినవేళ కూడ దూరమందున్నట్లే కనిపించును.
సరిగా దాని దగ్గరకు వెళ్ళెడువరకు నది దూరమునందున్నట్లే యనిపించును.

శిశునాగుఁడా యగ్ని దగ్గరకు బోయెను. అనఁగా నది దగ్గరకు
వచ్చెను. ఆ యగ్ని వట్టి యగ్ని కాదు. దాని కెదురుగా నొక పురుషుడు
కూర్చుండియుండెను. ఆ యగ్నియొక్క కాంతి వాని మొగముమీద పడు
చుండెను. వాని మొగము పిశాచ వదనమువలె నున్నది. శిశునాగుఁడు
భీరుఁడు. అతడు భయపడలేదు. అతడు కత్తి కూడ చేతిలో లేకుండ
వచ్చెను. శిశునాగుడా యమమహిషము నైనను తన బాహువులతో దాని
కొమ్ములు పట్టికొని విదిలించగలవాడు. అతడు భయపడలేదు. ఆ పురు
షుడు తలయెత్తి శిశునాగుని వంక జూచెను. నిలుచున్న శిశునాగుని మొగము
వానికిఁ గనిపించలేదు. శిశునాగుని యూరుభాగమునందలి దుస్తులుమాత్రము
వానికి గొంత లీలగా కలిపించెను. కాని తలయెత్తిన యా పురుషుని శిరో
భాగమంతయు శిశునాగునకుఁ దెలిసెను. వానికొక వికృత జటాభాగ
మున్నది. ఆ జటలు త్రాళ్ళుగాఁ బేనికొని యున్నవి. వాని గొంతు పొడుగు
మొగము కోల, చెక్కిళ్ళు లోనికి త్రోసికొనిపోయి యున్నవి. కన్ను
లెఱ్ఱగా నున్నవి. కనుబొమలమీఁది వెంట్రుకలు ధూసర వర్ణములై దుబ్బు
కట్టి యున్నవి. కనుబొమ్మలపైని గుమ్మైన వెంట్రుకలు కనురెప్ప చివర
దీర్ఘములై మీసములవలె మెలితిరిగి యున్నవి. కన్నులు కనిపించుచున్న
కనుక, తలయెత్తినాఁడు గనుక, జడలాడుచున్నవి కనుక వాని యందు
ప్రాణము లాడుచున్నవని తెలిసెను. లేనిచో నదియొక సత్వగస్థిపంజరము
పిశాచములకు భయపడునంత భీరుఁడు కాఁడు శిశునాగుఁడు. వాడు పిశా
మును కాదు వాఁ డెత్తిన తల మరల వంచెను. అచ్చటనున్న యగ్ని
చాల స్వల్పమైనది. చిదుకులమంటకూడ కాదు. అదియొక కఱ్ఱ. దాని
నుండి యొక సన్నని ధూమరేఖ వెలువడుచున్నది. ఆ కఱ్ఱను పురుషుడు
మరల మరల నిప్పుతో ముట్టించుచున్నాడు. అగ్ని దానియందు సంయోజిత
మైన సమయమునందు నా కొష్ఠ మొక సన్నని ధూమరేఖను వెలార్చు

చుండెను. ఒకటి రెండు నిమేషము లటు నిప్పుగానుండి మరల మరల
పోవుచున్నది. ఆ యగ్నికి నిజముగా దీప్తి యుండవలసిన యవసరము
లేదు. ఒక కాష్ఠమునందున్న యగ్ని కంత దీప్తి రాదు. ఆ దీప్తి లేనిచో
వాని మొగమును శిరమును నిరూపింపబడవు. ఆ కట్టె యేమి కట్టెయో ?
మాటి మాటి కారిపోవుటయేమి ? మరల మరల వెలిఁగింపఁబడుటయేమి ?
మగ్నివంతమగుటయేమి ? తత్కాల నిర్గమ ధూమరేఖా సహిత
యేమి ? ఆ పురుషుఁడా ధూమరేఖను తా నొక గొట్టముతో పీల్చు
చుండెను. వానికి తద్ధూమరేఖాపానమునం దున్నంత శ్రద్ధ యెదురుగా
న్న పురుషు డెవరా యన్న విషయమునందు కలుగలేదు. వాఁడు
మరి యెవ్వఁడైనను నీ వెవ్వఁడవని యడుగును ? వాఁడు భయపడ
చెప్పవలసిన యవసరమును లేదు. త్వఙ్మాత్రాపరిశిష్టమైన యస్థి
మునకు భయమెందులకు ? కాని వానియందు ప్రాణమున్నదిగదా !
ప్రాణ మున్నంతసేపు భయమున్నది. భయము బహిః పరిస్థితుల నాశ్ర
యించి యుండదు. ప్రాణము నాశ్రయించి యుండును. వానియందుఁ బ్రాణ
మున్నది. వానికి భయమున్నది. శిశునాగునియందుఁ బ్రాణమున్నది. శిశు
నాగునకు భయమున్నది. శిశునాగుఁనకు భయములేదు. వానికి భయము
భయములేదన్నమాట కర్థమేమనగా దన బాహుబలముచేతఁ దా
యాపదనైనను నెదుర్కొని సమర్థించుకొనగలనన్న ధైర్య మితని
యు, నాకేమి పోవునన్న యొక నైరాశ్యము, లౌకికమైన పరమ
స్థితియు వాని కుండుటయు అందుచేత నిద్దరు ధైర్యవంతులు, నిర్భ
కాదు. ధైర్యము భయమును తొలగఁబెట్టును. భయము నంకురించ
చేయలేదు. పైగా భయ మంకురించునది కాదు. నిత్యమైనది. సహజ
దానికి భాసాభాసములు కలవు. భాసించుట యంకురించుట నట్లు
ంచును. వీఁడెవఁడు ? ఈః ధూమపానమేమి ? నన్నుచూచి యేల భయ
నీ వెవ్వరవని యెందుకడగఁడు? నేను మనుష్యుడను కాకపోవచ్చును.
పిశాచమును కావచ్చును. ఒక భూతమో ఒక పిశాచమో వచ్చి తన యెదు
నిచ్చట నిలుచుండుటలో నచ్చెరువుండదు. వీఁడు పిశాచభయము లేని
భూతములకు బెదరనివాడు. ఒకవేళ భూత ప్రేత పిశాచములు వీని

యదుపులో నున్నవేమో ! అపుడు వీనికి వాని భయముండనక్కరలేదు. అసలు వీఁడు మానవుఁ డేల కావలయును ? వీఁడొక భూతమేమో ! కాని యీ ధూమపానము ప్రేతేతరవృత్తి. పిశాచేతర వృత్తి. పిశాచాదులు ధూమపానము చేయున ట్లెక్కడను వినికిడిలేదు. మానవులే ధూమపానము చేయుదురు. వీడు మానవుడు. నిస్సందేహము. అని శిశునాగు డనుకొను చుండగా నా పురుష డిట్లనుకొనెను. వీడు పిశాచముకాదు. అగ్ని దీప్త ములై వెలగల దుస్తులు కన్పించుచున్నవి. ఎవ్వఁడో గొప్ప వంశమువాడు. వట్టి ధనవంతుడుకాదు. అంగియం దింతటి జరీపని వట్టి ధనవంతుల కుండదు. వీడు రాజవంశీయుడు. రాజవంశీయుడీ యర్ధరాత్రమున నొంట రిగా నెందుకు వచ్చును ? వాని మనస్సు చెడిపోయి యుండవలయును. వీడేదో యాపదలో నుండియుండవలయును. వాడు ప్రేమించిన స్త్రీ మరి యొక్కని వివాహమాడినదో, తాను సాధించలేని శత్రువు తన ఇంటి ముంగిట వచ్చి కూర్చుండెనో. ఆ శత్రువు పరరాజు కాడు. పరరాజైనచో వాడు సేనలతో పురమును ముట్టడించును. వీడు రానే రాలేదు. వా డాప్త డైన పురుషుడు కావలయును. వానికిని వీనికిని విరోధము కావలయును. వానిని వీడు సాధించలేకపోయి యుండవలయును. ఇతఁడా స్థితిలో నుండెనా ? వీడు రాజు కాడు. రాజైనచో ఇట్లొంటరిగా బయలుదేరి రాడు. రానీయరు. వీఁ డెక్కువ వయసు కలవాడు కాకపోవచ్చును. ఎందుకు వచ్చినట్లు ? చీకటిలో నెందుకు తిరుగుచున్నట్లు ? ఎవరు నివసి యెందు కడుగడు ? అని యా పురుష డనుకొనుచుండెను.

దూరముగా నొక నక్క ఊలవేసెను. ఆ యూల నందుకొని పరి నక్కలు మొరసెను. ఆ సవ్వడులతో నా నిర్జన ప్రదేశమునందు పరివ్యాప్త మైన తమిగ్నిచేత, ప్రతిష్ఠాపితమైన తత్పురుషాకృతిచేత, వివృద్ధమైన భయా నక రస దేవతకు వాగ్వ్యవహారము ప్రాపించి నట్లుండెను. శిశునాగుఁడు వానిని పలుకరించవలె ననుకొనెను. ఇంతలో నొక నక్క తోడేలు వంటి మొగము గలది, బలసి ప్రక్కటెముకలు కనిపించరానిది, కుచ్చువంటి తోక తద్భయానకరసదేవతా చామరమువలె భాసించునది వారి ఇద్దరి కెలని

వచ్చి వెంటనే భయపడి పారిపోయెను. అది పారిపోవుటకు హేతువేమి ? అచట నగ్ని యుండుటయా ? లేనిచో నా పురుషుని రొమ్ముపై కట్టె వేపని శవము కూర్చున్నట్లుగా భాసించి దంతములతో పీడించ ప్రయ త్నించవచ్చునే ? వానిని చూచి భయపడుట యెందులకు ? తాను నిలుచు న్నాడు. తనకి దుస్తులున్నవి. చీకటిలో నక్కలు చూడగలవు. తనమీఁదికి వచ్చుటకు భయపడవచ్చును. శతవిధాల నితడు దిగంబరుఁడు. బొమికల ప్రోవు. వికృతారుణ జటావిహీఁడైనను శరీరము కనిపించుచునేయున్నది. ఈ యగ్ని యెంతటి యగ్ని ? శశ్మానములలో నగ్నియు శవములును సహ జాతములయే యుండును. ఈ మాత్రము నిప్పునకు నా జంబుకము భయ పడవలసిన యవసరములేదు. ఆ జంబుక మెట్లు భయపడినది. ఒక పెద్ద పులికి మిక్కిలి దగ్గరగా వచ్చినట్లు భయపడినది. కసిక్కన మెడయందు కరకించుకొని నెత్తురు పీల్చికొను సివంగిని చూచి భయపడినట్లు భయపడి నది. కొరడాతో ఛడేలున గొట్టగా చురుక్కుమనిన దెబ్బకు వెనుతిరిగినట్లు తిరిగినది. హఠాత్తుగా దూరమునకు దూకినది. అది పారిపోయినట్లు తనకు కనిపించలేమగాని తెలిసెను. దాని పాదములు పారిపోవుచుండగా నేల యందు కలిగిన చిన్న చిన్న సవ్వడుల దగ్గరితనముచేత గాలి లేని వట్టి యాకాశమున నది పరుగెత్తుచుండగా వేగముచేత దాని శరీరాంచలముల యందు సముద్భవించిన యొక వాయువు యొక్క సన్నని సవ్వడిచేత నది పరుగెత్తుట తన బుద్ధికి భాసించెను. ఆ పరుగెత్తుటలో దాని భయము ప్రతీయమాన మగుచుండెను. ఈ త్వగస్థిపంజరమునకు నది యంత భయ పడనేల ! వీడు పిశాచము కాదు సరికదా వీ డెవ్వడో మాంత్రికుడై యుండవలయును. మాంత్రికులనుచూచి జంతువు లిట్లు భయపడును. వీడు మాంత్రికుడైనచో తానెవ్వరో వీనికి తెలిసియుండునేమో ! అచట కూర్చుండి తనకోసము ప్రతీక్ష జేయుచుండెనేమో ! వేదమరీచియు దానును కలసి కట్టిన పాపపు చెట్టుబోద వీని కళ్లలో నున్నదేమో ! వాడు తిరిగి తిరిగి వెలిగించుచున్న కాష్ఠ మా బోదలోని ముక్క కాదుగదా ! అందు లోని ధూమమును వీడు పీల్చుచున్నాడా ? వీడు తనకు తన ఇప్పటి స్థితి నుండి వెలివడవగిన యుపాయము చెప్పదగినవాడు. వానియందు లేని గుణ

ములు తాను వానియం దారోపించుట లేదుకదా ! వాడు మాంత్రికుడగుట సిద్ధము. వాడు పిశాచ భయరహితుడగుటయు, తజ్జంబుకము తద్భయ సహితమగుటయు సాక్ష్యములు. శిశునాగుడు "ఓయీ ! యెవరు నీవు" అనెను. వాడు తలయెత్తకుండ 'కూర్చుండుము" అనెను. రాజకుమారుడైన శిశునాగు డచ్చట నెట్లు కూర్చుండును ! అది యెట్టి ప్రదేశము ? ఇంతవర కతనికి తన యంగీ తడిసినదన్న గుర్తులేదు. కూర్చుండవలయునన్న యూహ పుట్టినయంతనే తడిసిన యంగీ గుర్తుకు వచ్చెను. కూర్చుండక యేమిచేయును. తన కాళ్ళక్రింద రాళ్లున్నట్లతనికి తెలిసెను. ఆ పురుషుడు కాళ్ళక్రింది రాళ్ళ నటునిటు త్రోసి కూర్చుండుము అనెను. దానితో శిశునాగుని పై ప్రాణములు పైన పోయెను. వీడెవ్వడో మాంత్రికుడు. వానికి దా నెవ్వరో తెలియును. వాడు తన్నచ్చటికి రప్పించెనేమో ! శిశునాగునకు భయము వేసెను. శిశునాగుడు ధైర్యవంతుడే. ఆ ధైర్యమెట్టిది ! శత్రువు మీదికి వచ్చినచో, నొక జంతువు తనపైకి వచ్చినచో తేలికగా దాను వారించుకోగల శక్తి తనకున్నదన్న ధైర్యము. వీడు శత్రువు కాడు. వీడు పెద్దపులి కాడు. సింహము కాడు. కాలిక్రింద రాళ్ళున్నవని సామాన్యముగా గ్రహించవచ్చును. తాను రాళ్ళ తొలగించుకొనియే తొలుత నచ్చోట కూర్చుండియుండును. దీనివలన వాని కతీంద్రియ జ్ఞానము కట్టబెట్ట నక్కరలేదు. శిశునాగుడు రాళ్ళ తొలగించి కూర్చుండెను. కూర్చున్న తన మొగము వాడు తలయెత్తి చూచినచో గనిపించును. వాడు తలయెత్తి చూడలేదు. తొందరయేమి ? సావకాశముగా చూడవచ్చునని యూరకున్నాడేమో ! మరల నిప్పారిపోయెను. ఆరిపోయిన నిప్పును వాడు మరల వెలిగించవలయును గదా ! ఏమిపెట్టి వెలిగించును ? ఇనుపముక్కతో రాతిని కొట్టి దూది నంటించి వెలిగించవలయును. అచట నినుపముక్క లేదు. రాయిలేదు. దూది లేదు. మరల నా కాష్ఠ మంటుకొన్నది. ఎట్లంటుకొన్నది ? వీడెట్లు వెలిగించెను ? శిశునాగునకు దెలియలేదు. ఆ కాష్ఠమే కొంచెము సేపు వెలిగి కొంచెముసే పారిపోవునా ? వాని చేతులాడినట్లుండెను. వాడు దానిని వెలిగించినట్లుండెను. అరే ! వానికి ధూమపానమునం దున్నంత శ్రద్ధ మరి దేనియందును లేదే. శిశునాగుడు 'ఓయీ ! నీ

వెవరవు ? నేనెవరో నీకెట్లు తెలియును ? నన్ను చూచి యేల భయపడవు? ఆ నక్క నిన్ను చూచి యెందుకంత భయపడినది ? ఈ కాష్ఠాగ్ని ఏమి ? ఈ ధూమపానమేమి ? అని యాగియాగి ఈ ప్రశ్నలు వేయ నారంభించెను. వాడు దేనికిని సమాధానము చెప్పలేదు. మరల శిశునాగుఁ డిట్లనెను. "నీ వెవ్వడవో మాంత్రికుడవు కావలయును. ఆ సృగాలము పొందిన పెద్ద భయమువలన నాకుఁ దెలిసినది. నేనొక యాపదలో నున్నాను. నా యాపద ఎట్టిదియో నీవు చెప్పగలిగినచో నీవు నాకు సాయపడగలవో లేదో నేను తెలిసికొందును" అనెను. ఆ పురుషుడు మాటాడలేదు. శిశునాగుడు ఇక నిలుచుండి తాను పోవుచున్నాననెను. ఆ పురుషుడు "నీ ప్రేమ విఫలమైనదని యేడ్చుచున్నావు" అనెను. శిశునాగుడు తలక్రిందులయ్యెను. వాడు సర్వజ్ఞుఁ డనుకొనెను. వాఁడో శిశునాగుని గురించి తనకు వచ్చిన పెక్కు యూహలలో మొదటిదానిని చెప్పెను. అది యథాక్షరమయ్యెను. శిశునాగుఁడు మరలఁ గూర్చుండెను. ఇట్లనెను. "గురూ ! నేను నీకు వశుడను. నీవు నన్ను సముద్ధరింపుము. నా భాగ్యరేఖ గొప్పది. ఈనాఁడే నాకా దెబ్బ తగిలినది. ఈనాఁడే నాకు తత్ప్రతిక్రియా మార్గము లభించినది. ఈ ప్రక్కనున్నది వారణాసీ నగరము. నే నా రాజు కొడుకును. నేనే యువరాజును. ఈ రాజ్యమున కుత్తరాధికారిని నేను. నేను నీ యాశ్రయమును జొచ్చితిని. నన్ని యాపదనుండి రక్షింపుము" అనెను. పురుషుడు కొంత సేపు మౌనమవలంబించి మరల నిట్లనెను. 'కాశీపుర మిచ్చటికి నే దిశ యందున్నదో నీకు తెలియునా ? చీకటిలో నడచి వచ్చియుందువు. పొద్దుపోయినది. పురమునందలి దీపము లార్పివేయఁ బడినవి. నీకు దిశ తెలియదు. మరికొంత సేపటిలో దివ్వటీలు తీసికొని రాజభటులు నీ కొరకు వెదకుచు వత్తురు. నీ విచ్చటనే యుండుము. వారు నిన్నుఁ దీసికొని పోదురు.' శిశునాగుఁడు 'స్వామీ ! నేను నిన్ను వదలిపోను. నేను నీ చెంతనే యుండెదను. నన్ని యాపదనుండి సముద్ధరింపుము' అనెను. ఆ పురుషుడు 'ఓయీ ! నీ యాపద హృదయమునకు సంబంధించినది. నీవు వైరాగివై పోదువా ? ఏల పోవలయును ? నీ యెదదమీద నాఘాతము

[illegible] యందుఁ దనకున్న ప్రేమకంటె మరి యింకొకచోట
తగిలినది. ఆ స్త్రీ నీ యందుఁ దనకున్న ప్రేమకంటె మరి యింకొకచోట
నెక్కువ ప్రేమను కలిగించుకొన్నది. దానికి ప్రతిక్రియ చేయుట యెట్ల
నగా నే నితరమైన స్థానము తత్ప్రేమ భాజన స్థానమైనదో ఆ స్థానమును
నీవు నశింపఁజేయుట, దానిమీద నీ వధికారి వగుట. అప్పుడు ఆ స్త్రీ తాను
చేసిన దోషము తెలిసికొనును. అట్లు చేయవలయునన్నచో బైరాగివి కా
రాదు. పోయిన రాజ్యమునందు నీ వుండవలయును' అనెను. శిఖనాగుడు
'స్వామీ! అది యేమైనను సరే, నేను నిన్ను వదలిపోను' అనెను. మరల
పురుషుఁ డిట్లనెను. 'నన్ను వదలకుండ నుండుటకు నాకొక ఇల్లున్నదా
నే నొకచోట నుందునా! నావలె నీ వగుదువా? రేపు తెల్లవారిన తరు
వాత నీవు నా వెంటబడి వచ్చుచున్నచోఁ జూచిన జను లేమనుకొందురు
ఓయి యవివేకీ! నీ రాజధానికి నీవు పొమ్ము. నేను నిన్ను చూచుటకు
వత్తును. నన్ను నీ కోటలోననే యుండిపొమ్మన్నచో నేనే యుండిపో
దును. అంతకుమున్ను నీవు నా శిష్యుడవు కావలయును. శిష్యుడవైన
గదా నా కచ్చటికి రావలసిన యవసరమున్నది'. యనగా శిఖనాగుడు
'స్వామీ! నేను మీకు శిష్యుడనే. నీ వేమి చేయమందువో చెప్పుము, చే
దను' అనెను. ఆ పురుషుడు తన చేతిలో నుండుచున్న యా కట్టెను శి
నాగుని చేతికిచ్చి ఈ ధూమపానము చేయుమనెను. శిఖనాగున కంతలో
నొక సందియము కలిగెను. ఆ ధూమపానము చేసినచోఁ దా నేమగునో
ఇది యేమి సందేహము! ఇది యేమి భయము! అతఁ డిట్లనెను. 'నే
నీ శిష్యుడనగుటకీ ధూమపానము చేయవలయునా? ఇది యేమి యుప
శము?' అనగా పురుషుడు 'సరే! ఇష్టములేనిచో వెళ్ళిపొమ్ము' అనెను
'కాదు స్వామీ! కా దిటు తెమ్ము' అని శిఖనాగుడు చేయిచాచుటయు, న
దీయకపోవుటయు రెండుమూడుసార్లు శిఖనాగుఁ డభ్యర్థించుటయు, న
దనుగ్రహించి యిచ్చినట్లు నటించుటయు, శిఖనాగుఁ డా కాష్ఠమునుఁ
బూని నోటిలో ముక్కులలో నా ధూమరేఖను బోసికొనుటయు జరిగెను

ఆ ధూమము తొలుత నీ వాసన యిదియని చెప్పరాని యొక వా
వేసెను. బల్లి పెట్టిన గ్రుడ్లను గేదెదూడ త్రొక్కఁగా నా రసినుండి యె

[illegible] యా కంపువలె నున్నదా? అడవి కడుపులో వేసంగిలో నొక నీటి
[illegible] యెండిపోయిన దెండిపోఁగా మిగిలినదానిలో రాలిన యాకులు
[illegible] నెండుచు పండుచు నీళ్ళకొక యెఱ్ఱని రంగు దెచ్చి యొక గౌలు
[illegible]ంచును. ఆ గౌలువలె నున్నదా! శిఖనాఁగుడు వెంటనే కాష్ఠమును
[illegible] వద్దనుండి తీసివేయుద మనుకొన్నాఁడు. గురువు కోపించునేమో!
[illegible] శిష్యుఁడు కాకపోవునేమో! ఆ కాష్ఠము నట్లే యుంచినాడు. ఆ
[illegible]లోనుండి ఆ గౌలులోనుండి యొక సహ్యత భాసించెను. ఇప్పపూవులు
[illegible]లపైనుండి కోసి తెచ్చి కుంకుమములో నారఁబెట్టగా నవి యెండి
[illegible] యొక మాగువాసన దేలును. ఆ వాసన యిప్పపూవునందు భాసిం
[illegible]. ఆ ఇప్పపూవులను నమలినపుడు ఘ్రాణేంద్రియమునం దా తావి భాసిం
[illegible]. అది యెట్లుండుననఁగాఁ గంచెలవెంట విషముష్టిఫలములు, పుల్ల రేగుఁ
[illegible], రేగుఁబండ్లు, రక్కెసపండ్లు మొదలైనవి పడి, చితికి, కొన్నాళ్ళ
[illegible] యొక వాసనను వెలార్చును. ఆ వాసన యసహ్యమనుటకు వీలు
[illegible]. ఆ వాసన ఘ్రాణేంద్రియమున కొక మాదకశక్తిని సంపాదించును.
[illegible]ేంద్రియము మదించును. మదించుట యనగా తదింద్రియజ్ఞానము
[illegible]. దాని కితరమైన సూక్ష్మ విషయ పరిజ్ఞాన ముండదు. వాడు మదిం
[illegible]డనగా వానికొక దెబ్బ కొట్టుము. వానికి తగులును. కాని వాని మదిం
[illegible] శరీర మా దెబ్బను లెక్కచేయదు. మొద్దుబారిన యొక శరీరైక దేహ
[illegible] కత్తితో కోసినచోఁ గోసినట్లు తెలియదు. బాధ యుండదు. కాలి
[illegible]యందుగాని కాలి వ్రేళ్ళ చివరలందుగాని చర్మము బిరుసెక్కి అను
[illegible]. ఈ యానును గత్తితో కోయుము. కత్తి కోయుచున్న యనుభవ
[illegible]ను. బాధ లేదు. మదముయొక్క లక్షణ మిట్టిది. ఆ కాష్ఠ నిర్గత
[illegible]ము వాని ఘ్రాణేంద్రియమున కట్టి లక్షణమును సంపాదించెను. అది
[illegible]తటితో నూరకుండలేదు. మెదడులోనికిఁ జొచ్చెను. శిఖనాగున కొక
[illegible]హ వచ్చెను, తనయు వేదమరీచియు సంబంధము పాపమనుకొన్నాఁ
[illegible]: అది సహజమైనది.

౪

దివ్వెటీలతో తనకొఱకు వెదకుచున్న రాజ భటులను చిన్న దూ
ప్రదేశములనుండి శిశునాగుఁడు చూచుచున్నను తా నచ్చట నుంటినని వారి
పిలిచి చెప్పలేదు. తాను వారిని కలిసికొనుటకు ప్రయత్నించనులేదు. వా
కై నను పురుషుఁడు ధూమపానము చేయు నగ్ని కాష్ఠము కనిపించినచ
నది యేదో యగ్ని, ఎవరై న నచట నుండవచ్చునని శిశునాగునివలె దలఁ
రాఁదగినదే. కాని రాజభటుల దూరపు దివ్వెటీల వెలుఁగు తోచినంతనే
యా కాష్ఠాగ్ని యారిపోయెను. శిశునాగుఁ డా ధూమరేఖాపానమును చేసి
తరువాత కాష్ఠమును మరల నా పురుషున కందించెను. కాష్ఠము మర
వెలుగలేదు. కొంత సేపటికిఁ బురుషుఁ డచ్చట లేకపోవుట శిశునాగుఁ
తెలిసికొనెను. తెలిసికొననేకాని పురుషు డచ్చట లేమికై విచారించలేద
అతవి మనస్సు తా నొక మందగొండితనము నవలంబించెను. అది తాత్కా
లికమో నిత్యముగా నుండునదియో యతనికే తెలియలేదు. తెలిసికోవలయ
నని ప్రయత్నముకూడ చేయలేదు. అతని కా యూహయే రాలేదు. శి
ప్రతిమవలె నచ్చట కూర్చుండి యుండెను. మిక్కిలి యాయాసముతో
జేసిన యన్వేషణము పెక్కు గడియలు గడచిన తరువాత సుషోరేఖ
సన్న సన్నములైన చిత్ర చిత్రములైన వెలుగు కణములను జగము నా
రించిన చీకటి భాండములో కనిపించకుండఁ దెలియకుండ గ్రుచ్చి యె
న్నడు కాక బంగారపు గనులుగల దేశములో దాని తళుకు రేకుల సన
సన్నని ముక్కలు నేలమీద నున్న మట్టిలో కలసియుండి హఠాత్తుగా త
క్కన్నట్లు తదుషఃకాలపు చీకటిలో సుషోరేఖలు చిత్రముగా వ్యాపిం
యుండును, వానికి కాంతి కలదు, లేదు. అవి యంధకారమును తొలగి
చును. తొలగించవు. చీకటియొక్క దట్టపుతనము కొంచెమైనను శి
కృతము కాదు. కాని యేదో కనిపించెడు లక్షణము లేతగా భాసించు
కనిపించదనియే చెప్పవచ్చును. కనిపించును. అవి గ్రుడ్డి చీకటు లను
వీలులేదు. నిజమునకు గాడాంధకారమే. కాని లీలగా వేసియా భాసిం
చుచుండును. అట్టి భాసమునందు దూరముగా నెవ్వరో కూర్చున్నట్లు ది

టీల వెలుగునకు దూరముగా సంచరించుచున్న రాజభటులకు గోచరించెను.
దివ్వెటీలు చేఁబూనినవారికిగాని తత్కాంతికి సమీపమునం దున్నవారికిగాని
దూరములు భాసించనే భాసించవు అంధకారములో దూరములు భాసించుట
అంధకారములో నున్నవానికే జరుగును. వెలుగులో నున్నవానికి చీకటిలో
నున్న వస్తువు కనిపించనే కనిపించదు. అంధకార లోకములు వేరు.
జ్యోతిర్లోకములు వేరు. అంధకారములలో నున్నవారికి జ్యోతిర్లోకములలో
నున్నవారు కన్పింతురు. వారిని గురించి తెలిసికొనవచ్చును. జ్యోతిర్లోక
ములలో నున్నవారికి నంధతమస లోకములలో నున్నవా రగుపించరు.
వెలుఁగు చీకటిని సంహరించుచుగాని చీకటిలోఁ జూడలేదు. చీకటి వెలుగు
నెన్నడుఁ జేయలేదు. వెలుగులో నున్నదానిని విస్పష్టముగాఁ జూడఁ
గలదు. చీకటిలో నున్నవారికి చీకటిలో నున్నవారు కన్పింతురు. అందు
చేత దివ్వెటీలకు దూరముగా సంచరించుచున్న రాజభటులు శిశునాగుఁని
పట్టుకొంటిరి. ఎవ్వరో యచట కూర్చున్నట్లు వారికి భాసించి యతని దుస్తుల
యందలి హేమమణి కిరణ సంతానముచేత కలిగిన గుర్తు విస్పష్టముగా కలిగి
నంతట రాజకుమారుని సందర్శించిరి. పిలుపులతో దివ్వెటీ లచ్చటికి
వచ్చెను. శిశునాగుఁడు మాటాడలేదు. కొంత సేపటికి వారి బహు ప్రార్థనా
పూర్వకముగా నతఁడు లేచి వారి ననుసరించెను. అందరును కాశీనగర ద్వారము
లోనికి ప్రవేశించు వేళకుఁ జీకట్లు తూర్పు ప్రాకారపు గోడకు చాటుక మెత్తి
మెత్తగ తొలగుచుండెను. రాజసౌధము ప్రవేశించిరి. శిశునాగుని తండ్రికి
నిన్నటి రాత్రి యంతయు నిద్రలేదు. కొడు కెచ్చటికో పోయెనని రాత్రి
తెలిసిపోయి యాయనకు తెలసును. ఆయన శతవృద్ధు. అయినను మంచి
యారోగ్యవంతుడు. కాలు సేతు లాడుచున్నవాడు. అప్పటికిని గుఱ్ఱము
మీద స్వారి చేయగలవాడు. వలసినచో కత్తి చేఁబూని యుద్ధరంగమునం
దవతరించి శత్రు శిరఃకర్తనము చేయఁదగిన శక్తి యొడలునందు కల
వాడు. పురుషునకు వార్ధక్యము పెరిగినకొలది పుత్రేషణ మధికమగు
చుండును. ఇది సహజ లక్షణము. మరియు శిశునాగుడు జన్మించినదాదిఁ
గా జ్యోతిషకులు శిశునాగుడు భారతదేశ చక్రవర్తి యగునని చెప్పుచు వచ్చిరి.
చిన్నతనము కాలముగా శిశునాగుఁడు మహా పరాక్రమశాలి. రాజనీతి విశారదుడు.

ఖడ్గవిద్యా నిపుణుడు. మిక్కిలి సాహసుడు. ఈ గుణములతో కార్తాంతి
కుల జోస్యమునందు విశ్వాసము తండ్రికిఁ బెరిగెను. ఆ కొడుకును వదలి
నిమేషము మనలేడు. సర్వ ప్రాణము లతనిపైననే పెట్టికొని బ్రతుకు
చుండెను. కడచిన పది యేండ్లుగా వేదమరీచియు శిశునాగుఁడును నిత్య సహ
వాసముచేత బహు విహార కాలములయందుఁ దనకుఁ బ్రతిదినము నెక్కువ
కాలము సన్నిహితులు కాకపోయినను శిశునాగుని యునికిని గూర్చిన ప్రత్య
యము వానిని వెన్నంటియే యుండెను. అతని సుస్థితిని గురించిన భావమే
యా వృద్ధ రాజును బ్రతికించుచుండెను. తెల్లవారులు వృద్ధభూపతికి నిద్దుర
లేదు. రాజభటులు శిశునాగునిఁ దొట్టతొలుత రాజదర్శనమునకుఁ దీసికొని
వచ్చిరి. అది రాజాజ్ఞ. కొడుకును చూచినగాని రాజునకు మనశ్శాంతిలేదు.
నిద్దుర పట్టదు. వేదమరీచి మగధ రాజ్యమునకు వెడలిపోయినం తన నిత్య
సాహచర్య విముక్తిచేత శిశునాగుఁడు మనసులో డీలు పడిపోవునని తండ్రి
యనుకొనుచున్నదే. అందుచేతఁ గుమారుఁ డేమైపోనేవుమోయని వృద్ధరాజు
పడుచున్న యాదుర్దాకు ఫలితముగా శిశునాగుడును కడచిన రాత్రి యెచటికో
లేచిపోయెను. అది వృద్ధరాజునకుఁ బెద్ద దిగులయ్యెను. శిశునాగుడు తండ్రి
దగ్గరకు వచ్చునప్పటికి బయట సూర్యరశ్మి చక్కగా నున్నను రాజసౌధాంత
ర్భాగమున నిశాదీపికా కాంతుల సాహాయ్యము వస్తుదర్శనముకొరకుఁగావ
లసియే యుండెను. శిశునాగుడు తండ్రిని చూచెను. తండ్రి నిన్నటి సాయం
కాలమున తేజోరాశి. శక్తిమంతుడు. దృఢకాయుడు. నేత్రగతధాళధళ్యము
చేత దుర్నిరీక్ష్యుడు. రాచఠీవియంతయు నొలికిపోవుచున్న మూర్తి కలవాడు.
ఈ నిముసముతో నూట యిరువదియేండ్ల వయస్సు కలవానివలె నున్నాడు.
కన్నులలో కాంతి లేదు. రాచఠీవి లేదు. వృద్ధభూపతి యెన్నడును వంగి
కూర్చున్నవాడు కాడు. ఈ సమయమున నతని మేను మిక్కిలి వంగి
యుండెను. ఆయన తల పూర్వము నరసియే యుండెను. ఆ నరియుట నర
యుటగా నెన్నడు భాసించలేదు. ఇప్పుడు పండిన వృద్ధుయొక్క చీకిరి -
బాకిరియైన సిత శిరోజములవలె నాతని శిరస్సునందు కనిపించెను. అతని
మొగముమీద ముడుతలు పడియుండెను. అట్టి తండ్రిని చూచినంతనే శిశు
నాగునకు జాగ్రత్త వచ్చెను. అంత సేపు తాను నడచుచున్నాడే కాని తన

[illegible] తనకు లేనట్లున్నది. శిశునాగుని మనస్సాడుచున్నదో లేదో తెలి
[illegible]. ఇప్పు డాడుచున్నది. ఆడుచున్న యిప్పటి స్థితినిబట్టి పర్యాలోచించి
[illegible] తత్పూర్వము కూడ నాడుచునే యున్నట్లు తెలియుచున్నది. అవును.
[illegible] సేపు తన మనస్సు పనిచేయుచునే యున్నదన్నమాట. ఏమని యాలో
[illegible]న్నది? ఇట్లాలోచించుచున్నది. వేదమరీచి తన్ను తిరస్కరించి,
[illegible]రించకపోయినను తిరస్కరించినట్లుగా తనయందుకన్న తన తండ్రి
[illegible]నందు తన కధిరానురాగము వేలార్చినది. ఆ పురుషుడు తనకొక
[illegible] ముపదేశించెను. ఆ నీతి వాక్యార్థము సమాచరణములోనికి తీసికొని
[illegible]కు తానిపుడు సమర్థుడు కాడు. తండ్రి బ్రతికియున్నాడు. అతడు
[illegible]. తాను మగధరాజ్యము మీదికి దండెత్తి పోవుటకు వీలులేదు. మగధ
[illegible] మీదఁ దా నే కారణముఁ జెప్పి దండెత్తును? మగధ రాజ్య
[illegible]? కాశీరాజ్య మెక్కడ? కొండనుబోయి తగరు దాకినట్లుండును.
[illegible] తండ్రితోఁ జెప్పినచోఁ దండ్రి తన కున్మాదము కలిగినదని
[illegible]ను. తనయు వేదమరీచియు సంబంధము మూడవ ప్రాణికిఁ దెలి
[illegible]. ఇపుడు దండెత్తుద మన్నచో సందేహముయొక్క తొలుతటి బీజ
[illegible] చేసినట్లగును. తనకుగల మహా వివేకమువలన ననూహ్యమైన
[illegible]త్త వలన, భావించరాని నేర్పువలన తము యిద్దరి సంబంధ ముద్యాన
[illegible]నందలి పిక మయూరాదులకుగూడ గోచరించనీయలేదు. దాన దాసీ
[illegible]నకు తెలియుట యెట్లు? అంత సర్వతోభద్రముగా నిర్మించిన యీ
[illegible]ము గూర్చిన సందేహమునకు తానేతన తండ్రి యందు బీజావాపము
[illegible]? ఆ తండ్రి బ్రతికియున్నన్నినాళ్ళు తన ప్రతిక్రియా భావమునకు
[illegible]పమే జరుగదు. అంకురించుట మాట తరువాతది. ఈ భావముతో
[illegible] రాజసౌధమునకు నడచి వచ్చుచుండెను. ఈ యూహ లతని మన
[illegible] నాడుచున్నవని వానికిఁ దన నడచినంత సేపు తెలియదు. అదియొక
[illegible]మైన నిద్రావస్థకాని నిద్రావస్థగా నతఁడు నడచెను. నిద్దురపోవుచున్న
[illegible] నిదురపోవుచున్నట్లు తెలియదు. నిదుర మేల్కొన్న తరువాత నంత
[illegible] నిదురపోయితినని తలంచును. ఇది ప్రసిద్ధమైన విషయమే. నడచి
[illegible]నంత సేపటి శిశునాగుని స్థితి తత్కాలమున నతని యూహ యట్లున్న

దని వాని కిప్పుడు తెలిసెను. నిదుర మేల్కాంటినా యనిపించెను. నిదురలో నింత యూహ సేయుట జరుగదే యనిపించెను. ఈ నిదుర విలక్షణమైనది. నిదుర యనగా పంచేంద్రియ వ్యవహారోప సంహృతి. ఇంద్రియేతరమైన యొకానొక జ్ఞానరేఖ తత్కాలమున నుండనే యుండును. అట్లే ఈ నడచి వచ్చుచున్న సమయమున ఈయొక్క భావమును పరిత్యజించి తక్కిన సర్వ భావములు నిద్రాణములై యుండెను. మానవునియొక్క సుషుప్త్యవస్థ ఇంద్రియ విషయకమైన నిద్రాస్థితి యైనట్లు శిశునాగుని తన నడచి వచ్చు నప్పటి స్థితిలో నీ ప్రతిక్రియా భావేతరమైన సర్వ భావములయొక్క నిద్రావస్థయని చెప్పవలయును. మనస్సు చిత్రముగా నేకదేశమునందు మేల్కాని యుండి తదితర సర్వ ప్రదేశములయందు నిద్రాణమై యుండవచ్చును. అది యొక విలక్షణమైన నిద్ర. నిద్రాకాలమునందు జీవుఁడు మాత్రము సద్వ్యవహార యోగ్యుఁడై యుండును. ఇట్టి విలక్షణ నిద్రాకాలమున నొక విపరీతమైన మనోభావము మాత్రము సద్వ్యవహార యోగ్యతా సంపర్కమై యుండును.

వృద్ధరాజుయొక్క స్థితి యాశ్చర్యముగా భాసించెను. వార్ధక్యము విచిత్రమైన యవస్థ. ఏ దినమున కా దినము దాని నౌషధముచేత నియమముచేత శరీర వ్యాయామముచేత తొలగించవచ్చును. ఆనాఁటికి వార్ధక్యము లేదు, ఇరువదియేండ్ల కుఱ్ఱవాని కెంత యుత్సాహ ముండునో అంత యుత్సాహముండును. లంఘించగలఁడు. పరుగెత్తగలఁడు. పరిహాసము లాడగలఁడు. కామవృత్తి నవలంబించగలఁడు. ఏనాఁడు నియమము సడలునో ఏనాఁ డౌషధసేవ మానునో, ఏనాఁడు వ్యాయామము చేయఁడో, ఏనాఁడు తదుచితాహారము సేవించఁడో ఆనాఁడు తత్పూర్వ మెన్నాళ్ళుగానో తొలగబెట్టుచు వచ్చిన వార్ధక్యమంతయు నొక్కసారిగా హఠాత్తుగా భాసించును. ఆ భాసించుటలోఁగూడ తత్పూర్వము తొలగబెట్టిన సర్వకాలమును ప్రతి నిమేషము నేనున్నా నన్నట్లు వచ్చును. ఇది సామాన్యస్థితి. దీనికంటె మించినస్థితి యింకొకటి గలదు. ఈరీతిగా వార్ధక్యము ప్రతారించు

వనమును నిలఁబెట్టుకొనుచు వచ్చిన పురుషునకు దుఃఖ మెక్కుడు ప్రాపించినచో నియమౌషధ వ్యాయామములు లేనినాఁడు దాని తలచూపుట మాని వేయిరెట్లు తలసూపును. నియమాదులు సడలిన దినమున సన్నిహితమైన వార్ధక్యము మరల మరునాఁడు తన్నియమాది పాలనముచేత తొలగిపోవును. దాని పదము చెడును. కాని యొక మహాదుఃఖముచేత నా వార్ధక్యము తన సహజ స్వరూపమును భాసింప జేసికొన్నచో నది యెప్పటివలె తొలగిపోదు. పీటవెట్టికొని కూర్చుండును. తరువాత నియమాదులచేత మరియొక స్థితి యేర్పడవచ్చునుగాని సన్నిహితమైన వార్ధక్యాతిశయమునందు లవమును తొలఁగదు. పదియేండ్లు నీ వార్ధక్యమును నీవు ప్రయత్నముచేత తొలగబెట్టితి వనుము. ఆయొక్క దుఃఖదినమునందు నైదేండ్ల వార్ధక్యము నీయందు వచ్చి కూర్చుండును. మరల నియమాదులచేత నా పదేండ్ల వార్ధక్యములో నైదేండ్ల వార్ధక్యము మాత్రమే తొలగించుకొనగలవు. అట్లు తొలగించుకొనుటకు మరల ప్రయత్నము చేయవలయును. ఆ సన్నిహితమైన దుఃఖ సమయమున పదియేండ్ల వార్ధక్యము వచ్చి కూర్చుండును.

శిశునాగుఁడు తండ్రివంకఁ జూచినపుడు తండ్రియం దిరువదియేండ్ల వార్ధక్యము భాసించుచుండెను. రాజు నిన్న ప్రొద్దుగ్రుంకువేళ నుండిన రాజు కాఁడు. నిన్న పగటికి ప్రొద్దుగ్రుంకిన నిప్పుడు రాజునకు ప్రొద్దుగ్రుంకు చున్నది. అట్టి తండ్రిని చూడగా శిశునాగునకు మనస్పాద నారంభించెను. నిద్రాణమైయున్న మనస్సు మేల్కొన్నట్లయ్యెను. నిద్రపోవుచున్న మనస్సు మేల్కొన్నదనగా నర్థమేమి? మేల్కొన్నప్పటి బహు భావములయందు నిద్రపోవుచున్నప్పటి నిశ్చలమైన వివేకము వ్యాపించుట యని యర్థము. నిద్రావేళయందు పట్టి తెలివి యున్నది. అది తత్కాలమున నింద్రియ సముత్సారిత బహు విషయములయందు వ్యాపించదు. మేల్కొని యుండినచో యా తెలివి యింద్రియ సముత్సారిత బహువిషయ ప్రదేశమునందు వ్యాపించును. ఇదియే నిద్రకు మేల్కొనుటకుగల భేదము. ఆ భేదము శిశునాగున కిప్పుడు వాని మనోదేశమునందు తాండవింప నారంభించెను.

అనగా నతని మనసులో మొద్దుగా నే భావమున్నదో యా భావము రెక్కల
కట్టికొని తిరుగ నారంభించెనని యర్థము. గడకట్టి మొద్దుగానుండి స్థూలమై
యతని మనస్సులో నింతవరకున్న భావమేది ? వేదమరీచిమీద తాను పగ
తీర్చికొనుటకు దండెత్తిపోవలయునన్నచో తాను రాజు కాడు. తండ్రి
యున్నాడు. అది సాధ్యముకాదు అన్న భావము. ఆ భావము తన యువ
కిలో నీ మూడు వాక్యములలో నున్నంత విస్పష్టతకూడ లేకుండ నుండెను.
తాను మగధ రాజ్యముమీద దండెత్తుట యసంభవమన్న విషయము
మాత్రమే స్థూలముగా నున్నదేమో ! దాని వెనుక నీత్ర్యంశమైన భావ
ముండియుండవచ్చును. తండ్రిని చూచినంతనే యుద్బుద్ధమైన యతని
మనస్సు చిత్రవిచిత్రముగా పనిచేయ నారంభించెను. అతనికి వచ్చిన ప్రథ
మోహ తండ్రి చనిపోవునని. ఆయూహ వెంట నొక సంతోషరేఖ భాస
భాసముగా నిలిచెను. వెంటనే యా సంతోషరేఖ పొడసూపగానే లేదన్నట్లు
దుఃఖధార మొక్కడు విస్పష్టముగా భాసించెను. ఈ మనస్సు తన్నుఁ తానే
ప్రతారించుకొనుటలో నిష్ణాతమైన పదార్థము. ఈ మనస్సునందు నైక
కాలికముగా పది యూహ లంకురించును. పూర్వాపూర్వములు బలహీన
ములు. ఉత్తరోత్తరములు బలిష్ఠములు. ఈ బలసహితత్వ బలరహితత్వ
ములు వ్యత్యస్త లక్షణములుగలవి. బలహీనములైన వెనుకటి వెనుకటివాని
బలాధిక్యము చర్వాలక్షణము కలదిగాదు ఉత్తరోత్తరములైన వాని బలము
చర్వాలక్షణ సహితమైనది. చర్వాలక్షణ సహితత్వమే దీని బలము. నిజ
ముగా విచారించినచో పూర్వాపూర్వములు బలవంతములు. ఏలయనగా
పూర్వాపూర్వములు జీవగత వాంఛాసన్నికృష్ట రూపములు. ఉత్తరోత్తరము
లైనవి లౌకిక పరిస్థితి సన్నికృష్ట రూపములు. లౌకికపరిస్థితి సన్నికర్షచర్వా
లక్షణ ప్రోద్బలకమైనది. చర్వ లౌకికము. వాంఛ జీవలక్షణము. శిశునా
గునియందు స్వగత వాంఛాసంబంధి సంతోష రేఖాపనోదక దుఃఖభావోల్ల
ణము లౌకిక పరిస్థితి సముద్దీపకమయ్యెను. అతనికి దుఃఖము పొంగి
వచ్చెను. నిన్నటివరకు దృఢకాయుడు. జితేంద్రియుడు. బలవంతుడు.
ఆరోగ్యవంతుడు. తండ్రి నేడు తెల్లవారకమున్ను వశప్రాయుడైనట్లు
కన్పించుచుండెను. ఈ యూహ యుదయించినంతనే, దుఃఖము పొంగి

...వంతనే, మనస్సాడినంతనే శిశునాగుని శరీరమునందలి శిలాత్వ మంత
... . మనస్సునందలి జడత్వము లోపించెను. ధూమపానము చేయుట
... నతని మనస్సు సంపాదించుకొన్న యొక మాంద్యము ప్రక్కకు
...ను. అతడు తండ్రివద్దకుపోయి మోకరించి "నాయనా ! యిట్లుంటి
... !" యని గొల్లుమనియెను. ఆ కొడుకును చూచిన తండ్రికి నా కొడుకు
...లోపలి మనస్సులో తన యీ స్థితి యొకానొక సంతోషరేఖ యుద
...ఁ జేసెనని యెట్లు తెలియును ? చూచెడివారి కేమి తెలియును ? ఆ
...షరేఖ యెట్టిదనగా నిజముగా శిశునాగుడు తండ్రియొక్క యీ స్థితికి
... దుఃఖము ననుభవించుచున్నాడు. ఆ సంతోషరేఖ అచ్చట నిలిచియే
...ది. అది యచ్చట నిలచియున్నదని లీలగా శిశునాగునకును తెలియు
... యున్నది.

వృద్ధభూపతి కనులెత్తి కొడుకువంకఁ జూచెను. ఆ చూచిన సమ
...లో శిశునాగుడు "అయ్యో ! తండ్రీ" యనుట తటస్థించెను. అతని
...వెంట వెడలిన శబ్దమును వాయుసహితమై వెడలెను. ఆ వాయువు
... ధూమరేఖా పరమ సూక్ష్మ పరిమళ భరితమై యుండెను. అవిదిత
... యా పరిమళము వృద్ధరాజు నాసారంధ్రములలోనికిఁ జొరఁబారెను.
...రాజు కొడుకువంక నివ్వెరపోయి చూచెను. కొడుకును కౌఁగిలించి
... 'నాయనా ! వచ్చితివా !' యని పరామర్శించెను. తన దిగులంతయు
...పోయి లిప్తకాలములో పునరుజ్జీవితుఁడు కావలసిన రాజు నిస్తబ్ధుడై
...డిపోయెను. కొడుకును కౌఁగిలించికోనలేదు. నాయనా ! వచ్చితివా
... పరామర్శించలేదు. ఆ వృద్ధరాజు యొక్క గొంతులోనుండి సముద్భ
...యిన యొక యానంద భావ తరంగిత వాగారంభ మతని కన్నులలో
... వెలారింపఁబడబోయిన యొక సముత్సాహరేఖా శబలిత నయనదీప్తి
...ము తిర్యక్ప్రసారితములైనట్లు నడుమ ఖండితములైనట్లు తోచెను.
...మైనను రెండవ సగము తత్పూర్వార్ధగత ద్రవ్యమయమే యైయుం
... తిర్యక్ప్రసారితమైనప్పుడు రెండవ సగము శూన్యమై భాసించును.
...రాజుమాట శూన్యమై భాసించెను. కంటి కాంతి శూన్యమై భాసించలేదు

తిరిగిపోయిన స్థలమునుండి యా కన్నుల కాంతిలో మరియొక భావము
సముద్దీపించెను. ఆ భావ మెప్పుడు సముద్భవించెను ? ఎక్కడ
సముద్భవించెను ? ఎట్లు సముద్భవించెను ? మానవునియందు దృశ్యమానము
లగుచున్న సర్వభావము లంతర్జ్యోతిర్వినిర్గతములై యుండును. ఇప్పు
రాజుకంటె కాంతియొక్క యాభాసము బాహిరమైన యేదియో ద్రవ్యమో
భావమో దానిచేత నిక్షేపింపబడినట్లు భాసించెను. ఏ వాయువు శిశునాగు
వాగ్వ్యాపార సమున్మీలన హేతువయ్యెనో యా వాయువు వట్టి వాయువు
కాక దానియందొక శక్తి యున్నట్లు కనిపించెను. ఆ శక్తి సామాన్యమైన
కాదే. అంతర్జ్యోతిర్వినిర్గతమైన శక్తి సర్వ చైతన్య మూలహేతువై
భాగశః సర్వ మానవకోటి హృదయ నిక్షిప్తమైన, సర్వత్ర సమాన శ
మంతమై యుండును. అది యొక్కటియే సర్వసృష్టి చాలన హేతువు
ఆ శక్తి సర్వ జీవకోటియొక్క హృదయాంతరాళములయందే యుండును
అది శిశునాగో దీరిత వాగ్గత వాయునిహితమై యెట్లుండును ? దాని శ
పరసంక్రాంతమై సంక్రాంతమైన స్థితిలో కూడ మూలశక్తివంటి శక్తికల
దియై యుండునా ? కాదయేని ఏ మహా చైతన్యము సర్వ సృష్టియంద
జీవ చైతన్యమున సమారబ్ధమై యుండెనో యా శక్తి సూక్ష్మతో విభక్తమై
పంచ భూతములయందుకూడ నున్నదా ? ఆ శక్తి పంచభూతముల
ప్రేరకమైనది. ప్రేర్య ప్రేరక సంబంధమునందు ప్రేర్యమైనదానికి ప్రేర
గతమైన శక్తి యెంతయో కొంత సంక్రమించునా ? సంక్రమింపకకూ
సంక్రమించినప్పటి యొకానొక వికారము భాసించినట్లు భ్రాంతి కలుగునా
అది యేమైనను వృద్ధరాజు కన్నులలోని కాంతి క్రొత్తగా నంతశ్శక్తి
విరిగిపోయిన లిప్తగత సహస్రైక కాలమున నొక నూత్నశక్తి భాసించి
నట్లు మాత్రము నిస్సంశయముగా తెలిపిడి కాఁజగినది. అప్పుడు వృ
రాజు నయనములయందు భాసించిన లక్షణ మెట్టిది ? ఆ లక్షణ మిట్టిద
తత్రత్యులైన పరిచారకులకుఁ దెలియలేదు. మంత్రికి దెలియలేదు. ప్రక్క
నున్న తల్లికిఁ దెలియలేదు. రాజు కంటిలో నొక విపరీతమైన భావము
ప్రవేశించెనని యెవ్వరికిని తెలియలేదు. శిశునాగున కొక్కనికే తెలిసెను
తండ్రి కన్నులలోని యా కాంతి చూచినంతనే శిశునాగునకు దుఃఖ మం

...దెను. పొంగి వచ్చుచున్న దుఃఖము వెంటనే కట్టువడెను. దానితోపాటు
... యంతరాంతరమున లీలగా భాసించిన సంతోషరేఖయు మటుమాయ
...ను. శిశునాగున కొక విలక్షణమైన మనస్థితి యేర్పడెను. అతఁడు
...ద్రి కాఁడు. తాను కొడుకు కాడు. ఇద్దరు నిద్దరు కాదు. ఇద్దరు నొక్క
... ఏ ప్రతిక్రియాభావము తన హృదయమునం దున్నదో తద్భావమే
...రాజు కన్నులయందు భాసించుచున్నట్లు శిశునాగున కనిపించెను. అని
... మరలి పనుండి శిశునాగునకు సంకల్ప వికల్పములు సమారంభిం
... తనయు వేదమరీచియు సంబంధము తన తండ్రికి తెలియదు. తండ్రి
...: ఎవ్వరికిని తెలియదు. వేదమరీచి వెడలిపోయినదన్న దుఃఖము
... మనస్సునకు తెలియునుకాని పరుల కెవ్వరికినిఁ దెలియదు. ఆ సంబం
..., తద్వియోగము, తజ్జనిత దుఃఖము, తజ్జనిత ప్రతీకార భావము, నీ
... నొక సంపుటి. ఒకదానికొకటి పూర్వాపూర్వమైనది హేతువు.
...టి మూడును లేకుండ నాల్గవది యెట్లు సంభవించును ? ఒకట్లు
...ించవచ్చును. ఏ పదార్థము తన జీవలక్షణమునందు కాష్ఠగత ధూమ
... పానమువలన సమ్మిళితమైనదో ఆ పదార్థము తన వాగ్గత వాయు
...గ తాడిత పితృ జీవశక్తి యందు సన్నిహితమై నిమేషకాలమునఁ దన
... మచ్చట స్థాపించుకొన్నదో తత్పదార్థ సమాస్థితమైయున్న యా తొలి
... హేతుత్రయ సంపుటి తదంతర్వర్తి యగుటచేత చతుర్థమైన ప్రతీకార
... సహజముగా భాసింపవచ్చును. శిశునాగునకు నా పదార్థ మెట్టిది ?
... శక్తి యెట్టిది ? అది తనయం దెట్లు ప్రవేశించినది ? అన్న గాథ
...ము స్ఫురించెను. తండ్రి సన్నిధానమున నుండి, ప్రధాని సన్నిధాన
... నుండి, తల్లి యొక్క సన్నిధానమున నుండి, పరిజనులయొక్క సన్ని
...నుండి, ఈ విచారణ చేయుటకు తన మనస్సునకు తన జీవునకు
... కలిగినట్లు కనిపించలేదు. సర్వ సమర్థమైన యా శక్తి తనయందు
...యున్నదని శిశునాగున కిప్పుడు తెలిసెను. కాని యా శక్తి తల్లి
...లయు, పరిజనులయు, తదితరులయు బాహిరమైన లౌకికమైన సంబం
... లోలోనఁ బాటించుటలేదు. కాని బయటికి వానిని నిరాదరించుట
... అందుచేత తండ్రిని తండ్రి కాదనలేకున్నాఁడు. తల్లిని తల్లి కాదన

లేకున్నాడు. పరిజనులను పరిజనులు కాగనలేకున్నాడు. వారియందు తనకు
గల తొలుతటి మార్దవము, తొలుతటి సౌజన్యము, తొలుతటి గౌరవమర్యా
దలు, తమ యెడదయందుఁ గనిపించుటలేదు. అవి వారియందు ప్రద
ర్శించకుండ నుండవలయునన్న తీవ్రతయు లేదు. కానిమ్ము. ఆయన
తండ్రియే, ఆమె తల్లియే, వీరు పరిజనులే. వారి నట్లే చూడవలయును.
కాని తాను వారి నట్లు చూడగలడా ? ఇదివరకు చూచినదే తన పూర్వపు
ప్రవర్తన యంతయు జ్ఞప్తికి దెచ్చుకొని సూక్ష్మ సూక్ష్మాంశములు పరిశీలించి
వానిని తన భవిష్యద్దయినందిన ప్రవర్తనలో సంయోజన పరచవలయునా ?
లేనిచో నీ ప్రతీకారము జరుగుటయెట్లు ?

అతడు తన తండ్రివద్ద సెలవుఁ దీసికొనెను. తాను సెలవు తీసి
కొనుట యభినయముగాఁ దనకే భాసించుచుండెను. తండ్రి యనుమతి
యొసంగెను. ఆ యనుమతియు నభినయముగాఁ దనకు దోచెను. తల్లివద్ద
సెలవు దీసికొనవలయుననుకొనెను. అతడు తటపటాయించెను. తల్లికూడ
తనవలెఁ దన తండ్రివలె నయిపోవునా ? ఈ దుర్దశ తల్లికికూడ
సంక్రమింపజేయ వలయునా ? ఇది దుర్దశయా ? తనలో నెచ్చటనో
సగము దుర్దశయని సగము కాదని యనిపించుచుండెను. ఇది కాదని యని
పించుచున్న సగము చాల తీవ్రముగా నుండెను. తక్కిన సగమును చంప
వలయునన్నంత పట్టుదల కలదిగాఁ గనిపించెను. తన తల్లికూడ నిట్లే
కావలమును. మరలఁ గాఁగూడదు. కాఁగూడదన్నదానికే విజయము
ప్రాప్తించినట్లు తల్లితోఁ జెప్పకుండ బయలుదేరఁబోవుచుండెను. తల్లియే
పలుకరించెను. ''నాయనా ! వెళ్ళుచున్నావా ! నిన్న నెచటి కేగితివి ? తెల్ల
వార్లెచ్చట నుంటివి ?'' అన్నదామె. శిశునాగునికిఁ దనకు తెలియకుండ
నవ్వు వచ్చెను. తన కిష్టము లేకపోయినను తల్లి తనవలె నగుటకు
వాంఛించుచున్నది. అతఁడాగి సమాధానము చెప్పెను. 'నే నెచ్చటికిని
బోలేదు.' అన్నది సమాధానము. అతఁడీ సమాధానముతోఁ దల్లి తండ్రి
వలె నగుననుకొనెను. తల్లి మాటలలో మార్పులేదు. కన్నులలో మార్పు
లేదు. ఆమె ప్రేమలో మార్పులేదు. ఆమె శరీర సంచాలనమునఁగూడ

మార్పులేదు. ఆమెయందు తనసుండి తండ్రియందువలె నేదో వాయువు
తన శక్తిని నిక్షేపించుకొనలేదు. అతఁడాశ్చర్యపడెను. ఈ శక్తి సర్వ
సమర్థమైనది కాదా ? తన తండ్రియొక్క జీవశక్తికంటె తన తల్లియొక్క
జీవశక్తి యధికమైనదా ? లేదా తన తండ్రితో తాను మాటాడిన మాట
తొలుతటిది. తన ధూమరేఖాపానానంతరమున మొట్టమొదటిసారి తన
తండ్రితోనే మాటాడెను. తన్నుఁ గొనిపోవచ్చిన పరిచారకులవెంట నోట
మాట లేకుండ బయలుదేరివచ్చెను. ఆ మొదటి మాటకే యా శక్తికలదా?
తరువాతి మాటల కా శక్తి యుండదా ? అతనికి బ్రదికిపోయితి ననిపిం
చెను. లేనిచో కాశీరాజ్యము రాజ్యమంతయు దనవలెనైనచో నేమి కావల
యును ? ఈతనలో వచ్చి ప్రవేశించినట్లు కనిపించుచున్న యా శక్తి
యెట్టిది ? దానినిగూర్చి విచారించవలయును. ఆ విచారించుటకే యిచ్చట
నుండి వెడలిపోవలయును.

ఆ మాట యనుచు శిశునాగుడు బయలుదేరిపోయెను. తల్లి కొడుకు
వెంట నివ్వెరపోయి చూచెను. శిశునాగుడు తండ్రివద్దనున్న కాలము రెండు
నిమేషములుకూడ లేదు. అతడు తనవంక చూచెను. తనకు సమాధానము
చెప్పెను. ఆ చూపులో నా సమాధానములో నితడు తొలుతటి బిడ్డ కాడని
పించెను. ఎచ్చటికి పోయినాడు ? గత నిశావేళ నెచ్చట నున్నాడు. అత
నిలో నీ మార్పేమి ? మున్ను తన చరణములమీద వ్రాలెడివాడు. తన్ను
వచ్చి కౌగిలించుకొనెడివాడు. తన్ను దేవతగా చూచెడివాడు. తనవంక
చూచినచో వెనుకటి వంద జన్మలలో దమరిద్దఱు తల్లి బిడ్డలన్న భావము
కలిపింపఁజేసెడివాడు. తానిట్లయినాడేమి ? ఈ తండ్రి యీ యేకైకపుత్రుని
విట్లు జూచుట మున్నెన్నడు లేదు. ఒక్కరాత్రిలో నీ రాజింత వృద్ధుఁ
డెట్లయ్యెను ? ఏ కొడుకు కొఱకు తాను పాతిక, ముప్పది గడియలు
విరహ మనుభవించుటచేత కడచిన ఇరువది యేండ్ల వార్ధక్యమును
పొందెనో ? ఆ కొడుకు కనిపించగా రాజు పరుఁ డెవడో కనిపించినట్లు
తనతో సమానుఁ డెవడో కనిపించినట్లు ప్రవర్తించుట యేమి ? తన
కొడుకు నేమైన నావహించెనా ? ఆ యావహించినది తండ్రికి సంక్రమిం

చెనా ? అది యేది ? ఘాతమా ? ఘాతమువలె లేదు. ఘాత లక్షణములు వారియందో భాసించుటలేదు. మరి ఇది యేమి ? ఆమెయందు నీ విచారణ కంటెఁ గొడుకు తనతో సరిగా మాటాడలేదన్న దుఃఖము విజృంభించెను. కొడుకునకుఁ దనయందు ప్రేమ తగ్గినదని వాని మనస్సెవరో విరచిరని యామె యనుకొనెను. ఎవరు విరుతురు ? అతనికి వివాహము కాలేదు. ఎన్నిసార్లు వివాహము చేయుదుమన్నను వాడు నిరాకరించుచు వచ్చెను. బుద్ధిమంతుడై, శూరుడై సాహసవంతుడై విద్యావంతుడైన కొడుకునకు బలవంతముగా వివాహము చేయుట యెందులకు ? తండ్రి వృద్ధుడైనను దేహ పటిష్టత కలవాడు. శిశునాగుఁ డెంతవరకును రాజ్యము చేయవలయు ననుచుండెడివాడు. తండ్రి మరి పదేండ్ల వరకు రాజ్యము పాలించగల శక్తి గలవాఁడన్నట్లు కనిపించుచుండెను. ఆ పరిస్థితులలోఁ దాను కాని, తండ్రి కాని, మంత్రులుకాని శిశునాగునిఁ దొందర పెట్టలేదు. బలవంత పెట్టలేదు. అట్లు గడచినది. వేదమరీచి వెడలిపోయినదని తన కొడుకునకు దుఃఖమా? వేదమరీచి తన చెల్లెలి మనుమరాలు. వారిద్దరు పినతండ్రియు కూతురును. వారిది వట్టి చెలిమి, వట్టి బాల్యక్రీడా సముపాత్త సౌహార్దము. అంతకు మించి మరి యేదియును కాదు. అగుటకు వీలులేదు. పదియేండ్లుగా నది వేరైన విషయమన్న పొడకూడా కనిపించలేదు. ఆ బాల్య స్నేహితురాలు తన్ను వదలిపోయెనదని దుఃఖము కలుగవచ్చును. ఆ దుఃఖము కోటనుండి లేచిపోయి యర్ధరాత్రమున నంధకారమున సంచరింపజేయు నంతటిదా ? కాదు. కాకూడదు. అట్లయినచో నిది సృష్టికి వ్యతిరేకమైన విషయము. స్త్రీ పురుష సంబంధముగల ప్రేమయొక్క విఘాతము తాదృశావస్థను బాల్వ రించును. తక్కినవాని కా శక్తిలేదు. లేకపోవుట సృష్టి సహజమైన లక్షణము. అన్నా చెల్లెండ్ర నడుమ, తండ్రి కూతుండ్ర నడుమ స్త్రీ పురుషుల నడుమగల ప్రేమ విఘాతమువలన జరిగెడి చిత్తోన్మాద ప్రభృతి లక్షణములు నిరూపింపబడుటకు కవి భావ విలసనమైన వ్యవహారముగాని సత్కవియైన పరమేశ్వర సృష్టి సహజ లక్షణముగాదు.

రాణి పేరు చంద్రమతీదేవి.

ఆమె మరియు నిట్టూహించెను. తన కొడుకున కిన్నాళ్ళు వెచ్చనె ఐనో యెవ్వరో రాజవంశ సంజాత కాని స్త్రీతోడ సంబంధము కలదా ? అట్టి సంబంధ మున్నట్లు పూర్వమెప్పుడును పొడకట్టలేదు. ఆ సంబంధ మింత రహస్యముగా పరిపాలించుకొనుచు వచ్చినాడా ? అది సంభవమైనట్లామెకు భాసించలేదు. కాని యీ సృష్టిలో నిది సంభవమైన విషయము ఇది కాదని నిరూపించుటకు పరమేశ్వరునికే సాధ్యము కాకపోవచ్చును. ఆమెకోస మీతఁడు వెళ్ళెనేమో. రాణి శిశునాగునిఁ గొనవచ్చిన పరిచారకులలో నొకనిని బిలిచి యతఁ డెచ్చట గనిపించెను. కనిపించినపు డెట్లుండెను ! ఆ ప్రదేశ మెటిది ! కనిపించినప్పటి యీతని స్థితి యెట్టిది ! దారి వెంటఁ బరిచారకులతో నేమని మాటాడెను మొదలైనవన్నియు నడిగెను. వారిట్లు చెప్పిరి. "తల్లీ ! ఆ స్థలము మహానగరమునకు గోడ దవ్వునందున్నది. నాల్గు శ్మశానముల నడిమి ప్రదేశమది. ఒక శ్మశానమునందైనను తగులబడుచున్న శవము లేదు. ఆ నాలుగు శ్మశానములు దూర దూరముగా నున్నవి. ఆ నడుమఁ బది పొదలు కలవు. అవి పొదలనుటకంటె దుబ్బులనుట న్యాయము. అ దుబ్బుల పేరు నాకు దెలియదు. నాకు సర్వ వృక్షములయు సర్వ లతలయు సర్వౌషధులయు నామములు తెలియును. ఆ దుబ్బులను నే నెన్నడూ జూడలేదు. నేను దివ్విటీ వెలుగుఁన నా దుబ్బులలో నొకదానిని బరిశీలించితిని. దానిని మరల నేడు పగటివేళ పోయి తెలిసికొనివత్త మనుకొనుచున్నాను. ఆ దుబ్బులలో నడుమ నొకచోట యువరాజుగారు కూర్చుండి యుండిరి. యువరాజు లేచి పరిచారకుల వెంట వచ్చుచుండగా నేను నా చేతి దివ్విటీతో నా ప్రదేశమంతయు బరిశీలించితిని. ఎన్నడు నెరుఁగని ముడుచుకొని కూర్చుండుట యువరా జెట్లు చేయ గలిగెను. అది నా కచ్చెరువు కలిపించి నేనా ప్రదేశమును పరిశీలించితిని. యువరాజుగారు కూర్చున్నచోట నాతని కాలి చిన్నెలు జూచితిని. చక్రవర్తి లక్షణములుగల యా పాదముల గుర్తులు విస్పష్టముగా కనిపించినవి. ఆయన కెదురుగా మరియొక పురుషుఁ డెవ్వడో కూర్చుండి యుండెను. వాడెచ్చట లేడు. వాని కాలిగుర్తులు కనిపించెను. ఆ కాలి గుర్తులను నేను

పరిశీలించితిని. అచ్చట నా గుర్తులు చెదిరిపోకుండ నచ్చట కాపుండవలసి నదిగా నొక భటుని నేనం దుంచి వచ్చితిని. గాలి కా కాలిగుర్తులు చెడిపోకుండ నొక భటుని చేతిలోని డాలును తీసికొని దానిమీదఁ గప్పివచ్చితిని. ఈ పగఁటివేళ పోయి వానిని బరిశీలింపవలయునని యనుకొనుచున్నాను. మహారాణి యడిగినారని మనవి చేసితిని. మహారాజుగా రడిగినను చెప్పెడి వాడను గాను. మరియు నా కెలనఁ బరిశీలించితిని. ఒక మదించిన పోతునక్క బెదరి పరువెత్తిన కాలిజాడ లచ్చట కనిపించినవి. దాని బెదురుట సామాన్యమైన బెదురుటగా గనిపించిలేదు. కుక్కలు నక్కలు పిశాచములను దర్శించఁగల వందురు. తాదృశ దర్శన సముపజాత మహా భయాందోళితమైన జంతువుయొక్క కాలిగుర్తులవలె యీ నక్క కాలిగుర్తులుకనిపించెను. సామాన్యుడుజూచినచో నది పులియేమోనని(భ్రాంతిపడవచ్చును. సివంగియో, కొర్నాసిగండోయగుననుకొనవచ్చును. అవి నక్కకాలిగుర్తులని తెలిసికొనుట నిరంతరాటవీ జంతులక్షణ పరిశీలనా జ్ఞానముండవలయును. అచ్చట యువరాజు కూర్చుండియుండెను. ఇప్పుడు నేను వెంటనేపోయి తక్కిన విషయములు పరిశీలించి రావలయును. పరిచారకులవెంట నడచినంత సేపు యువరాజు మాట పలుకు లేక నడచెను, నేను కొంత సేపటికి వారిని కలిసికొంటిని. ఈ లోపుగా యువరా జేమైన మాటాడెనా యని యడిగితిని. వారు మాటాడలేదని చెప్పిరి.

రాణి నీ పేరేమని యడిగెను. వాఁడు తన పేరు 'చిత్ర శిఖండి' అనెను.

౫

వృద్ధరాజానాటినుండి మంచానఁబడెను. శిశునాగునివంక చూచిన [illegible] తానట్టే నిలిచిపోయెను. రెప్ప వాల్చఁడు, నోటివెంట మాట లేదు. [illegible]కు వచ్చినాఁడుకదా ! రాజు తేరికొను ననుకొనిరి. చదువవేసిన నున్న [illegible]కూడ పోయెనన్నట్లు రాజునకు శిశునాగుని ప్రతీక్షావేళావివేకముకూడ [illegible]యెను. రాజవైద్యులు వచ్చిరి. పరీక్ష చేసిరి. వ్యాధి యేమియులేదు. [illegible]క్క నిమేషములో ననిమిషుఁ డై పోయెను. ఆయనచేత రెప్పవేయించు [illegible] వైద్యులు బహుప్రయత్నములు చేసిరి. రెప్పలకుఁగాని కన్నులలోఁ [illegible] మంట కలిపించు నౌషధలేపములు పూయుటకు రాణి యంగీకరించ [illegible]. కనులు మంటయెత్తిన రాజునకు స్మృతి కలిగి తన్ను నిందించు [illegible] యని యామె భయము. మరియు నది వృథాప్రయత్నమని యామె [illegible]రాంతరములలోని విశ్వాసము. తనకేదో తెలిసెననుకొన్న రహస్యము [illegible]ందికి తెలిసిపోవునేమోయన్న భయము. తీవ్రౌషధములు నేత్రముల [illegible] ప్రయోగించినచో చిమచిమలాడి మంటలుయెత్తి కన్నులనుండి [illegible] కారునేగాని రెప్పపాటు జరుగనిచో వైద్యులు ధాతవిషయమందురు. [illegible]విషయమైనచో దానికి వేరే ప్రయత్నములు జరుగవలయును. వార[illegible] మహాక్షేత్రమున నీ మహాదుర్యోగము జరుగుట కామె కిష్టములేదు. [illegible] యీ స్థితిలో నున్నాడన్న వార్త శిశునాగునకు తెలిసెను. శిశునా[illegible] వచ్చి తండ్రిని చూడలేదు! అతని యెడఁదలో నెచ్చటనో తండ్రి [illegible] రెండు దినములలో మరణించునని యున్నది. ఆయన మరణము [illegible] తాను ప్రతీక్షించుచున్నట్లున్నది. అనాఁటి సాయంకాలమునఁ దండ్రి [illegible] వచ్చి చూచెను. మంచమువద్ద నిలుచుండెను. వృద్ధరాజు కన్నులు [illegible]యుంచుటయేకాని యెవ్వరివంకను జూచుటలేదు. అట్టిస్థితిలో కొడుకు [illegible] జూచెను. ప్రక్కనున్నవారు సంతోషించిరి. కొడుకన్న యభిజ్ఞయై [illegible] రాజునకు కలదుగదా ! అది కొంత మేలని సంతోషించిరి. రాణి [illegible]తోషించలేదు. ఆమె మనస్సులోనున్న యొక సందేహము దృఢమైనది. [illegible] రాత్రి యెచ్చటికి పోయెను ? ఇతని యెదురుగా కూర్చున్న పురుష

డెవడు ? ప్రొద్దుక్రుంక వచ్చినది. చిత్రశిఖండి ఇంకను రాలేదు. అతఁడు
వచ్చిన తరువాతఁగాని యిదమిత్థమని నిర్ణయించుటకు వీలులేదు. రాణి
చిత్రశిఖండి కొఱకు పురల వార్త నంపెను. ఆనాఁడిది నాలవ వార్త. మహా
నగరమున నొక వృద్ధపండితుఁడు మహా సాముద్రిక శాస్త్రవేత్త యున్నా
డట. చిత్రశిఖండి యాయనను తన వెంట తీసికొనిపోయెను. మరియు
నింకెవ్వరి నెవ్వరినో తీసికొనిపోయెను. అతఁ డిప్పుడప్పుడే రాక
పోవచ్చును. రాణియొక్క ప్రతీక్షావేగము గడియ గడియ కధికాధిక మగు
చుండెను. శిశునాగుడు తండ్రివంక చూచుచుండెను. రాజు కొడుకు వంక
చూచుచుండెను. రాణి కొక యూహ తోచెను. ఇప్పుడు శిశునాగుడు వచ్చి
యీ తండ్రి దర్శనము చేయకున్నచో బాగుగా నుండెడిదేమో ! ఏ సంస్కా
రమునాఁటి ప్రాతఃకాలమున బీజావాపము పొందినదో ఆ సంస్కారమ
మరియు నీ పరస్పరావలోకనముచేత దృఢీకృతమగుచున్నదేమో ! లేని
వా రొకరివంక నొక రట్లు తదేకధ్యానముగా జూచుట యెందులకు
కొడుకు తండ్రిని పలుకరించఁడేమి ? పలుకరించినచో రాజు సమాధాన
చెప్పునేమో ! తండ్రితో మాటాడుమని ప్రక్కనున్న వారెవ్వరు ననరేమి
తానే యెందుకనరాదు ? వట్టి దృష్టి మాత్రమున నింత గాఢతరమగుచున్న
యీ సంస్కారము మాటాడుటచేత మరియు బలియునేమోయని త
భయము. జరిగినదేమో జరిగినది. దాని స్వరూపముయొక్క యాత్మ
మెట్టిదో పరిణామ మెట్టిదో జూడవలయునుగదా ! కొడుకు తండ్రి
మాటాడవలయుననియే చంద్రమతీదేవి నిశ్చయించెను. ఆమె కొడుకు
నిట్లనెను. "యువరాజా ! తండ్రిని పలుకరింపుము" అని రాణి కొడుకు
యువరాజా ! యని తాను మున్నెన్నడును పిలువలేదు. మంత్రులును
చారకులును నివ్వెరపోయి రాణివంకఁ జూచిరి. శిశునాగుఁడు తల్లివం
జూచెను. అట్లు జూచుటలో నతని కన్నులలోనుండి యొక విలక్షణమై
యాశ, యొక తీవ్రమైన సూచీ సన్నిభదృష్టి, యొక పైకి భాసించని
గము, గదుముకోరాని పొలములను గదుముకోవలయునన్న యొక కోరి
ఇవి యన్నియు భాసించెను. రాణి కవియన్నియు మనస్సునందు స్ఫురి
చెను ఆమెకు తెలియకుండ నామె పెదవులమీఁద నొక చిరునవ్వు తాం

డించెను. ఆ చిరునవ్వులో శిశునాగుఁడు తన కెదురు తీర్చియున్న యొక
ప్రతిస్పర్ధి లక్షణమును జూచెను. తాను ప్రతారింపఁజాలని యొక దృఢమైన
శక్తిని తెలిసికొనెను. అనూహితముగా నొక విరోధి తన యెదుట నిలు
చున్నట్లనిపించెను. ఆ విరోధి తన్ను తేలికగా జూచుచున్నాడు. తన శక్తి
తిరస్కరించుచున్నాఁడు. తన్ను సులభముగా నతఁడు గెలువఁగలడన్నట్లు
వానియందొక ధైర్యము కనిపించుచున్నట్లుండెను. ఆ చిఱునవ్వునకు నా
దృష్టికి తాను నిలువగలఁడా ? నిలువలేడా ? యన్న ప్రశ్న పుట్టెను. తాను
కన్ను వాల్చినచోఁ దా నోడినట్లగును. కన్ను వాల్చకుండ నా ప్రతిస్పర్ధి
వంక నట్లే జూచినచో నా ప్రతిస్పర్ధి యేమగునో యేమిచేయునో కాని ఆ
ప్రతిస్పర్ధికి బలవంతమైన స్థానము కలదుతఱుచు. అది తన తల్లి శరీరము.
అది ప్రతిస్పర్ధికి బలము. ఆమె తన తల్లి యగుటవలన తనకు నొక విధ
మైన బలమే. ఈ ప్రతిస్పర్ధి మరి యెచ్చటనో యంకురించలేదు. శిశునా
గుఁడు తన కన్నుల నుపసంహరించుకొనెను. చంద్రమతీదేవి ఇట్లనెను.
"యువరాజా ! తండ్రిని పలుకరింపుము. ఎవ్వరి వంకను జూడని తండ్రి
నీవంకఁ జూచినాఁడు. ఎవ్వరితోడను మాటాడని తండ్రి నీతోడ మాటాడు
నుకొందును. మహారాజు నోటివెంట నొక్కమాట వచ్చినచో నందరును
సంతోషింతురు. మహారాజునకు నీయందు గల ప్రేమ మరి యెవ్వరి
యందును లేదని పూర్వమే తెలిసిన విషయమునకు నేఁడిది మరియొక
సాక్ష్యము. తండ్రి నీ కొరకుఁ దా నేమియైన నగును. అందుచేతనే ఇట్టి
యెను. మున్నే రాజ్యము నీకిచ్చి తాను తొలఁగ నెంచెను. నీవు వేదమరీచీ
మహావాస లోభముచేత రాజ్యమును స్వీకరించలేదు. నీవు రాజ్యాభిలాషివై
నత రాత్రమున పరిభ్రమణము చేసితివని వృద్ధభూపతి యూహించి
యుండును. అందుచే నీ దుఃఖమును తెచ్చిపెట్టికొనెను. నీవు పలుకరిం
పుము."

అనఁగా శిశునాగుఁడు తన తల్లిలో గనిపించిన ప్రతిస్పర్ధి తన విరో
ధమును ప్రారంభించె ననుకొనెను. తన కార్యము తా నారంభించలేదు.
ప్రతిస్పర్ధి తా నప్పుడే తన ప్రతివిఘాత కార్యవ్యగ్రుఁ డయ్యెను. ఇతనిని

దట్టుకొనుట యెట్లు ? ఆ పురుషుఁడు నేఁటి దివసమంతయును దనపద్దకు రాలేదు. ప్రొద్దుటినుండియు వానికొఱకు ప్రతీక్ష చేయుచుండెను. దివావేళ వాని స్వరూపమెట్టిది. వాని మూర్తి యెట్టిది ? జ్వాల లేకుండ కణకణలాడుచున్న బొగ్గువంటి కాష్ఠమునుండి నిర్గమించిన వట్టి నిప్పు వ్యాపింపజేసిన ఎఱ్ఱని వెలుగులో మాత్రము వాని మొగము కనిపించినది. ఆ మొగము మొగముకాదు. పైన చర్మము మిగిలిన వట్టి కపాలము. కన్నులు మాత్రము ప్రకాశించుచున్నవి. పొగ పీల్చుటచేత ఘ్రాణేంద్రియముయొక్క కలిమి తెలిసినది. మాటాడుటచేత వాగింద్రియ మున్నట్లు కనిపించినది. అతనికి శరీరమున్నదా ? అతఁడెప్పుడు లేచిపోయెను. తనకుఁ దెలియకుండ నెట్లేగెను ? తాను తలవంచి కూర్చున్నప్పుడు తాను లేచిపోయెను గాఁబోలు ? లేచి నిలుచుండగా, నడచిపోవుచుండగా నే సుంత సవ్వడియైనను కలుగవలయునుగదా ! ఆ సవ్వడియే కలుగలేదు. తానొకవేళఁ దన్నుఁదా విస్మరించి యున్నవేళ నతఁడు పోవుట తనకు గుర్తు తగులలేదేమో ! కాన నతఁడు పులివలె నడచునేమో ! పంజా ముడుచుకొని మెత్తని కాలి యడుగునగల చర్మముతో నడువగా సవ్వడి కలుగదు. అతని పాదము లట్టివా ? అతని చేతులుకూడ నట్టివా ? అకస్మాత్తుగా శిశునాగునకు వాని చేతుల పైభాగములు మంథర లోమసముపేతములన్నట్లు తోచెను. అరే ! అతఁడు మానవుఁడు కాఁడేమో ! వాఁడొక విలక్షణమైన వ్యాఘ్రమేమో ! మొగము పురుషాకృతిగా నున్నది. వాఁడొక నరవ్యాఘ్రము కావచ్చును. కూర్చుండుట మానిసివలెఁ గూర్చుండెనే ! అతనిని మరల చూడవలయును.

ఇట్లు శిశునాగుఁ డూహించుచుండగాఁ జంద్రమతీదేవి నవ్వుచు నిలుచుండెను. ఆమె మరియు నిట్లనెను. "ఏమయ్యా ! యువరాజా ! తండ్రితో మాటాడుట కింతసేపు విచారించవలయునా ? ఒక్కమాట మాటాడినచో నోటి ముత్తెములు రాలిపోవునా ? నీ మాటలు విని మేమందరము సంతోషింతుమే ! నేను తల్లినిగదా ! నేను సంతోషింతునుగదా ! నీ తండ్రి నోటవెంట వచ్చిన యొకమాట నేను విని యెంత పరితృప్తి పొందుదునందువు."

రాణియొక్క యీ మాటలువిని, ప్రేమలేని యీ మాటలు విని, తనయందును తన తండ్రియందును లాలస భాసించని యీ పరజనోక్తుల వంటి యుక్తులు విని శిశునాగుఁడు నివ్వెఱపోయెను. ఈమె యెవరో ? తన యూహా పరంపర యంతయు నీమెకు దెలియునా ? తాను తన తండ్రితో మాటాడినచోఁ దండ్రి సమాధానము చెప్పునా ? శిశునాగుఁడు తండ్రిని పలుకరించుటకే నిశ్చయించుకొనెను. ఏమని పలుకరించవలెను ? ఇదివరకు తానేమని పలుకరించుచుండెడివాఁడు ? నాయనగారూ ! తండ్రిగారూ ! మహారాజా ! వీనిలోఁ దాను పూర్వ మేపిలుపు పిలిచెడివాఁడు ? ఏ పిలుపును పిలిచెడివాడు కాడు. జ్ఞాపకమునకు వచ్చుచున్నది. తానుపోయి తండ్రివద్ద కూర్చుండెడివాఁడు. తాను దండ్రివంకఁ జూచెడివాఁడు. ఆయన తన్నుఁజూచి నవ్వెడివాడు. తన శిరస్సుమీదఁ జేయి యుంచెడివాడు. తాను తండ్రి కత్తుకొనెడివాడు. తరువాత నేదో ప్రాసంగికముగా మాటాడెడివాడు. ఇప్పుడు పిలుచుటయేమి ? ఇపుడు దగ్గరకుపోయి కూర్చుండుటకు వీలులేదుకదా ? తండ్రి మంచముమీద శయానుడై యుండెను. మహారాజా యని పిలువవలయు ననుకొనెను. ఇంతలో నతని కొక యాశ యంకురించెను. తానుపోయి తండ్రి యొడిలోఁ గూర్చుండును. తన శరీర సన్నికర్షచేత మరియు రాజు తనతో నొకడై పోవునేమో ! అది రాజునకు శీఘ్రస్మరణ హేతువు కావచ్చును అనుకొని శిశునాగుఁడు తండ్రియొడిలో గూర్చుండెను. పరిజనులందరు మిక్కిలి సంతోషించిరి. రాణి మిక్కిలి భయపడెను. తాను మాటాడిన వైఖరిచేత వీఁడధికమైన ప్రయత్నము ప్రారంభించె ననుకొనెను. తాను తనకుఁ గలిగిన సందేహమును మాటలలో వెలిబుచ్చెను. అతడు క్రియారూపమున గన పని కొనసాగించుకొనుచుండెను. వీని నెవ్వడో బలవంతుఁడైనవాడు సమావహించెను. వాని పేరేమి? వాని చరిత్ర యేమి ? ఇది యెట్లు తెలియగలదు. శిశునాగునివలన దెలియదు. రాజువలనఁ దెలియవలయును. ఇది మంచిదే. రాజును పూర్తిగా శిశునాగు నావేశించిన యొక భూతమో పిశాచమో దానిచేత పూర్తిగా నావరింపఁబడనిమ్ము. రాజునకు తాదాత్మ్యము కలుగనిమ్ము. శిశునాగుఁడు వెడలిపోయిన తరువాత శిశునాగునిచేత రాజునకు మాటలు వచ్చుట కలిగిన

తరువాత రాజుచేత తెలిసికోవచ్చును'. అని చంద్రమతీదేవి యనుకొనెను. ఆమె తానొక యభినయము చేసెను. ఇట్లనెను "నాయనా ! శిశునాగా ! నీవు తండ్రి యొడిలో కూర్చుండుట నాకెంతో సంతోషముగా నున్నది. నీవు మారిపోయితి వనుకొంటిని. నీవు మారలేదయ్యా. తండ్రిని కౌఁగిలించికొని మొగములో మొగము పెట్టి పలుకరించుము. తండ్రి సమాధానము చెప్పును. మరల రాజునకు నారోగ్యము సమకూరును." అన్న మాటలకు శిశునాగుడు మోసపోయెను. తల్లి తనకు ప్రతిస్పర్థి కాదనుకొనెను. తనయందు సహజమైన పితృప్రేమ భాసించకుండుచే నామె యట్లు మాటాడినది గాని వేఱు కాదనుకొనెను. తండ్రిని కౌఁగిలించుకొనెను. తన చేతుల తండ్రి మెడకుఁ దగిలించెను. తండ్రిని కౌఁగిలించుకొన్నట్లు లేదే ! ఒక కాష్ఠమున కింకొక కాష్ఠము తగిలినట్లుండెను. తన శరీరమునందు స్పర్శగుణము నశించినదా ! తండ్రి శరీరమునందు శరీరలక్షణము పోయినదా ! దాని యోగాములు తెలిసికొనుటకు తల్లిని కౌగిలించుకొనవలయు ననిపించెను. ముందుఁ దండ్రితో మాటాడి తరువాత దానిని నిరూపించికొనవలయును. రాజు మొగములో మొగముపెట్టి శిశునాగుఁ డిట్లనెను. "నాయనగారూ ! నేను శిశునాగుఁడను. నేను తిరిగి వచ్చితిని. నాతో మాటాడుడు. మీరు మాట్లాడక పోవుటచేత ప్రకృతులును పరిజనమును దిగులుపడియున్నారు. తల్లి నిరుత్సాహవంతురాలుగా నున్నది." రాజు కన్నులలోనికి మరియొక క్రొత్త ప్రకాశము వచ్చెను. ఆయన నవ్వఁబోయినట్లు కనిపించెను. శిశునాగుని మాటలను రాజు ఘ్రాణేంద్రియముతోఁ బీల్చుకొనుచున్నట్లుండెను. రాజున కొక శక్తి వచ్చెను. వాన కురిసిన నీళ్ళచేతనిండి నిలిచి నిశ్చలమైయున్న యొక చిన్న నీటి పడియలోనికి కయ్యనుండి చొచ్చుకొని వచ్చిన బురదనీళ్ళు ప్రవేశించినట్లు, పడియ నల్లఁబడనుపోయి పంకిలత్వము సంక్రమించినట్లు, తొలుతటికంటె మఱియుఁ గొంత పుష్టి సమకూడినట్లు రాజు కన్నులు భాసించెను. అతనికి మాట వెలువడెను. "యువరాజా ! నీవు వచ్చితివి. నాపని యైపోయినది. ఇంక నీవే రాజువు. ఇన్నాళ్ళనుండి వలదు వలదంటివి. ఇప్పుడు నీకు తప్పదు. నీవు రాజ్యమును స్వీకరి

ంపుము. నీ రాజ్యమును నీవు పాలించికొనుము. నీ శత్రువులను నీవు మడించుకొనుము. నీ సుఖములను నీ వనుభవించుము. నీ ప్రతీకారమును నీవు పాటించుము.' ఈ చివరిమాట రాజు నోటివెంట వచ్చినంతనే శిశునాగుడు కళవళపడెను. తాను తండ్రిమీదఁ నింత సేపు వ్రాలియున్నవాడు, హఠాత్తుగా లేచి కూర్చుండెను. బెదరి తన తల్లివంకఁ చూచెను. ఆమె యేమనుకొనుచున్నదో యన్నట్లు వెలవెల వోసాగెను. అతని ప్రవర్తన మితరుల కర్థముకాలేదు.

నిదురబోవుచున్న యొక జంతువును చబుకుతోఁ దాడించినచో నది కాళ్ళు కూడకట్టికొని మరల విదిలించి లేచి నిలుచుండు ప్రయత్నమున పాదములు సవరించుకొనుటలో గగ్గోలుపడి యొడలి బరువు మోయలేని శక్తిగలిగిన యా పాదములయందు మోయగలిగిన శక్తి సమాధాన పెట్టుకొనుచు లేచి నిలుచుండి గగ్గోలుపడినట్లు రాణి మనస్సు గగ్గోలుపడెను. ఆమె మనసులోని గగ్గోలు కన్నులయందు కనిపింపనీయలేదు. శిశునాగుడు తానెందుకట్లు వెలవెలబోయెను. ఇప్పుడు విచారించుటకు వీలులేదు. ఆమె వెంటనే కొడుకుతో నిట్లనెను. 'నాయనా ! చూచితివా ! మహారాజునకు నీవు బహిఃప్రాణమవు. ప్రొద్దుటినుండి మేమెంత ప్రయత్నించినను మాటాడకని మీ తండ్రి నీకు సమాధానము చెప్పెను. నీతో పదిమాటలాడెను. ఇంక భయములేదు. క్రమముగా రా జారోగ్యవంతుఁడగును. నీ తండ్రిని నీవు బ్రతికించికొంటివి. మాటాడుచున్న రాజు లేచి కూర్చుండలేదు. మఱికొన్నాళ్ళు మంచమునందే యుండునేమో ! నీతో మాటాడినవాఁడు నాతోఁగూడ మాటాడునా ? అయినను పలుకరించి చూతునని యామె భర్తవద్దకు పోయి యిట్లనెను. 'కార్తాంతికులఁ బిలిపించి పట్టాభిషేక ముహూర్తము పెట్టింతుము. బిడ్డ ఇన్నాళ్ళుగా రాజ్యము వలదనుచున్నాడు. నేడు తప్పకుండ నంగీకరించును. మీరు చెప్పితిరిగదా ! పట్టాభిషేక మెప్పుడు చేయుమందురు.' అని యడుగగా రాజు నేఁడే చేయవచ్చుననెను. రాణి మరల నింకొక్క ప్రశ్న వేసెను. "మీకు ప్రొద్దుటినుండియు భోజనము లేదు. భోజనము చేయుదురా !' రా జక్కఱలేదనెను.

రాణీ సంతోషించెను. అక్కరలేదని తల యాడించలేదు. నోటిఁ
మాట చెప్పెను. రాణి మరల రాజుతో 'తమరికి ప్రొద్దుటినుండియ
స్నానములేదు. లేచి స్నానము చేయుదురా?' యనెను. రాజు తాను లే
లేనన్నట్లు సైగ చేసెను. లేవలేరా యని రాణి యడుగగా లేనన్న
సైగ చేసెను. లేవలేనని నోటితో ననరాదా యని రాణీ సూదులవం
కనులతొ చూచి యడుగగా రాజు మనసులో నేదో బలవంతము పొందిన
లేవలేనని నోటితో ననెను. "రాణీ తమరు పరుండియుండగగానే మీచే
స్నానము చేయింతుము. ఈ వస్త్రములు తీసి యుదికిన వస్త్రములు కట్టె
దుము' అనెను. రా జంగీకరించలేదు. రాణీ బలవంతముచేయ నారంభి
చెను. పదిసార్లు చేతులతో నివారించి పదునొకండవసారి 'నేను బ్రతి
యున్నన్నాళ్ళీ వస్త్రములే వీనిని వదలను' అనెను. అందఱు నివ్వెరపో
చుండిరి. రాణీ నవ్వి 'చిత్తమల్లే' యనెను. రాజు రాణీవంక తీక్ష్ణముగా
జూచెను. రాణీ 'చిత్తమన్నాననియా? అనను పొరపాటుబడితిని. తెలి
కొనుచున్నాను'. అనగా రాజు నవ్వినట్లు కనిపించెను. రాణీ తెలిసికొ
నవ్వెను.

శిశునాగు దిదియంతయుఁ జూచుచుండెను. ఈ రాజు యొక్కయ
రాణీ యొక్కయు ప్రసంగ మితరుల కేమియు నర్థముకాలేదు. శిశునాగు
నకు తత్కాలమందలి ప్రతిలిప్తయు భయ హేతువగుచుండెను. ఆశ్చర్య
కారణ మగుచుండెను. ఈమె నిజముగాఁ దనకుఁ బ్రతిస్పర్ధి కాదేమో
ఆమె తన జాతిలోనిదేమో! ఈమెకూడ ధూమవంశములోనిదేమో. అ
శిశునాగు డనుకొనెను. అతని మనస్సులో ధూమవంశ మన్నమాట స్ఫురిం
చెను. ధూమవంశమేమి? ఇది యేమిమాట? ఎచ్చటనుండి వచ్చెను
తాను రాత్రి పీల్చిన ధూమమునకు దీనికి నేమైన సంబంధము కలదా. శి
నాగున కేమియుఁ దెలియలేదు. కాని ఇది యొక ధూమవంశ మన్న ప్రత్య
యము మాత్రము గాఢముగా భాసించుచుండెను.

కొంత సేపటికి రాజువద్ద నెవ్వరును లేరు. ప్రొద్దుపోయినది. ప

...లను పరిచారికలను రాణి పంపించివేసెను. తా నొక్కర్తయే రాజు
... కూర్చుండెను. శిశునాగుఁడు తన వంక వెలవెలబోయి చూచిన సంద
... రాణి మనసా ధ్యానించెను. ఎందుకు వెలవెలబోయెను? రా
... మాటలలో నతని మనోభావమునకుఁ దగిలినమాట యేదియై యుండ
...ను. రాజన్న మాటలన్నియు సామాన్యములైన మాటలే. చివరి
... మాత్రమే శిశునాగునకుఁ దన మనస్సులోని భావమును దగిలినట్లుండ
...ను. ఆ మాట యేమి? నీ ప్రతీకారమును నీవు చేసికొమ్మనిన
... రాజ్యమేలుటయు శత్రువులను శిక్షించుటయు రాజయోగ్యమైన
...లే. నీ ప్రతీకారమును నీవు సాగించుచున్న మాట వైయక్తికమైన
...ము. శిశునాగుఁడు ప్రతీకార మెవరిమీఁద చేయవలయును? ఎందుకు
...వలయును? శిశునాగున కిప్పుడు పాతికయేండ్లు నిండలేదు. ఇన్నా
... తల్లిదండ్రులచాటు బిడ్డగా నెదిగెను. సర్వ రాజ్యకార్యములు
...యే చేయుచుండెను. ఈ రాజ్య మేమంత గొప్పది? వారణాసీపురము
... చుట్టుపట్లనున్న నాల్గయిదు వందల గ్రామములే యీ రాజ్యము.
... రాజ్యము మీఁది యాదాయము తైర్థికులవలన వచ్చునది. ఇది పెద్ద
...మే కాదేమో! ఈ రాజ్యము భారతదేశమునందలి మహా రాజ్యాధి
... వారణాసీ విశ్వేశ్వరస్వామి యందలి గౌరవముచేతఁ బాలించు
... మాకు పెద్ద సైన్యము లేదు. పెద్ద యాదాయము లేదు. పెద్ద
...ములేదు. శ్రీ విశ్వేశ్వరస్వామికి జరుగవలసిన రాజోపచార దైవోప
...లకుఁ గావలసిన ధనము సంపాదించుట, దానితో నీ మహా క్షేత్ర
... పరిపాలించుట, తైర్థికులయందు న్యాయాన్యాయములు విచారణము
.... ఇతర రాజ్యములందుఁ గలె నిచట బహు పరిపాలనా శాఖలు
... అన్ని శాఖలు కలిపి యొక్కటియే. కాశీరాజ్యమునకు విరోధులు
... ఈ రాజ్యమును దమ హస్తగతము చేసికొని బాపుకుందమని యే
... తలచఁడు. శిశునాగునకు శత్రువు లెవరున్నారు. ఇది సామాన్యపు
.... మిగిలిన దొక్కటియే వాక్యము. నీ ప్రతీకారమును నీవు సాగించు
...మనది. ఆ ప్రతీకార మెవరిమీఁద? శిశునాగున కింకొరితో సంబంధ
...వ్యములు లేవు. ఒక్క వేదమరీచితోడనే యతని సావాసమును పరి

చయమును. ఆ వేదమరీచి మగధ రాజ్యాధికారిణి. ఆమెను దన రా
మును స్వీకరింపవలసినదని మాగధులైన మంత్రులు పలుమార్లు వ
టయు, నీమె వెళ్ళకపోవుటయు జరిగెను. నేనెన్నిసార్లు వేదమరీచి న
నను 'బామ్మా ! పోదునులే, తొందరయేమి' యనుచుండెడిది. శిశునా
డామెను పోనీయలేదా ! చివరకామె యితని మాటను నిరాకరించి వెళ్లెన
ఎందుకు పోనీయలేదు ? ఎంత క్రీడా సౌహార్దము కలిగినను ఒక రా
మున కుత్తరాధికారిణియైన తన యన్న కూతును దన రాజ్యము తాను
కొనకుండ తా నాపవలసిన యవసరమేమున్నది ? వారిద్దఱు సర్వదా అ
సెల్లెండ్ర వలెనే తిరుగుచుండిరి. తండ్రి కూతుండ్రవలెఁ గానే కా
వెలికి నిట్లు నటించుచు నాంతరమున మఱియొక సంబంధము కలిగియ
డిరా ? ఈ పాపపు టూహ నా కెందుకు రావలయును ? ఇదివర కె
డును రాలేదు. ఇప్పుడే వచ్చినది. ఎందుకు వచ్చినది. శిశునాగునియొక
ఈ పరిస్థితివలన వచ్చినది. దీని స్వరూపమేమో నాకు దెలియదు. అత
ప్రతీకారమును నిర్వహించ వలసి వచ్చినచో నది వేదమరీచిమీఁద. అ
తన మాట వినక తన రాజ్యమును తాను పాలించుకొనుటకు పోయె
'తన మాట వినక' అన్న మాటలోని యర్థమేమో తెలియదు. తన మా
యేమి ? నీవు పోయి రాజ్యము చేయవద్దనియే గదా ! ఆమె పోకపో
నచో మగధరాజ్య మేమి కావలయును ? మా నందివర్ధనునకు మగ సం
నము లేదు. వేదమరీచిని కని నా చెల్లెలు దివంగతురాలైనది. నందివ
డామెయందలి ప్రేమచేత మఱల వివాహమాడ నిచ్ఛగించలేదు. వేద
చిని నేను తీసికొని వచ్చితిని. పదునాలుగేండ్లు పిల్ల యిచ్చటనే యుండె
ఇది మహా క్షేత్రము. శ్రీ విశ్వేశ్వర లింగమునుండి తరంగములు తర
ములుగా ప్రతినిమేష మావిర్భూతములై, పునః పునరావర్తితములై వా
వీధుల నుండియుండెడు మహాశక్తిచేత నిచ్చటి జనులు పవిత్రాభావ
పూర్ణ చేతస్కులై యుందురని, వేదమరీచియొక్క జీఁవుడు పరిశుద్ధుఁ
నని, మగధరాజ్య పాలనా పటిష్ఠుఁడగునని, వేద ధర్మ ప్రతిష్ఠాపనాచా
దగునని నేను భావించితిని. ఆ మగధరాజ్యముయొక్క కర్మమేమో !

ని నాటినుండి నేటివఱకు నది భగవద్విరోధమునే పాటించుచుండెను.
యేండ్లు బార్హద్రథులు పాలించిరి. వారందఱును శ్రీకృష్ణ విరోధులు.
వాత నూట ముప్పదియారేండ్లు ప్రద్యోతులు పాలించిరి. వారిలో చివరి
నందివర్ధనుడు. ఈ నూటముప్పది యారేండ్లును శ్రీకృష్ణ భక్తి
రాజ్యమున లేదు సరికదా శ్రీకృష్ణ విరోధమునే యా రాజ్యము
పాలించుచుండెను. ప్రద్యోతులు రాజ్యమునకు వచ్చి పదునాఱేండ్లు కాబోలు
ప్రద్యోతుఁడు తన కూతును పద్మావతిని పాండవవంశ సంజాతు
యుదయనున కిచ్చెను. ఆ సంబంధ ముదయనునితోడనే యంత
ఉదయనుని కుమారుఁడు కిన్నరుఁడు. అతనిని గురించి వేయి
బలిసినవి. అతఁడు విద్యాధర చక్రవర్తి యయ్యెనందురు.
వాత ప్రద్యోతవంశమునకు పాండవ వంశమునకు మఱల సంబంధమే
అయినచో నప్పుడే మగధరాజ్యముయొక్క దైవికమైన భావము
వలసి యుండెను. అది మారలేదు. జరాసంధుడు చేసిన చండీపూజ
గా బార్హద్రథ వంశ మున్నన్నినాళ్ళు సాగెను. ప్రద్యోత వంశపు
దానినిగూడ మానివేసిరి. ఇంక భవిష్యత్తులో మగధరాజ్య పరి
కులు దేనిని స్వీకరింతురు ? సహజముగనే కృష్ణ విరోధులు. ఈనా
చండీ పూజయు లేదు. నందివర్ధనుఁడే శూన్యవాది. తరువాత రా
గును ? వేదమరీచి వివాహ మాడునా ? ఆమెకు సంతానము కలు
: ఒక వదంతి యున్నది. ప్రద్యోతవంశ మంతరించి మరియొక
ము మగధరాజ్య సింహాసన మాక్రమించునని యందందు వినబడు
ను. మగధరాజ్యముమీఁద దండెత్తి జయించగల రాజ్యమేది ! అంత
మైన సైన్య మెవరికి గలదు ! చక్రవర్తులని పేరు లేకపోయినను
రాజ్య పాలకులు తమకున్న బలముచేత సర్వ భారతమునందు చక్ర
వలెనే వ్యవహరించుచుండిరి. ఎవని చేతిలో మగధరాజ్యమున్నదో
వేయియేండ్లుగా భారతదేశ సర్వాధికారిగా ప్రవర్తించుచుండెను.
భారత యుద్ధములో హస్తినాపురముయొక్క యధికారము చెడిపో
నాటినుండి మగధరాజ్యముదే పైచేయిగా నుండెను. బార్హద్రథ
ము పోయి ప్రద్యోతవంశము వచ్చెననగా యుద్ధము చేసినవారు లేరు.

గెలిచినవారు లేరు. ఓడినవారు లేరు. ఆ నాఁటి మంత్రి రాజ్యము
చేతులు మార్చెనట. నేఁడు భారతదేశమున మగధరాజ్యముమీద దండె
గెలువఁగల ఇంకొక రాజ్యము లేదు. శిశునాగునియొక్క ప్రతీకారమ
యొక్క స్వరూప మెట్టిది ? ఆ ప్రతీకారము వేదమరీచిమీఁదనైనచో ప్ర
కారము దేనికి ? ఇతఁ డెట్లు చేయగలడు ? ప్రతీకారము చేయవలయునన్న
యీ భావ మితనిలో నెవరు నాటిరి ! రాత్రి ఇతఁ డెచ్చటికిఁ బోయెన
ఆ యెదురుగా కూర్చున్నవాఁ డెవడు ? చిత్రశిఖండి వచ్చినచో వెం
నా వద్దకు రమ్మంటిని. నేను తొందరపడి మరల నతని కొరకు మని
పంపించరాదు. ఇప్పటికి నాలుగుసార్లు పంపించితిని. ఇది యెవరి
యనుమాన హేతువు కారాదు. ఎవరి కనుమానము కలుగును ? ఎవ్వరి
కలుగదు. శిశునాగునకుఁ గలుగవలయును. అతఁడేదో యొక యున్మా
స్థితిలో నున్నాఁడు. ఆ యున్మాద మతనిలో నింకను నొక స్థాయి నే
ఱచుకొన్నట్లు లేదు. ఆ స్థాయి యేర్పడిన తరువాతగాని వానికిఁ
విషయములు పట్టవు. ఒక పథకము వేసికొనవలయును. తాను కొంద
విశ్వసించవలయును. వారిని నమ్మకములోనికి తీసికొనవలయును. వా
దన రహస్య చారులుగా నియమించుకొనవలయును. అప్పుడుగాని
దానిని గూర్చి యనుమానపడఁడు. ఐనను చిత్రశిఖండి కొఱకు మని
పంపించవలసిన యవసరమేమి ? ఈ రాజుచేత మాటాడించుట
యత్నము చేసితిని. ఆయన మాటాడెను. మరల నట్టి యత్నమే
దను. మాటాడునేమో చూతును. మంత్రి ప్రయత్నించెను. నిత్య
రాజు ననుసరించి యుండెడి పరిచారకుఁడు పలుకరించెను. రాజు సమా
నము చెప్పలేదు. నాకును జెప్పఁడేమో ! ఒక విధముగా బలుకరింతు
శిశునాగుని ప్రతీకారము నేననుకొన్న యూహ సమంజసమైనచో రాజ
పలుకరించఁ దగినదియు రాజు సమాధానము చెప్పదగినదియు నగు
మగును. ఆ ప్రతీకారమును గూర్చి మాటాడెదను. రాజు బదులు ప
నేమో చూతును. అంతకంటె ముందు మఱికొన్ని విషయములు మాట
సమాధానము చెప్పకున్నచోఁ బ్రతీకార ప్రసంగము చేసినపుడు బదు
పలికినచో నా యూహ నిజమైన దగును. అని రాణి యోచించుకొ

వద్దకుఁబోయి యా ప్రశ్నయు నీ ప్రశ్నయు వేసెను. ఆయన సమా
నము చెప్పలేదు. రాణి రాజుమీఁద వ్రాలి మొగముమీద మొగము పెట్టి
దులవలె చూచుచు నిట్లనెను. 'శిశునాగుఁడు రాజగును. ప్రతీకారము
ను. ఆ ప్రతీకార మెట్లు చేయవలయునో చెప్పఁ గలుగుదురా ?'
కన్నులువిప్పి రాణివంకఁ జూచెను. రాణి మరల ప్రశ్నించెను. రా
నెను 'అతడు రాజైన తరువాత నేను తత్ప్రతీకార మార్గమును బోధిం
ను.' మహాటవీ మధ్యమున నొక మద్దిచెట్టును మదపుటేనుగువచ్చి
మ్మలతో కుమ్మినచో నా వృక్ష మెట్లు కదలాడునో రాణి మనస్సట్లు
లాడెను. అనఁగా కదలెను కదలలేదు. పడిపోవునేమో యనిపించెను.
ముగా వేళ్ళు పాతుకొనిన మద్దిచెట్టంత సులభముగా నెంత మదపు
గైనను దాని యాఘాతమున నొక్కసారి పెల్లగిలదు. దాని కదలిక
కవలె కన్పించదు. ఆ కదలిక బోదయందుభాసించదు. కొమ్మలయందు
మ్మలయందాకులయందు భాసించును. రాణి మనస్సున కట్టి కదలిక కలి
. రాణి తటపటాయించుకొని ఇట్లనెను. 'మీరు బ్రతికియుందురా ?
మంచములోపడి ఇంకెన్నాళ్ళుందురు. మీరు బ్రతికియున్నఁగదా యత
మార్గోపదేశముఁ జేయుట.' అనఁగా రాజు నవ్వఁబోయెను. రాణికి
ధానము రాదని తెలిసెను. కాని ఇందులోని రహస్య మేదియో తెలిసి
వలె ననిపించెను. హఠాత్స్ఫురణగా రాణి యొక ప్రశ్న వేసెను.
వెవ్వడవు ? ఎప్పు డిచ్చటికి వచ్చితివి ? ఎట్లు వచ్చితివి ?' ఆ మూడు
ప్రశ్నలు నొక్క గ్రుక్కలో రాణి వేసెను. ఆమె యాలోచించలేదు.
ఆమె మనస్సులో నేమి తోచినదో తెలియదు. ఆ ప్రశ్నల నామె యాలో
చించలేదు. రాజు 'నా పేరు జయద్రథుఁడు' అనెను. రాణి జయద్రథుఁ
డనగా నెవరని ప్రశ్నించెను. రాజు సమాధానము చెప్పలేదు. తరువాత
రాత్రి వంద ప్రశ్నలు వేసెను. దేనికిని సమాధానములేదు. రాణి ప్రాణము
విసిగిపోయెను. కాని యామె మనస్సులో జయద్రథుఁడన్న పేరు నిలచి
పోయెను. జయద్రథుఁ డెవడు ? ఎవఁడు జయద్రథుఁడు ? ఎవఁడు జయ
ద్రథుఁడు ? భారత కథలో సైంధవుని పేరు జయద్రథుఁడు. మరియు జయ
ద్రథ నామధారులు కొంతమంది కలరు. వారెవ్వరును భగవద్వ్యతిరేకభావము

కలవారు కారు. ఆ సైంధవుఁడగును. వానికిని దీనికిని నేమి సంబంధము. రాణీ రాజును మీరనుట మానివేసెను. భర్తనువలె గౌరవించుట మాని వేసెను. నీవు నీవంచునే మాటాడెను. అతనికిఁ బ్రత్యయము కలుగుట కొఱకుఁ దాను శిశునాగునికి సాహాయ్యము చేయుదునని చెప్పెను. ఎన్ని చెప్పినను రాజు బదులు చెప్పలేదు. ఆమె ప్రశ్నలతో నతనిని విసివించెను. రాజు చివర కిట్లనెను. 'నేనొక వేళ కొఱకుఁ బ్రతీక్షించుచున్నాను. ఈ రాజు యొక్క శరీరము నప్పుడు వదలిపోయెదను. రాజు మరణించును' అనెను. రాణీ కన్నులలో నొక నిశితమైన యాలోచనా పరంపర యారంభించెను. ఆమె రాజువద్దనుండి లేచిపోయెను. ఒకచోట నేకాంతముగాఁ గూర్చుండెను. ఇట్లనుకొనెను. 'వీ డెవఁడో వచ్చి రాజునందుఁ బ్రవేశించెను. వాఁడు లేచిపోయినంతనే రాజు మరణించును. ఎవ్వఁడో వచ్చి రాజునం దున్నాఁడని ప్రకృతులకుఁ బరిచారకులకుఁ దెలియదు. ఇది రహస్యము. జయద్రథుఁడు పొరపాటుపడి నాతోఁ జెప్పినాఁడు. ఏ వేళకొఱకు బ్రతీక్షించు చున్నాఁడు ? ఆ వేళ యెట్టిది ? ఎట్టిది ? జయద్రథుఁడు రాజులో నెప్పుడు ప్రవేశించినాఁడు ? శిశునాగునిఁ బరిచారకులు తీసికొని వచ్చువరకు రాజు పుత్త్రవియోగాతురుఁడైన రాజు. తనకు దెలియును. శిశునాగుడు తండ్రితో మొదటిసారి మాటాడినప్పటినుండి రాజు మారిపోయెను. శిశునాగుని మాటలోనుండి యీ జయద్రథుఁడు రాజునందు సంక్రమించి యుండవలయును. శిశునాగునందే యేల సంక్రమించలేదు. అతని మాటలోనుండి రాజు నందేల ప్రవేశించవలయును ? శిశునాగుఁడు సాధనము. జయద్రథుఁడు కర్త. కర్త సాధనమునందుఁ బ్రవేశించడు. సాధనమును దన కనుకూలముగా నుంచికొనును. ఈ జయద్రథుఁడు కర్త. వీఁడెవఁడు ? వీని కార్యమేమి ? శిశునాగుని ప్రతీకారము నిస్సంశయముగా వేదమరీచిమీదనై యుండవలెను. వేదమరీచిమీద నితఁడు తీసికొను ప్రతీకార మెట్టిది ? ఆమె వివాహ మాడకుండఁ జేయుటయా ? అది పెద్ద ప్రతీకారమేమి ? అది ప్రతీకారమైనచో నది యచ్చముగా శిశునాగుని భావమై యుండవలయును. అంతమాత్రమున నెవ్వఁడో జయద్రథుఁ డన్నవాఁడు

...వ శరీరము లేనివాఁడు, విచిత్రమైన జీవుఁడుగా నాకాశమునందు సంచరించెడివాఁడు, వచ్చి యొక శరీరమునందుఁ బ్రవేశించి తత్ప్రతీకారము ...కుఁ బ్రయత్నింపఁ జేయవలసిన యవసరమేమి ? అది మగధ రాజ్యము నపాక్రమించుకొనుటకు, మగధరాజ్య సమాక్రమణముద్వారా భారతదేశమున నేదో యొక సిద్ధాంతము వ్యాపింపఁ జేయుటకునై యుండవలెను. ఈ జయచంద్రుఁడు సైంధవుఁడే యైయున్నచో వాఁడు కృష్ణ విరోధి. పాండవ విరోధి. ఏదోయొక పగ వేల యేండ్లుగా సాధించవలయునన్న యొక విచిత్రమైన జీవి కోపముచేత, మాత్సర్యముచేత, దుష్ట లక్షణముచేత, యహంకారముచేత, పట్టుదలచేత, పరమార్థస్థితియందున్న మృల్లక్షణ ...తమైన జీవలక్షణముచేతఁ గొందఱు జీవులు నిత్యముగా జీవలక్షణము... పరిత్యజించకుండ, జీవలక్షణమునందుఁ బీటవెట్టికొని కూర్చుండి ...నంత కాలముమీద మాటిమాటికి జన్మ లెత్తుచు మఱియుఁ గుటిలబుద్ధైన ... యైనచోఁ దన కనుకూలమైన జీవులయందు సంక్రమించుచు నీ ...నంత కాలముమీద, ననంత దేశములమీదఁ బ్రయాణించుచుందురు. వారిలో వీఁడొకడు. వీఁడా సైంధవుడే యైనచోఁ బదునొకండు వందల ...ప్రయాణము చేయుచు వచ్చెను. ఈపాటికి వీని శక్తి చాల యుడిగి యుండును. ఏ వేళ కొఱకు వీడు ప్రతీక్షించుచుండెనో విచారించవలయును. శిశునాగుడీ గత రాత్రమున నెవనితోడనో కలిసికొనెను. వాఁడీ ...య శిశునాగునిమీద గ్రమ్మించెను. వాడీ కోటకుఁ దా నెప్పుడో రాఁగ... వాడు వచ్చుటయు రాజు మరణించుటయు నొక్క కాలమునందు ...గు ననుకొందును. వాఁ డిచ్చటికి రాకుండ జేయవలయును. అంత...కు రా జిట్లే మంచమునందు బడియుండును. రాజు రాజు కాకపోయి... ఏ శరీర మున్నన్ని దినములు రాజే. ఆ శరీర మున్నన్ని దినములు ... శరీరగత తత్పూర్వస్థిత జీవునకు భార్యను. రాజుయొక్క జీవుడీ శరీర...నం దిప్పు డున్నాఁడా లేడా ? రాజు చనిపోలేదు. ఆ జీవుడు వదలి...లేదు. ఆ జీవుని నధఃకరించి ఈ జయద్రథుని జీవుడు వానిపై నధికా... చేయుచున్నాడు. వీ డెప్పుడో తొలగిపోవును. తొలగిపోవుచు తిరిగి

వచ్చుచు నుండినను నుండవచ్చును. నేటి ప్రొద్దుననే ప్రవేశించినాడు. ఇది క్రొత్త. కొన్నాళ్ళు జరుగవలయును. ఎప్పుడో వీడు తొలగిపోయి నపుడు రాజు రాజుగా మాటాడును. నేను రాజును వేయి కండ్లతో చూడ వలయును. ఎప్పుడు నేమఱి యుండరాదు. నాకు చాల పనివెట్టినాడు జయ ద్రథుడు. వా డెవ్వడో తెలిసికొనవలయును. రాజు మేనినుండి వీ డెపుడు లేచిపోవునో తెలిసికొనవలయును. ప్రతీకార స్వరూప మేమియో తెలి కొనవలయును. శిశునాగ వేదమరీచుల సంబంధ మెట్టిదో తెలిసికొన వలయును.

౬

రాతిరి ప్రొద్దుపోయి చిత్రశిఖండి వచ్చెను. ఏకాంతమున గూర్చుండి చింతాపరాయణురాలైన చంద్రమతీదేవి సాన్నిధ్యమునకు వచ్చి యా దేవి కన్నెత్తి చూచువరకు ప్రతీక్షించి యుండి, కన్నెత్తి చూచిన తరువాతగూడ నామె తన్ను గుర్తించని చాలిక తెలిసికొని 'అమ్మా ! నేను చిత్ర శిఖం డిని. నా చూచిన సంగతి తమకు మనవి చేసికొనుటకు వచ్చితి' నన దేవి స్మృతి కలిగి 'అపునయ్యా ! యా పురుషు డెవ్వడు ? వాని జా తెలిసికొంటివా ? అది చాల ముఖ్యమైన విషయ' మనియెను. చిత్రశిఖం ఇట్లనెను. 'మహాదేవీ ! మన నగరమున నొక వృద్ధ పండితుడు కలడు ఆయన పేరు పరాశరశాస్త్రి. నిత్య తపస్వి. యోగ నిష్ఠాపరుడు. జ్యోతి షము, సాముద్రికము నాయన సొమ్ము. ఆ శాస్త్రిగారి నభ్యర్థించి వారి వెంట తీసికొని నేను పోయితిని. ఆ స్థలము వెదకికొంచు జేరితిని. అంద రక్షించుచుండుమని నేను నియమించిన భటుడు లేడు. నా కతనిమీ కోపము వచ్చినది. మఱల నా కింకొక యూహ దోచినది. వాని నచ్చ నుండి యెవ్వరైన ప్రతారించి పంపించిరేమోయని. అందు పోయి వెద తిని. డాలును నేలపై నా పురుషుని కాలిగుర్తు చెడకుండ మూసినచోటు

పరిశీలించితిని. డాలు మాత్రము కదల్పబడలేదు. డాలు నెత్తి చూచితిని. ఆ పురుషుడు కూర్చున్న గుర్తులు కనిపించుచుండెను. పరాశర శాస్త్రిగారిని స్వామీ ఈ పురుషు డెవ్వడు ! ఇది రాజకార్యము. ఈ పాదపు గుర్తులను చూచి వా డెవ్వడో నిరూపింపవలయును. ఈ వేళను లెక్కపెట్టి వాడు నాకు దొరకునో దొరకడో నిశ్చయించి కట్టవలయును' అని రాత్రి జరిగిన సమాచారమును సర్వమును పూసగ్రుచ్చినట్లు వారికి నివేదించితిని. ఆయన వృద్ధు, తొంబదియేండ్ల వాడు. కనుబొమ్మలు తెల్లవడి పొదలవలె క్రిందికి వ్రాలి కను లెప్పుడును మూతపడినట్లే యుండును. ఒడలు ముడుతలుపడి యుండును. ఆయన ఇంటిలోనుండి కడచిన పాతిక యేళ్లుగా బయలుదేరి వచ్చిన సంగతి నే నెఱుగను. నేను పోయి యీ సంగతి ఇట్టిదని మనవి చేసితిని, ఆయన నా వెంట బయలుదేరి వచ్చెను. నా కాశ్చర్యము వేసెను. ఆ వృద్ధ పండితుడు నా వెంట వచ్చుచుండగా వారణాసీ ప్రజలు నివ్వెఱ పోయి చూడ నారంభించిరి. ఇది యేదో గడ్డయిన రాజకార్యము సమాసన్న మైనది. లేనిచో శాస్త్రిగారు బయలుదేరి పోవడసుకొనిరి. నేను పిలిపించి నంతన పరాశర శాస్త్రిగారు బయలుదేరి వచ్చుట నాకు భయహేతువైనది. ఇది యెంత క్లిష్టమైన పనియో, ఇది యెంత రాజాపాయకరమైనదియో, ఇది యెట్టి దేశ సంక్షోభ హేతువో పాతికయేండ్లు కాలు కదపని మహా పండితుఁడు నేను పిలిచినంత నా వెంటఁబడి వచ్చుచున్నాడని నాకు భయము కలిగెను. ఆ భయముతోడనే వారి నా ప్రదేశమునకుఁ దీసికొని పోయితిని. ఆ పాదపు గుర్తులు చూపించి వారి నభ్యర్థించితిని. ఆ పండితుఁడు నా వంకఁ జూచి 'ఈ కాలి గుర్తులు రక్షించుటకు డాలు మూసినవాఁడవు రక్షకభటు నొక్కని నిచ్చట నిలుపక పోయితివా" యనెను. నేను స్వామీ నిలిపితిని. వాఁడు కనిపించుట లేదంటిని. అ పండితుఁడు నేలమీద నొక ప్రదేశమును నాకు చూపించెను. నే నచ్చట పరీక్షించితిని. కడచిన రాత్రి వెడలిపోయిన జంబుకము యొక్క కాలి గుర్తులవంటి గుర్తులు రాత్రి ఆవలి పండితుఁ చూపించినచోట నాకుఁ గనిపించెను. ఆ జంబుకము మఱల వచ్చెను. రక్షకభటుని బెదరించెనా ? దానిని చూచి వాఁడు పాఱి

పోయెనా ? వాని చేతిలో ఖడ్గ మున్నది. వాఁడు దానికి బెదరునా ? నేను వాని నచ్చట నుండుమన్న తరువాత నైదారు గడియలు మాత్రమే రాత్రి మిగిలియుండెను. తరువాత సూర్యోదయమై సూర్యుని వెలుఁగులు పొలమంతయు నావరించి యుండును. ఆ యారు గడియల రాత్రివేళయందే వానిని జంబుకము భయపెట్టి పారిపోవునట్లు చేసెనా ? వాఁడు పారిపోయెనా ? పారిపోవునా ? పారిపోయిన లక్షణ మేమియు కన్పించుటలేదు. అని నేను విచారించి వాని కాలి జాడల కొరకు వెదకితిని. వాని కాలి గుర్తులే కనిపించలేదు. నా కర్థము కాలేదు. పండితునితో స్వామీ ! వాడిచ్చట లేడు. వాడు నడచిపోయిన జాడ కనిపించుటలేదు. నా కర్థముగుట లేదంటిని. పండితుఁడు మాటాడలేదు. ఆయన యా పురుషుని పాద చిహ్నములు పరిశీలించుచుండెను. కొంతసేపటికి లేచి నిలుచుండి నీ పేరేమని యడుగగా నేను నా పేరు చెప్పఁగా నోయీ ! నీవు బ్రాహ్మణుఁడవా యనెను. 'చిత్తమం'టిని. 'నీవు బ్రాహ్మణవృత్తి పరిత్యజించి రాజసేవా వృత్తిలో దిగితివా ?' యనెను. ఔనంటిని. ఖడ్గవిద్య నేర్చితివా యని యనెను. సర్వ యుద్ధకార్యములయందు నేను నిపుణుఁడనని మనవి చేసితిని. నీ రాజభక్తి యెట్టిదని నన్నతఁడు ప్రశ్నించెను. ఇదిగో ఇట్టిదని నేను ఖడ్గముతో ముంజేయి చీల్చికొంటిని. ఇదిగో తల్లీ ! ఆ కత్తివాదర గీర.' అని చిత్రశిఖండి చంద్రమతీదేవికిఁ జూపించెను. చిత్రశిఖండి మరల నిట్లనెను. ఆ పండితుడు సంతోషించి 'యోయి ! చిత్రశిఖండీ ! నీవు మహా క్లిష్టమైన కార్యాచరణ చేయఁదగియున్నది. ఇది సులభమైన కార్యముగా నాకుఁ గనిపించుటలేదు. అని యా పండితుడు చాలసేపు తానేదో యాలోచించుకొనెను. ఏవో లెక్కలు కట్టికొనెను. బ్రొద్దు కొలిచెను. శిరఃకంపనము చేసెను. నాతో నిట్లనెను. ఓయీ ! ఈ పాదము లెవరివో వాఁ డెచ్చటికి పోయెనో తెలిసికొనవలయును. వాడు పోయిన మేర సర్వత్ర పాదచిహ్నములు కనిపించవుగదా ? వాని నెట్లు పట్టుకొందువు ? వాని గుర్తు నీకెట్లు తగులును ? వాఁ డిట్లుండునని నీకు తెలియదు. వాఁ డెవ్వడో తెలిసికొని వానిని మన కాశీనగరమునకు రాకుండఁ జేయవలసినయవసర మున్నది. వాఁడు కాశీనగరమునుఁ బ్రవేశించినచో నీ

నగరమున కేదో పెద్ద యాపద కలుగును. నా కింతమాత్రము తెలియున్నది. ఏమి చేయమందువు ? అనగా నేను స్వామీ ! వాఁ డిట్టివాడని నాకు చెప్పుడు. వాని యాకార విశేషమును నాకు తెలియఁజేయుఁడు లేదా వాని పాద చిహ్నములనుబట్టి వాని మూర్తి ఇట్లుండునని తెలియరానిచో వాని భాగధేయమెట్టిది ? వాని యాత్మ లక్షణ మెట్టిది ? వాని జాతక మెట్టిది ! మొదలైన విషయములైన నాకు తెలియ జేయుడు. వానినిపట్టి యా పురుషుని వెదకెదను. నేను జన్మించినందులకు కాశీనగరమునకు వచ్చు మహాపద రాకుండఁ జేయుటయె మహా ఫలితముగా మన్నించుకొందునంటిని. ఆ పండితుఁడు 'నీవు వెంట రావలయును. కాని యీ ప్రదేశము నందు పది దినములవరకు రక్షణ యుండవలయును. నలుగురైదుగురు భటులు ప్రతిక్షణము జాగురూకులై యుండవలయును. ఆ నలుగురైదుగురు నిర్భయులై వ్యామోహరహితులై దూరస్థములైన వస్తువుల స్వరూప మెట్టిదో తెలిసికొందమన్న యలుపపు కోర్కెయు వట్టి పేరాసయు లేనివారై యుండవలయును. నే నిచ్చటనే యుందును. నీవు నగరమునకు పోయి అట్టివారిని నలుగురినిఁ దీసికొనిరమ్ము. వారు దివారాత్రము లిచ్చటనే యుండవలయును. కన్నులలో వత్తులు వేసికొని కాపుండవలయును. దేనికిని భయపడరాదు. ఎట్టి పరిస్థితులయందు నీ స్థలము పరిత్యజించి పోరాదు. పులివంటి జంబుకములు రావచ్చును. పులులే రావచ్చును. వానిని [illegible]బోవరాదు. వీనిని జూచి భయపడరాదు. ఈ గుఱ్ఱమునెక్కి స్వారి [illegible]వాని బ్రతు కేమి బ్రతుకనిపించు గుఱ్ఱము కనిపించును. ఆ వ్యామో[illegible]కు లొంగరాదు. కొంద రాటవిక స్త్రీలు కనిపింతురు. వారి యౌవ[illegible] శివనేత్ర వహ్ని దగ్ధుడు కాని మన్మథుఁడు సంచరించు పర్వతసాను[illegible]ముల వంటిది. వారినిఁ జూచి కోర్కె పొందరాదు. అట్టి రాజ[illegible] నలుగు రున్నచోఁ దోడి తెమ్ము. లేనిచో ఇద్దఱ మింటికి పోదుము[illegible]' అని పరాశర శాస్త్రిగారనఁగా నాకు వెంటనే రక్షకభటు దేమయ్యెనో[illegible]. అందులో నేదియో యొకటై యుండును. నేను విచారించితిని. [illegible]లో నే నొకఁడనా ? నాయందట్టి గుణము లున్నవా ? నాకుఁ గల[illegible]క్తి నన్నిట్టి వానినిగాఁ జేయునా ? అని యాలోచించుకొని 'స్వామీ !

నే నొకడ నంటిని. పరాశరశాస్త్రిగారు చిత్రశిఖండీ ! నీవా నలుగురిలో
నొకఁడవు కాకూడదు. నీవు చేయవలసిన పని వేరే యున్నది. ఆ నలుగు
రిని వేరే తీసికొని రావలయును. నాకు వెంటనే స్ఫురించెను. తల్లీ ! మన
నగరమున నట్టివారు నలుగురు కలరు. వారి నలుగురిని నే నెఱుఁగుదును.
వారు గంగా తీరమున తపస్సు చేసికొనుచున్నారు. పూర్వము వారు మన
సైన్యములో నుండెడివారు. ఇద్దరు క్షత్రియులు, ఒకడు శూద్ర కులజుఁడు
ఒకడు వైశ్యుఁడు. ఈ నలుగురు స్నేహితులు. దృఢవ్రతులు, దృఢకా
యులు, విరక్తులు, రాజభక్తులు. వారు విరాగముపొంది సేననుండి వి
మించి తపస్సు చేసికొనుచున్నారు. వారు తపస్సు మొదలుపెట్టి రెండే
డ్లయినది. వారు సైనికోద్యోగ విరమణము చేయునాడు నేను వారివద్ద
నొక వాగ్దానము తీసికొంటిని. వారి యుద్యోగమునుండి విరమణము
దొరకకుండ నేను సంవత్సరము వారి మార్గమునం దభ్యంతరములు కలి
గించితిని. మీవంటివారు రాజసేవ పరిత్యజించినచో రాజ్యమేమి కావలయు
నని వారితోఁ బోరాడితిని. చివరకు వారివద్దనుండి వాగ్దానము తీసికొంటిని.
వారు బ్రతికియుండగాఁ గ్లిష్టమైన రాజకార్యము వచ్చినచో వారు తపస్సు
చాలించి వచ్చి యా రాజకార్యమును నిర్వహించి తీరవలయును. తరువా
మఱల బోయి తపస్సుఁ జేసికొనవచ్చును. వారు నల్వురు గలరు. నేను
వారి వద్దకు పోయితిని. వారి నలువురితో చెప్పితిని. ఇది పరాశరశాస్త్రి
గారి యాదేశ మనినంతనే వా రున్నవా రున్నట్లు బయలుదేరిరి. ' వా
సైనిక పురాణపు దుస్తులు కలవు. వేసికొనిరి. ఖడ్గములను దీసికొనిరి.
నా వెంట వచ్చిరి. మేము తత్ప్రదేశమునకుఁ జేరునప్పటికి పొద్దు వాటా
బోవుచున్నది. శాస్త్రిగారు మే మచ్చటికిఁ జేరునప్పటికి నేవో కొలత
కొలుచుచునే యుండిరి. రాత్రి చెదిరిపోయిన జంబుకపు కాలిగుర్తు
నచట గాపుంచిన రక్షకుఁడు పోయిన మార్గము తెలియక యుండగా నచ
నావరించియున్న జంబుకపు కాలిగుర్తులు నాయన పరిశీలించుచుండెను.
నేను కనిపించినంతనే 'ఓయీ ! మన మదృష్టవంతులము. ఈనాఁడు ప
లెల్ల గాలియే లేదు. ఇది చూచితివా ? ఇవి నక్క కాలిగుర్తులు. ఇ
కూడా నక్కలేనా ? గుఱ్ఱపు కాలి డెక్కల గుర్తులవలెఁ గనిపించుటలేదా

...త్తగా చూడుము. నక్క యరికాలు చీలియుండును. గుఱ్ఱపుడెక్కలో
... యుండదు. ఇది నక్క కాలిగుర్తులు కావు. గుఱ్ఱపు కాలిగుర్తులు.
... గుఱ్ఱము కాలిగుర్తు ప్రమాణమునుబట్టి లింగజాయై యుండవలయును.
... జంబుకము పరిమాణ మెంతదో ఈ గుఱ్ఱపు ప్రమాణ మంతదై యుండ
...ను. ఓయీ ! నీ విచట కాపువెట్టిన రక్షకభటుఁడు పొట్టివాఁడా ?
... శాస్త్రిగా రడుగగా నే నవునంటిని. ఆయన ఆ నక్క వాని కొఱకు
...ంత యెత్తయినదై యుండవలయును. అని నా వెంట వచ్చిన నల్వురి
... శాస్త్రిగారు చూచి మీరా ! మీవంటివారు మరి నల్వురీ నగరమున
...రున్నారని నే ననుకొంటిని. మీరు తపస్సు చేయుచుండుటచేతఁ జిత్ర
... మనుజుల్లు దొరకలేదని తిరిగివచ్చు ననుకొంటిని. మీరు పూర్వము
...సేవలోనివారు. మరల రాజసేవలోనికి దిగితిరా ? యనఁగా వారు
... ! యీ చిత్రశిఖండి మమ్ము వాగ్దాన రజ్జుబద్ధులను గావించె'ననిరి.
...గారు నా వంక బ్రశంసా దృష్టులను బఱపిరి. ఇట్లనిరి. 'చిత్రశిఖండీ !
... దూరాలోచన కలవాఁడవు. ఓయీ మనమిప్పుడొక మహా కార్యారంభ
...ముచున్నాము. ఈ కార్యము కొలది దినములలో కాదు సరికదా !
... సంవత్సరములలోఁగూడ దేలునన్న విశ్వాసము నాకు లేదు
...ండ్లు పట్టవచ్చును. ఇరువదియేండ్లు పట్టవచ్చును. ఈ కాలి గుర్తు లే
...వివో వాఁడు మనకు దొరకెడుదాక మన కార్యమునందు నశ్రద్ధ
...రాదు. వాఁడు మనలనుఁ బ్రతిఘటించి రాజ సౌధ ప్రవేశముఁ జేసినచో
... ప్రయత్నమంతయు వ్యర్థమగును. రాజసౌధము చుట్టు సంవత్సరముల
... దివారాత్రములు, ప్రతి నిమేషము నూహించరానంత కట్టుదిట్ట
...ోడి పరిరక్షణ యేర్పాటు చేయవలయును. దానికి నీవు సమర్థుఁడ
...ో నీ పనిని ప్రారంభింతము. లేనిచో నీ విచ్చట నుండనక్కరలేదు.
... నే నిట్లంటిని. 'అయ్యా ! తలవని తలంపుగా నొక పిడుగు పడి
... దీని యానుపానులు తెలియుటలేదు. నే నూరకే రాజభక్తుడు తీసికో
... శ్రద్ధ తీసికొంటిని. తమరి మాటలవలన ఇది యేదో గడ్డు సమ
... గనిపించుచున్నది. పరమేశ్వరుఁ డేదియో యొక యాపద తెచ్చి

పెట్టినాడు. దాని నొద్దుకొనుటకు ప్రయత్నించవలయును. పూర్వ మ[illegible]
మున విఘ్నములు సమకూడునన్న భీతిచేత నెవఁడో దుర్జనుఁడు ప్రయ[illegible]
రంభమును పరిత్యజించును. నా చేతనై నంత ప్రయత్నముఁ జేయుదు[illegible]
ఈ రాటోవు నాపద రాజు కొడుకునుగూర్చి యని నే ననుకొనుచుం[illegible]
నా ప్రాణముల నొడ్డియైనను నా జీవితాంతము తమ రేప్రతీక్ష నై శిక్ష[illegible]
నుపదేశించుచుండిరో దానిని రాజసౌధమునందు పాలింతును. పాలిం[illegible]
జేయుదును. అట్టి పాలనము నడుమ విఘటితమగునేమో యన్న భయ[illegible]
చేత ప్రయత్న విరమణముఁ జేయుట నా కిష్టములేని పని. అది రాజ[illegible]
లక్షణము కాదు. విశ్వేశ్వర ప్రీతికరమైన విషయమును కాదు. సనా[illegible]
ధర్మాభిమతమైన మార్గము కాదు. శాస్త్రిగారూ ! తమరు మహావేత్త[illegible]
ఇది కాశీ నగరము. ఆయన విశ్వేశ్వరస్వామి. మన రాజు ధర్మాత్ముఁ[illegible]
నేను బ్రాహ్మణుఁడను. ఈ రాజ్యమును రక్షింపుఁడు. వాఁ డెట్టివాఁడై [illegible]
నేను వానిని గనుగొందును, నాకుఁ బత్త్యమైన యాస్తి కలదు. [illegible]
నంతయు వెచ్చించియైనను ఆ పురుషుని జాడ తీసెదను. వాని నా క[illegible]
కెరగాఁ జేసెదను, ఎన్ని రాజ్యములు లేవు. వాడు తన దౌష్ట్యముఁ బ[illegible]
పావనమైన కాశీరాజ్యము మీదఁ బ్రయోగింపవలయునా ? వా డెవ్వడు[illegible]
వాని యాకార విశేష మెట్టిది ? వానికున్న క్షుద్ర మహిమ లెట్టివి ? [illegible]
క్షుద్ర మహిమలను నాకు తెలుపుడు. వాని నా సేతు శీతాచాలము గాలిం[illegible]
దను. అనగా శాస్త్రిగారు కనులు మూసికొని నా వెంట వచ్చిన నలువు[illegible]
గాంచి యిట్లనిరి. 'ఓయీ ! మా రిచ్చట గాపుండవలయును. దివారాత్ర[illegible]
లుండవలయును. నిద్రాహారములు పనికిరావు. ఆహారము కావలసిన[illegible]
నెప్పుడో యొకప్పుడు మీలో నొకఁడు వెళ్ళి తెచ్చికొనవలయును. ఇద్ద[illegible]
నిద్రపోగా మరి ఇద్దరు మేల్కొని యుండవలయును. ఇదిగో జంబుక[illegible]
అది గుఱ్ఱమువలె వచ్చును. వయసులోనున్న ఓల్ల స్త్రీవలె వచ్చును. [illegible]
ఇంకెట్లు వచ్చునో తెలియదు. మరియు నెవరు వత్తురో తెలియ[illegible]
దూరమునందు విచిత్రమైన విలసనములు కలుగవచ్చును. ఆ విలసన[illegible]
లెట్టివో చూడవలయునని తెలిసికొనవలయునని భ్రాంతిచేత మీరీ చో[illegible]
తొలగిపోరాదు. మీ రిందు కదలకుండఁ బది దినము లుండవలయు[illegible]

[illegible] రెండు మూఁడు దినము లుండవలయునేమో నేను వచ్చి తెలియఁ
[illegible]. ఈ పండ్రెండు దినములు నిచట పగటి యెండకు మీరు తల
[illegible] నెలవులేదు. రాత్రులందు నిద్రించుటకు శయ్యలు లేవు.
[illegible]ందు చీఁకటి క్రమ్మును. దూరములు కనిపించవు. ఈ ప్రదేశము
[illegible] సురక్షితముగా నుండవలయును. ఇచ్చట రాజు కొడుకు కూర్చుం
[illegible] ఇచట నెవఁడో యొక పురుషుఁడు కూర్చుండెను. జాగ్రత్తగాఁ
[illegible] కాలిగుర్తులు కనిపించును. ఆ పురుషుఁ డచ్చట నెందుకు
[illegible]ండెనో తెలియదు. ఈ ప్రదేశముయొక్క లక్షణము తొలుతఁ
[illegible]వలయును. రాత్రులం దిచ్చట నేమి జరుగును ? ఎవరు వత్తురు ?
[illegible]పట్ల నేమి జరుగును ? ఏమి కనిపించును ? మీరు వానిని నన్నిం
[illegible] వార్త లందింపవలయును. ప్రతిదినము ప్రొద్దున సాయంకాల
[illegible] కడకు నేను మనిసిని పంపింతును. అతనితోఁ జెప్పవలయును.
[illegible] విధి. మీ భోజనము మీరే చూచికొనవలయును. అనగా నేను
[illegible] : వారికి నుభయవేళల భోజనము పంపించు నేర్పాటు నేను
[illegible]' నంటిని. పరాశరశాస్త్రి యొప్పికొనలేదు. వారి భోజనమును
[illegible] నవరించరాదు. మనము తెచ్చిన యాహారము వారు తినరాదు.
[illegible] మండుకొని తినవలయును. పదార్థములు వారే తెచ్చికొనవలయును.
[illegible] నొకడు నగరమున వంటచేసి ఇచ్చటికి తెచ్చినను సరియే. పదార్థ
[illegible] తెచ్చికొని ఇచ్చట వంట చేసికొనినను సరే. ఇచ్చట వంట చేసి
[illegible] యుత్తమమైన పనికాదు. ఆ వంట సరిగా నిర్వర్తింపఁబడక పోవ
[illegible] తీరా వంట చేసిన తరువాత నా పదార్థము ఖాదన యోగ్యము
[illegible]చ్చును. అందుచేత వీరిలో నొకఁడు దినదినము ప్రొద్దుట నగరము
[illegible] నల్వురకు వండి తీసికొనివచ్చి వీరికి పెట్టవలయును. పరాశర
[illegible] రిట్లనగా వారిలో నొక డిట్లనెను. 'మాకు వంట యక్కరలేదు.
[illegible] తెచ్చుకొని తిందుము. పది దినములు కాదు. పన్నెండు దిన
[illegible] కాదు. ఒక నెల్లాళ్ళయినను మేము వట్టి పండ్లు తిని నీళ్ల త్రాగి
[illegible] కాపుండగలము. మాకు భయములేదు. ఇచ్చట జరిగినది యథాతథ

ముగా మీకు నివేదింతుము. మా వాగ్దాన మట్టిది. మమ్మట్టి వాగ్దానమునం
చిత్రశిఖండి బంధించినాఁడు.

అంత నేనును శాస్త్రిగారును కలిసి బయలుదేరితిమి. శాస్త్రిగా
వెనుదిరిగి వారితో నిట్లనెను. 'ఓయీ ! మీరు రెండేండ్లు తపస్సు చేసితి
మీ కిచ్చటఁ గనిపించు దృశ్యములు సామాన్యులకువలె నంత భ్రాంతి
ములు కాకపోవచ్చును. ఆ దృశ్యములు మీకుఁ గలిపించెడి వ్యామోహ
వేరువిధముగా నుండవచ్చును. మీలో నొక్క రొక్కొక్క యభ్యాసమార్గమ
నున్నారు. ఆ మార్గమున గొన్ని ఫలితములకై ప్రతీక్షించుచున్నారు. త
తీక్షాఫలము మీకు వచ్చినట్లు గాలిలో దూరములందు భాసింపఁ జేయ
వచ్చును. అది యథార్థముకాదని నిశ్చయించుకొనుఁడు. పదిబారల దూరమ
మీకు వైకుంఠము కన్పించినట్లున్ననైనను మీరీ స్థలమువదలి పోరాదు.
గురువు వచ్చి పిలిచినట్లు వెలియింపబడ జేయవచ్చును. అతడు మీ గురు
కాడు. మీరీ ప్రదేశము వదలిపోరాదు. మఱియు నింకొక్కమా
పరమ దీనుఁడు, నిరాహారుఁడు, నస్థిపంజరము వంటివాఁడు, నాకలి
చున్నది చనిపోవుచున్నాను. మీవద్ద నున్నచో కొంచెము నీళ్ళిప్పించు
యడుగును. మీరు జాలి పడరాదు. వానిని గూడ నీ స్థలమునకు రా
రాదు. అట్టివానినిఁ గత్తితో నరకుట యెట్లని విచారించనురాదు.
దార్ఢ్యము మీ యెదలయందు కలదేని ఇచట నిలువుఁడు. ఈ పాటికి
చెప్పెడి సంగతిలోని పరమార్థము మీ కవగతమై యుండవచ్చును.
యొక మాయా విలాసము. ఇచట మీ కత్తి యక్కఱలేదు. కావల
మీ ధైర్యము. ధైర్యమనగా నేకాగ్రత, భ్రాంతి పడకుండుట. మీరే
త్వము వహించదగిన విషయ మొక్కటే. ఈ స్థలమున కెవ్వరిని రా
కుండుట. అది జంతువు కాకూడదు. మానవుఁడు కాకూడదు. పిశా
లైనను రారాదు. ఈ ఒక్క విషయమునందు మీరు వ్యగ్రులై యుండ
పవళ్ళయందు భయపడనక్కరలేదు. రాత్రులందే పదిరెట్లు శ్రద్ధ వహి
వలయును. అపుడు వారిలో నొకఁ డిట్లనెను, పగటనే మాలో ని
నిలచి యిద్దరముగా నిద్దురపోదుము. రాత్రులందు నల్వురమును మే

యుందుము. నల్వురము నాలుగు దిశలయందు నిలుచుందుము.
...నారాయణ చతుర్వ్యూహములవలె మే మిందుండగా మా యిష్టములేక
...వాయుధముకూడ లోనికి రాఁజాలదు.'

అంత నేనును శాస్త్రిగారును బయలుదేరి వారి యింటికి వచ్చితిమి.
వారి యింటికిఁ జేరువేళకు జాము ప్రొద్దువోయినది. వారు జపము
కూర్చుండిరి. తల్లీ ! ఇప్పుడు రాత్రి రెండు జాములైనది. వారు
...యిదు గడియలు జపము మీఁదనుండి నాతోఁ గొన్ని విషయములు
... నేను వారివద్ద సెలవు తీసికొని తమ దర్శనార్థము వచ్చితిని.
...రు చెప్పిన భయమేమియో నాకు తెలియదు. యువరాజుగా రెట్లు
...నాకు తెలియదు. మహారాజుగారు లేచిరా ! మాటాడుచుండిరా !
సుఖముగా నున్నారా ! నా కేమియు తెలియదు. కోటయంతయు
...గా నున్నది. రక్షకభటులు మాత్రమే మేల్కొనియున్నారు. తమ
... దర్శించ గలుగుదునని యనుకొనలేదు. తమరిచటఁ బరధ్యాన
...నున్నారు. నా యదృష్టముకొలది తమ దర్శనము లభించినది. జరి
...తయు మనవి చేసితిని. ఎవఁడో యొక పురుషుఁడు కోటలోని
...వచ్చునట. వాఁ డిట్లుండునని తెలియదు. వాఁ డిప్పుడు వచ్చునని
.... అట్టివానిని కోటలోనికి రాకుండ నేను చూచికొనవలయును.
...నే నేనా శ్రద్ధమీఁద నుండవలయును. సెల విప్పించినచో వెడలిపోవు
... అనెను. చంద్రమతీదేవి 'ఓయి ! చిత్రశిఖండీ ! వాఁ డిదివరకే
...డు. ఇప్పుడు మరింకొకరీతిగా వచ్చును కాబోలు. పురుషాకృతితో
...గాబోలు. రాజు ప్రొద్దుటినుండి మాటాడుటలేదు. మంచమునందే
...ండెను. ఆ వచ్చెడివాఁడు రాజు కొఱకు వచ్చును. నే నున్నాను.
...రానీయను. నేను నిద్రాహారములను మానివేసితిని. అచ్చట నీవు నలు
...నుంచితివి. ఈ మహానగరమున నట్టివారు ఆ నలువురు కాక మఱి
...క్కరు లే రనుకొనుచుంటివి. ఇంకొక వ్యక్తి యున్నది. అది
...నే నిచ్చట నున్నాను. ఆ పురుషుని రానీయను. వాఁడు రాలేడు.
... నా బొడ్డులోనున్న చురకత్తి కెరయగును. వాని కిది తెలియఁ

జేసెదను. ఎట్లు తెలియఁజేయ వలయునో నాకు తెలియును. వాఁ డీ కో[illegible]
లోనికి నేను బ్రతికియుండగా రాలేఁడు. నీవు పోయి తక్కిన విషయమ[illegible]
చూచికొనుము.'

చిత్రశిఖండి నిష్క్రమించి పోయెను. ఈమె యింకొక పరాశరశాస్త్రియ[illegible]
ఇదివఱకే కోటలోనికి వచ్చినవాఁ డెవడు ? ఎట్లు వచ్చెను ? అతనికేమి[illegible]
నర్థము కాలేదు. మహారాణి నడుగుట యెట్లు ? చిత్రశిఖండి సెలవు [illegible]
కోని సర్వ దుర్గ ద్వారములయందు రక్షక భటులను నియమించి [illegible]
శాస్త్రి యింటికి పోయెను. శాస్త్రి మఠల జపముమీఁద నున్నా[illegible]
చిత్రశిఖండి యాతని కెదురుగాఁ గూర్చుండెను.

అటు సూర్యోదయ మగుచుండగా నిటు పరాశరశాస్త్రి జపమును[illegible]
లేచెను. లేచినంతనే యెదురుగాఁ జిత్రశిఖండి కనిపించెను. ఆయ[illegible]
మాటాడకుండ లేచి కాలకృత్యములు తీర్చికొని మఠల వచ్చెను. చిత్ర[illegible]
శిఖండి రాణి యన్న సర్వ వాక్యములనుఁ బరాశరశాస్త్రితోఁ జెప్పె[illegible]
పరాశరశాస్త్రి తన జీవితములో నెన్నఁడును రాజ దర్శనముఁ జేసినవాఁ[illegible]
కాఁడు. భూపతి యతని కొలఁకుఁ గబురంపలేదు. అతడు వెళ్ళలే[illegible]
రాజునకు మంత్రశాస్త్రమునందు నభిమానము లేదు. అందుచేత నాత[illegible]
బిలిపించలేదు. ఇవియన్నియు క్షుద్రవిద్యలని రాజుయొక్క భావన. అయ[illegible]
నిత్యమును శివపూజను జేసెడివాడు. ఆ శివపూజ దైనందినముగా [illegible]
యలవాటేగాని యుపాసనా మార్గమునందు జేయబడినది కాదు. పరా[illegible]
శాస్త్రియొక్క ప్రతిష్ఠ కాశీనగరమునందే కాదు, భారతదేశమునందు బహ[illegible]
స్థలములఁ గలదు. రాజ సౌధములకు ననాహూతుఁడై పోరాదు. పరా[illegible]
శాస్త్రికి రాణినిఁ జూడవలయు ననిపించెను. ఆమెతో మాటాడవలె ననిపి[illegible]
చెను. ఆ పురుషుఁడు రాజసౌధములో నిదివఱకే ప్రవేశించినాఁ డనుటలో[illegible]
యర్థమేమో తెలిసికొనవలె ననిపించెను. కాని నేను రాణి దర్శనమ[illegible]
చేయవలయునని చిత్రశిఖండితోఁ జెప్పుట యాయన కిష్టములేదు. ఏమ[illegible]
చేయవలయునో తోచలేదు.

ఇది యట్లుండగాఁ జిత్రశిఖండి చేయవలసిన కార్యము చాలగలదు.
[illegible]ండి కాశీనగరమున నుండుటకే వీలులేదు. ఆ పురుషుఁ డెవ్వడో
[illegible]వలయును. కనుగొనుట కతని చాలికగాని పోలికగాని తగుల
[illegible] ఈ పది దినములు తత్ప్రదేశమునఁ గాపుంచినవారి యనుభవ విష
[illegible] తెలిసిన తరువాత వానిని గూర్చి కొంత తెలివిడి కలుగవచ్చును.
[illegible] లాగుట యెట్లు ? ఈ పది దినములల్లో నా పురుషుఁ డెవ్వడో
[illegible] ప్రవేశముఁ జేయవచ్చును. వాఁ డిట్టివాఁడని రాణికిఁ దెలియదు.
[illegible] రాణి నిరూపించికొనగలదు ? వాడు గొప్ప మాయలమారి.
[illegible] మాయలమారియైనను వాఁడు ధరించదగిన రూపములు సృగాలము
[illegible]వ యల్ప జంతువులకు సంబంధించి యున్నవి. అట్టి జంతువులు
[illegible]తఃపురములోనికి వచ్చుటకు వీలులేదు. రక్షక భటులు రానీయరు.
[illegible] గంగానదిని ముట్టికొనడు. ఏలయనగా రాజసౌధమునుండి గంగానది
[illegible] సోపానములు కలవు. అచ్చట ద్వారబంధము కలదు. గంగాజల
[illegible] పీకికొనుచు నా సోపానముల వెంట రాజసౌధ ప్రవేశము జేయ
[illegible]. వాఁడు గంగానదిలోఁ బ్రవేశించి యీదికొనివచ్చుట సంభవిం
[illegible] మఱి యెట్లు వచ్చును ? తక్కిన రాజ సౌధ ద్వారము లన్నియు
[illegible]చితినని చిత్రశిఖండి చెప్పుచున్నాడు. తాను రాణి దర్శనము
[illegible] యెట్లు ? చిత్రశిఖండిని పంపి రాణిపలన నా రహస్య మేదియో
[illegible]వలెను. రాజకుమారుఁ డే స్థితిలో నున్నాడు ? రాజస్థితి యెట్లు
[illegible] రాజు ప్రొద్దుటినుండియు మాటాడుటలేదనియు మంచమునందే
[illegible] యుండియున్నాడనియు నితడు చెప్పెను. తాను రాత్రి యంతయు
[illegible] చేసెను. తన కేమియుఁ గనిపించలేదు. సామాన్యముగా పరాశర
[illegible] జపముమీఁద గూర్చుండగా దేనినిగూర్చి భావించుచుండునో తద్విష
[illegible] మూర్తిమంతమై యాయన కనులకుఁ గనిపించును. అట్టిదేదియు
[illegible] జరుగలేదు. ఇది పిశాచ వ్యవహారము కాదు. భూతములకు
[illegible]ంచినది కాదు. భూత ప్రేత పిశాచములకు సంబంధించినదైనచో
[illegible] స్త్రి కా విషయము సులభముగాఁ గనులయందు దీపించెడిది.
[illegible] కుటిల మానవుడు. దుష్ట యోగాభ్యాసము చేసినవాడు. ఏవో

మ్లేచ్ఛ మంత్రముల బలముచేత బ్రతికియుండగనే పిశాచమువలె నటిం
గల శక్తి సంపాదించినవాడు. వానిని తన మంత్రజప పరిధిలోనికి
కొని వచ్చుట కష్టముగా గనిపించుచున్నది. అచ్చముగా లౌకికమైన వ్య
హారము లౌకికమైన మేధాశక్తిచేతఁ బరామర్శించి సులభముగాఁ దే
కొనవచ్చును. అచ్చముగా నలౌకికమైన వ్యవహారము జప తపో మ
ముల మంత్ర ధ్యానాదులచేత బరిష్కరించుకొనవచ్చును. అదియు నిది
కాని వ్యవహారము క్లిష్టమార్గమున నుండును. పరాశరశాస్త్రి కొక యూ
బోయెను. తాను మున్నొక మంత్రమును నేర్చికొని దానిని బరిత్యజించె
అది క్షుద్ర మంత్రము. తన జీవితము శాంత మార్గమునఁ బోవుచున్న
ఆ మంత్రము నుపదేశించిన వాఁడొక మ్లేచ్ఛుడు. అది తా నెప్పుడో చి
ప్పుడు నేర్చినది. నిత్య గంగాస్నానము తన యాముష్మికము కొ
కొంత జప తపములు చేసికొనుట, లోకోపకారము కొరకు కొన్ని సా
మంత్రముల నుపాసించి తీర్థమిచ్చుట, విభూతి యిచ్చుట, రక్షరేకు
కట్టుట మొదలైనవి మాత్రమే యతడు కడచిన పాతిక యేండ్లుగా జే
చున్న పని. ఆ మ్లేచ్ఛ మంత్రమునందు నిరాదరణ చూపి యాయన దా
బరిత్యజించెను. ఆ మంత్రమునందు సులభసిద్ధి కలుగును. దానికి శ్ర
పడ నక్కరలేదు. దానికి సంబంధించిన యొండు రెండు కుటిలాచా
ములు కలవు. ఆ కుటిలాచారములయందు జుగుప్స వహించి పరా
శాస్త్రి యా మంత్రమును దిరస్కరించెను. ఇప్పుడా మంత్రమును పు
రించి నాలుగయిదు దినములు జపము చేసినచో నేమగునో ? ఈ వ
స్సులోఁ దాను జేయదగిన పనియా యది ? రాజసౌధములోని పరి
యెట్టిదో తెలియదాయెను ? ఆ పరిస్థితి తనకుఁ దెలిసినచో రాజరక్షణ
జేయవలసిన యగత్యము కలిగినచో రాజ రక్షణార్థ మా కుటిలాచారముల
నెరపినను నెరపవచ్చును. తన్నభ్యర్థించని రాణీ కొరకుఁ దా నేల శ్ర
పడవలయును ? వా రడిగినప్పుడే చూచికొనవచ్చును. కాని చిత్రశిఖం
తన్నభ్యర్థించుచున్నాడు. రాజుయొక్క యభ్యర్థనగాని, యాజ్ఞగాని రా
చేయడు. తన యనుయాయులచేత జేయించును. రాజు కొలు కను

చేయుదురు. అందుచేత రాజు చేసినట్లే. తాను రాణీ వద్దకు బోవల
, రాణీ తన్ను నిరాకరించునా ? తాను రాణీ దర్శనము చేయఁదగిన
వర మేమి కలిగినదని తాను బోయి నిరూపించికొనును. తన పేరు
త్రము రాణికిఁ దెలిసియుండును. అంత మాత్రమునఁ దనకుఁ బ్రవేశ
న్నా ? పరాశరశాస్త్రి చిత్రశిఖండి నడిగెను. అచటఁ దాను చేసిన
పాటులన్ని రాణికి నివేదించితివా యని. ఆ నలువుర నచ్చటఁ గాపుంచు
నందులోని గడుతనమును రాణికిఁ దెలిసినవా ? తెలిసినచో నామె
రకన్నదా ? ఆ పరాశరశాస్త్రిని నేను చూడవలయునని యనలేదా ?
యడుగగాఁ జిత్రశిఖండి 'స్వామీ ! తమరు రాణిగారి వద్దకు వచ్చి
నేను తీసికొనిపోదును. 'అనాహూతో ఉధ్వరంగచ్ఛేత్' అన్నారు.
కార్యముమీద పిలువబడకుండనే పోవచ్చును. రాజాత్మ ప్రజ శరీరము.
రక్షణ నిత్య కర్తవ్యము. తమరు వచ్చినచో నేను మిమ్ముఁ గొంచు
ద ననెను. పరాశరశాస్త్రి ఇట్లనెను. ఓయీ ! ఇది క్లిష్టమైన పరి
నాకు దీని యానుపానులు తెలియలేదు. రాజ రక్షణము చేయ
యున్నది. ఈ పరిస్థితి లౌకికమును గాదు. భూత ప్రేత పిశాచాది
మును గాదు, పరమ మ్లేచ్ఛ విషయముగాఁ గనిపించుచున్నది.
విషయములయందు నే నెప్పుడును జోక్యము పెట్టుకొనలేదు. రాజ
యొక్క రక్షణ కొఱకు నేడు పెట్టికొనవలసి వచ్చుచున్నది. నే
నిర్ణయించికొనలేదు. నిర్ణయించికొనిన తరువాత నాకు నాలుగయిదు
లు పట్టును. అప్పుడుగాని నాకు దీని స్వరూపావగతి కలుగదు.
రూపావగతి కలుగకుండ రాణీవద్ద కెందుకు పోవలయును ? కాని
భయమున్నది. ఈ నాలుగయిదు దినములలోనే రాజ వంశమున
యాపత్తి సంక్రమించినచో అది మద్దోషకమగును. దానికి నేను
చెడిపోవలయును. పాతిక యేండ్లు న్యాయమైన మార్గమున బ్రదికి
సన్మంత్రానుష్ఠానమే చేసితిని. వామాచారములతోడి మంత్రముల
ంచలేదు. అదియొక లోకము. తదనుష్ఠానమువలన జీవునియొక్క
త్త్వము కలుషితము కావచ్చును. నేను మాటాడకుండ నూరకుండఁ
మగాని నీవు నన్నిందులోనికి దించితివి. మనస్సెంత విచిత్రమైన

దోయీ చిత్రశిఖండీ ! తనకుఁ గొంత తెలిసి, తెలిసినదన్న భాగములోఁ గొంత పరిశిష్టమై యున్నచో నా పరిశిష్టమైనది నిజముగాఁ దెలిసికొనఁ నది కాకపోయినను, తెలిసికొనుటవలన నధిక ప్రయోజనము లేకపోయి నను, దానిని దెలిసికొనుట యనిష్టావత్తియైనను, తనకు తెలిసిన పౌలమ లోని యేకదేశమగుటచేతఁ బరిహార్యమైనదైనను దానినిగూడ స్వీకరింపుమ స్వీకరింపుమని మనస్సు ప్రబోధించుచుండును. ఓసి మనస్సా ! అది పరి హార్యమైన విషయము. దానిని తెలిసికొనరాదని నీవు చెప్పుము. ఆ మన స్సంగీకరించదు. తెలిసికోవయ్యా తెలిసికొన్ముమ్మ. దానివలన దోషముల సమాసన్నములైనచోఁ బ్రాయశ్చిత్తము జేసికొనవచ్చును. అని ప్రబోధిం చును. నాకొక యూహ యున్నది. రాణీతో మాటాడినచో, రాజ సౌధమ నందలి పరిస్థితులు తెలిసికొన్నచో, నీ వ్యవహారము మఱికొంత సులభ ముగా ననుమితము కావచ్చునని. ఆ పరిస్థితులు తెలిసిన తరువాత నొక కుత్సిత మంత్ర మనుష్ఠింపఁ దగినదిగా దోచినచో నట్లు చేయవచ్చును. లేనిచో వ్యర్థముగా భ్రష్టుడను గావలసిన యవసర మేమున్నది ? తత్ప్రా యశ్చిత్తము చేసికొనవలసిన యవసర మేమున్నది ? మఱియు నొక యూహ కలదు. ఈ నాలుగు దినములు నెట్లు గడచును ? పరమేశ్వరాను గ్రహము వలన నివి సరిగా గడచినచో నష్టములేదు. ఈ నాలుగు దినము లలో నేదయిన నాపత్తి కలిగినచో నేను విచారించవలసి యుండును. ఈ భావమే నన్ను బాధించుచున్నది. అని పరాశరశాస్త్రి కూర్చున్నవాడు కూర్చున్నట్లు లేచి పదమని రాజసౌధమునకు నడచెను. ఇద్దఱును రాజ సౌధమునకుఁ బోయిరి. పరాశరశాస్త్రి తొట్టదొలుత యువరాజును చూడ వలయు ననెను. ఇద్దఱును యువరాజు వద్దకుఁ బోయిరి. యువరాజు తల యెత్తి వారిద్దరిని జూచెను. చిత్రశిఖండి నమస్కారము చేసెను. శిశునా గుఁడు వారివంకఁ జూచుచుండెను. ఆయన కన్నులలో తొలుతటి దీప్తి లేదు. పూర్వము చిత్రశిఖండి కనుపించగా నెన్నియో ప్రశ్నలు వేసెడి వాడు. ఇపుడేమియును లేదు. చిత్రశిఖండి యిట్లనెను. 'యువరాజా ! నాయనగారు నిన్న నంతయు మాటాడలేదట. కనులు మూయలేదట.

...ము లేదట. రాణీగారు తమతో మనవి చేయుమన్నారు'. అనగాఁ ...శాస్త్రి యువరాజును చూచి యిట్లనెను. 'యువరాజా ! నేను వార ...రవాసిని. నా పేరు పరాశరశాస్త్రి. తమరు వినియుండవచ్చును. ... మిమ్మొక్కటి యడుగుటకు వచ్చితిని. మొన్నరాత్రి యిచ్చటికి ...ద మేరనున్న నాల్గు పొలిమేరల నడుమ, నాల్గు శ్మశానముల నడుమ ...కచోట కూర్చుండిరి. తమ కెదురుగా నొక పురుషుఁడు కూర్చుం... అతఁ డెవ్వడు ? వాని ముఖాద్యాకార మెట్టిది ? అతడు మీతో నేమి ...డెను ? అపుడు తమరేమి చేసితిరి ? ఇవి యడుగుటకు వచ్చితిని ... శిశునాగుఁడు పరాశరశాస్త్రివంక గోపముగాఁ జూచెను. 'దానితో నీ ...మి ?' యనెను. పరాశరశాస్త్రి యిట్లనెను. 'నా కున్న పనియంతయు ...నే యున్నది. వాఁడు నావద్ద కొన్ని కుటిల విద్యలు నేర్చికొనెను. ... దుర్వినియోగము చేయనని నాకు వాగ్దానము చేసెను. తమరిమీద ...యోగము చేయుట కారంభించెను. వాఁ డెచ్చట నున్నను నేను ... బట్టికొని శిక్షించెదను. వాఁ డిప్పు డెచ్చట నున్నాడో చెప్పుడు' ...గుడు కదలాడిపోయెను. ఇట్లనెను. 'అతని కొఱకే నేను ప్రతీ ...చుంటిని. అత డెప్పుడో యిచ్చటికి వత్తునన్నాఁడు. ఎప్పుడు ...నో తెలియదు. వాడు వచ్చినగాని నే నేమి చేయవలయునో నాకు ...దు.' పరాశరశాస్త్రి 'వాడు రాడు. నేను వానిని రానీయను' అనెను. ...గుఁడు 'వాడు మనుష్యుడే అన్నమాట. వానిని చూచి నేను శవమను .... వాడు పిశాచ మనుకొంటిని. వాని తల యంతయు త్రాళ్లగా ...జట లున్నవి. వాడు నాకొక ధూమకాష్ఠము నందించెను. నేను ... పీల్చితిని. దానిని పీల్చినంతటనే నాకొక దిమ్మెక్కినది. అదివరకు ... మనుకొన్న విషయము పాపము కానట్లు భాసించినది. నా యొడలు ... తెలియలేదు. నే నింటికి వచ్చువరకు నా కేమియు దెలియదు. నేను ...నాయన గారితో మాటాడితిని. తరువాత నాకుఁ దేలిక యిచ్చినది. ...ండి యేదో బరువు తొలగిన ట్లనిపించినది. అతఁడు వత్తునన్నాడు. ... వాడు నీ శిష్యుడా ? నీవుకూడ దయ్యమవా ?' అనెను.

పరాశరశాస్త్రి చిత్రశిఖండి చేయి పట్టుకొని మాటాడకుండ వెలి వచ్చెను. వచ్చి చిత్రశిఖండితో నిట్లనెను. 'ఓయీ ! వాఁ డేదో శక్తి యువరాజునందు నిక్షేపించెను. ఆ శక్తి రాజునందు సంక్రమించెను. వా డిదివరకే రాజ సౌధమునందు ప్రవేశించెనని రాణీ చెప్పిన మాటలో యర్థ మిది. మనము రాజును పోయి చూడవలయును. ఆ యర్ధ పిశాచమ యువరాజు నాశ్రయించలేదు. రాజు నాశ్రయించెను. రాజు నాశ్రయిం యేమి చేయును ? వాఁ డెవడు ? రాణీ కీ రహస్యములోఁ గొంత తెలి యుండవలయును. రాణీ వద్దకు పోదము పద' అని యిరువురును రా వద్దకు పోయిరి. చిత్రశిఖండి రాణీతోఁ బరాశరశాస్త్రి చెప్పిన మాటలన్ని జెప్పెను. రాజకుమారుని వద్దకు పోయితిమనెను. రాజకుమారునిలోనుం యెవడో యొక జీవుఁడు రాజునందుఁ బ్రవేశించెను. వాఁ డెవ్వడో తెలి కొనిగాని ప్రతిక్రియా సంరంభము సాగదు.

రాణీ యిట్లనెను. 'ఓయీ ! వాని పేరు జయద్రథుఁడు. వా డెవ్వడో నాకేఁ దెలియదు. ఇంత మ్లేచ్ఛమైన భావ సంవత్తి కలిగి జీవుఁడు జయద్రథుడన్న పేరు కలవాడైనచో వాడు భారతమునందు క పించు సైంధవుఁడు కావలయును. వాడు తనకు చెల్లెలి వరుసయైన ద్రౌ దిని చెఱబట్టబోయినవాడు. వాని జీవ లక్షణ మట్టిది. మరియు నేదో కా ధూమము శిశునాగుడు పీల్చితినని చెప్పెనుగదా ! ఆ కాష్ఠ మెట్టిది ?' అ రాణీ యనగా 'తల్లీ ఆ ప్రదేశమునందు కొన్ని దుబ్బులు గలవు. అది నెరుగని సస్యము. నే నెఱుగని సస్యము లేదు. ఒక దుబ్బు త్రవ్వి క్రిం దుంప యున్నదేమో చూడవలయు ననుకొంటిని. చూడలేదు. నేను మర పోయి యొక దుబ్బును త్రవ్వి క్రింద దుంప యున్నచో నది యెట్టిదో ప శీలింతును. తరువాత దీనిలోని రహస్యము కొంత తెలియవచ్చును. దుబ్బు లచ్చట నెట్లు మొలచినవి. ఎవరైనఁ దెచ్చి వాని నచట నాటిరా యెచ్చటనుండి తెచ్చిరి. ఈ జయద్రథు డెవ్వరు ? నేను దీనికొరకు ప్రయ త్నము చేయుదును' అని చిత్రశిఖండి యనుచుండగా బరాశరశాస్త్రి రా దర్శనము తాను చేయవలయు ననెను. ముప్వురును రాజువద్దకు పోయి

...రశాస్త్రి రాజును చూచినంతనే పకాలున నవ్వి "ఓయీ ! నీ విచ్చటికి ...తివా ? భారతయుద్ధ మేనాటిది ? నీవిన్నాళ్ళు గాలిలో తిరుగుచుంటివా? ...కుఁ గనిపించితివి ?" అనెను. రాజు "ఓయీ ! నీ వెవ్వరవు ? ... నాకు గుర్తులేదే ?" యనఁగా బరాశరశాస్త్రి "నన్ను నీవు గిరివ్రజ ...లో చూడలేదా ?" యనెను. రాజుఁ "నాకు గుర్తులేదోయీ ! ఆ ...శ్వరి నన్నేడిపించిన యేడుపునకు నా స్మృతి పథములోఁ గొన్ని ... తవకలు జరిగినవి" అనెను. మరల మాటాడలేదు.

౭

పరాశరశాస్త్రి చిత్రశిఖండితో "నోయీ ! నాలుగుదినములు నీవు ...ర్గ రక్షణము చేయవలయును. ఈ నాలుగు దినముల తరువాత సర్వ ...రము నేనే వహించెదను. వహింపఁగలనన్న ధైర్య మున్నది. ... లేవో రెండు దినములలో తేల్చెదను. మూఁడవదినము సాయం ... వరకు చూచెదను. అప్పటికిని సాధ్యముకానిచో నే వామాచారములు ...వలయునో యవి చేసెదను. తరువాత భగవంతుఁడున్నాడు. ప్రాయ ...తము లున్నవి. రాజకుటుంబ రక్షణముకన్నఁ బ్రస్తుతము చింతనీయ ... విషయము మరియొకడి కనిపించుటలేదు. ఓయి ! చిత్రశిఖండీ ! ...లో చాల సమస్య లిమిడియున్నవి. మన మిద్దరమే కనిపించు ...ము. నే నూరు వదలిపెట్టి పోఁదగినవాఁడను కాను. నిన్ను పంపిం... నే నొక్కడనే నగుదును. నీవలె నావలె నీ విషయమునందు బద్ధ ...లైనవారిని మరి నలుగురైదుగురిని జూచికొన్నగాని యీ వ్యవ ... మనము తుదముట్టించలేము" అనెను. చిత్రశిఖండి 'ఆ శ్మశానము ...పుంచిన నల్వురును గలరుగదా. వా రొకవేళ నా రక్షణ కార్యము ...యైనంతనే మరల గంగ యొడ్డున కూర్చుందమన్నచో వారిని నేను ...ండనీయను. వారు నా వలనఁ జాల యుపకారము బొందిరి. నాకు ...న వాగ్దానము పది దినములలో పూర్తి కాకపోవచ్చును". అని

యనగా పరాశరశాస్త్రి 'ఈ నాలుగు దినములు నీ యిష్టము వచ్చినట్లు చేసికొనుము. నేను పోవుచున్నానని చెప్పి యింటికిఁ బోయెను. అంగడికి పోయి ఏవో యపురూపపు దినుసులు కొనితెచ్చెను. కొంత తతంగము చేసెను. ముగ్గులు పెట్టెను. ధూపములు వేసెను. ముగ్గులలో కొన్ని యంత్రములు గీసెను. ఆ యంత్రపు గదులలో నేవో యక్షరములవంటి గీతలు గీసెను. ఒక యేకాంతమైన స్థలమునఁ గూర్చుండి తాను నేర్చిన శాబర మంత్రమును పునశ్చరణము చేయ నారంభించెను. రెండు దినములు లేకధాటిగా జరిగెను. మరునాఁటి తెల్లవారువరకు నతని కేమియు ఫలితము గనిపించలేదు. రెండు దినములు వృధాయైనవని భావించెను. మూఁడవ దినముకూడ నిట్లే గడుపుటయా ? కలుష కార్యములు చేయుటయా ? ఆ మంత్రము సిద్ధించుటకుఁ గొన్ని యసహ్య కార్యములు చేయవలయును. వానిలో ముఖ్యమైనది బ్రాహ్మణ జన్మమెత్తి చేయరానిది. భారతీయుఁడు చేయరానిది చేయవలయునా ? వలదా ? యన్న సంశయముచేతఁ బరాశర శాస్త్రి యుయ్యాలలూగి ఛీ ! ఛీ ! నేను చేయను. రాజకుటుంబ మేమైన నాకేమి ? కలికాలము వచ్చి పండ్రెండు వందల యేండ్లయినది. క్రమక్రమముగా నిది చెడిపోవుట కేర్పడిన కాలము. దీని నెవ రడ్డుకొనగలరు ? పోనిమ్ము. అని నిశ్చయించుకొని యుపరమింప నెంచుచుండగా నతనికి నొక నక్క యూల వినిపించెను. తన యిల్లు మహానగరము నడుమ నున్నది. తెల్లవారబోవుచున్నది. అచటికి నక్క యెట్లు వచ్చును ? నక్క యూల యెట్లు వినిపించెను ? లేచిపోయి యా ధ్వని వినిపించినచోట వెదకుద మనిపించెను. ఇంతలో నాయనకు నొక విషయము స్మరణకు వచ్చెను. ఆ మంత్రమును తన కుపదేశించినవాఁ డొక మాట చెప్పెను. ఈ మంత్రోపాసన నీవు చేయుచున్నప్పుడు నీకు నక్క యూల వినిపించెనా నీకు మంత్రము సిద్ధింపఁ బోవుచున్నదని యర్థము. సిద్ధి కభిముఖముగా నున్న దని యర్థము. అప్పుడు నీవు మానివేసితివా నీవు నిదురవోవుచుండగా తోడేళ్ళు వచ్చి పీకికొని తినును. నీకుఁ దప్పదు". ఈ మాట స్మరణకు వచ్చెను. ఆయనకు భయము వేసెను. తాను నిదురవోవుచుండగాఁ దోడేళ్ళు

వచ్చి తన్ను పీకికొని తినునా ? అతఁడు చెప్పెనుగదా ! చెప్పినట్లు నక్క యూలఁ వినిపించెను. నక్క వచ్చుటకు వీలులేనిచోట తనకీ కూఁత విని పించుట యెట్లు ? ఇచ్చట నక్క లేదు. ఊల వినిపించెను. తోడేళ్ళు వచ్చి అవి పీకికొని తినును. లేచిపోయి నక్కయొక్క జాడ కోసము వెదకుదమనగా దా నచటనుండి లేచుటకు వీలులేదు. కానిమ్ము. సిద్ధి కభిముఖముగా నున్నదికదా ! ఆ యసహ్యములైన వామాచారములు చేయ నక్కఱలేదు. చేయనక్కఱలేకయే సిద్ధికాభిముఖ్యము కలిగినది. పరాశర శాస్త్రికిఁ దన కా మంత్ర ముపదేశించనవాఁ డిరువదియేండ్ల క్రింద చెప్పిన మాటలన్నియుఁ గ్రమ క్రమముగా జ్ఞాపకమునకు వచ్చుచుండెను. వాని లో కొన్నిటిఁ దాను మరిచిపోయెను. ఈ మాత్రమును గురించి స్థూలముగా జ్ఞాపకమున్నది. మంత్రము తాటియాకుఁమీద వ్రాసికొని యుంచికొనెను. అతఁడు చెప్పిన మాటలన్నియు వ్రాసికొని యుంచలేదు. అభిముఖ్యము కలిగినదన్న తరువాత మిగిలిన వామాచార మొక్కఁడే యున్నది. తక్కిన వామాచారములన్నియు నాభిముఖ్యము కలుగుట కొరకు చేయవలసినవి. ఇది యొక్క టియే మిగిలినది. అది యొకటియు తాను జేయవలయునా ? వలదా ? శ్మశానమునకు పోవలయును. చనిపోయిన పసిపిల్ల నెవరైనను పూడ్చిపెట్టినచో నచటికి పోయి త్రవ్వి ఆ పసిపిల్ల యపాన వాయు నిర్గమన స్థానమునందున్న మాంసపుముక్క నన్నని నరమును కోసి తెచ్చి దాని నా దేవతకు నైవేద్యము చేయ వలయును. తానిది స్వంతముగాఁ జేయవలయును. ఎవరిచేతను జేయించ రాదు. తా నెట్లు శ్మశానమునకుఁ బోవలయును ? తా నీపని యెట్లు చేయ వలయును ? తా నీపని చేయుచుండగా నెవరైనఁ జూచినచో నేమగును ? తెల్లవారినది. ప్రొద్దుక్రుంకువరకు దా నాగవలయును. ఈ ధర్మరాజ్యములోఁ బసిపిల్లలు చచ్చుట చాల యరుదు. ఈనాఁడది దొరుకునా ? ఏమి చేయవలయును ? చిత్రశిఖండి తన వద్దకు నాలుగు దినములవరకు రాఁడు. ఈ లోపల నెవరిసాయ మపేక్షింపవలయును ? అనవసరముగా నిందులోనికి రారాదు. ఆ పని తాను చేసిఁగాని సిద్ధిలేదు. మ్లేచ్ఛ రాజ్యములలోఁ బసిపిల్లలు చచ్చిపోవుట యుండును. ధర్మముగాఁ బరిపాలింపబడు రాజ్యము లో నట్టిది జరుగదు. పసిపిల్లలు చచ్చిపోవుట తా నెన్నడు చూడలేదు.

ఏమి చేయవలెను? ఆయనకొక ఊహ తోచెను. లేనిచోట నక్కకూత
పించినపుడు జరుగని పసిపిల్ల మరణముగూడ జరుగవచ్చునుకదా? ధర్మ
మైనవృత్తితో బ్రదికెడువారున్నచో వారి పసిపిల్లలు పోవుదురు. అట్టివా
కాశీనగరమునందు లేరని నమ్మకమేమి? కాశీ నగరమునం దుండకపో
చ్చును. నగర బహిః ప్రదేశమున మ్లేచ్ఛజాతులకు చెందిన వారలు కొం
రుండవచ్చును. ప్రొద్దు గ్రుంకిన తరువాతఁ దాను బోయి యది సాధ్యమ
నేమో చూడవలయును. మరియు నే పరమేశ్వరశక్తి కాలమును నడిపిం
చున్నదో దానికి సాధ్యము కానిదేది? ఏ ప్రయత్నము లేకుండగనే చెప్ప
బడిన యే వామాచారములు జరుగకుండగనే యీ మంత్రము తనకు సి
చుట కాభిముఖ్యము గల్గెను. ఆ యాభిముఖ్యమే దానినిగూడ సాధ్య
చేయు ననుకొందును. ఇది వామాచారము. అసహ్యమైన ప్రక్రియ
అయినను తనయందు న[illegible]కమైన పాపము సంక్రమించవలసిన యవసర
లేదు. ఆ నరము నా దేవతకు నైవేద్యము చేయుదును. ఆ దేవత పర
తుచ్ఛమైన దేవత. దానికది నైవేద్యము చేయబడుట వలన తనకేమి
నష్టములేదు. తన యాత్మద్రవ్యమునందు దోసఁగు సమీపింపదు.
కశ్మలమైన వ్యవహారము. జుగుప్సా హేతువైన వ్యవహారము. అయిన
వైద్యముకొరకిట్టి పనులు చేయుట లోకమునందు కలదు. అందుకని
వైద్యులను పంక్తిబాహ్యు లనినారు. రసవిష గంధకములను దహించు
యొక్కటియేకాక యిట్టి దుర్జాతిపనులను చేయుటకూడ వారు చేయు
దురు, శశ్మానములోనున్న యొక పసిపిల్ల శవమును త్రవ్వినచో ద
బంధువు లెవరైనఁ జూచినచో మన కాపదగాని తక్కినవారి కేమి పటిన
మరియుఁ దాను త్రవ్వనక్కరనే లేదేమో? శ్మశానములోఁ గొంత
ప్రతీక్షించుచుఁ గూర్చున్నచో నే నక్కయో వచ్చి నేల నదియే త్రవ్వ
తాను కత్తితో కోయనుగూడ నక్కరలేక పోవచ్చును. ఇంతలోఁ బరా
శాస్త్రి కొక నవ్వు వచ్చెను. ఏ నక్క ఇప్పుడు కూసినదో ఆ నక్క
వచ్చి యీ పనిఁ జేసిపెట్టవచ్చును. ఆయన నిశ్చయించుకొనె
ప్రొద్దుగ్రుంకువరకుఁ బ్రతీక్షింపనేల? అట్టిది సాధ్యమయినచో దా
నిశాకాల మక్కరలేదు. దివాకాలమైనను సాధ్యమే. మరియు శ్మశా

[illegible]నేమి జరుగుచున్నదో యెవ్వరికిఁ గావలయును? ఏమి జరుగునో
[illegible]మని యాయన శ్మశానాభిముఖుఁడై వెళ్ళెను. ఆయన శ్మశానమునకు
[illegible] పేళకు నా చుట్టుపట్ల నెవ్వరును లేరు. ఎవరైన నున్నారేమోయని
[illegible]టు చూచెను. ఎవ్వరును లేరు. అది ప్రాతఃకాలము. సర్వ జనులు
[illegible] తమ దినాదికృత్యములయందు నిమగ్నులై యున్నారు. దారిలో నొక
[illegible]డు నొక వృద్ధ స్త్రీయుఁ దనకు గనిపించిరి. పురుషుని చేతిలో
[illegible]గోల యున్నది. ఆయన కప్పుడే స్ఫురించెను. ఎవరో పసిపిల్లను
[illegible]పెట్టి వచ్చుచున్నారనుకొనెను. శ్మశానము దగ్గర క్రొత్తగా పూడ్చిన
[illegible] త్రవ్వుచున్న నక్కయు గనిపించెను. ఆ నక్కకు వారు త్రవ్వి
[illegible]పేపు పట్టలేదు. బిడ్డ శవము బయటకు లాగఁబడెను. నక్క తన
[illegible]తో దాని నెచ్చట చీల్చవలయునో అచ్చటే చీల్చెను. ఆ నరమును
[illegible]. ఆ నర మొక్కటియే దాని నోటిలో నున్నది. పరాశరశాస్త్రి
[illegible]యు నద్భుత మనిపించెను. ఆ నక్కను బెదరించినచో నది నరమును
[illegible] గరచుకొని పారిపోవునేమో! తన కది యెట్లు లభించును? పరా
[illegible]శాస్త్రి యొక మంటిబెడ్డను తీసికొని నక్కకుఁ దగులకుండ దాని సమీప
[illegible] బడునట్లు విసరెను. ఆ నక్క తలయెత్తి చూచెను. తన్ను చూచి
[illegible]వు ననుకొనెను. అది పారిపోలేదు. తన్ను చూచి కోపముతో
[illegible]ములు ప్రకటించెను. అప్పుడు దాని నోటిలోని నరము క్రిందబడెను.
[illegible] నా నరమును నక్క తీసికొనకుండ నేమి చేయవలయును? పరా
[illegible]శాస్త్రి తన చేతిలో నొక కట్టనైనఁ దేలేదు. ఇంతలో మరియొకనక్క
[illegible]కి వచ్చెను. రెండును శవము కొరకుఁ బోరాడ నారంభించెను.
[illegible] చ్చటనే పడియుండెను. ఇంతలో నెవఁడో యొక పురుషుఁడు
[illegible]. పరాశరశాస్త్రి వానితో నిట్లనెను. "ఎవరో పాపము చనిపోయిన
[illegible] పాతిపెట్టిపోయిరి. ఆ నక్క వచ్చి పెల్లగించినది కాబోలు. ఆ
[illegible] దానికొరకుఁ బోరారుచున్నవి. ఆ నక్కలను దోలి ఆ బిడ్డమీఁద
[illegible] మన్ను వేసిపోయినచో బాగుగా నుండుననియెను. అతఁడు బలి
[illegible] చేతిలో దృఢమైన కాష్ఠము కలవాఁడు. అతఁడు నక్కలను కొట్టు
[illegible] వాని వద్దకుఁ బోసాగెను. పరాశరశాస్త్రియు వానివెంట నేగెను.

వీరిద్దరిని చూచి నక్కలు కొంత సేపు వీరిని పండ్లతో బెదరించుచు కొం
సేపు తమలో నవి పోరాడుచు నీ బలిష్ఠుఁడైన పురుషుని చేతిలోను
దృఢ కాష్ఠమును జూచి దూరముగాఁ దొలగిపోక తప్పక పచ్చెను. అతఁ
శవమును కత్తితో గోతిలోనికిఁ ద్రోసి తన కాలితో మట్టిని దానిపై
ద్రోయుచుండెను. పరాశరశాస్త్రి వాడు చూడకుండ నా నరమును క్రింద
యున్నదానిని ఇంత మట్టితోఁ గలిపి కూడఁబెట్టికొని తన యొడలు గ
ర్పొడువఁగాఁ గొంచెము దూరములోనున్న నొక మేడిచెట్టు నా
రెంటిని కోసి యా మట్టి వానిలోబెట్టి తన యుత్తరీయమున ముడి
కొని యతనితో "మంచి పని చేసితివి. మరల పచ్చి యా నక్కలు
మును బెల్లగించునేమో" యనెను. ఆ పురుషుఁడు వదులు వదులుగాను
యా మట్టిని తన కాళ్ళతో గట్టిగా మట్టగించి "ఇంక రావు. మన
చేయుదుము" అనెను. ఇద్దఱును వారి దారిన వారు పోయిరి. ఆ
షుఁడు పరాశరశాస్త్రి వంటి సద్బ్రాహ్మణుఁడు తా నచట పడియున్న
మును గుప్తపరచెనని యనుకొనుటకు వీలులేకపోయెను. శాస్త్రి ఇం
వచ్చెను. ఆనాఁడు తా నుపవాస ముండవలయును. స్నానము చేయరా
బ్రాహ్మణకర్మ యేదియు చేయరాదు. కానిమ్మనెను. ప్రొద్దు గ్రుంకి
మరలఁ గూర్చుండి యా జపము నారంభించెను. ఈ పాటి కాయనకు
మంత్రోపదేష్ట చెప్పిన సర్వ విషయములు జ్ఞాపకమునకు వచ్చెను. అ
యును తు. చ. తప్పకుండ చేసెను. చివరకా నరమును మట్టిని గ
జిల్లేడాకులో పెట్టి జిల్లేడు పాలతో దానిని ప్రక్షాళనముఁజేసి నైవేద్య
చేసెను. ఇంత గుగ్గిలమును తెచ్చి పొగవేసెను. పట్టపగలే సంపాదిం
గొడ్డువసనుండి తీసిన తైలముతో దీపారాధనము చేసెను. రెండు
కలను కొట్టి కలిగిన ధ్వనిచేత దేవతను మేల్కొల్పెను. ఇది జరుగు
టికి రాత్రి రెండు జాము లయ్యెను. నగరమంతయు నిదురబోవుచుండె
తన యింటిలోఁగూడ నెవ్వరు మేల్కొనియుండలేదు. తాను కూర్చు
ప్రదేశము తన గృహమునకు దక్షిణదిశ. ఆ ప్రదేశమునకును తన గృ
మునకును సంబంధములేదు. తాను కూర్చున్న స్థలమునకు నాలుగువై

యున్నది. ఉత్తరవైపున దానికి ద్వారమున్నది. ఆ ద్వారము బిగి
బడియున్నది. లోని కే జంతువు వచ్చుటకు వీలులేదు. నైవేద్యము
ము, హారతి, బొమికలతోడి గంట వాయించుటయుఁ బూర్తియై ఇంత
ను చేతితోఁ బట్టుకొని సర్వమును తద్దేవతార్పితమని యా మట్టిని
ంతనే పది నక్కల కూతలు, పది తోడేళ్ళ యరపులు తన గది
వినిపించెను. దేవతా ప్రత్యక్ష మిదియా ? ఇదికాదు. ఒక దేవత
చునని యతడు చెప్పెను. మరియుఁ గొంత సేపు జపము చేయవల
. అచటినుండి కదలరాదు. భయబడరాదు. తాను భయపడుట
? ఇంతకంటె విపరీతములైనవే తా నెరుగును. అట్లే కూర్చుండి
నొక జాముసేపు తన కర్థము తెలియని యా మంత్రములోని మాట
రించుచుండెను. ఆ మాటల కర్థమున్నదా ? అది యే భాష ? తన
తెలియదు. ఈ మంత్రముల నెవరు సృష్టించిరి ? ఎట్లు సృష్టిం
మహర్షులు మంత్రద్రష్టలు. అనఁగా వారి తపోంతమున నా మంత్రా
వారికి స్ఫురించినవని యర్థము. అట్లే ఈ శాబర మంత్రములకు
మంత్రములకు ద్రష్ట లుండవలయును. ఆ ద్రష్టలు చేసిన తప
? అయ్యో ! వైదికమైన తపస్సునకు నియమములు సదాచారము,
వ్యగ్రత మొదలైన సల్లక్షణములున్నవి. ఈ ద్రష్టల కేమి లక్షణము
? సురాపానము, బహుజంతు మారణము, మాంస ఖాదనము,
నైవేద్యము, కుటిలవర్తనము, మనో వ్యగ్రతతో కూడి యిట్టి
దర్శనమునకు యోగ్యమైన స్థితిని దెచ్చునా ? ఏమి విచిత్రమైన
కోకిల కూయగాఁ నా ధ్వనియంత మధురముగా నేల యుండవల
? ఎలుగుగొడ్డు దగ్గఁగా నా ధ్వని యంత కఠోరముగా నేల యుండ
? ఈ రెండు ధ్వను లాకాశభూతమునందు వ్యాపించును. విియ
తొలి సవ్వడిచేత సుకుమారములై, మసృణములై, శ్రవణపేయ
శ్రవణేంద్రియమునకు సమాహ్లాద జనకములై యుండుటేమి ?
నొక యానందము కలుగుటేమి ? రెండవదాని సవ్వడి విియ
లనుఁ బిగిల్చి వానియందు గాఠిన్యముతెచ్చి శ్రవణేంద్రియమునకు
పై హృదయమునకు భయము సంధానించుటేల ? ఎవఁడో నవ్వెను?

ఆ నవ్వు సంతోషముచేత సముద్భవిల్లెను. అది విన్నప్పుడు మనకు సం
షమే కలుగుచుండును. అర్ధరాత్రమున నెవ్వడో యొకనిని గొంతు
కోని పిసుకుచుండెను. వాఁడు కెవ్వుమని కేక వెట్టెను. ఆ కేక వి
తనే విన్నవారి గుండెలలో నెత్తురు కరుడు కట్టుట యేల ? ఈ సృష్టి
నున్న భిన్న భిన్న ధ్వనులకు భిన్న భిన్న శక్తు లెచటినుండి సంప్రా
నవి ? దీనియందు దుఃఖమున్నది. దీనియందు సంతోషమున్నది. దీని
దుత్సాహమున్నది. దీనియం దానందమున్నది. ఇట్లు ధ్వనులు వి
మానములై సృష్టియందు భాసించుచున్నవి. మానవుఁడు తన సంగీత
మును సృష్టిగతములైన-యీ ధ్వనులను విడివిడిగా నిరూపించుకొని
నుండి స్వరములను నిర్ణయించుకొని తత్స్వరముల సమ్మేళనముచేత
యా దుఃఖ సంతోషోత్సాహానందాదులను వినిర్గమింపచేయు స్వర సం
సమాయత్తపరచుకొని వానినుండి సంగీత మొక కళయని నిర్మించుకొ
ఈ మానవ హృదయాంతర్గతమైన రతిక్రోధ దుఃఖ భయాదులన్నియు
జముగనే యున్నవి. వానిని మానవుడు ధ్వనులయందు దర్శించెను. అ
కంటె పైకిపోయి ఆ ధ్వనులనుండి తాను శబ్దములను సృష్టించుకొ
మరికొందఱు తచ్ఛబ్దములయందు విలక్షణములైన ధ్వని సంపు
యక్షర సమాహారమును మంత్ర రూపముగాఁ జూచికొనిరి. ఆ మ
ములు సంగీత స్వరములు భిన్న గుణముల నెట్లుదయింపజేయునో
శక్తుల నట్లుదయింపజేయునవిగా నయ్యెను. సంగీతశాస్త్రములో నా
రాగమున కొకొక్క యధిదేవత. ఆ రాగాలాపమున కొకొక్క వేళ య
కూలమైనది. అట్లే యీ యంత్రముల కొకొక్క యధిదేవత. తత్త
సనల కొకొక్క వేళ యనుకూలమైనది. అట్లే వాని వానికి యోగ్యము
యాచారములు, నైవేద్యములు ప్రబలించుకొనిరి. ఇదియొక విచిత్ర
సృష్టి. ఈ సృష్టియొక్క రహస్య మిదియని తెలిసికొనెడవాఁ డెం
వాఁడు. ఆలోచించఁగా నాలోచించఁగా వేళలు, ధ్వనులు, భావ
మూడును మూడు ననంతములైనవి. ఈ మూటితో వేనియొక్క
దేశము తక్కిన రెంటిలోని యే యేకదేశముతో పొసఁగునో ఆ మూ

యే విచిత్రమైన శక్తిని సముద్భవింపఁజేయునో, యనంతమైన
వి విచిత్రములైన యాశలచేత విచిత్రములైన యనుభవములచేత
బడినవి. అవియే చిత్రములైన విద్యలుగా వెలారినవి.
విద్య యొకప్పుడు భాసించవచ్చును. మరియొకప్పుడు భాసింపక పోవ
ఒకదాని కొకప్పుడు ప్రాముఖ్యము రావచ్చును. మరియొకప్పుడు
ప్రాముఖ్యము లేకపోవచ్చును. గండభేరుండ మనునది పక్షి. శరభమను
మృగము. అవి రెం డున్నప్పుడు వావికి వానికి నామములు కలిగెను.
జంతువులు రెండు సృష్టిలో నిశ్శేషములై పోయెను. వాని పేర్లు
మాత్రము మిగిలెను. ఇప్పటివారు ఆ జంతువులే లేవు. అవి కల్పితము
చ్చును. కాలమునం దనేకము లంతర్హితము లగుచుండును. ఎప్పటి
కంతర్హితములైనవి లేనే లేవనుట జరుగుటయుఁ గలదు. పరాశర
కాశ్చర్యము వేసెను. తన కర్థము తెలియని కొన్ని ధ్వనులు. ఆ
తాను లక్షసా రుచ్చరించెను. అట్లుచ్చరితమైన యా ధ్వనులలో
యొక శక్తి పుట్టినది. ఆ ధ్వనులకు, నీ పసిబిడ్డ నరముయొక్క
మునకు, నీ గుగ్గిలపు పొగకు, నీ బొమికలవలన కలిగిన సవ్వడికి
వినిర్గతమైన తైల దీపమునకు నేమి సంబంధము ? నక్కలు లేని
వచ్చుటకు వీలులేనిచోట, వాని యూలలు వినిపించెను. నాలుగు
బలిష్ఠమైన గోడ ప్రాకారముగాఁ గల యిచ్చోటికి పది నక్కలు
ట యసంభవము. తన ప్రాకారపు గోడ యెంత యెత్తనగా
దూఁకి రాలేనంత యెత్తు. పది తోడేళ్ళ యఱపులు. తాను
న్నవాఁడు లేచిపోయి తోడేళ్ళుగాని నక్కలుగాని లోన నున్నవా
చూచుటకు వీలులేదు. లేచినచో నే దేవత తనకుఁ గనిపించవల
యా దేవత కనిపించదు. దేవత కనిపించుట ప్రధానము కాని
తోడేళ్ళను చూచుట ప్రధానము కాదు. ఆయన మరల నిట్లాలో
తాను పూర్వము మహామంత్రములను పునశ్చరణము చేసినవాడు.
త్ర పునశ్చరణవేళ మరియొక యూహ దేనిని రానీయకూడదు.
భావ తాడితమై తన్మంత్రాధిదేవత దూర దూరము పోవుచుండును. ఏత
త్ర పునశ్చరణవేళ తన బుద్ధి యెంత యన్యభావ తాడిత మగుచున్నదో

యంత దేవతా సామీప్యము జరుగుచున్నట్లుండెను. ఇది ఏ దేవ
సక్కలయు తోడేళ్ళయు కూతలు ప్రియమో ఆ దేవతాకృతి యెట్లుం
యేను నొక మరియొకఁడైనచో గుండె పగిలి చచ్చును. తనకుఁ గ
చుట కా దేవతకే భయముగా నున్నదేమో ? చిన్నప్పుడు తన త
చెప్పెను: నీకొక మహామంత్రము సిద్ధించి యున్నచో తక్కిన
మంత్రముల బలము నిన్నేమియు చేయఁజాలదు. తక్కినవాని సి
నీకు సులభముగా కలుగును. ఆ మంత్రాధి దేవతలు నిన్ను చూచి
పడుచుందురని. ఆ దేవతను చూడవలయునని కూర్చుండెను. ఇం
నాయనకు నేదియో కనిపింప నారంభించెను. అడియొక మహారణ్యము.
ప్రక్క నొక నది ప్రవహించుచున్నది. అంతయు అయోమయము.
నది యొడ్డున నొక పర్వతమున్నది. ఆ పర్వతము కెలన నొక విరిగి
పోయిన యొక విగ్రహమున్నది. అది పెద్ద విగ్రహము. మరి
జూడగా నది చండీ విగ్రహము. తల క్రింద పడియున్నది. నాల్క
బడియున్నది. కన్నులకు నాలుకకు వేయబడిన యెఱ్ఱని రంగు
కెండలకుఁ జెడిపోయెను. మరికొంత దూరమున దేవియొక్క
చేతిలోనున్న పెద్ద పట్టాకత్తితో కనిపించెను. ఆ స్థలమంతయు వి
ముగాఁ గనిపించుచుండెను. అచ్చట రెండు బొమికల ప్రోవులుం
ఎన్నాళ్ళయినదో వా రచ్చట పడి చనిపోయి. ఆ రెండు బొమికల ప్రో
నడుమ నొక ప్రదేశముండెను. అది చచ్చదరముగా నున్నది. తక
సర్వదేశము గడ్డియో నేదియో మొలచియే యున్నది. ఆ ప్రదే
మాత్రము బూడిదచేత నింపబడియున్నది. మరియు చూచెను. అ
నున్న సస్యమంతయు దనకు పరిచితమైనదే. అది మేడి. ఇది రావి.
వేప. అది దొండ. ఇది పచ్చిక. ఇది దర్భ. ఇది నల్లేరు. ఇది గ
పావిలె. ఈ దుబ్బులేమి ? ఆహా ! ఇవి మొన్న శిశునాగుఁడు కూర్చు
చోటనున్న దుబ్బులు. అవి యిక్కడివా ? ఆ దుబ్బులను లెక్కబె
అవి ఇరువది యున్నవి. మరలఁ జూడగా కొండ పైభాగము కనిపం
అపైన నింకొక్క దుబ్బున్నట్లు కనిపించెను. ఆ కొండ కొమ్ము నిర్మిం
స్తంభమువలె నున్నది. ఆ పైకి పోవుట యెట్లు ? ఈ దుబ్బులేమి ?

ంతగా మరల నింకొక రీతిఁగ గనిపించెను. ఏదో శవము తగలు
ండెను. అందులోనుండి పొగ వచ్చుచుండెను. ఆ పొగ వచ్చి వచ్చి
బ్బులుగా నాకారము పొందెను. మరియుఁ గొంత సేపు గడచెను.
విట్లు గనిపించెను. ఆ దుబ్బుల యడుగున వాని వేళ్ళు కఱ్ఱలుగా
. ఏ సస్యముయొక్క వేరైనను భూమిపైకి వచ్చిన సస్యము
న్న మొదట లావై పోవును. సన్నవడును. ఈ దుబ్బుయొక్క
వెదురు కఱ్ఱవలె నుండెను. సామాన్యముగ భూమిలోనున్న వేళ్ళు
నుండును. అవి యెండినగాని కాలవు. ఈ వేరు పచ్చిగా నున్న
ముట్టుకొనునా ? కొన్ని పచ్చి వస్తువులకు నిప్పు ముట్టించినచో
కొనుటయు తిరిగితిరిగి యారిపోవుటయు మరల నంటించుచుండవల
జరుగును. ఇది యట్టి వస్తువులలో నొకటియా ? దీనికే
నా పురుషుఁడు ముట్టించి ధూమపానము చేయుచుండగా యువ
వాని తానుకూడా తీసికొని ధూమపానము చేసెను. ఆ పొగ పీల్చుట
నొక విలక్షణమైన బుద్ధి సిద్ధమగునేమో ! పాపము పాపముగా
దేమో ! ధర్మబుద్ధి నశించునేమో ! ధర్మమునకు నధర్మమునకు
భాసించదేమో ? అట్టి శక్తి ఈ ధూమమునందుఁ గలదా ? ఈ
మున కట్టి శక్తి యుండుటకు హేతువేమి ? ఈ ధూమ మా దగ్గ
న్న చితినుండి వచ్చి కట్టిన దుబ్బుల పరిణామముగా కనిపించు
. తచ్చితా ధూమమున కీ శక్తి యేల వచ్చెను ? ఆ చితి యెవ
వానిమీఁద నెవ్వరు తగులఁబెట్టఁ బడినారు ? అన్న యూహ పరా
శాస్త్రికి వచ్చినంతనే యా చితిమీఁద నొక శవము కనిపింప నారంభిం
వాఁడొక బలిష్ఠుడైన పురుషుఁడు. జటలు మీసములు కలవాఁడు.
బాహువు. శాక్తేయుఁడు. చేతిలో ఖడ్గ మున్నది. మెడలో సన్నని
రము కలదు. వెడందయురమువాడు. అది కనిపించినంతనే పరా
శాస్త్రికిఁ దెలిసెను. వాని శరీరమునుండి నిర్గతమైన ధూమమున కీ శక్తి
? వాఁ డెట్టివాఁడు ? పరాశరశాస్త్రికి తన కన్నుల యెదుట నొక
వందల సంవత్సరములలో జరిగిన చిత్ర విచిత్రమాలైన సన్ని
నాటకమాడుచుండగాఁ దెరయెత్తినట్లు దింపినట్లు కనిపింప నారం

భించెను. తొట్టతొలుత నొకవనము. నొక స్త్రీ. ఆమె నొక రాజకుమారు
బలవంత పెట్టుచుండెను. ఆమె యేడ్చుచుండెను. ఇంతలో నైదుగురు
ధారులు రథారూఢులై వచ్చి వానిని బట్టికొని శిక్షించి వానికిముండనము చే
తరువాత వాడు తపస్సుచేసెను. శివుడు కనిపించెను. మరల మహాయుద్ధ
వాఁడు మహాయోద్ధగా కనిపించెను. మరల నింకొక యుద్ధము. వా
బలుమంది వీరులు రక్షించుచుండిరి. ఇంతలో వాని మెడ తెగిపోయె
వాని తల గాలిలో నాడుచుండెను. ఆ శిరస్సు సాయమర్ఘ్యము వదలుచు
ఒకని చేతిలోబడెను. వాడు చీదరించుకొని దానినినేలపదలెను. వదలినంత
యా యర్ఘ్యప్రదానము చేయుచున్నవాని శిరస్సు సహస్రధా వ్రయ్యేలయ్యె
ఇంతలో సూర్యుఁ డస్తమించెను. తరువాత పదునల్గురు, పసునేనుగు
పురుష లొకని తరువాత నొకరు తీవ్రవ్రతులు, ఖడ్గవిద్యా నిపుణులు,
చిత్రములైన సన్నివేశములందుఁ గనిపించిరి. చిట్టచివరివాఁడు తత్కా
రమును తచ్చితారోహణముఁ జేసినవాడు. ఒక రాజు భార్య. అమె
నికి శిష్యురాలు. మరియొక యిద్దఱు యుద్ధ మాడుచుండిరి. వారిలో
డింకొకనిఁ జంపెను. ఈ శాక్తేయుడు రెండవవానిని జంపెను.
సరిగా కనిపించలేదు. మొత్తముమీఁద నలువురును చనిపోయిరి.
శవము తగులఁబడుచుండెను. విస్పష్టముగా నేదియుఁ దెలియలే
ఒక్కటి మాత్రము గట్టిగాఁ దెలిసెను. ఆ తొలుతటివాఁడే తిరిగి
జన్మలెత్తి ఈ శాక్తేయుడుఁగా నేదో యొకానొక సిద్ధాంతమో, వ్రత
యవలంబించి కొన్ని వందల యేండ్లు తన దుష్ట జీవుని కొనసాగి
కొన్నట్లు భాసించినది. వాఁ డింక మరల నిట్లే శరీరమెత్తి యా జీవ
ణమో వ్రతమో సాగించుటకు వీలు లేకపోయినది. ఆ జీవ లక్షణ
ధూమముగా పరిణమించి ఈ దుబ్బులుగాఁ గట్టినది. అ దుబ్బులక్రింద
దుంప లేర్పడినవి. ఈ దుంపలనుండి వచ్చిన పొగ యెవడు పా
చేయునో వానియందు తజ్జీవలక్షణము భాగశః సంక్రమించుచున్నది.
జీవలక్షణ మెట్టిది ? మొదట కథ యేమి ? ఔను, వాఁడు సైంధవు
ఇది యేదో భగవంతునిమీద పగ. శ్రీకృష్ణ దేవునిమీఁది విరోధ
వేదములమీద, నుపనిషత్తులమీఁద, సనాతన మతముమీద, భగవద్గీ

వైదిక ధర్మముమీఁద, శ్రుతి స్మృతి పురాణేతిహాసములమీఁద
కత్తి. అది సాగించుచున్నాఁడు. పదమూడు వందల యేండ్లిది
దీనికిఁ దొలుతఁటి తీవ్రత పోయినది. అయ్యో ! ఆ తీవ్రతయే
పురుష నిష్ఠమై యున్నచో నెంత బాగుండెడిది. ఏకపురుష నిష్ఠము
పరిమిత సంఖ్యాకులైన పురుషులయందు నిష్ఠమైయున్నచో నెంత
పండెడిది ? శ్రీకృష్ణదేవుఁడు ద్వారకా నగరమునం దున్నప్పుడు
నిమీద పగ గలిగినవా రెంతమంది లేరు ? ఏకలవ్యుఁడు, శిశు
దంతవక్త్రుడు, జరాసంధుఁడు, పౌండ్రక వాసుదేవుఁడు, దుర్యో
సైంధవుఁడు మఱియు నెంతమందియో కలరు. వారిని వారిని
టతో నది తేలిపోయెను. పదమూఁడు వందల యేండ్లీ సైంధ
— వానిపేరు జయద్రథుఁడు గదా ! మహారాజు తన పేరు జయ
చెప్పెను గదా ? ఇదియా దీని రహస్యము. ఆ శాక్తేయుని పేరు
జయద్రథుఁడు కావలయును. జయద్రథుడన్న పేరే యీ పరంపర
వచ్చుచుండె నన్నమాట. అనేకపురుష నిష్ఠమైయున్న యీ
మీఁది పగ పదమూడు వందల యేండ్లు వ్యర్థమైపోవుట విచా
యా విరోధ భావము మఱియొక మార్గ మవలంబించెను. తాను
గా పరిణమించినది. ధూమముగా బహు ప్రదేశములయందు
ప్రవేశము సంపాదించుకొనగలదు కదా ? మేఘములయందుఁ జొచ్చి
యందుఁ బ్రవేశింపవచ్చును. లక్షలు కోట్లుగాఁ గల జీవరాసుల
ప్రవేశింపవచ్చును. సనాతన ధర్మమునకు చెప్పరానంత కీడు కలి
చ్చును. భారత దేశము దేశమంతయు సనాతన ధర్మ విరోధులైన
నిందింపవచ్చును. అందు కా ఈ చివరి జయద్రథుఁడు తన్ను
తగులబెట్టికొని ధూమముగా పరిణమించినాడు. ఈ దుబ్బులు కట్టి
ఈ దుబ్బులక్రిందఁ దాను కాష్ఠములుగా నేర్పడినాఁడు. ఈ ఇరు
దుబ్బులేమి ? కొండ కొసనున్న దుబ్బేమి ? అని పరాశర శాస్త్రి
చుండగా నొక్కొక్క దుబ్బుమీద సూర్య చంద్రు లాడ నారం
అరు ఋతువులు తిరుగ నారంభించెను. పరాశరశాస్త్రికిఁ దెలి
ఒక్కొక్క దుబ్బు ఒక్కొక్క సంవత్సరమునకు గుర్తు. ఇవి

ఇరువది సంవత్సరములు. కొండ కొమ్ముమీది దుబ్బు కనిపించనే
దానిచుట్టు సూర్యచంద్రులు తిరుగుట లేదు. అది మహాంధకార
నున్నది. దానిని పెల్లగించుటకు వీలే లేదు. ఈ ఇరువది దుబ్బు
బెల్లగించి ఇరువది యేండ్లు వేద శత్రుత్వమును నాశనము చేయవ
ఈ పర్వత మెక్కడ ? తనకు తెలియుటలేదు. పరాశరశాస్త్రి
మంత్రము నుచ్చరించుచునే యుండెను. దేవతా దర్శనము కాలేదు. అ
కొక్క యూహ తోచెను. తాను తన్మంత్రమున కధిదేవత యొక
కృతిగా భాసించు ననుకొనుచుండెను. దేవతా శబ్దము దాని కిష్టములేదే
దానిని దేవత యనరాదేమో ! ఓసి తదక్షరాధికారిణియైన శక్తీ !
యన్నంతచేత నీవు భయపడనక్కరలేదు. దేవత యనఁగా ప్రకాశించ
యని యర్థము. ప్రకాశించుట యనగాఁ బుద్ధికిఁ దోచునది యని య
పాంచభౌతికమైన కన్నులకు కనిపించనిదవి యర్థము. కన్నులకు క
చదు. కన్నులయందు దృష్టి కలదు. కన్నులు మూసికొన్నప్పుడు
నా దృష్టి కలదు. చర్మ చక్షుస్సులు గాకుండ నొక చక్షుస్సు ఫాల
నందు కలదు. కన్నులు మూసికొన్నప్పుడు నీ కొక్కటి గని
చుండును. చీఁకటియో, వెలుఁగో, వెలుఁగు ముద్దయో కనిపించుచుం
గదా ! కన్నులు మూసికొనఁబడియున్నవిగదా ! ఆ చీఁకటినిగాని
వెలుగు ముద్దనుగాని చూచుచున్న దెవరు ? అది యంతశ్చక్షుస్సు.
కన్ను లక్కఱలేదు. ఆ యంతశ్చక్షుర్లక్షణ మేమనగా నది జీవుని
చూడవలయునన్న కోరికయొక్క లక్షణము. ఆ కోరిక శరీరము
సంక్రమించి కన్నులుగాఁ బరిణమించినది. ఆ పరిణామ మార్గము
దానికి రెండు మూఁడు స్థితులు కలవు. చర్మ నేత్రో పరిస్థితి
కలదు. దానికి మాత్రము గనిపించునది దేవత. దేవత యనఁగా
శించునది. అనఁగా బుద్ధికి దోచునది. కనుక నోసి శక్తీ ! నీకు
మైన పాంచభౌతికముగాని, రూపముగాని రూపము కలదు. నీ యా రూ
తదక్షరములచేత రేఖలుగా భాసించును. అది పాంచభౌతికమైన య
గల ద్రవ్యాంచలకృత రేఖా బరిణతముకాక మనో నిరూపితమైన

కాని ద్రవ్యముతోడి, రూపము కాని రూపముతోడి, రేఖాంచల
రూపించిన మూర్తి. అది నీ కెట్టిదో అట్టిదే కనిపించును. నాకేమి
? నీవు మాటాడలేవు ? మాటాడినట్లు నాకు భాసించును. నీకుఁ
లేవు. కన్నులున్నట్లు నాకు గనిపింతువు. అచ్చముగా నీకుఁ
లేవనుటకు వీలులేదు. అచ్చముగా నీవు మాటాడలేవనుటకు
. అచ్చముగా నీకు రూపము లేదనుటకు వీలులేదు. ఎచట నీ
వికృతాక్షరములుగాఁ బరిణమించినదో తదక్షర నిరంతరోచ్చార
చేత వాయువునందు నాకాశమునందు పరినిష్ఠమైయున్న వ్యాపించి
మానవశరీరగతమైన మనస్సుకంటె భిన్నమైన మనోలక్షణము
తములయందు వ్యాపించియున్నదో యా మనః ప్రపంచకములో
ర్తియేమి ? సర్వ మూర్తులు నున్నవి. ఆ మూర్తులను తత్తద్భావ
చిత్తవృత్తులు భావనచేసి యక్షర మూర్తులుగా మనోమూర్తులుగా
నియమించి పెటిరి. అందులో నొక్కటి మూర్తి. ఆయన
, ఏతదక్షర సంపుటిగతమైన దానిని, తదక్షర సంపుటిగాఁ బరిణ
దానిని, వివృతమైనదానిని, తదక్షర ద్రష్ట తొట్టతొలుత చూచెనో
ర్తియే నాకుఁ గనిపించుగాక ! అని పరాశరశాస్త్రి సంకల్పించి
యతని మనోనేత్ర మందొక యాకృతి భాసింప నారంభించెను.
కాళ్ళులేవు. కాళ్ళులేనిదాని బదులు చేతులు బహు దీర్ఘములై
. అది నడువదు. గాలిలో నెగెరిపోవుచున్నట్లుండెను. అహం
మూర్తి కట్టినట్లుండెను. అజ్ఞాన మాకృతి పొందినట్లుండెను. తానే
మైన శక్తి. తానే సర్వ విజ్ఞాన నిలయము. తనకంటె మరి
సృష్టిలో లేదన్నట్లు కనిపించెను. పరాశరశాస్త్రి యిట్లూహిం
దీని యాకారనమునందీ భావము లెట్లు భాసించినవి, అంతయు
కృతి. కాని యా శక్తికి నొక రూపమున్నది. ఇది సుందరమైన
. రూపమునందు భయంకరత్వములేదు. ప్రసన్నముగా నున్నది.
నవ్వు వచ్చెను. ఇంత యందమైన మూర్తి దీని కంఠమునుండి
ధ్వనులు నక్క యూలలు, తోడేళ్ళ యఱపులు. నిన్ను నేను

దేవత యనను. నీవు పురుషాకృతివి. శక్తి యని నేను స్త్రీ మూ[illegible] భావించితిని. 'ఓయీ! నీ వెవ్వడవు" అనగా నా మూర్తి యి[illegible] భాసించెను, 'నే నెవ్వడనైన నీకేమి? నేను నీకు వశవర్తిని. నీ [illegible] డేది కావలయునో నన్నడుగుము. నాకుఁ గొన్ని శక్తులు కలవు. ఆ [illegible] కతిక్రమించనివన్నియు నీకు నేను చేసిపెట్టెదను. నేను చేయగల, [illegible] సామర్థ్యముకల సర్వ విషయములు నీ కన్నులముం దింతకుముందే [illegible] నవి. వాని యన్నింటిమీద నీకు నధికారము కలదు. నీ వేనాడు నేవ[illegible] పించవలయునని కోరుదువో ఆనాఁడు నన్నెట్లడుగవలయునో య[illegible] గుము. నీ కన్నిఁటిని చెప్పెదను."

పరాశరశాస్త్రి యా పురుషునప్పుడే రాజదుర్గ రక్షణ మెట్లని [illegible] గెను. ఆ మూర్తి చెప్పెను. దుబ్బులను గురించి యడిగెను. యా మ[illegible] వాని తత్త్వము నుపదేశించెను.

౨

ఒకనాఁటి యుదయమున పరాశరశాస్త్రి శిశునాగుని వద్దకు బో[illegible] శిశునాగుడు వచ్చిన పరాశరశాస్త్రితో మాటాడలేదు. కూర్చుండుమ[illegible] శిశునాగుని ముఖ మండలమున నొక నిరాశా భావము గోచరించుచుం[illegible] వేదమరీచి మగధ రాజ్యమునకు వెడలిపోయి పది దినము లయ్యెను. [illegible] తనకు గురువని యనుకొన్న యెవడో పురుషుఁడు తనకుఁ గనిపించి[illegible] దినములయ్యెను. ప్రతిదినమునుఁ దత్ప్రతీక్ష వ్యగ్రుడైన శిశునా[illegible] తద్వైఫల్యముతోడనే యస్తమించుచుండెను. అనాఁడే మరణించు[illegible] రాజు మరణించలేదు. ఆయన మంచములోఁ బరుండియుండెను. [illegible] డుచునే యున్నాడు. అందఱితో రాజువలెనే మాటాడుచున్నాడు. [illegible] భోజనాదులలోనికి దిగెను. రాజకార్యములు పరామర్శించుట యా[illegible] చెను. తాను పోయి తండ్రినిఁ జూచిరాలేదు. తండ్రి రమ్మని వార్త [illegible]

[illegible] పూర్వము దిన దినము పుత్రునిఁ జూడకుండ నుండలేని తండ్రి [illegible]ములుగాఁ జూడకుండ నుండెను. నిజమే. ఆ జనకుఁడు చనిపో[illegible]. తనకు రాజ్యము రావలయుననుకొన్న కొడుకును తండ్రి చూడ [illegible] యవసరమేమున్నది? కాని కొడుకట్లనుకొనుచున్నాడని తండ్రికిఁ [illegible]కదా! తండ్రిలో నేదో యొక మార్పు వచ్చినదని కొందరు [illegible]న్నారు. ఆయన యెల్లవేళల రాజువలెనే మాటాడుటలేదట. ఒక్కొ[illegible] తా నెవ్వరో యన్నట్లు మాటాడుచుండునట. శిశునాగునకుఁ [illegible] వార్తలు తెలిసెను. చిత్రశిఖండియుఁ బరాశరశాస్త్రియుఁ దా నానాఁడు [illegible] కూర్చున్న స్థలమునకుఁబోయి యేదో యేదో విచారించి వచ్చిరట. [illegible] దినములలోఁ దొలుతఁటి నాల్గయిదు దినములు శిశునాగునకుఁ దన [illegible] ననుకూలముగా నున్నట్లు దోఁచెను. రాత్రి నడిజాముపేళ జంబు [illegible] యరపులు కోటచుట్టును వినిపించెడివి. ఆ యరపులు వినిపించినంత [illegible]నాగున కొక యాశాభావము గోచరించుచుండెడిది. తన గురువన్న [illegible] వచ్చుచున్నట్లు భాసించెడిది. కడచిన నాల్గయిదు దినములనుండి [illegible]ములు వినిపించుటలేదు. వినిపించుటలేదు సరికదా! దూరమున [illegible]యో నొక ప్రతిబంధము తద్రవములకు జరిగినట్లు విలక్షణ [illegible]ములుగా వినిపింప నారంభించెను. ఈ ప్రొద్దుటఁ బరాశరశాస్త్రి [illegible] కడచిన రాత్రి రాత్రియంతయు నిశ్శబ్దముగా నుండెను. అనగా [illegible] దన యాశ విఫలమైనదనియా? తన ప్రతీక్ష వైఫల్యమందిన [illegible]? తన కోరిక కొనసాగదనియా? పరాశరశాస్త్రి యనఁగా శిశు [illegible] కొతలు మండుచుండెను. ఇతడే యా గురువును దూరముగా [illegible]ఁడు. ఎట్లు త్రోలెను? ఆ గురువుయొక్క శక్తి యేమి? ఆ [illegible] మించిన శక్తి పరాశరశాస్త్రివద్ద నున్నదా? ఆ గురువు తన [illegible] రాఁడా? తాను రాజగుటయే జరుగదా? ప్రతీకారమేలేదా?

[illegible]శాస్త్రి యిట్లనెను. "యువరాజా! తమరు పోయి తండ్రి [illegible]నము చేయవలయును. తమరి కొఱకు మీ తలిదండ్రులు ప్రతీ[illegible]న్నారు."

శిశునాగునకుఁ బరాశరశాస్త్రితో మాటాడుటయే యిష్టములేదు.
నేదో సమాధానము చెప్పనిచో నతఁ డచ్చటనుండి పోఁడు. అందుచేత
వెంటనే బయలుదేరెను. సూటిగా తండ్రివద్దకే పోయెను. అతనివెంటఁ
శరశాస్త్రియు వెళ్ళెను. తండ్రియుఁ దల్లియు శిశునాగుఁడును శాస్త్రియు
శిఖండియు వృద్ధ మంత్రియు నందరు నచట సమావేశమై యుండిరి.
శరశాస్త్రి యిట్లనెను. "రాజా! యువరాజునకు వివాహము చేయ
యును. ఆయన ఇన్నాళ్ళును వేదవతీచితోఁ గలసియుండెను. వేద
వెళ్ళిన తరువాత యువరాజునకు మతి చిక్కఁబట్టుకొనుటకు సాధ్య
లేదు. మున్ను పలు సంబంధములు వచ్చినవి. యువరా జంగీకరించ
అందుచేత సంబంధములు వచ్చుటయే మానివేసినవి. ఏ రాజకుమా
యొక రాజకుమార్తెనుఁ దీసికొనివచ్చి వెంటనే వివాహము చేయవల
తమ రంగీకరించినచో నేనే పోయి యొక సంబంధమునుఁ దీసికొని
దను. తమరు పూర్వమువలె వ్యవహరించుటకు యోగ్యమైన శరీర
లేరు. యువరాజు రాజ్యభారమును వహించవలయును. తమరు జీ
యుండగా నాయన రాజ్యభారమును స్వీకరించుట కనుమతించరు.
చేత వారికి వివాహముఁ జేసినగాని వారి మనస్సు కుదుఁటపడదు. ఇన్నా
వేదవతీచితో నాటపాటలతో విహరించినవారు. నేడు నిర్వ్యాపార
నుండుట కిష్టము." చంద్రమతీదేవి యంగీకరించెను. రా జూరకుం
అందఱును దప్పకుండ వివాహము చేయవలయుననిరి, శిశునాగుఁడు మా
లేదు. మఱలఁ బరాశరశాస్త్రి యిట్లనెను. "మున్నయిదాఱు సంబంధ
వచ్చినవి. అందులో నాంధ్రదేశ ప్రభువుయొక్క కుమార్తె మి
యందక త్తెయని యువరాజును వేదవతీచియు నిద్ద అంగీకరించిరని
విన్నాను. ఆ యాంధ్రరాజ దుహితను దెచ్చి యేల పెండ్లి చేయరా
ప్రభువు లంగీకరించినచో నేను పోయి వారితో మాటాడి వచ్చెదను.
టకు వచ్చుటకు నెల దినములు పైనఁ బట్టును. అయినను పోయివచ్చె
నేను కానిచో మఱి యెవ్వరినైన పంపెదను." అనగా నెవ్వ
మాటాడలేదు. పరాశరశాస్త్రి వెడలిపోయెను. అందఱును తమ
తాము పోయిరి. రాణియు రాజును నిద్దఱే యుండిరి. రాణి రాజు

"ఆంధ్రరాజ కుమార్తె మనకుఁ గోడలగుట మీ కిష్టమేనా?"
చెప్పెను. నవ్విన వెంటనే రాణికిఁ దెలిసెను. రాజు రాజు కాఁడు.
విడచి విడచి రాజు నావేశించిన పురుషుఁడు వచ్చుచుండును. ఆ
తా నున్నప్పుడు పరాశరశాస్త్రి యున్నప్పుడే గలుగుచుండెను.
రాజుగానే యుండుచుండెను. ఎందుచేతనో రాణికిఁ బరాశర
లేనప్పుడు తదావేశము కలుగుట ఇష్టము లేకుండెను. పరాశర
ఆవేశ పురుషునితోఁ బరిచయము కలవానివలె నటించుచుండెను.
తెలిసినది వాని పేరు జయద్రథుఁడన్న దొక్కటియే. రాజు నవ్వి
యామె ఇట్లనెను. "నీ కంగీకారమేనా?" రాజు తనకు చాల
. రాణి :- "అట్లయినచో నిందాక నేల చెప్పలేదు?" రాజు:-
మందగా నెట్లు చెప్పుదును?' రాణి :- 'యువరా జుండగానైన
గదా?' రాజు :- 'యువరాజు బెదరిపోయినాఁడు. పరాశర
కలకు వెల తెల పోవుచున్నాఁడు. నా శక్తి యువరాజునకుఁ
. పరాశరశాస్త్రికిఁ దెలియదు. యువరాజును నేనును మేమిద్దఱమే
యేకాంతముగా మాటాడవలయును. అప్పుడుగాని నే నేమి
వీలులేదు.' అని రాజు మఱల నవ్వెను. రాణి ఆలోచించెను.
మఱల పరాశరశాస్త్రికి వార్త బెట్టెను. ఆయన వచ్చెను. రా జన్న
చెప్పెను. పరాశరశాస్త్రి యాలోచింప నారంభించెను. ఈ వ్యవ
తనకంటె మించిపోయినట్లున్నది. తా నేదో కట్టుదిట్టము చేసితి
చుండెను. ఆ పురుషుఁడు రానక్కఱలేకుండఁగనే ఇచట జరుగ
జరుగునా? ఈ రాజునందుఁ బ్రవేశించినవాఁ డెవఁడో తా నెవని
ప్రతీక్షించుచుంటిననియు వాఁడు రావలయుననియుఁ జెప్పెను గదా!
వాఁడు రాడని తెలిసి క్రొత్త తెన్నునఁ బోవుచుండెనా? పరాశర
యూహ తోఁచెను. అది తొందరగాఁ జేయవలసిన పని. తాను
దినములు జాగు చేసెను. ఇప్పుడు యువరాజును రాజును గలుప
వారిద్ద ఱేకాంతముగా నున్నప్పు డేమి మాటాడుకొందురో తెలిసి
సాధ్యముకాదే. రాణితోఁ బరాశరశాస్త్రి మరునాఁడా విషయమును

గూర్చి చెప్పెదనని వెడలిపోయెను. ఆ రాత్రి గుసపములతోఁ జిత్ర
డిని వెంటఁబెట్టికొని తచ్ఛ్మశాన ప్రదేశమునకుఁ బోయెను. అచ్చట
రుసుఁ గాపుండిరి. పరాశరశాస్త్రి "ఇంత మీరు కాపుండనక్కఱ
కాని మీరు నల్వురు మీ దారిని మీరు పోరాదు. రాజకార్యము
కాలేదు. అది యెట్లగునో నాకు తెలియుటలేదు. మీరీ పది దినము
నుంటిరికదా ! ఇచ్చట నేమేమి జరిగెనో చెప్పుమనెను. వా రిట్లనిరి.
డైన పురుషుఁడు వచ్చుననియు వానిని బట్టికొందమనియు మే మెంత
యెదురు చూచితిమి. ఎవ్వఁడును రాలేదు. మొదటి నాలుగు దిన
నక్కలను తోడేళ్ళను యథేచ్ఛా విహారము చేసెను. మేమిచ్చట గా
తర్వాత రెండవ రాత్రి యొక విచిత్రమైన సన్నివేశము జరిగెను.
నక్క వచ్చెను. ఆ నక్క వృషభ ప్రమాణమున నుండెను. చీఁక
దాని మొగము మాత్రమే నక్కయనియు శరీరము పురుషాకృతి య
నపింపెను. ఊరకే యట్లు తోఁచెను. పోయి పరిశీలించుటకు మే మి
నుండి కదలుట కాజ్ఞలేదు గనుక మేము కదలలేదు. అప్పటికిని మా
నొకఁడు పోయి యతఁడు వదలిన స్థలమును బరిరక్ష చేయుటకు
తక్కిన ముగ్గురము వహించి యతనిచేత నా విషయము తెలిసికొంద
కొంటిమి. కాని మాలోనుండి యొకఁడు పోయినను మీ యాజ్ఞాప్రకా
వాడు వెళ్లిన దిశయందు రక్షణయొక్క సంపూర్ణత తక్కువయగునని
రనుకొనినట్లు మాకు స్ఫురించినది. మేము శత్రువులైన మానవు
వ్యవహరించుటలేదు. భూతమో భూతప్రాయమోయైన దానితో వ్య
రించుచుంటిమి. అందుచేత మాలో నొక్కడును కదలలేదు. ఆ
నవ్వినది. ఆ ధ్వని మానవుడు నవ్విన నవ్వు కాని నక్క యఱపు
మాకు చాల కోపము వచ్చినది. మీ యాజ్ఞ యంత బలవంతముగా లే
మేమా కృతక సృగాలమును ఖండించి యుందుము. తరువాత మూన్నా
నక్కలు వచ్చుచునే యుండెను. అవి చుట్టుపట్లనున్న సామాన్య
వులే కాని మాకు వానియందు విశేషము గోచరించలేదు. కడచిన నా
నాళ్ళగా సర్వ నిశలును నిశ్శబ్దములుగా నున్నవి. ఒక నక్క రా
ఒక కుక్క రాలేదు.' అని యతఁడు చెప్పగాఁ బరాశరశాస్త్రి యిట్లె

నీ దుబ్బులున్నవి. ఇవి నాలుగు కలవు. వీనిని గురించి మీరే
విచారించితిరా ?' యని యడుగగా వారు మా కేమియుఁ దెలియ
ఆ నలుగురిలో నొకఁడు వామనుడు; దృఢకాయుడు. వాని
వానర ముఖము. వాని నందఱు పరిహసింతురు. కాని అతఁ
డు. అందుచేత నతనినిఁజూచి భయపడుదురు. అతఁడిట్లనెను.
: పవలు మే మిద్దరము నిదురపోవుదుము. ఇద్దరము మేల్కొని
ము. ఒకనాఁడు నాలుగు దినములక్రింద నేను మేల్కొని యుంటిని.
డు కూడ కునుకుచుండెను. అది సంధ్యాసమయము. నిదురపోవు
వారు మఱి కొంతకాలము గడచినగాని మేల్కొనరు. ఆ సమయ
నే నొక్కడనే మేల్కొని యుంటినని చెప్పవలయును. అప్పుడొక్క
జరిగినది. సంజ చీకట్లు వచ్చెను. ఎవరో ఈ దుబ్బులను త్రవ్వ
నాకు తోచెను. నేను జాగ్రత్తగా పరిశీలించితిని. ఎవ్వరును కని
. కాని దుబ్బులు కదలాడుచుండెను. ఒక్క గాలిపిసరు లేదు.
నుండి యెవ్వరో యీ దుబ్బుల వేళ్ళు కదలించుచున్నట్లు గట్టిగా
దుబ్బులు కదల నారంభించెను. నేలలోనుండి యెలుకలు త్రవ్వు
నా యనుకొంటిని. భూకంపమా యనుకొనుచుంటిని. భూకంపము
నా కేమియు నర్థము కాలేదు. తక్కిన మువ్వురును నిదురపోవు
మేల్కొనియుండవలసినవానిని మేల్కొల్పితిని. అతనితోఁ జెప్పి
అతఁడు దుబ్బులవంక చూచెను. నన్ను పరిహసించెను. మఱల
జరుగలేదు'. అని యతఁడు చెప్పగా పరాశరశాస్త్రి యా దుబ్బు
త్రవ్వుదము రండని నలువురినిఁ దీసికొనిపోయెను. ఉన్న నాలుగు
త్రవ్విరి. ఆ దుబ్బుల క్రింద వేళ్ళు లేవు. ఎవరో కత్తితో
కనిపించెను. దివ్విటీల వెలుఁగున చూచిరి. కఱ్ఱలవలె నున్న
వేళ్ళు నేలలోనికి చొచ్చుకొని యుండిన రంధ్రములు కనిపించెను.
శాస్త్రి తనకు భాసించిన విషయములు జ్ఞాపకము చేసుకొనెను. వీని
గాష్ఠములు కలవు. అవి యీ దుబ్బుల వేర్లు. అవి నిప్పు
చో నంటుకొనును. వానినుండి ధూమము వెడలును. ఆ ధూమ

పానము చేసినవారికి మనోలక్షణములు మారును. ఈ నాలుగు దుబ్బు
క్రింద నున్న కాష్ఠము లేమైనవి. ఇది యబ్రముగా నున్నది. వీని నెవ
త్రుంచికొని పోయిరి ? ఎట్లు త్రుంచిరి ? ఆయన కపగతము కాలే
ఆయన ఇట్లూహించ నారంభించెను. పైనున్న దుబ్బులకు ప్రాధాన్య
లేదు. లోనున్న దుంపలకు ప్రాధాన్యము. ఆట్టి నిరువదియొక్క దుబ్బు
కలవు. ఆ ప్రదేశ మెచ్చటనో తెలియదు. ఆ యిరువదియొక్క కాష్ఠము
నీ నాలుగు కాష్ఠములు పాతిక కాష్ఠములు. ఈ నాలుగును చేయి మి
పోయినవి. తక్కినవికూడ నిట్లే యగునా ? ఆ స్థల మెక్కడ ?
యిచ్చట నున్నవని తెలిసియే తాను వానిని రక్షించుకొనలేకపోయె
ఎచ్చట నున్నవో తెలియని స్థలమున నున్నవానిని గూర్చి తానేమి చే
గలడు ? ఆ నాలుగు దుబ్బులనుఁ ద్రవ్వించెను. నాల్గింటిని మూ
కట్టెను. అచ్చట నెవ్వరు కాపుండనక్కఱ లేదనెను. తాను బయ
దేరెను. అందరును బయలుదేరిరి. ఈ దుబ్బుల నేమి చేయవలెను ?
గిన కార్యమునుబట్టి దుబ్బులకు ప్రాధాన్యము లేదు. అయినను జాగ్ర
యవసరము. తన యింటికి తీసుకొనిపోయెను. వీధిలో నొకచోట
రోలు కలదు. ఆ వీధిలో నివసించు జనులందఱు నా రోటియందే త
తత్సంబంధములైన కార్యములు చేసికొందురు. మిరియాలు కొట్టుకొందు
లవణపురాళ్ళు దంచికొందురు. జొన్నలు దంచికొందురు. ఆ వీధి
కంతకు నదియే రోలు. ఆ ట్లానాళ్ళలోఁ బ్రతి పురమునందు గ్రామమ
నందు జనోపయోగార్థము వీధులయం దిట్టి రోళ్లుండెడివి. ప్రతివారికి త
ఇండ్లలో రోళ్ళుండవు. పరాశరశాస్త్రి ఈ నాలుగు దుబ్బులను నా రోటి
వేయించి రుబ్బించెను. సర్వపాపములను దహింపఁగల గంగానదిలో
దుబ్బులు రుబ్బిన పిండిని కలిపించెను. తరువాత నేమగునో తెలియ
అప్పటికి రాత్రి రెండు జాములయ్యెను. ఆయన మరల జపముమీ
గూర్చుండెను. ఆ ప్రసన్న ముఖ లక్షణములుగల ఘేరవారము
తన్మ్లేచ్ఛ మంత్రాధిదేవత కనిపించెను. పరాశరశాస్త్రి నీవు దుబ్బులు చూ
చిన పర్వత మెక్కడిది ? యని యడిగెను. ఆ దేవత వింధ్య పర్వత

మన్నది ? దాని మార్గ మిది యని బోధించెను. పరాశరశాస్త్రి కొక
హము కలిగెను. ఇచ్చటఁ దాను పోకముందే మూలములైన కాష్ఠము
కోసికొనిపోయిన ట్లచట కూడ జరుగునాయని. ఆ సంగతి ఈ దేవత
వలయునా యడుగరాదా ? ఈ దుంపలు క్రిందినుంచి కోసికొని
ట యేతత్సర్వ పరిజ్ఞాతయైన యీ దేవతకుఁ దెలియును. మఱియు
యాలోచన యెందులకు ? ఆ దుంప లేమైనవి ? యని పరాశరశాస్త్రి
మంత్రము నుచ్చరింప నారంభించెను. కొంతసేపైన తరువాత నతని
కించెను. ఒక కాలసర్పము దుబ్బుల క్రిందనున్న నాల్గు కాష్ఠము
తోఁ గొరికెను. మఱి చూచుచుండగా నా నాలుగు కాష్ఠములు
తోఁబూని యొక పురుషుఁడు పైనుండి క్రిందికి నల్లని దుస్తులు
వాఁడు కాలసర్పాకృతి గలవాడు ప్రయాణము చేయుచుండెను.
ఁ బోవుచుండెను ? ఏదో దూరదేశము. ఒక నది ప్రవహించు
ది. ఆ నది ప్రక్కన నది రాజధానివలె నున్నది. అది రాజసౌధము.
కెలన తోఁట యున్నది. ఆ తోఁటలో నొక రాచకూతురు
యున్నది. ఆమె యెవ్వరు ? ఇదివరకు చూచినట్లున్నదే.
తెలిసినది. ఈమెయే యాంధ్రరాజదుహిత. ఈమెనే శిశునాగున
యీ రాజు వార్త పుచ్చెను. ఆమె ప్రతికృతి చిత్రమునందుఁ
చూచెను. చిత్రశిఖండి చూపించెను. పరాశరశాస్త్రికిఁ దనకే యాశ్చర్య
ను. తాను బ్రొద్దుట యాంధ్రరాజ దుహితను శిశునాగునకిచ్చి పెండ్లి
కు సంబంధము కుదిర్చి వత్తునని చెప్పెను. ఇప్పుడు జరిగిన దిది.
ములు త్రిలింగ రాజ్యమునకుఁ జేరెను. తన మనస్సున కాంధ్ర
దుహిత యెందుకు స్ఫురించెను ? తా నీ దేవతా మంత్రమును జపిం
తన్మంత్రములోనున్న యొక శక్తి తనకుఁ దెలియకుండ తన
ం దభివ్యాప్తమై యున్నదని యర్థము. ఆ మంత్రశక్తిచేత సహిత
తన జీవుడుఁ తన్మంత్రమే యే కార్యములు చేయుట కుద్దేశింపబడినదో
కార్యముల యొక్క యానుషంగ్యమును తనకుఁ దెలియకుండ
కొనుచుండును. తాను మనస్సుచేత దత్సర్వకార్య విఘటనా
కలవాడు. తన్మంత్ర పురశ్చరణముచేత తన మనస్సున కధిగ

మించిన జీవునిలో దాని కనుకూలమైన లక్షణ మేర్పడి యున్నది.
నిలో తదాభిముఖ్య మున్నది. తన మనస్సు దానిని విరోధించుచున్న
ఈ మన స్సాజీవుని నుండి సముద్భవించినదే. దాని విరోధ మీ మన
నకు బహిర్విషయములనుండి సమాసన్నమైనది. ఎంత తుచ్ఛ మంత్ర
నను దాని శక్తి తత్పునశ్చరణముచేత జీవునియందు సంక్రమించి తీరు
ఇంతలో నా యుద్యానవనమున నా రాజకన్య నిద్రించుచున్నది. ఈ
షుఁడు నాలుగు కాష్ఠములకు నిప్పు ముట్టించెను. పొగ యంతయు ప్ర
చేసెను. ఆ పొగ యంతయు నిదురపోవుచున్న యా రాజ దుహితయం
ప్రవేశపెట్టెను. ఇంత పొగను రాజదుహితచేత సుమారు వేయిసార్లు పీ
చెను. కాష్ఠములు మిగులలేదు. ఆ ధూమమంతయు నా తాచకూతున
నిండింపఁబడి యుండెను. ఆమెకు మెలకువ రాలేదు. మెలకువ రా
సిన యవసరములేదు. నిద్దురలో నుచ్ఛ్వాస నిశ్వాసములు జరుగుచుండె
ప్రత్యుచ్ఛ్వాసముపెంట నీ పురుషుఁడు ధూమమునే యాయమచేత
చెను. ఆమెకు తెలియదు. ఈమె యాంధ్రరాజ దుహిత. ఇప్పుడు చే
దేమియు నేదు. తక్కిన యిరువది దుంప లేమి కావలయును ?
మంత్రోచ్చారణము నారంభించెను. తన కేమియు కన్పించలేదు.
తనకు స్వాధీనమగునా ? తాను స్వాధీనము చేసుకొని యేమి చేయ
యును ? రుబ్బి గంగలో కలుపునా ? ఏదో చేయవలయును.

మఱునాఁడు ప్రొద్దుటఁ జిత్రశిఖండిని పిలిచి యా వింధ్య ప
ప్రదేశము నిరూపించి చెప్పి యచ్చట నిచ్చట దుబ్బు లిరువది క
వానిని ద్రవ్వించి తెప్పించవలయును. మఱియొక దుబ్బు కొండశిఖర
నున్నది. దాని నెవ్వరునుఁ దేలేరు. ఈ యిరువది దుబ్బులను
కాష్ఠములతోఁగూడఁ దేవలయును. తీసికొనివచ్చునప్పుడు వాని
రించుటకు విశ్వప్రయత్నము జరుగవచ్చును. మొన్నఁ గాపున్న నలు
దానికి సమర్థులు. అప్రమత్తులు. వారే పోవలయును. వారే తేవలయు
వానిని దొంగిలించుటకు పక్షులు రావచ్చును. నక్కలు, కుక్కలు తో
రావచ్చును. సర్పములు రావచ్చును. ఈ ఐదు మార్గములను రక్షించ

తీసికొని రావలయును. వచ్చిన తరువాత నేమి చేయవలయునో
తును. మఱియు నింకొక యూహ తోచుచున్నది. వాని నచ్చటనే
చో నేమగును ? ఈ నాలుగు దుబ్బుల దుంపలు తొలగింపఁబడిన
తొలగింపబడునన్న సందేహము కలుగుటలేదు. దాని వేరైన దుంప
స్వరూపమేమో నా కింతవఱకుఁ దెలియదు. దానికి నిప్పు ముట్టిం
సంపూర్ణముగా ధూమమ వచ్చి భస్మముకూడ మిగులునట్లులేదు.
ఒక యూహ తోచుచున్నది. ఆ దుంపలను తెప్పింపుము. పదు
పదునాఱు దినములలో వానిని దేవచ్చు ననుకొందును. ఆ నలుపురిని
పంపింపుము. ఇంకొక పనికూడ చేయవలయును. పందపాతిక
క్రిందటి గిరివ్రజ పురములోని సంగతులు మనకు తెలుసుకొనవల
యవసరము కలిగినది. మహావృద్ధు లుందురు. నూట యేబది యేండ్లు
పందల యేండ్లు బ్రతికినవారుకూడ నుందురు. గిరివ్రజపురమునకు
కనుగొన్నచో వారు కనుపింతురు. వారిని వెదుకవలయును. ఆనాటి
పరిస్థితులయొక్క సమగ్రమైన వృత్తాంతము మనకుఁ దెలియ
. అంతవరకు నేనేమి చేయవలయునో నాకుఁ దోచుటలేదు.
వంశ మంతరించి ప్రద్యోతవంశ మారంభించెను. ఆ రాజ్యము
. అప్పటి పరిస్థితులేమి ? ఇది యేదో యొక విచిత్రమైన మాయ.
పనిషన్మత విరోధభావము. ఒక శ్రౌతమార్గ ప్రతిస్పర్ధి. ఒక
భావ సపత్నమైనది. కల్యారంభమునుండి సూత్రం పట్టి నడుచు
దానియందు ముడులు కలవు. చివరిముడి యానాఁడు కలదు.
ముడి యిప్పుడు వేయఁబడఁ బోవుచున్నది. ఈ ముడియొక్క
ముయొక్క సంపూర్ణాభిజ్ఞానము కావలయునన్నచో నా ముడి యెట్లు
తెలుసుకొనవలయును. గిరివ్రజ పురమున కెవరిని పంపింతువు ?
పెన్నాళ్ళలో తిరిగివచ్చును ? నాకుఁ దెలియకుండ నన్ను మించి
వ్యవహారము జరుగఁబోవుచున్నది. ప్రతిక్రియా శూన్యవృత్తినై
లపి వచ్చునట్లుండెను. నా కొకదాని కొకటి పొసగుటలేదు. ఈ
ద్రవ్యము. పదార్థము. అవి త్రవ్వికొనఁబడిపోవుట విచిత్రముగా
. అవి యిక్కడ త్రవ్వఁబడుటయేమి ? ఆంధ్రరాజ్యమునకుఁ

గొంపోబడుట యేమి ? అచట వానిచేత నిర్వర్తింపఁజేయఁబడఁదగి
కృత్యము నిర్వర్తింపఁబడుట యేమి ? ఒక్క నిశాకాలమున జరిగినది.
ఇది భౌతికము. అది భౌతికేతరమైన శక్తి. ఈ రెంటి పొసఁగింపు నాకు
తెలియుటలేదు. తొట్టదొలుత గిరివ్రజపుర గత తత్కాల సర్వ వార్తా పరి
జ్ఞానము ముఖ్యమై కూర్చున్నది. నీవు పోరాదు. నేను పోరాదు. ఏమం
దువు ? అనగాఁ జిత్రశిఖండి అట్టివాడు మన కాశీనగరమునం దొకఁ
డున్నాడు. ఆయన కీ రాజకీయ వ్యవహారములు తెలియునో తెలియవో
నాకుఁ దెలియదు. ఆయన వయస్సు నూట యెనుబది యుండునని కొంద
ఱందరు. కొందఱు రెండు వంద లందరు. కడచిన పదియేండ్లుగా నాయన
యీ నగరమునం దున్నాఁడు. నిర్ధారుఁడు, నిస్సంసారుడు. ప్రతిదినము
పోయి గంగానదియందు స్నానము చేయును. సత్రమునందు భోజనము
చేయును. అచ్చటనే యొక పంచాదిలో నివసించుచుండును. ఎవ్వరి
తోడను మాటాడడు" అని చిత్రశిఖండి చెప్పినంతనే పరాశరశాస్త్రి బయలు
దేరెను. ఇద్దఱు నతని వద్దకు బోయిరి. ఆయన నిద్రించుచుండెను. వీరు
ప్రక్క గూర్చుండిరి. అతఁడు నిద్రలో నవ్వుచుండెను. కొంత సేపటికి
నతఁడు మేల్కొనెను. మేల్కొంచునే "ఎన్నాళ్ళకుఁ గనిపించితివి ?"
అనుచు మేల్కొనెను. పరాశరశాస్త్రి "ఎవ్వరు కన్పించిరి ? ఎన్నాళ్ళక్రింద
గనిపించెను ? అతఁడేనా ? "ఆయన పేరు నీకు తెలియదు. నేను చెప్పి
నను తెలియదేమో ?" అనఁగా నా వృద్ధుఁడు 'నాకు రాణిగారు చెప్పినది.
అతనిపేరు జయద్రథుఁడు. వాడు యోగి. పరమ మాహేశ్వరుఁడు. వాడు
మా రాజ్యమునకుఁ జేసిన యపకార మంతయు-నింతయునా ?' ఈ మాటలు
చెప్పువేళకు నా వృద్ధునకు మెలకువ విస్పష్టముగా వచ్చెను. ఎదురుగా
నున్న వీ రిద్దఱివంకఁ జూచెను. మీ రెవ్వరని యడిగెను. పరాశరశాస్త్రి
"మే మెవ్వరమో తరువాత చెప్పుదుము. ఆ యోగి యేమి చేసెను ? మీ
రాజ్యమున కతఁడు చేసిన యపకృతి యెట్టిది ? అది తెలుసుకొనుటకే
మేము వచ్చితిమి. మేము గిరివ్రజపురము పోవలయు ననుకొనుచున్నాము.
నూఱేండ్లక్రింద గిరివ్రజపురమున జరిగిన రాజ పరివర్తనమును గూర్చిన

సంగతులు మాకుఁ దెలియవలయును. నీ వున్నావని యీయన చెప్పగా
వచ్చితిని." అనగా నా వృద్ధుఁడు "నాకేమియుఁ దెలియదు. నేను కలలో
నేదియో కలవరించితిని. కాబోలు" అనెను. పరాశరశాస్త్రి యిట్లనెను.
"అయ్యా ! నే నింకొక్క విషయము చెప్పబోవుఁ చున్నాను. నీవు గిరి
వ్రజపుర నివాసివి. ఆ రాజవంశమునందు నీకు గౌరవము కల దనుకొం
దును. మఱల నా రాజ్యములో నింకొక విప్లవము జరుగఁబోవుచున్నది.
ఆ విప్లవము జరుగకుండఁ జూచుటకు నేను ప్రయత్నము చేయుచున్నాను.
నీ కా విషయమునం దభిమానము కలిగినచో నాకు దానిని చెప్పుము." ఆ
వృద్ధుఁడు దీర్ఘముగా నాలోచించెను. "మీరు పెద్దలుగాఁ గనిపించు
చున్నారు. బ్రాహ్మణులు, పండితులు, తేజశ్శాలురు. అందుచేత మిమ్ము
నమ్ముచున్నాను. నేను గిరివ్రజపురమును వదలిపెట్టి చాల సంవత్సరము
లైనది. అచ్చటి పరిస్థితులతో నా కేమియు సంబంధము లేదు. ఏది యెట్ల
యిన నా కేమి ? హరహర మహాదేవ శంభో శంకర యంచు కూర్చు
న్నాను. ఆ భగవంతుడేమో నేనేమో యన్నట్లున్నాను. నా కిట్టి స్వప్నము
నేఁ డెందుకు వచ్చినదో నాకుఁ దెలియదు. మీరు వచ్చి నా ప్రక్కన
కూర్చుండుట చేతనే వచ్చినదేమో : అయ్యా ? తమరి పేరేమి ? పరాశర
శాస్త్రిగారా ! చిత్తము. నేను కనీసము పది యేండ్లనుండి విశ్వేశ్వర
స్వామిని వదలిన భావము లేకుండ ప్రయత్నముచేసి మనస్సును నిలుపు
కొనుచున్నాను. కడచిన యైదారేండ్లుగా కొంత కృతకృత్యుడ నైనా నను
కొంటిని. స్వామీ ! ఈ సంస్కార మెంత బలవంతమైనది. హఠాత్తుగా
నాకు వంద యేండ్లు క్రింద జరిగినది ఈ సన్నివేశము మనస్సులో స్ఫురిం
చుట యేమిటి ?" అనెను. పరాశరశాస్త్రి యిట్లనెను. 'ఒయీ ! నేను
తద్భావముచేత నిండియున్న మనస్సుతో తీవ్రమైన తద్భావ వేగముతో
గాఢమైన తదాలోచనతో నీ ప్రక్కఁ గూర్చుంటిని. ఆ నా మనస్సులో
నున్న భావము యొక్క తీవ్రత యెట్టిదనగా నీ పరిసర ప్రదేశమంతయు
చర్మ చక్షుస్సులకుఁ గనిపించని యొక భావనా తరంగములచేత నభివ్యాప్త
మైనది. ఆ యభివ్యాప్తి కలిగిన ప్రదేశములో నీ వుంటివి. నీకు తత్పూర్వ
పరిచితి కలదు. నీ మనస్సున కది దీపించెను. ఈ సర్వాకాశము సర్వ

వాయు వీధులు భిన్న భిన్నములైన తీవ్రభావములచేత వ్యాప్తమైయుండును. తత్తద్భావములుగల యొక కార్యమో యొక మనుష్యుఁడో తదభిముఖుడైన యొక ప్రయత్నమో తీవ్రముగా జరిగినప్పుడు ఏ ప్రదేశమునందు, ఏ వియదేకదేశమునందు ఏ వాయువీచియందు దాని ముద్ర యున్నదో యది వెంటనే నిప్పు ముట్టించినట్లంటుకొనును. ఇది ఆకాశముయొక్క స్వరూపము. పంచభూతములయొక్క స్వరూపము. అవియన్నియు భావములచేత నిండియున్నవి. తదనుకూల భావ స్పర్శ కలిగిన వెంటనే యవి మేల్కొనును. ప్రతిధ్వనించును. ప్రతిభాసించును. ఆ వృద్ధుఁడు మరల నిట్లడిగెను. "స్వామీ! నేను నిత్యముగా శివధ్యానము చేయుచున్నాను. శివుఁడు వీని నన్నింటిని మించిన జ్యోతిస్సుకదా! ఆ యగ్నిముం దివి యన్నియు దహించుకొని పోవా!' శాస్త్రి యిట్లనెను. "దహించుకొనిపోవు. వీనిని దహింపగల శక్తి యొక్క సమాధి దశకే గలదు. వెఱవానికి లేదు. తక్కిన స్థితులు వీనిని స్వశక్త్యనుసారముగాఁ బ్రతిబింబించును. సమాధిప్రాయమైన బుద్ధిలో నవి భాసించును. కాని ఫలితముండదు. సమాధ్యనభిముఖమైన బుద్ధిలో నవి వాని శక్తులను తరతమ భావములచేతఁ బ్రకటించును. ఉదాహరణము చూడుము. నీకా పూర్వ సన్నివేశము స్మృతి పథమునందు తగులుట యొకటి. ఎన్నాళ్ళకుఁ గనిపించితివని నీ వనుట యింకొకటి. కనిపించుటలో నెక్కువ బాధ లేదు. ఎన్నాళ్ళకు గనిపించితివనుటలో నీకుఁ దత్పూర్వ పరిస్థితులయం దభిమానము చావలేదని వ్యక్తమగుచున్నది." అనగా వృద్ధుఁడు "స్వామీ! నా మనస్సింకను శివధ్యానమునందు గాఢత్వము సంపాదించుకొనునట్లు చేసిపెట్టవే" యనెను. పరాశరశాస్త్రి యిట్లనెను. 'ఓయీ! నీ ప్రయత్నము క్రమ క్రమముగా ఫలించగలదు. దానికి పరమేశ్వరుని యనుగ్రహమే కారణము. పూర్వజన్మ కర్మ కారణము. అది యట్లుంచి మాకుఁ గావలసిన విషయమును చెప్పుము. నీ మనస్సులో పూర్వ సంస్కృతి కలదని విస్పష్టమైనది. గిరివ్రజపుర రాజ్యాభిమానము కూడ మిగిలియున్నచో నాకా విషయమును జెప్పుము. ఆ పురుషుఁ డెవరు? అతఁ డేమి చేసెను?' అని యడుగగా నా వృద్ధుఁ డిట్లనెను. 'స్వామీ!

నేను మా రాణీగారికి పల్యంకికా వాహకులలో నొకడను. ఎవరో యెవరో యుండెడివారు. మా రాజ్యమునకు మంత్రి కలఁడు. ఆయనపేరు మునీశుఁడు. మా రాణిగారి పేరు మాహేశ్వరి. వారిద్దఱికిని విరోధముగా నుండెను. ఆమె కొక గురు వున్నాడు. వాఁడు యోగి. పరమ శాక్తేయుడు. మా రాణిని తన వలలో వేసికొన్నాఁడు. ఇద్దఱికినిఁ దరువాతఁ దరువాత చెడిసిపోయినట్లు జ్ఞాపకము. చివరిసారి మే మామెను వింధ్య పర్వతములకుఁ దీసుకొని పోయితిమి. అచ్చట నీ యోగిని నేను చూచితిని. అతనిని చూడగా నాకు భయము వేసినది. మమ్మెవ్వరినీ దేవీ మండపము వద్దకు రావద్దని రాణి యాజ్ఞాపించినది. నేను చెట్ల చాటుగా పుట్టల చాటుగా వెళ్ళితిని. ఆ యోగి నా వంక చూచెను. వాని మొగ మెట్లున్నదనగా శాస్త్రిగారూ! వాడు నా కలలో కనిపించినప్పు డదే మొగముతో గనిపించెను. అప్పుడు భయపడితిని. కలలో భయపడలేదు. శివుని దయ నా యందు కొంత కలిగినట్లే కదా!" అని యడుగగాఁ బరాశర శాస్త్రి యిట్లనెను. "నిస్సందేహముగాఁ గలిగినట్లు. భయము నీ మనస్సులో నుండి పోయినట్లు. భయము పోయినదనగా శివుని యనుగ్రహము కలిగినదనియేయర్థము. అది కనిపించినదనగా మనస్సునకుఁగల సంస్కారము వదలలేదని యర్థము. ఉన్నస్థితిలోఁ గొన్నాళ్ళకు శివానుగ్రహము సంపూర్ణముగా కలుగఁగలదన్న సూచనగలదు. ఆ శాక్తేయుని పేరు జయద్రథుడని నీ కెట్లు తెలియును?" అనగా నా వృద్ధుడు "స్వామి! మహారాణీయొక్క పల్లకీ మే మొకచోట దించినచో మోసెడు తక్కినవారు పనులమీఁద దూరముగా పోయినచో నే నొక్కఁడనే రాణిగారి పల్లకివద్ద నుండెడివాఁడను. ఆమె నాతో కొంత చనువుగా మాటాడెడిది. ఒకసారి నేనా యమ్మ నడిగితిని. 'తల్లీ! మీ గురువుగారు బ్రాహ్మణులా? యని' రాణీ ఇట్లు చెప్పెను. 'ఆయన యే కులమువాఁడో మనకు తెలియదు. ఆయన క్షత్రియు డనుకొందును. ఆయన పేరు జయద్రథుఁడని చెప్పినాడు. ఇరువది ముప్పది తరములుగా వారందఱును జయద్రథుడనియే తమ పేరు పెట్టుకొనుచుండిరట. ఆయన పూర్వులందఱు వివాహములు చేసుకొన్నవారే! ఈయనయే చేసుకోలేదు. ఆ పూర్వులందఱును గొప్పవారు.

అందఱును ఖడ్గవిద్యా విశారదులు. రాజనీతి వేత్తలు. బహుశాస్త్రము
సించినవారు. ఈయనకూడ నట్టివాఁడే. ఈయన వివాహ మాడలే
ఈయన ఆ పూర్వు లందరికంటె గొప్పవాఁడు. మీరు క్షత్రియులా
నే నడిగితిని. మేము శాక్తేయులము. మాకు వర్ణభేదము లేదన్నా
మీ పూర్వులందఱు క్షత్రియులా యనికూడ నడిగితిని. ఆయన
యాడించినాడుగాని నోటితో ననలేదు. ఓయి శాస్త్రిగారూ! ఇన్ని
జరిగిన తరువాత నా కానాటి ప్రసంగ మిట్లు పూసగ్రుచ్చినట్లు జ్ఞా
మున్నదే. ఇది మీ మహత్తనుకొందును. అనగాఁ బరాశరశాస్త్రి
నెను. "ఇది నా మహత్తు కాదయ్యా! నా మహత్తు కాదు. ఆ జయ
నామక వంశ పరంపరా మహత్తు. ఓయీ! యీ కాలము చాల
త్కారమైనది. ఇదియొక దక్షిణాపథ మహావాహిని వంటిది. ఆ వాహి
వాడ కృష్ణా, గోదావరీ, కావేరీ సదృశమైన వాహిని కాదు. పినా
ప్రభృతి వాహినులు కొన్ని కలవు. అవి యెప్పుడో ముంచికొని వరద
వచ్చినప్పుడే తప్ప తక్కిన సర్వవేళల యందు కొంత మేర నీరు, కొం
మేర ఇసుక దిబ్బలు. నీరము నిసుక దిబ్బలును విడిచి విడిచి యొక
తరువాత యొకటి యుండుచునే యుండును. నదీ వైశాల్యము యోజన
గాని యర్ధ యోజనము మేరగాని యుండవచ్చును. ఒక నీటి ప్రవాహ
దాటుదువు. అచ్చట నొక ఇసుకదిబ్బ యుండును. అది దాటుదు
మరల నీటిపాయ వచ్చును. ఇట్లు నీటిపాయలు నిసుక దిబ్బలు గడచు
యుండవలయును. ఇట్టిది కాలము. ఇసుక దిబ్బలవలె నడుమ న
వైదికేతరమైన పరమేశ్వరా నభిముఖమైన భావములకు ప్రాశస్త్యము వ
చునే యుండును. ఆ యిసుక దిబ్బ దాటినచో మఱల నీటిపాయ వచ్చు
వేద ధర్మమునకు ప్రాశస్త్యము నాస్తికమత విజృంభణము మార్చి మా
కాలమునందు భాసించుట జరుగుచుండును. ఒకొక్కప్పు డిసుకది
పెద్దది. ఒకప్పుడు నీటిపాయ పెద్దది. మరియు నా నదులను జాగ్రత్త
పరిశీలించినచో నెప్పుడో నది పొంగి వచ్చినప్పుడుతప్ప జలస్పర్శ యె
గని పెద్ద యిసుకలంక లుండును. ఆ యిసుక లంకలను నదీ ప్ర

ము పదేండ్ల కొకసారి పదునేనేండ్ల కొకసారి ముంచవచ్చును. తక్కి
డా లంకలలో సేద్యము చేయుదురు. ఆ లంకల స్వరూప మెట్టి
నచట పండెడు పంట నదీ జలపూరితమైన ప్రదేశములయందు
త్రములయందుఁ బండెడు పంటకు పదిరెట్లిరువది రెట్లుండును. లోక
ఁ గొన్ని చోట్ల వైదిక మతేతరమైన సంప్రదాయ విశ్వాసములు
చోట లక్ష్మియుఁ బరాక్రమమును రాజనీతియు గొన్ని వందల రెట్లుగా
చుండును. అవి యీ కాలప్రవాహమునందలి లంకలు. పది
కు నది పొంగి వచ్చినట్లు కొన్ని వందల యేండ్లకో వేల
కో నా లంకలు సర్వము ప్రళయ సముద్రమునందు మునిగిపోవును.
రి నదీ ప్రవాహము వచ్చినచో ప్రవాహము తీసిన తరువాత నా లంక
సుండునో యుండదో తెలియదు. ఆ నదీ ప్రవాహ మీ యిసుక
ము పెల్లగించి మఱియొకచోట చేర్చును. అచట మఱల సస్యములు
ంచుటకు ప్రారంభింపఁబడుటకు గొన్ని యేండ్లు పట్టును. ఈ మహా
ప్రవాహములో రాజ్యములు దేశము లిట్టివి. భారతదేశము నిత్యముగాఁ
హించు నదిపాయ వంటిది. ప్రక్కనున్న యొక లంకవలె మ్లేచ్ఛ
ములు సంపచ్చౌర్య కుటిల రాజనీతి ప్రముఖ మహాప్రతిభలతో విరా
ండెను. వానిఁ జూచి సహజ నదీజల పరిపుష్ట క్షేత్రవాసులు
తి పొందుచుందురు. చూచితివా! సహజ నదీజల ప్రవాహము క్రింద
మగుచున్న నేల యుగ యుగములుగా సేద్యమగుచున్నది. అచట
వి పతివ్రతవలె దుర్వేషములు వేయదు. సత్సంతానమును కనును.
కు మొగమునకు లోధ్రప్రసవ పరాగ మక్కఱలేదు. చెక్కిళ్ళ
మకరికా పత్రము లక్కఱలేదు. పెదవులకు లత్తుక యక్కర
తినుటకు ప్రాసంగు ధాన్యము మొదలైన వక్కఱలేదు. జొన్నలు
కొనును. తినును. ఆముదముతో దీపము పెట్టికొనును. అసహజ
జల ప్రవాహముచేత నామెకంటె ముబ్బడి నలుబడిగా పండుచున్న
లక్ష్మి యున్నదే! యామె పొయ్యేడి యొయ్యారములు, హేలలు,
ములు పట్టరాకుండ నుండును. అందుచేత భారతదేశము కాని ఇతర
ములందు నీ కాలవాహిని పెట్టిన లంకనలోఁ బండెడు నాగరికతా

సస్యము విపరీత లక్షణములు కలదిగా నుండును. అదియంతయు నట్లుంచి
యీ సహజ ప్రవాహములోననే కొన్ని యెగుడు దిగుడులు వచ్చును. అ
నీటి నడిపాయ యీ వేసంగిలో నీ యొడునం దుండును. ముందునాటి కా
యొడ్డునం దుండును. ఇంకొకప్పుడు సరిగా వేణీ మధ్య భాగమునం
దుండును. అందుచేత నసలు ప్రవాహము ప్రవాహముగానే యుండును.
అసలు ప్రవాహ మనుకొన్నదికూడ నటు నిటు తొలగవచ్చును. అందు
కనియే ఆ జయద్రథునకు పట్టులేనిచోట పట్టు దొరకుచున్నది. ప్రవాహము
పై దొలగుచున్నది. ఆ ప్రవాహము యొక్క నడుమనే తా నప్పుడప్పు
డిసుక దిబ్బలు పేయుచున్నాడు. కలి ప్రవేశించిన తరువాతఁ దానొక
యిసుక దిబ్బ పేయుటకు వేయి యేళ్ళు పట్టినది. తరువాత నూరేళ్ళు
మాత్రమే గడచినది. ఇంత తొందరలో మరల నొక ఇసుకదిబ్బ వేయుట
కతడు ప్రయత్నము చేయుచున్నాడు. కాలము వాని కనుకూలముగా నున్న
ట్లున్నది. అంత యనుకూలముగానున్నదని చెప్పుటకు వీలులేదు. అంతటి
ఆనుకూల్యమున్నచో నేనెందుకుందును? నేను బ్రతికియున్నన్నినాళ్ళు వాని
యానుకూల్యమునకు సౌముఖ్యములేదు. నేనింకెన్నాళ్ళు బ్రతుకుదునో నాకు
తెలియదు. పదేండ్లో ఇరువదియేండ్లో? ఆపైన వాడు మరల దిబ్బ పెట్టినట్టే
యున్నాఁడు. ఇంతకును జయద్రథుఁ డతఁడా? రే పతనితో మాటాడె
దను. ఇదివఱకు నా కానుపానులు చిక్కలేదు. ఊరకే బూకరించితిని.
అతఁడు నా వలలో పడినాఁడు. రేపు వాని సర్వ స్వరూపమును నీవు
చెప్పిన మాటలమీఁద వాని వద్దనుండి లాగి గ్రహించెదను."

పరాశరశాస్త్రి రాణిగారి యనుజ్ఞతోఁ దా నొక్కఁడునుపోయి రాజు
వద్ద గూర్చుండెను. కొంతసేపటికి రాజిట్లనెను. ఆ వృద్ధుఁ డేమని
చెప్పెను? నా పేరు జయద్రథుఁడని నేనే చెప్పితినిగదా? వానివలన నీకు

దెలిసిన క్రొత్త విషయమేమి? మాహేశ్వరికిని నాకును విరోధమనియా?
వాఁడు పల్యంకికా వాహకుడనియా? ఇవి తెలిసినంత మాత్రమున నాతోఁ
బ్రసంగించుటకు నీ కొనగూడిన యధికమైన సదుపాయ మేమి? నన్నడిగి
నచో నేనే చెప్పుదునుగదా!" అనగాఁ బరాశరశాస్త్రి "నిన్నడిగినచో బాగుగా
నుండునా? ఇప్పుడు నే నతని వద్దనుండి యివి యన్నియు దెలిసికొని
వచ్చితిని గనుక నీవు నన్నడిగినచో నేను చెప్పెడివాడనుగదా యను
చున్నావు. అప్పు డడిగినచో భీష్మించుకొని కూర్చుండెడివాడవు. ఎవనినో
మనము రెండావులు కావలసివచ్చి. లేదా యొక గరిసెడు ధాన్యము కావలసి
వచ్చి యడుగుద మనుకొందుము. వాడు మనకుఁ గావలసినవాఁడు. అడిగి
నచో వాఁ డీయఁడని మనకుఁ దెలియును. పరు నెవరినో యడిగి తెచ్చి
కొందుము. అప్పుడీ కావలసినవాఁడును, లోభియునైన వాఁడును తా నసును
గదా "ఈ మాత్రమునకుఁ బరాయివానిని బోయి యేల యడుగవలయును?
నను నడిగినచో నే నీయక పోయితినా?" యని. ఇది లోకము. నీవును
లోకములోనివాఁడవే" అని పరాశరశాస్త్రి యనఁగా రాజు చాలసేపు మౌన
మవలంబించెను. జయద్రథుఁ డిట్లనుకొనెను. 'వీఁడు గడుసువాఁడు.
వీనిని దేలికగా గగ్గోలు పఱచుటకు వీలులేదు. వీనిని నెమ్మదిగనే సాధించ
వలయును' అని మఱియు నిట్లనెను. "ఓయీ! నేను లోకములోని
వాఁడను కాను. నీవే చూడుము. నా సంగతి నీకుఁ దెలియదు. ఎవరో
ఇనాఁటి యొక వ్యక్తిని దర్శించి వానివలన నా సంగతి తెలిసికొనవలయు
నని నీవు నీ మనస్సులో తర్జన భర్జన పడితివి. నే నిచ్చట నుంటిని. నే
నే రాజు నేక దేశమునం దాక్రమించితిని. అనగాఁ బరాశరశర్మ "నా
కదియే యాశ్చర్యముగా నున్నది. ఈ రాజు శివపూజా దురంధరుడు.
ఆయన జీవుని నీవు కొంత తొలగించి యెట్లు ప్రవేశించఁ గలిగినావని?"
అనఁగా జయద్రథుఁడు "ఓయీ! శివుఁడు - గివుఁడు నా ముందు పనికి
రాడు" అనెను. పరాశరశాస్త్రి 'నీ విరోధము శ్రీకృష్ణుని మీఁదనే యను
కొంటినే శివునిమీఁద గూడనా!' అనగా జయద్రథుఁడు 'ఆ శివుఁడును
కృష్ణుడును వేఱు వేఱని యనుకొను నంత యవివేకము నాకు లేదు."

అనగాఁ బరాశరశాస్త్రి "ఓయి జయద్రథా ! నీ వింతటి వివేకివి. నీ యవివేక మేల పట్టినది ?" యనఁగా జయద్రథుఁడు "పిచ్చివాఁడా ! ఆ శివుడును ఆ కృష్ణుఁడును నన్ను మించినవారు కారు. వా రెంతటివారో నే నంతటివాఁడను. వారు కాల స్వరూపులు. నేను కాల స్వరూపుఁడను. వారు సర్వజ్ఞులు. నేను సర్వజ్ఞుడను. వారు శత్రుహనన క్రియాచంచులు. నేనును దాదృశుఁడనే. నే నిచ్చట నుంటినిగదా ! నీ వేమి చేయుచున్నావో నా కన్నియుఁ దెలియును. ఆ వృద్ధుని వద్దకుఁ బోయి నా సంగతి తెలిసి కొని వచ్చితివని చెప్పితినికదా ! మఱియు నింకొక సంగతి చెప్పము దువా ! నీవు వింధ్య పర్వతమునకు నల్వురిని బంపించితివి. వారా దుబ్బు లను పెల్లగించి వాని క్రింది దుంపలను దెత్తురు. ఆ దుంపలనుగూ రుబ్బించి గంగలోఁ గలుపుము. నాకు చాల యభిమతమైన విషయము సుమా యది. ఓయీ ! గంగా ప్రవాహము పోయి యెచ్చట గలియును ? సముద్రములోఁ గలియును. ఈ గంగ పోయి సముద్రములోఁ గలియు చోటెచ్చట ? అచ్చటినుండి నా శక్తులు భారతదేశము మీఁద వచ్చి విరి కొని పడును. నా శక్తు లెట్టివో అవి యెప్పుడు వచ్చునో నీకుఁ దె యదు. నాకుఁ దెలియును" అని జయద్రథుఁ డనగాఁ బరాశరశాస్త్రి "నీకునుఁ దెలియద"నెను. రా జింతవఱకు మాటకు మాట చెప్పుటయే గాని నవ్వలేదు. ఇప్పుడు నవ్వెను. ఆ నవ్వు చాల విలక్షణము నుండెను. రా జెట్లు నవ్వెనో పరాశరశాస్త్రికిఁ దెలియదు. అయినను నవ్వు రాజు నవ్వు కాదనిపించెను. "రాజు నవ్వగా నతని పెదవు క్రిందికిఁ బోవునా ? చప్పిదవడలఁవాడు నవ్వినట్లు క్రింది పెదవి పైకి జొచ్చుకొని పోవునా ? కంటి చివరలు పైకి మఱలునా ? రెప్పల నడుమ నుండలుగా కటి కనుగ్రుడ్ల మీఁదికి వ్రాలునా ? వీఁడు చా చక్కని పిశాచము" అనుకొనుచుండగా రాజు మఱల నిట్లనెను. 'నాకు దెలియదనఁగా నేను బెదరి నీకుఁ జెప్పెదు ననుకొంటివా ? నేను సర్వజ్ఞు డనని నీకుఁ జెప్పలేదా ? యనెను. పరాశరశాస్త్రి యిట్లనెను. "ఓయీ జయద్రథా ! నీవంటివారు తమ్ముఁదాము మోసగించికొనుటలో నిష్ణాతమైన ప్రజ్ఞ కలవారు. నీ సర్వజ్ఞత్వ మెట్టిదో నేను చెప్పుదునా ? నీవును

కులము వారను వేయి యేండ్లుగా నొక ధారగా వచ్చుచున్నారు. భగవంతునిమీఁదఁ బగ పట్టినారు. ఆ పగపట్టిన హేతువుచేత నీ జీవలక్షణమునం దొక విశిష్టత యేర్పడినది. సృష్ట్యాదియందు ప్రజాపతి బహు జీవులను సృష్టించెను. అందులో రాక్షసు లున్నారు. పిశాచము లున్నవి. భూతములు గలవు. రాక్షస సృష్టి దేవతాసృష్టితో సమకాలమునందు జరిగినది. దేవతల కున్న జ్ఞానము రాక్షసులకు నున్నది. దేవతలకుఁగల కామరూపత్వము వియద్యానము మొదలైనవి రాక్షసులకుఁ గలవు. ఇద్దఱకు నొక్కటియే భేదము. దేవతలు వేదాశ్రయులు, శ్రౌతకర్మాభిరతులు. వేద ధర్మనిష్ఠులు. శ్రీకృష్ణ చరణాంబుజ ధ్యానపరులు. రాక్షసులు వీనికంటె భిన్నులు. మఱియు వేద విరోధులు. కుత్సిత కర్మాభిరతులు, శివభక్తులు. శివభక్తు లనుటలోఁ గొంత భేదమున్నది. వారి శివభక్తి విలక్షణమైనది. శివుఁడు సర్వ చైతన్య స్వరూపుఁడని, సర్వజీవ సమాహారభూత ప్రథమ చైతన్య లక్షణవంతుఁడని వారికిఁ దెలియదు. ఆయన మూర్తి నే వా రారాధింతురు. వారు లింగధారులకంటెఁ గనిష్ఠులు. లింగధారులకుఁ బిండీభూతమైన శివ మూర్తియైనను దెలియును. వారికిఁ బరిణామముఁ బొందిన త్రిశూల ధారియు నందివాహనుఁడును, సోముఁడును, చంద్రమః కిరీటుఁడును నైన శివమూర్తియే తెలియును. వీరికంటెఁ ద్వాదృశులయిన జీవులు భిన్నులు. నీవంటి జీవులు సృష్ట్యాదియందు లేరు. సృష్టి గడువఁగా గడువఁగా బహు నూతనములైన విషయములు సృష్టియందు సంభవించుట సహజమైన లక్షణము. అనాదిలో బ్రాహ్మణులే యున్నారు. రజస్తమో గుణముల యభివృద్ధియు, సాంకర్యమును గలుగుటచేతఁ జాతుర్వర్ణ్య మేర్పడినది. తరువాత తరువాత నొక కులమేమిటి ? చెప్పరానన్ని కులములు బయలుదేరినవి. ఈ లోకమునందు నీ యిష్టము వచ్చినన్ని ప్రదేశములనుఁ బరిశీలింపుము. మానవ శరీరమునందు సన్నిహితము లగుచున్న రోగములనుఁ బరామర్శింపుము. ధన్వంతరి యెప్పు డవతరించినాఁడు. సముద్ర మథన వేళ యందు అవతరించినాఁడు. సముద్ర మథన మెప్పుడు జరిగినది ? ప్రథమ మన్వంతరమునందు కాదు. కొన్ని మన్వంతరములు జరిగిన తరువాత జరిగినది. అంతవఱకు భూలోకమునందు

న్యాధులు లేవా ? ఉన్నవయ్యా ! ఉన్నవి. వాని స్వరూపము వేఱు. [illegible]
సృష్టి కొన్ని కోట్ల సంవత్సరములు జరిగిన తరువాత కుటిల కుటిలము[illegible]
విధుర విధురములైన లక్షణములు బయలుదేరినవి. అప్పుడే యేపై[illegible]
ఇంతవర కాఱు మన్వంతరములేకదా జరిగినవి. ఎన్ని జరిగినవో [illegible]
యన్ని జరుగవలయును. ఇదవఱ కెన్ని కలియుగములు నడచినవి. వా[illegible]
భగవంతుఁడు శ్రీకృష్ణుడై జన్మించెను. నీవంటివాఁ డప్పుడు లేడు. [illegible]
పొడిచికొనివచ్చిన కొమ్ము వంటివాఁడవు. రామావతారము కల్పకల్పము[illegible]
వచ్చుచునేయున్నది. ఈ కల్పమునందు జరిగిన రామావతార కథ [illegible]
పూర్వ కల్పములందు జరిగినది వేఱు. పూర్వకల్పమునందు—పద్మకల్ప[illegible]
నందు రాముడు సేతుబంధనము చేయలేదు. శివుని ధ్యానించెను. తరు[illegible]
శ్యాయ కిరణ కిరీటుఁడైన పరమేశ్వరుఁడు తన పినాకమును సముద్ర[illegible]
మీఁద మహేంద్రగిరి మొదలు లంకాపట్టణ తీరము వఱకు వాల్చెను. [illegible]
రులు పినాకముమీఁద నడచిపోయిరి. మఱియొక కల్పమునం దింకొక [illegible]
ముగా జరిగినది. చూచితివా! ఈ మహాకాలమునందు గడచినకాలదియ[illegible]
టలుపపుటూహాలువిజృంభించును. భగవద్విరోధమభివృద్ధిచెందును. నా[illegible]
మఱియుమఱియునట్లులకట్టునుతార్కికశక్తివిడిలిపోవుమఅవయవరహిత[illegible]
అనుమానములువిజృంభించును. ఓయీ! నాస్తికత నీవు క్రొత్తగాకల్పించి[illegible]
కాదు.యుగములక్రించ బృహస్పతి నిర్మించినది. అతని నాస్తికత వేఱు. [illegible]
నాస్తికత వేఱు. ఇంకను నీకంటె బుద్ధిమంతులు పుట్టుదురు. వారి [illegible]
మెట్లుండుననగా — భూతమే లేదు. ఉన్నదంతయు వర్తమానమే —
యందురు. భవిష్యత్తు లేదని మాత్రము పాపము ! వా రనరు. [illegible]
భవిష్యత్తులయొక్క రెంటి జ్ఞానము సమానమే. రెండు నవిజ్ఞాతము[illegible]
విషయములే. వా రాశా జీవులు కనుక భవిష్యత్తును మన్నింతురు. [illegible]
జీవులు కనుక భూతమును మన్నించరు. నీ సర్వజ్ఞత్వ లక్షణ మె[illegible]
చెప్పెదను వినుము. ఈ నీ సర్వజ్ఞత్వము పరమేశ్వర భావమునందు[illegible]
సర్వజ్ఞత్వము వంటిది కాదు. సత్వ రజ స్తమో గుణములు మూ[illegible]
కలవు. సత్వగుణము సర్వజ్ఞమైనది. రజోగుణము నందలి జ్ఞానము [illegible]
కంటెఁ దక్కువది. తమోగుణమునకు జ్ఞానమే లేదు. జ్ఞానమే లే[illegible]

[illegible] సంబంధమైన వాసన యుండును. ఆ వాసనయే జ్ఞానమనుకొని తమో
[illegible] మహంకార దూషితమై విడంబించుచుండును. ఆ వాసనకుఁగూడ
[illegible] యభివ్యాప్తి యున్నది. సృష్టిలో నిదియొక చమత్కారము. ఒక వస్తు
[illegible] మేరఁ దాను వ్యాపించియుండునో అంతమేర దనకుఁ దా నది తెలిసి
[illegible] శక్తి యిప్పుడు చెప్పిన వాసనారూపమైనది, యథార్థమైన వివేకము
[illegible] వివేకాభాసమై యుండును. తన వ్యాపించిన పరిమితమైన ప్రదేశ
[illegible] దనకు గల యీ శక్తిని పురస్కరించుకొని యా ప్రదేశములో
[illegible] భిన్నములైన ప్రదేశములందలి ఖండ దేశము లందలి తన యా
[illegible] యొక్క వ్యాపించుట తమోగుణము సర్వజ్ఞత్వ మనుకొనుట. నీ
[illegible] ధూమ రూపుఁడవు. ఆ ధూమమునందు భగవద్విరోధ భావమును
[illegible] జేసితివి. తద్భావ సహితమై యా ధూమమునకు పూర్వోక్త
[illegible] లక్షణమైన యొక వివేక వాసన కలదు. ఆ వివేక వాసన దద్ధూమ
[illegible] కల సర్వ ప్రదేశమునందు వ్యాపించియుండును. నీ కీ వాసన
[illegible] కున్నదో చెప్పుదునా ? నీవు రాజునందు ప్రవేశించితివి. రాజు
[illegible] జీవలక్షణ మున్నది. ఆ రాజుయొక్క జీవమునకు తద్వాసన
[illegible] బడియున్నది. నీకంటె భిన్నమైన జీవ లక్షణము కలవాడు రాజు.
[illegible] లో నున్నంతసేపు నీ కీ పూర్వ వాసన భాసించుచుండును. నీవు
[illegible] యొక్క జీవముకంటె భిన్నుఁడవుగా నున్నావుకదా ! ఈ శరీరముతో
[illegible] సమైక్యము లేదుకదా ! ఒక శరీరముతో సమైక్యము కలిపించుకొను
[illegible] సన్నికృష్టతా సంపాదకమైనచోట నీవు ప్రవేశించుము. నీ కీ యభి
[illegible] జ్ఞానము పోవును. ఎవఁడో వచ్చునంటివి. వానిని నేను రానీయ
[illegible] అది నీ యీ తెలివికి హేతువుగా నున్నది. నీ విప్పుడు విలక్షణ
[illegible] ప్రేతగత జీవాకృతివి. ఈ స్థితిలో నీ కా జ్ఞాన ముండును. నీ
[illegible] దే కార్యమును జేయలేవు. ఇప్పు డిట్లున్న నీకు క్రియాచరణశక్తి
[illegible] క్రియాచరణశక్తి నీకుఁ గలుగవలయు ననగా నీ దనుకొన్న శరీర
[illegible] నీకుఁ గావలయును. ఆ శరీరముతో నైక్యముపొంది ఆ శరీరమే
[illegible] ననుకొన్న బిట్టు భ్రాంతి విడంబించినపుడు నీవు లౌకిక క్రియాదక్షుడ

వగుదువు. ఇది యిప్పటి నీ విజ్ఞాన సర్వజ్ఞతా భ్రాంతి లక్షణము." రాజు మాటాడలేదు. పరాశరశాస్త్రి యానాఁటికి వెడలిపోయెను. మఱునాఁడు మరల వచ్చెను. రా జితనినిఁ జూచి మొగ మటు త్రిప్పుకొనెను. శాస్త్రి యిట్లనెను. "నిన్న నేను నీవు సర్వజ్ఞుఁడవు కావని చెప్పినందులకు నా మీఁద నీకు గోపముగా నున్నది. ఓయి జయద్రథుఁడా! నీవు అల్పుడవు కావు. గొప్పవాడవు. కాని పరమేశ్వరుఁడవు కావు. కాని వేయి యేండ్లు నీ వేకధాటిగా నొక తపస్సు చేసితివి. ఆ తపస్సు యొక్క ఫలితముగా నీకు గొంత జ్ఞానము కలిగినది. నీవు సుమారు తొమ్మిది వందల యేండ్ల క్రింద నాంధ్రుల రాజధానిలో కొంత నీతి నెఱపితివి. నీ జ్ఞానములలో … వెత్తిన పది పదునొకండు జన్మలలోని నీ వివేకము పరామర్శించి పోల్చి కొను జ్ఞానముకూడ నీ కున్నచో నానాఁటి నీకు నీవు సర్వజ్ఞుడవన్న భావము కలదా? ఈనాఁడు నీవు సర్వజ్ఞుడ వనుకొనుచున్నావు. ఆనాఁడు కావుగదా అట్లు నీ వనుకోలేదుగదా! ఆ నాఁటి నీ యాంధ్ర రాజధానియందలి ప… చయమేగదా నేఁడు మా యువరాజును నాంధ్రరాజ దుహితనిచ్చి పెండ్లి చేయించవలయునన్న యూహకు హేతువైనది." అనగా రాజు "ఆ మాట యన్నది నేను కాదు. నీవే యంటివి. నే ననలేదు. నేను మాటాడలేదు." అనెను. పరాశరశాస్త్రి "ఓయి జయద్రథా! నేను నీ కోర్కె కాదనుట యెందులకు? నీ వా రాజ దుహితను తెచ్చి శిశునాగునకు పెండ్లిచేయ నెంచుచున్నావు. నీ యిష్టమే కానిమ్మని నే నా సంబంధము… జెప్పితిని." అనగా రాజు "నా కట్టి యూహ యున్నదని నీ కెట్లు తెలియును" అనగా పరాశరశాస్త్రి 'ఎట్లు తెలియునో చెప్పినచో నేనుగూడ సర్వజ్ఞుడ నగుదునుగదా! నాకుఁ దెలియును. నాకుఁ గొన్ని తెలియును. కొన్ని తెలియవు. నీకు నట్లే కొన్ని తెలియును. కొన్ని తెలియవు. … జయద్రథా! ఆ రాత్రి శిశునాగుడు పోయి కూర్చున్నచోట నా పురుషుఁడు కూర్చుండెను. అతఁడు వచ్చును. నీవు రాజు శరీరమును వదలి వానిలో బ్రవేశింత మనుకొంటివి. అతఁడు రాడు. అతడు రాకుండఁ జేసితివి. అతఁ డెప్పుడు వచ్చునో నాకు దెలియదు. నే నెప్పుడు మరణింతునో యతఁ డప్పుడు వచ్చును. అతఁడు వచ్చినంతనే నీవు రాజు శరీరము…

వదలిపోవుదువు. రాజు మరణించును. రాజ్యము శిశునాగునకు వచ్చును. ఓయీ! మగధ రాజ్యమును సమాక్రమింపవలయునని నీ యూహ కాని కాశీ నగరమును సమాక్రమింపవలయునని కాదుగదా! అందుచేత నే నిట్లు చేయుచున్నాను. ఆ శ్మశానము వద్దనున్న నాలుగు దుంపలను సర్పాకృతితో కౌఁగిలించి వానినిఁ గొనిపోయి యాంధ్రరాజ దుహితృాత్మయందు తద్ధూమ శక్తిని నింపితివిగదా! నా కొక సంగతి తెలియును. సుమా రొక వేయి యుచ్ఛ్వాసములు రాజ దుహితచేత పీల్పించితివి. వేయి యెందుకు పీల్పించితివి? దాని యర్థమేమి? అది నాకు తెలియదు. కాని నీవీ పని చేయించితివని నాకుఁ దెలియును. అందుచేతనే నేను సర్వజ్ఞుఁడనని నీ వనుకొనుటకు వీలున్నదని చెప్పితిని. ఆ వేయి యుచ్ఛ్వాసముల వెంట కుంభీభూతమైన యా ధూమము రాజదుహితచేత నెందుకు పీల్పించితివో నాకుఁ దెలియదు. అందుచేత నేను సర్వజ్ఞుడను కాను. నీకు దెలియునా? అందుచేత నీవును కావు." అనఁగా రాజు నాకుఁ దెలియు ననెను. పరాశరశాస్త్రి నీకుఁ దెలియదనెను. రాజు నా చేత దాని యర్థమును జెప్పించుటకు నీవిట్లు వాదించుచున్నావనెను. పరాశరశాస్త్రి 'నీ వర్థమును చెప్పెదవు, నాకు వచ్చిన లాభము లేదు. నీకు వచ్చిన లాభములేదు. ఒకవేళ నీ కది కూడ తెలిసినను నీవు సర్వజ్ఞుడవు కావు. సర్వజ్ఞుడవైనచో నే నింకొక చేయఁబోవుచున్నాను. నీకు సంబంధించిన పనియే. అది యేదో చెప్పుము'. అనఁగా రాజు 'నాకు సంబంధించిన దనగా నాకు సంబంధించినవి వంద విషయములు కలవు. అందులో దేనికి సంబంధించినది?' అనెను. శాస్త్రి "ఫలానా దాని కని చెప్పినచోఁ దెలియక పోయినను నూహ చేయవచ్చును. చేయుము. ఈ ధూమ కాష్ఠములను గుఱించినదే!' అనఁగా రాజు మఱల నవ్వెను. ఇట్లనెను. 'ఓయీ! నీవా యిరువది దుంపల నేమి చేసెదవు?' శాస్త్రి 'నీవా దుంపల నెందుకు కొరుకలేదు?' రాజు :- నే నచ్చటికిఁ బోవుటకు వీలులేదయ్యా! దేవి నన్ను శపించినది. నీ విచ్చోటికి వచ్చితివా! నీ జీవునిఁ గొనిపోయి యంధతమస లోకములందుఁ బ్రవేశింపఁ జేయుదుననెను. అందుచేత నే నచ్చటికిఁ బోలేదు. ఆ దుంపలతో నాకు

సంబంధము లేదు. నీ వేమి చేసికొన్నను సరియే. అనగాఁ బరాశరశాస్త్రి "నాకా సంగతి తెలియును. దేవి శపించెనని తెలియదుగాని నీవు వా జోలికి పోవుటకు నేదో యభ్యంతర ముండియుండవలయునని యనుకొం టిని. చూచితివా ? సర్వజ్ఞుఁడైనవాఁడు సర్వశక్తిమంతుఁడై యుండును. నీవు సర్వశక్తిమంతుఁడవు కాదుగదా ! సర్వజ్ఞుఁడవును కాదు. సర్వ శక్తియు నెవరు ? పరమేశ్వరి. ఆమెయే సర్వజ్ఞురాలు ! ఆమెయే సర్వ శక్తి, శివుఁడును కృష్ణుడును ఆమెయు నీ ముగ్గురు నొక్కటియే స్వరూ పము. అందులో నొక మూర్తియైన శివుని కృష్ణునితో నీవు విరోధించు చుంటివి. ఒక మూర్తియైన శివునిఁ దక్కువగాఁ జూచుచుంటివి. ఒకదా కొకటి పొసగుటలేదు' అనెను. రాజు ఆ యిరువది దుంపల నేమి చేయుదు వనెను. పరాశరశాస్త్రి నే నింకను వానిని గూర్చి యూహించుటలేదు. అవి నా వద్దకు రాలేదు. వచ్చిన తరువాతగాని నేను వానితో నేమి చేయుదునో తెలియదనెను. రా జిట్లనెను. "పరేగాని ఈ రహస్యమును నాకుఁ జెప్ప చుంటివేమి ?' అనగాఁ బరాశరశాస్త్రి యిట్లనెను. "నీ వనెడివాడ విప్పుడు లేవు. ఇప్పుడున్నది రాజు. ఆ రాజు నేను చేసెడు పనికి నడ్డు తగుల లేఁడు. నీ వంతకు ముందు చేయలేవు. నీ మాట వినెడి పరిచారకులు లేరు. ఆ పరిచారకులు నీ వొకడ వున్నావని తెలిసినచో రాజునే రాజుగా చూడరు. ఆ పురుషుడు వచ్చినచో వాడు శిశునాగునిద్వారా నా కార్యము నకు భంగకారి కావచ్చును. నీవు వట్టి జీవుడవు. కానిచోట నుంటివి. శరీరమునందు నందులో నొక స్వశరీరమందు నభివ్యాప్తి కాంచని జీవుడు క్రియాదక్షుడు కానేరఁడు. నీకీ సంగతి నిన్న జెప్పితినికదా ! అందుచే నీ వన్నచో నాకు భయములేదు. అనగా రాజు నీ వేమి చేయుదువో చెప్పుము. నా శాస్త్రి నీవు సర్వజ్ఞుడవుగదా నీవే చెప్పికొమ్మనెను. రాజు "ఓయి పరాశరశాస్త్రీ ! నీవు వట్టి పరాశరుడవు కావు. పారాశర్యుడవు". పరాశరశాస్త్రి ఇట్లనెను. "వ్యాసమహర్షియందు నీ కంత గౌరవమున్నదా అందుకనియేనా యాయన భారతములో, భాగవతములో నెవనిని బరమేశ్వ రుడుగా నిర్ణయించెనో యాయనకు విరోధము పూనితివి" అనెను. రాజు నాకును వ్యాసునకు నేమి సంబంధము ? నేను కాల స్వరూపుడ" ననెను.

పరాశరశాస్త్రి "నీ స్వరూప మెట్టిదైన నాకేమి గాని నీవు తలచుకొన్న వ్యవ హారము నీ వనుకొనునట్లు సాగుటలేదు. నే ననుకొన్న వ్యవహారము నే ననుకొన్నట్లు సాగుటలేదు. నాకుఁ గొంత యనుకూలముగా నున్నది. నీకుఁ గొంత యనుకూలముగా నున్నది. ఒక పని జరుగఁబోవునట్లు కని పించుచున్నది. ఆ పని నీ వనుకొన్నంత తొందరలో కాదు. అది జరు గుట కాలస్యము చేయఁగలుగుదును, కాని నే నంతకంటెఁ జేయగలిగినట్లు కన్పించుటలేదు. నీ కాలస్య మగుచున్నది. ఆ యాలస్య మగుటయే నేను చేయగలిగిన పని. అందుచేత మన మిద్దఱమును గలసి యా కార్యము నట్లు సాగనిత్తము. నీ వాంధ్ర రాజ దుహితను తెచ్చి శిశునాగునకు వివా హము చేయించుము. తరువాత నే మగునో చూతము. అనగా రాజు "నా కది యభిమతమే" యనెను. ఇద్దఱు నంగీకరించిరి.

పరాశరశాస్త్రి వెడలిపోయెను. జయద్రథుఁడు సర్పాకృతితో నా దుంపల నెట్లు కొరికెనో యాయనకుఁ దెలియదు. అతఁడు సర్పాకృతి నెట్లు పూనెను ? ఆ పురుషుఁ డెవరు ? ఈ రెండు విషయములయందు పరాశరశాస్త్రి కేమియు నభిజ్ఞత కలుగలేదు. జయద్రథు నడిగినచో చెప్పఁడు. ఒక్కటి మాత్రము విస్పష్టమైనది. ఆ జయద్రథుఁడు శిశునా గుని కంటె నధికమైన ధూమశక్తి జీవమునం దిమిడించుకొన్నవాఁడు. అంతకంటె మించిలేదు. ఆ పురుషుడు వచ్చుట యెందులకు ? వానిలో జయద్రథుఁడు ప్రవేశించుట యెందులకు ? ఆ పురుషుని జీవుఁ డేమగునో ఆ పురుషుఁడు వేఱు - జయద్రథుఁడు వేఱు కదా ? ఇచ్చట రాజుయొక్క జీవలక్షణమునకు తన జీవలక్షణమునకు భేద మున్నది. పరకాయ ప్రవే శము చేసినట్లు తా నిచ్చట వ్యవహరించలేదు. రాజు చనిపోలేదు. అందు చేత పరకాయ ప్రవేశ విద్య యిచ్చట సాధ్యముకాదు. భూత మావేశించిన ట్లావేశించెను. ఏకదేశమం దావేశించెను. ఆ పురుషుడు రాజుకంటె నున్నఁడు. వాని జీవుఁడు సర్వథా జయద్రథున కొదిగియుండును. జయ ద్రథుడు వానియందుఁ బ్రవేశించినచో వానికి స్వతంత్రమైన జీవలక్షణమే యుండదన్నమాట. అట్లు వానిని జయద్రథుడు తీర్మానించెను. ఆ పని

నెట్లు చేసెను ? ఇతఁడు సర్పాకృతితో బోయి యా దుంపలను కొరికెన సర్పాకృతితో నెట్లు పోయెను ? ఏదియో మృత మహా భుజంగ ముం వలయును. దానియం దితడు పరకాయ విద్యచేత ప్రవేశించవలయును. ఈ రాజ నగరమునందు నెవరైనఁ జనిపోయినచో వారియం దితఁడు ప్ర శించునేమో ! నే నుండగాఁ బ్రవేశించడు. నేను వెంటనే వానిని గు పట్టెదనుగదా ! ఆ భయముతోఁ జేయఁడు. అది యట్లుండగా నితఁ దుంపలను త్రిలింగ రాజధానికిఁ గొనిపోయెను. ఆ కొనిపోవుట చా శీఘ్రముగాఁ గొనిపోయెను. ఆ స్వరూపముననే కొనిపోయెనా ? లేని వాని నెట్లు కొనిపోవును ? ఆ సర్పము నాలుగు కాష్ఠములను తనయొక్క నోటితో నెట్లు కరచుకొని పోయెను ? అది నాలుగు తలల పాము ? ఇ యంతయు విప్పరాని సమస్యగా నున్నది. శిశునాగునిచేత నా మూల ధూ కాష్ఠ ధూమాగ్ని పీల్పించుటకు నొక పురుషుఁడు వచ్చెను. అది ద్రవ్యమ ఒకవేళ నా కాష్ఠములను తద్భుజంగమే యక్కడకు కొనిపోయినచో యా యుద్యానవనములో నొక పురుషుఁ డుండవలయును. వాఁడీ కాష్ఠముల నిప్పు ముట్టించవలయును. ఆ ధూమమును కృతకముగా రాజ మహి నాసా గోళములయం దెక్కించవచ్చును. అక్కడి పురుషుఁ డెవడు ? ఈ సర్పము పోయి వాని కీ కాష్ఠము లందించవలసి యుండెను. ఆ పురుషు యీ పురుషుఁడా ? అయిదు దినములలో వీడు కృష్ణానదీ తీరమునకుఁ జే గలడా ? వేగరియైన రాజభటుడు పదునేను దినములు నడువ వలయున వాడు నాలుగు దినములలో నెట్లు వెళ్ళెను ? వాని మొగమును జూచిన వాడు శవప్రాయుడుగా నున్నాడని శిశునాగుఁడు చెప్పెనా ? కాదు కా నేను చూచితిని. వాని కంతటి వేగ మెట్లు వచ్చెను ? లేక వాఁ డింకొ పురుషుఁడా ? అక్కడ నొకనిని జయద్రథుఁడు సిద్ధముగా జేసియుంచెనా అట్లయినచో నా యిదతే యని నిర్ణయమేమి ? మఱికొంద ఱుండవచ్చును అప్పు డెక్కువ క్లిష్టమైన స్థితిలోనే నుందును. ఒక పురుషుడైన వానిని రాకుండఁ జూడవచ్చును. ఇద్దఱు ముువ్వురు నల్వురైనచో యెట్లు ? ఎట్లేమిటి ? ఏ దేవత నాకు స్వాధీనమైనదో అది యొకనినేమి నలువురినైనను రాకుండఁ జేయును. దానినిఁగూర్చి మిక్కిలి విచారిం

వలసిన పనిలేదు. ఆ యాంధ్ర రాజధానియం దున్నవాఁడు వేరొక్కడో, కాదో కొలది దినములలో తెలిసిపోవును. యువరాజు వివాహ మైనంతనే యచ్చటికి నిచ్చటికి రాకపోకలు జరుగునుగదా ? అట్టివాఁ డచ్చటనున్నచో సులభముగాఁ దెలిసికొనవచ్చును. కాక యా దేవతయే తెలియఁజేయు నేమో ? అది వేఱే విషయము. ఇంక పది దినములకుగాని యా నల్వురును దుంపలను తీసుకొనిరారు. ఆ దుంపల నేమి చేయవలయునో నాకే తెలియుటలేదు. ముందు రాజకుమారునియొక్క వివాహము జరుగవలయును. ఇచ్చటినుండి మీ కూతురును రాజకుమారునకుఁ జేసికొందుమని వార్త నంపవలయునా ? ఇదివఱకు తిరస్కరింపబడిన చోటైన యిచ్చట మఱల నాంధ్రరాజు వార్త పంపుదమన్న యాశ కలిగియుండునా ? ఆ వార్త వచ్చినచో జయద్రథుఁ డచ్చటఁ గొంత వ్యవహారము జరుపుచున్నాడనియే యర్థము. రేపు మరల జయద్రథునితో మాటాడవలయును.

మరునాఁడు పరాశరశాస్త్రి రాజువద్దకుఁ బోవునప్పటికి రాణి యున్నది. మంత్రి యున్నాఁడు. మఱి ముువ్వురు రాజోద్యోగులున్నారు. కాశీనగర వాసులు ధరించు దుస్తులు ధరించని మఱి యెవ్వరో యిద్దరున్నారు. వెంటనే పరాశరశాస్త్రికి దెలిసెను. వా రాంధ్రులై యుండవలయును. వారు సంబంధమునకు వచ్చినారు. అనగా జయద్రథుడు తన కతంగ మచ్చట సాగించుచున్నాఁ డన్నమాట. ఆంధ్రరాజ దుహితను శిశునాగున కిత్తుమని వారు చెప్పిరి. రా జంగీకరించెను. అందరును సంతోషించిరి. శిశునాగునకు వార్త వెట్టిరి. శిశునాగుఁడు వచ్చెను. రాణి యువరాజుతో నిట్లనెను. "నాయనా ! పూర్వము నీకుఁ బిల్లనిత్తునని యాంధ్రరాజు వార్త పంపించెను. ఆ పిల్లయొక్క చిత్రపటమును గూడ పంపించెను. ఆమె నీకు సర్వథా తగినదని యందఱ మనుకొంటిమి. నీవుకూడ యామె సౌందర్యవతియే యంటివి. అప్పుడు వివాహము చేసుకోనంటివి. వారు మంచివారు కనుక వలదనిన సంబంధమునకు మఱల వచ్చిరి. ఇప్పుడుకూడఁ గాదనుట యేమియు న్యాయము కాదు. నాయనగారా యిట్లు మంచమునందుఁ బడియున్నారు. నీ వన్య మనస్కుడవై యుంటివి. నీవు వివాహమాడినచో నీ మనస్సు కుదుటబడును.

నీవు తప్పక యంగీకరింపవలయుననెను. శిశునాగుఁడు వినియూరకుండెను.
పరాశరశాస్త్రి "యువరాజా ! తల్లిగారి మాట వినవలయును. 'న మాతుః
పరదైవతమ్' అన్నారు. అనెను. మంత్రి యొత్తిడి చేసెను. శిశు
నాగుఁడు బలవంత పెట్టబఁడి తన యంగీకృతిని మరునాఁటి ప్రొద్దున
చెప్పెద ననెను. వచ్చిన రాయబారులు విడిదికి పంపింపఁబడిరి.
ఎవరి దారిని వారు పోయిరి. రాణి పరాశరశాస్త్రినిఁ బిలిచి యిది యెట్లు
పొసగుఁ ననెను. పరాశరశాస్త్రి యిట్లనెను. "ఆ నాఁటినుండి యీ నాఁటి
వరకు సుమారిరువది దినములు గడచెను. యువరాజును రాజుగారును వా
రిద్దఱేయున్న సమయములేదు. యువరాజు రాజుగారితో నున్నప్పుడు
పరులుగూడ నుండుచునే యుండిరి. తమరును రాజుగారును నేకాంత
ముగా నున్న వేళలు కలవు. నేనును రాజుగారు నేకాంతముగా నున్న
వేళలు కలవు. అందుచేత నాకునుఁ దమకును దెలిసిన రహస్యము
యువరాజుగారికిఁ దెలియదు. మహారాణీ ! ఇందులో నొక రహస్య
మున్నది. పూర్వము మీ పిల్లను మేము చేసుకోమని చెప్పితిమిగదా
మఱల నిత్తుమని వచ్చెడి లజ్జాహీనుడైన పురుషుఁ డుండునా ! అంత
యభిమానము లేని మానిసి యుండునా ? అందులో నొక దేశపు రాజు
చేయునా ?" అనగా రాణి నిజమే శాస్త్రిగారూ ! ఇది యెట్లు జరిగినదం
దురు ? అని ప్రశ్నించెను. శాస్త్రి ఇట్లనెను. "అమ్మా ! ఇది యంతయు
నాకు సంపూర్ణముగా నవగతము కాలేదు. ఇందులోని మూలమూలలు నా
తెలిసినవి. ఎవఁ డిప్పుడు రాజ శరీరమునం దున్నాఁడో వాఁ డల్పుఁడు
కాఁడు. వాఁడు చేయుచున్న చమత్కార మిది. ఈ వివాహము కానిండు
తరువాత మనకు గొన్ని తెలియగలవు. ఈ పదక మెవ్వరు నిర్మించిరో
దీని తుదియేమో నాకుఁ దెలియుటలేదు. ఈ వివాహము జరిగిన తరువాత
గొన్ని విషయములు తెలుసుకొనవచ్చును. యువరాజుగారికి వివాహ
మెట్లును జరుగవలయును. వారు తమంతట తమరు తాము వివాహమాడు
మని చెప్పరు. ఈ రూపముగా వివాహము కానిండు. తరువాత చూతము
ఈ వివాహము కావలయుననగా రాజును యువరాజును రహస్యముగా కలి
కొనవలయును. యువరాజు యువరాజు కాడుగదా ! ఆయన మనసు

మారిపోయినది. ఆ మారిపోయిన లక్షణ మేమిటో మనకుఁ దెలియదు.
దానికిని ఈ జయద్రథునకును సంబంధ మున్నది. యువరాజు రాజునందు
తన కభిమతమైన యూహలుగల జీవి యొకఁడు తాత్కాలికముగా నున్నా
డని తెలిసికొన్నచో వాఁడు తన్ను వివాహమాడుమని చెప్పినచో యువరాజు
వివాహమున కంగీకరించును. తరువాత నడచెడి నడకనుపట్టి మన మేదైన
చేయగలుగుదుము కాని ప్రస్తుతము నిస్సహాయులముగా నున్నాము."
అనగా రాణి ఇంతకంటె నధ్వాన్నమైనచో నేమి చేయుదుము ? అనఁగా
పరాశరశాస్త్రి 'ఇంతకంటె వ్యవహారము చెడిపోదు. ఎంతవరకుఁ జెడిపో
వలయునో యంతవరకు చెడిపోయినది. అక్కడ నిలచినది. అచట
నిలువఁద్రొక్కుకొన్నది. నాకీ రహస్యము సంపూర్ణముగాఁ దెలియుటకు
నేను మరికొందరితో మాటాడవలయును. నాకు కాలజ్ఞానము లేదు. కాల
జ్ఞానము గల పండితుడు మథురలో నొకాయన యున్నాడని నేను విన్నాను.
ఇదియంతయు గిరివ్రజపుర రాజ్యమునకు సంబంధించిన వ్యవహారముగా
నాకు దోచుచున్నది. నే నేదో జపము చేసికొనెడివాఁడను. మంత్రానుష్ఠా
నము చేసుకొనెడివాడను. ఉపనిషత్తులు భగవద్గీతయు మొదలైనవానినిఁ
జదువుకొనెడివాఁడను. సామాన్యులకు గలిగిన యంకిలిని నివారింపగలవాఁ
డను. ఇప్పుడీ మహారాజ కార్యభారము నా శిరస్సునఁ బడినది. ఇంత
బరువు నేను మోయలేను. మోయగలుగుదునని నే ననుకొనలేదు. మోయు
చున్నాను. మోయఁగలుగుదు నన్నట్లున్నది. ఇందులో నా కొక్కటియే
సందేహము. రాజును యువరాజును గలిసి మాట్లాడునపుడు మీరో నేనో
దగ్గఱ నుండవలయును. తమరున్నచో జయద్రథుఁడు మాటాడునో ?
మాటాడఁడో ? నే నుండినను కొన్ని మాటాడక పోవచ్చును. నేనును
మీరును లేనిచో నతఁడు కొన్ని తన రహస్యములు యువరాజుతో చెప్ప
వచ్చును. అవి మనకుఁ దెలియదు. తెలిసినచో మన భవిష్యత్ప్రయత్నము
లకు కొంత వెసులుబాటు కలుగును. ఇది యాలోచించుచున్నాను. నా
కేమియుఁ దోచుటలేదు. వివాహము మాత్రము జరిగి తీరవలయును.
యువరా జంగీకరించుటకుఁ దనవెనుక నితఁడున్నాడని యువరాజునకుఁ
దోచవలయును. వా రిద్దఱు మాటాడుకొనువానిలో విశేషములు మనకుఁ

దెలియవలయును. అనగా రాణి "రాజుగారియొక్క మంచము ద్వార బంధము దగ్గఱకు పట్టింతును. నేనా ద్వారబంధము వెనుక నిలుచుండి యుందును" అనెను. శాస్త్రి జయద్రథుడు పరమ వివేకి. వాడు వెంటనే తెలిసికొనును. అయినను చేయించుడు. రాజుగారి పరుండియున్న గదిని పరిశుభ్రము చేయుట జరుగునుకదా! దానికి వేళలున్నవా?' అనగా రాణి ప్రతి శనివారమును సాయంకాలము నా గది పరిశుభ్రము చేయఁబడును. ఈ జయద్రథుడు వచ్చిన తరువాతనే యా పని రెండుసార్లు జరిగినది. నేఁడు శనివారము. ఇదివఱకు రెండుసార్లు రాజుగారి మంచము నా ద్వారబంధము వద్దనే పెట్టించితిని. ఆ సంగతి జయద్రథునకుఁగూడఁ దెలియును. అతఁడు సందేహ పడక పోవచ్చు ననెను. పరాశరశాస్త్రి యిట్లనెను. "ఒకవేళ జయద్రథుడు యువరాజును తలుపు తెరచి యెవరైన నున్నారేమో చూడు మనవచ్చును. తమ రచ్చట నిలుచున్నచోఁ గనిపింతురు. ఏదియో చాటు చేసికొని నేలమీదఁ బరున్నచో నాయన తలుపుతీసి చూచును. ఎవ్వరు లే రనుకొనును. మీరు వినవచ్చును. ఆయన తెరచిన తలుపు తెరచినట్లే యుంచినచో మీరు లేచి నిలుచుండుటకు వీలులేదు. అందుచేత తలుపు తెరచియున్నను వానికిఁ గనిపించని ప్రక్క ప్రదేశములోఁ దమరుండి తలుపు తెరచిన నప్వడి కలిగిన తరువాత సవ్వడి లేచి తెరచియున్న తలుపు రెక్క వెనుకనే నిలుచుండి వినవచ్చును. వారి మాటలు విన్న తరువాత మీ రచ్చట నుండి విన్నారని వారికిఁ దెలిసినను నష్టములేదు."

యువరా జొంటరిగా వచ్చి రాజునకుఁ గనిపించెను. రాజు నిదానించి యువరాజువంక జూచెను. యువరా జిట్లనెను. "మహారాజా! నా యంగీకృతి రేపు చెప్పెద ననుకొంటిని. నన్నొంటరిగాఁ దమ్ము కలసికొమ్మని మంత్రి నన్నుఁ బ్రోత్సాహపరచెను. తమ దర్శనార్థము వచ్చితిని. ఆ పిల్లను చేసుకొనుట నా కిష్టములేదు. నేను వివాహమే చేసుకోను'. అనగా రాజు 'ఓయీ! మన మిద్దఱము మాటాడుచుండగా నేమి మాటాడుకొందుమో యని వినుటకు నీ తల్లి యా ప్రక్కగదిలో దాగికొని యున్నది. ఆమెనుఁగూడ దీసికొనిరమ్ము. ముప్పురము గలిసి మాటాడు

దము" అనగా యువరాజు ప్రక్కగదిలోనికిఁ బోయి వెదకెను. ఆమె కనుపించలేదు. వచ్చి యామె లేదని చెప్పెను. రాజు కాదయ్యా! యే దుప్పటి వెనుకనో యే తివాచీ మడతలోననో యే పట్టుతెర లుంగగా పడియున్న చోటనో దాగియుండును చూచి రమ్మనెను. యువరాజు వెళ్ళి చూచెను. రాణి కనిపించలేదు. ఆమె నిశ్చయముగా లేదని యువరాజు చెప్పెను. జయద్రథుఁ డిట్లనెను. "వారు నా పరోక్షమందు మాటాడుకొను మాటలు నాకుఁ దెలియునో తెలియదోయన్న సందేహము నివర్తించుకొనుట కిట్లు చేసిరి. ఆ పరాశరశాస్త్రి చాల గడుసువాడు. ఓయి! యువరాజా! నేను నీ తండ్రిని కాను. ఆ రాత్రి నీకా శ్మశానముల నడుమ నీచేత ధూమపానము చేయించిన పురుషుఁ డున్నాడే, వాడు నాకు నీ వెట్టివాడవో అట్టివాడు. వాని నిచ్చటకిఁ దీసికొనివచ్చి నీకు గురువుగా స్థాపింపవలయునని నీచేతఁ జాల పనులు చేయించవలయునని నే ననుకొంటిని. వాని నన్నిటినిఁ బరాశరశాస్త్రి విఘటనము చేసెను. అతఁ డెన్నాళ్ళు చేయగలడు? నీ ప్రతీకారము నీచేతఁ జేయించెదను. ఇప్పుడు మఱికొంచె మాలస్యమగును. ఆలస్యమగుటకూడ మంచిదియే. పరాశరశాస్త్రి లేనిచోఁ బ్రతీకారము జరిగెడిది. నీకెక్కువ లాభ ముండెడిదికాదు. నీ భవిష్యత్తు నీకు దెలిసెడిది కాదు. నీకు సంతాన ముండెడిదికాదు. నీ ప్రతీకారము నీతోడనే యంతరించెడిది. ఇప్పుడా ప్రతీకార ఫలము కొన్ని వందల యేండ్లవఱకు సాగుచుండును. నీ వీ యాంధ్రరాజ దుహితనుఁ బెండ్లాడుము. నేను నీ కామెను భార్యనుగా నిర్ణయించితిని. నేను నీకు గురువును. ఆ పురుషుఁడు నీకు గురువు కాడు. వాడు నా శక్తిచేత క్రమ్మబడినవాడు. ఆ రాత్రి తత్కాష్ఠ ధూమపాన వ్యాపార మిషమున నేను నీలోఁ జొచ్చితిని. నా ముద్ర నీమీద వదలితిని నేను ప్రతీకార స్వరూపుడను. నీ తండ్రి నా రాత్రి నిట్టి స్థితిలోనికి దెచ్చినది నేనే. నీ విరహ మనుభవించుచున్న నీ తండ్రి యొక్క శరీర పటుత్వము నంతను నే నపహరించితిని. నాకుఁ గొన్ని శక్తులు గలవు. దుఃఖములో నున్నవాని శరీరమును నేను సంధిబంధములందు ద్రవ్యునట్లుచేసి నీ తండ్రినివలె చేయగలుగుదును. నేనొక మాటలో

నొక గాలి తరగలోఁజొచ్చి ప్రయాణము చేయగలను. నీ మాటలోఁ బ్రవే
శించితిని. వచ్చి నీ తంత్రియందు ప్రవేశించితిని. ఆ పురుషుఁడు నీ గురు
వని వాడు వచ్చునని ప్రతీక్షించుచున్నావు. వాఁడు రాడు — పరాశరశాస్త్రి
వాడు రాకుండ జేసినాడు. వాఁడే వచ్చినచో నాటక మాడించియుందును.
నాకు స్వాధీనపడని జీవుడుగల మరియొకని శరీరమునందు నే నున్నాను.
ఏది చేయవచ్చునో ఏది చేయరాదో చెప్పుటకు మాత్రము నే నిప్పుడు సమ
ర్థుడను. నే నెవ్వడనో మీ తల్లికిఁ దెలియును. పరాశరశాస్త్రికిగూడఁ
దెలియును. నీకుఁ జెప్పెదను. నా పేరు జయద్రథుడు. తక్కినవన్నియుఁ
బరాశరశాస్త్రిని గనుగొనుము. అతడు చెప్పును. నీకీ వివాహ మగుట
యాయన కిష్టములేదు. ఎందుకనగా నిది నా పదకము. అతని పదకము
కాదు. నీకీ వివాహమైనచో నీ ప్రతీకారము సాగును — ఆ ప్రతీకారము
సాగుట వాని కిష్టములేదు. నేను గురువునని నీకు తెలిసినదా ? తెలిసినచో
పెండ్లి యాడుదువుగదా ? అడుదును.

౧౦

ఆంధ్రరాజు తన కూతును మొదటఁ జేసికోమన్న శిశునాగునకు
తానే లజ్జవిడిచి యెట్లయినను మా పిల్లనుఁ జేసికోవలసినదని బతిమాలి
నట్లుగాఁ గబురంపుటయేకాక పెండ్లికొడుకు తరలి వెళ్ళుటయే లేక మీరు
మీ పిల్లను మా రాజధానికిఁ బంపినచో మే మిచ్చట మా ఇష్టమువచ్చినట్లు
పెండ్లియాడుదుమని వార్త నంపగా దానికిగూడ లోఁబడి తన కుమార్తెను
కుమార్తెతోఁ గొందఱు పరిజనులను కొంతమంది బంధువులను పంపుట
విన్న రాజలోకమునకు విడ్డూరముగా నుండెను. ఆంధ్రరాజు లింతలో
చెడిన వ్యవహారము పూర్వ మెప్పుడును జరుగలేదు. దీనికి హేతువుగా
పలుమంది పలు విధములఁ జెప్పికొనసాగిరి. యాథార్థ్య మెవ్వరికినిఁ దెలి
యదు. ఎంతమంది యెన్ని జెప్పికొనినను నిజమైన హేతువు వారి

కందనేలేదు. ఆ హేతువు పెండ్లికుమార్తె వెంట వచ్చుచుండెను. పెండ్లి
కుమార్తె పల్యంకికారూఢయై వచ్చుచుండెను. ఆమెకు ముందు వందమంది
సైనికులు దృఢ కృపాణ పాణులు నడచుచుండిరి. ఆమె పల్యంకిక యిరు
పెసల రాజకుమార్తెయొక్క పరిచారకులయొక్క పది పల్యంకికలు నడచు
చుండెను. వీరుగాక నలుఁబది యేబది శకటములమీద రాజ దుహితృ పరి
చారికా సమితి వచ్చుచుండెను. ఆ వెనుక పది బండ్లమీద రాజోద్యోగులు
రాజ బంధువులు వచ్చుచుండిరి. అ వెనుక పది యేనుగులు, వంద గుఱ్ఱ
ములు, నాలుగు వందలమంది పదాతులు వచ్చుచుండిరి. ఆశ్చర్యమేమనగా
ముందు నడువవలసిన రథ గజ తురగ పదాతులు వెనుక నడచుచుండెను.
ఒక్క వందమంది సైన్యము మాత్రమే ముందు నడచుచుండెను. వచ్చెడి
పెండ్లివారికి నేదైన యాపద వచ్చునన్న భయమున్నచో నా యాపద
ముందునుండి వచ్చును. ఈ పెండ్లివారికి వెనుకనుండి వచ్చునా ? ముందు
నుండి యాపద రానేరాదా ? వచ్చినచోఁ బ్రతిఘటింపగల మహా శూరుఁ
డెవడైన ముందు నడచుచుండెనా ? ఆ మహాశూరుఁడు ముందున్న
వంద మందిలో నొక్కడును కాడు. అతఁడు వారికంటె ముందు
నడచుచుండెను. ఆయనయే యా హేతువు. ఆయన మహావీరుడు
కాడు. వీరుడే కాడు. అతని చేతిలో ఖడ్గముకూడ లేదు. అతఁడు
గుఱ్ఱముమీదకూడ స్వారిఁ జేయుటలేదు. అతడు ముందు నడచుచుండెను.
అతనినిఁ జూచినచో నీ మూర్తి మానవ విగ్రహమేనా యనిపించును.
మానవుడేనా యనిపించును. కాని కరచరణాద్యవయవము లున్నవి.
నడచుచున్నాడు. మానవ శరీరమువలెనే భూమిమీద నిట్టనిటారుగా నా
అడుగుల యెత్తుగా నొక పదార్థము కనిపించుచున్నది. అది యేదో నన్నని
కఱ్ఱ యనుకొన్నచోఁ గఱ్ఱయే యందము. కఱ్ఱకుఁ గనులుండునా ? కఱ్ఱకు
జడలుండునా ? కఱ్ఱకు జడలున్నచో నవి యెంత పొడుగుండును? ఇంత
పొడుగుండునా ? కఱ్ఱకు గనులున్నచో నంత నిప్పులవలె నుండునా ? అది
యట్లుంచి ఆ కఱ్ఱ పంగలకర్ర. అతడు బిళ్ళల త్రాడువలె నుండెను.
త్రాడు చివర రెండు శాఖలుగా నేర్పడిననట్లు పేనినచో దానిని బిళ్ళలత్రా
డందురు. కఱ్ఱ రెండుగాఁ జీలకుండ సహజముగా చివరిభాగము రెండుగా

నున్నచో దానినిఁ బంగలక్ర్ర యందురు. ఈ పురుషుడు నడుమకడనుండి క్రిందికిఁ జూచినచో నతని రెండు పాదములు నట్లు రెండుగాఁ గా యుండుటచేత వానినిఁ గర్ర యనినచో 'బంగలకర్ర' యనవలయును. ర్రా డనినచో బిళ్ళలర్రా డనవలయును. అతడు నడచుచుండెను. ఒక పాము నడచుచున్నట్లుండెను. పాము నేలమీదఁ బ్రాకిపోవును. ఈ పాము నడచుచున్నది. పాము తోకమీద నిలుచుండును. ఈ పాము నడచుచున్నది. ఎచటనైన రెండు తలలపా ముండవచ్చును. రెండు తోకలపా ముండదు. ఈ రెండు తోకలను పాదములుగాఁ బనిచేయుచున్నట్లుండెను. ఈ పాము నడచుచున్నది. దాని నడక ముందు పల్యంకికా వాహకులుగాని సైన్యముగాని రథ గజ తురగ పదాతులుగాని నిలుచుటలేదు. వారు పరుగెత్తవలసి వచ్చుచుండెను. పాముతో నెవరు పరుగెత్త గలరు. వారి యదృష్టమువలన నతఁడు నడచుచుండెను. గాని నేలమీఁద బడి ప్రాక నారంభించినచో వానితో వీరేమి నడువ గల్గుదురు? ఒకవేళ నతఁడు పోవుచుండఁగా నొక పర్వత మడ్డమువచ్చును. ఒక పెద్ద మట్టిగుట్ట యడ్డము వచ్చును. అతఁడు నేలలోఁ జొచ్చుకొని పోవును. నేల త్రవ్వుకొని పోవును. ఉదంకుని కుండలము లపహరించిన తక్షకుడు నేల బొఱియలో దూరి పాతాళమున కేగినట్లు వాడు పోగలడు. పాతాళమున కేగఁగలడు. ఏగలేడు. నిస్సందేహముగా భూమిలో మాత్రము చొచ్చిపోఁగలడు. అతఁడు తన వెనుక వచ్చుచున్న పెండ్లి వారియం దనుగ్రహముచేత తన నడకను వారి యందుబాటులో నుండునట్లు సాగించుచుండెను. అతఁడు ముందు నడచుచుండగా నీ పెండ్లివారికి ముందునుండి యాపద యని యొకడు వచ్చునా? వచ్చుట సాధ్యమా? వాడు తక్షకుడో, వాసుకియో, ఐరావత భుజగ రాజులలో నొక్కఁడో, వాని నేత్రములనుండి వెలువడెడు మహాగ్నికి నెదురుగా వచ్చెడు విరోధులు దగ్ధులైపోదురు. అతని కన్నులనుండి నిప్పులు వచ్చుచున్నవా? వచ్చుటలేదు. అతని వదనమునుండి ధూమము వచ్చుచున్నదా? వచ్చుచున్న దనిపించుచున్నది. ఒకవేళ నెవరైన శత్రువులు వచ్చినచో నా ధూమముచేతఁ బిహితాకృతులై కనులు కనిపించక తట్టాడుకొనవలసి వచ్చును. తథావిధాంధీభూతులైన యా

శత్రువులను ముందున్న సైన్యము ముక్కలు ముక్కలుగా నరుకును. వీడు కామాయుధుడు. కాని వెనుక నడచుచున్న వారందఱు వాఁడు శాపాయుధు డనుకొనుచుండిరి. అతని యాజ్ఞచేత నీ విడ్డూరము జరుగుచున్నది. ఆంధ్ర మహీపతికి వాడు గురుస్థాన భూతుఁడాయెను. అతఁడు గీసినది గీటు. అతడు త్రిలింగ ధరానాథునితో నిట్లని చెప్పెను. "ఓయి! రాజా! నీవు నీ కూతును కాశిరాజు కుమారుడైన శిశునాగున కిమ్ము. అతఁడు పూర్వము నీ కుమార్తెను తిరస్కరించినమాట నిజమే. అతని కప్పుడు తెలియదు. ఇప్పుడు తెలియును. నీ కుమార్తె గర్భమున మగధ సామ్రాజ్యమునకు చక్రవర్తి కాదగినవాడు పుట్టును. ఆమె సంతానము వరుసగాఁ జక్రవర్తు లగుదురు. సర్వ భారతదేశమువారి యదుపులో నుండును. అంతకంటెఁ గోరదగిన దేమున్నది." అని చెప్పగా రాజు మోహపడెను. మోహపడె ననుటకంటె గురువాక్యమును నిరాదరణము చేయుట కతనికి సామర్థ్యము లేదని చెప్పవలయును. గురువు చెప్పను. శిష్యుడు వినును. చెప్పక ముందే వినెను. వినకముందే వినెను. ఇది పరిస్థితి.

ఆ సైన్యము నడచుచుండెను. రాజదుహిత పేరు "వంకజాబిల్లి". ఆమె వంకరగాఁ జూచును. ఆమె ఫాలము చందురుని విదియనాటి వెండి వన్నని కొడవలితనమును వెలార్చును. ఆమె నేత్రములు వంక జాబిల్లి క్రిందనున్న రెండు నక్షత్రములవలె నుండును. అవి నక్షత్రములుకావు. బృహస్పతియు శుక్రుడును వచ్చి నాసారేఖకు నిరుదెసలఁ గాపుండినట్లు కనుపించును. ఆమె శిరోజములు వినీలమత్త మధుకర గరుదంచల నవీన శోభాసనాథములై భాసించుచుండెను. ఆమె పెదవులు ముద్దమందారముల వలె నుండెను. ఆమె చెక్కిళ్ళు పండిన కేతకీ పాండుర పత్రసుషమాభిరామమ్ములై యుండును. ఆమె శరీరము లవంగవల్లీ కిసాలయ మసృణ చ్ఛవి సముపేతముగాఁ దనరారుచుండెను. ఆమె కట్టిన చీర సంధ్యాసమయ బాలసూర్య ప్రభావిభా సుభాషిణిగా నుండెను. ఎవరో యొక దేవత పల్లకిలో కూర్చున్నది. అంతే.

౧౧

పెండ్లివారు కాశీ నగరమును సమీపించిరి. ఇతరులకు పదునేను దినములు ప్రయాణము వీరి కేడు దినములలో జరిగెను. ఎట్లు జరిగెనో వారికే తెలియదు. నడుమ నడుమ సైన్యము విశ్రమించునట్లుగూడ వారికి దోచుచున్నది. విశ్రమించవలసిన యవసరమే వారికిఁ గనపించలేదు. గురు విచ్చట విశ్రమింతమని చెప్పుటయే విశ్రమించవలసిన యవసరము కలుగుటగా సంభవించెను. ఇట్లు ప్రయాణము కొనసాగెను. ప్రయాణము సాగుచుండగా నెవరో యొకరు గురువు వద్దకు బోవుటయు నేదో యొక సంగతిని గురించి యాయన నడుగుటయు జరుగుచుండెను. విశ్రమించిన స్థలమునందు గురువు పోయి పదిమందినిఁ బరామర్శించి వచ్చుట కలదు. గురువు మాత్రము వంకజాబిల్లి వంక పోలేదు. వంకజాబిల్లికి గురువునకు నష్టమ చంద్రుడు — నైధనతారగా నున్నట్లుండెను. చెలికత్తెలు రాజకుమార్తెతోఁ బొరపాటున నెప్పుడయిన నీ వదృష్టవంతురాలవన్నచో రాజకుమార్తె కనుబొమలు ముడుచును. ఆమె ముఖమండలము రాహుగ్రస్త చంద్రునివలె భాసించును. వారప్పుడప్పు డట్లను చుందురు. అది గురువుగారి యాజ్ఞ. ఆమెకుఁ గోపము వచ్చిననుఁ బరిచారికల నేమియు చేయఁజాల నట్లుండెను. మిక్కిలి నేమైనఁ జేసినచో నీ మొగము నాకు చూపించకుమన్నంత మాత్రమే చేయఁగలుగు చుండెను. ఇంకఁ గాశీనగరము క్రోసెడు దూరములో నున్నది. అచ్చట నందఱును మరల విడిది చేసిరి. మగపెండ్లివా రాంధ్రనగరమునకు రాకపోయిన రాకపోయిరిగాక. అచ్చటికైనను వచ్చి పెండ్లికూతునుఁ దీసికొనిపోవలయును గదా! వా రచ్చట విడిదిఁజేసి కాశీనగరమునకు వార్త పంపిరి. వా రెప్పుడు బయలుదేరుచున్నారో కాశీనగర రాజ కుటుంబమునకుఁ దెలియును. వా రిచ్చటికి జేరునప్పటికి మఱి యింకొక్క వారము దినములు పట్టునని రాణీ మొదలైనవా రనుకొనుచుండగా వీ రప్పుడే వచ్చితిమని వార్త వంపగా రాణి యాశ్చర్యపోయెను. వారము దినములలో నింత

వ్వ నెట్లు ప్రయాణము చేయఁజాలిరి? రాజకుమార్తె యొక్కతెయే వచ్చెనా? అట్లెప్పుడును జరుగదు గదా! సపరివారయై సరాజపురుషయై ప్రయాణము చేయును. ఇంత శీఘ్రముగా వచ్చుట యసంభవము. ఆమె వెంటనే పరాశరశాస్త్రికి వార్తపుచ్చెను. ఆయన వచ్చెను. రాణి యా సంగతి చెప్పెను. మన మెదురు పోవలయును. ఏనుగులతో గుఱ్ఱములతో పదాతులతో మేళములతో వెళ్ళి పెండ్లికుమార్తెనుఁ దీసికొని రావలయు ననెను. పరాశరశాస్త్రి రాణితో ననెనుగదా "తల్లీ! వారు క్రోసెడు దూరమున నున్నారు. నగరము మొగదలకే రావచ్చుఁగదా! ఇచ్చటనుండి వారి విడిదలవరకు నిర్జనమైన దేశము. మేళములతో తాళములతో బయలుదేరి వచ్చుట జనసమ్మర్దము గలచోట వినోదముకొఱకు చేసెడి పని. ఈ క్రోసెడు దూరము వట్టి నిర్జన ప్రదేశము. కనుక వారిని బయలుదేరి నగరముయొక్క పొలిమేరవఱకు రమ్మనియు, అచ్చటనుండి మేళతాళములతో రథ గజాదులతో నెదుర్కొని తీసికొని వత్తుమనియు, యా నిర్జన ప్రదేశమునందీ శోభనుఁ జూచి యానందించెడి వా రెవరుందురనియు రాయబారులతోఁ జెప్పుమనెను. ఆమె వారితోఁ జెప్పెను. "తూగి రావలసినది. మేము సిద్ధముగానే యున్నాము. మీరింత తొందరలో వత్తురనుకోలేదు. అందుచేత మాకు కొంచెము జాగగుచున్నది. మీరు పొలిమేరవఱకు వచ్చునంతలో మేమును సహాయత్తపడి పొలిమేరవద్ద మిమ్ముఁ గలిసికొందుము" అని చెప్పగా వారు తటపటాయించిరి. అట్లుకాదు. మా గురువుగారు ఇమ్మిచ్చటికే రమ్మన్నారనియు, మాయంతట మేము పిల్లను మీ కిచ్చుచున్నాముగదా, పెండ్లికూడ నాచార వ్యతిరేకముగా క్షత్రియాభిమానమునకు నయోగ్యముగా నింత ప్రేమతో నింత వాంఛతో బయలుదేరి వచ్చితిమి గదా! మీ రొక్క క్రోసెడుమేర మా కొఱకెదురువచ్చుటలో దోసమేమియు లేదనిరి. పరాశరశాస్త్రి వారితో నిట్లనెను. "అయ్యా! ఒకఁడు వేయినొక్క గోవుల నడిగెను. వేయి గోవుల నిచ్చితిరి. ఆ ఒక్క గోవు నిచ్చుటయందు వెనుకాడుటలో నర్థమేమి? అట్లు వెనుకాడిన వారి స్వరూప మేమనగా నా వేయి గోవుల నీయక తప్పక యిచ్చెను. ఈయక

తప్పదు. దాని మనస్సులోనున్న లోభము, వాని కిష్టములేనితనము వా
మిగిలిన గోపునందు వాఁడు ప్రదర్శించును. మీ రాజకుమార్తెను మా
కిచ్చుచున్నారు. సంపూర్ణముగాఁ మాకు గైవసము చేయుచున్నారు.
మీ రెందుకు మా కిచ్చుచున్నారో మాకుఁ దెలియదు. మేము
మొదట తిరస్కరించినాము. అట్టి మాకు మఱల మీ కూతునిచ్చుట
మీ యౌదార్యమని మాకుఁ దెలియును. ఆ యౌదార్య మవ్యాజ
మైనదియో సహేతుకమైనదో మాకుఁ దెలియదు. మీరు మా పొలిమేర
వఱకు నన(గా నూరి మొగదల వఱకు వచ్చినచో నది యవ్యాజమనుకొం
దుము. లేనిచో నేదో యొక హేతువున్నదనుకొందుము. మీ రింత
ప్రేమతోఁ బిల్లనిచ్చుచు మా యెడఁదలం దొక సందేహము నాటుట మీ
యౌదార్యమునకుఁ దగినదికాదు. పదునేను దినములు చేయవలసిన ప్రయా
ణము మీ రేఁడు దినములలోఁ జేసితిరనగా మీ రాజకుమార్తె దేవతా శ్రీ
యేమో యనిపించుచున్నదిఁ ఆమె యొక్క శక్తిచేత మీరు గాలిమీఁద
నడచి వచ్చిన ట్లున్నారు ? ఆమె తన దేవతా శక్తిన మీ పాదములయందు,
నేనుగుల పాదములయందు, గుఱ్ఱముల కాళ్ళయందు, రథ చక్రము
యందుఁ బ్రవేశపెట్టి మిమ్ము రెట్టింపు వేగముగా నడిపించెను. అట్టి
దేవతా స్వరూపిణియైన మీ రాజకన్య ఱెక్కలు కట్టుకొని గంధర్వ స్త్రీవలె
మా యువరాజు మేడమీద వ్రాలవచ్చును. ఇదియొక లీలా విశేషము. ఈ
మాటలన్నియు మీ రాజదుహితతో చెప్పి మాయందు నింత యనుగ్రహము
చూపిన యా దేవతామూర్తి మఱి సుంత యనుగ్రహముకూడఁ జూపవచ్చు
నని మేము మనవి చేసితిమని విన్నవింపుడు. నేనన్న మాటలు యథాతథ
ముగాఁ జెప్పుడు. ఆమెకు నిస్సందేహముగాఁ గరుణ యుదయించును."

ఆ రాయబారులు పరాశరశాస్త్రి మాటలను యథాతథముగా గురువు
నకు నివేదించిరి. అతఁ డాలోచించెను. వారితో నిట్లు చెప్పెను. "ఇది
సంధ్యాకాలము. ఈ సమయమునందు మనము పురప్రవేశము చేయరాదు.
నిశాసమయముకూడ దాని కయోగ్యము. రేపు ప్రొద్దున మనము వారి పొలి
మేరవద్ద నుందుము. వారి నచ్చటికేవచ్చి మనలను స్వీకరించవలసినది
చెప్పుడు. మఱలఁ బొండు. రాజదుహిత వారి యాజ్ఞను మన్నించి

...నియు, నిశావేళ యగుట నిప్పుడు వచ్చుచుండుటలేదనియు, రే పుదయ
కాలమున దేవతా యోగ్యమైన మర్యాదలతో వారు వచ్చి పెండ్లివారిని నగ
రములోనికిఁ దీసికొని పోవలయుననియు చెప్పిరండు. ఈ రాత్రికి మన
మచ్చటనే విడిది చేయుదము" రాయబారులు వెళ్ళిరి.

౧౨

రాయబారులు వచ్చిరి. రాణీతో నా మాటలు చెప్పిరి. పరాశర
శాస్త్రియు వినెను. అటనుండి పరాశరశాస్త్రి వెడలిపోయెను. పోయి జపము
...దఁ గూర్చుండెను. ప్రసన్నముఖుఁడు ఫేరవరవుఁడైన దేవత నాహ్వా
నించెను. అతఁడు వచ్చెను. "ఏమయ్యా ! ఈ మహానగరమును నీవు
రక్షింతునంటివికదా ! లోని కెవ్వరిని రానీయనంటివికదా ! రాచవహాతుకో
వచ్చుచున్నాడు. ఎవఁడు రాకూడదనుకొంటిమో వాఁడు వచ్చును. నా
...సిన పదకమంతయుఁ జెడిపోవును. నీవు నాకుఁ బ్రసన్నుఁడవైతివి. నే
నడిగినదంతయు జేయుదునంటివి." అనగా నా దేవతా పురుషుఁడు నవ్వి
"వాఁడూరిలోనికి రాలేఁడు. పొలిమేర దాటి రాలేఁడు ? రేపు ప్రొద్దుట
వత్తుమని యెందుకు చెప్పినాఁడు. ఎందుకు చెప్పినాఁడో రేపు ప్రొద్దున
నీకుఁ దెలియును. నీకుఁ దెలియకను పోవచ్చును. రేపు ప్రొద్దుట వట్టి
పెండ్లివారు పురప్రవేశము చేయుదురుగాని వాఁడు చేయడు. వాడు రేపు
నీకు కనిపించనే కనిపించఁడు." అనఁగా బరాశరశాస్త్రి "వానిని నాకు
వశము చేసిపెట్టుము. వాఁ డొక్కఁడేనా ? వానివంటివా రింక నుండిరా ?"
అని యడుగగా దేవతా పురుషుఁడు తిరోధానమునందెను. వెంటనే పరా
శరశాస్త్రికి దెలిసెను. కొన్ని విషయములు తెలిసికొనవలననగాఁ దా నా
మంత్రము నుచ్చరించుచుండవలయును. దానియంతట నది భాసించును.
దాని నడిగినచోఁ జెప్పడు. అని వెంటనే స్ఫురించి యతఁడు సందేహా
వస్థలో పడెను. ఈ ప్రశ్న వేయకపోయినచో నా పురుషుఁడు వీనిని తనకు

వశముఁ జేసెడివాఁడేమో. ఈ రాత్రి యేమి జరుగునో తాను మంత్రా
ష్ఠానము చేయవలయును. వాఁ డొకడో, యిద్దఱో, మువ్వురో తెలిసికొ
వలయును. అది తేలిన తరువాతఁగాని మఱల నా దేవతా పురుషుఁడు క
పించడు. వారెంత మందియో తెలిసికొనుటకంటె నీ నాఁటి రాత్రి వా
పుర ప్రవేశ మెట్లు చేయలేడో తెలుసుకొనుట యెక్కువ ముఖ్యమైన వి
యము. తానే చేతులార వ్యవహారము పాడుచేసుకొంటినని పరాశరశా
వేఱు గతిలేక మంత్రానుష్ఠాన మారంభించెను. కొంత సేపు గడచిన త
వాత నతని కిట్లు భాసింప నారంభించెను. నెల నాళ్ళ క్రింద శిశునాగు
నాలుగు శ్మశానముల నడుమ నర్ధరాత్రమునందుఁ గూర్చుండియుండె
అచట నొక పురుషుఁడుండెను. వాఁడు ధూమము వెలారుచున్న
కాష్ఠమును శిశునాగుని చేతికందించెను. రాజభటులు శిశునాగుని వె
కొనుచు వచ్చిరి. ఇంతలో నా పురుషుఁడు సర్పాకృతిఁ బూని జరజర పా
పోయెను. మఱల నాలుగు దినములు గడచెను. ఆ సర్పము భూమిలో
జొచ్చెను. దుబ్బులక్రిందనున్న కాష్ఠమునుఁ గొరికెను. వానిని నాల్గిం
తన తోకయందు మత్తగజము తాను విఱిచిన వృక్షశాఖలను తొండ
చేత నిరియఁబట్టినట్లుగాఁ బట్టికొని ప్రయాణము చేయుచుండెను. పా
యొక్క తోకలో సగము చుట్టుకొని యున్నది. తక్కిన సగము ప్రా
చున్నది. పాము తోఁక నెగబట్టి ప్రాకదు. ప్రాకలేదు. ఇది పా
కాదుగదా ! మొగము చూచినచో మానవుని మొగమే. నేలమీద ప్రా
చున్నదా ? గాలిలో నెగిరిపోవుచున్నదా ? మఱలను ధ్యానము. కని
చెను. రాజదుహిత నిదురపోవుచుండెను. ఆ పురుషుఁడే. అక్కడ కూ
న్నాడు. నాలుగు దుంపలనుండి యొక్కసారిగా ధూమమును వెలా
చున్నాడు. రాజ దుహితృ నాసా నాళములగుండ నా ధూమము నా
గర్భ ప్రదేశమునందుఁ బ్రవేశింపఁ జేయుచున్నాఁడు. ఇది పూర్వ
చూచినదే.

ఇంతకంటె వేఱేమియు కనిపించలేదు. వాఁ డొక్కడే పురు
డని నిర్ధారణ జరిగినది. ఇంకొకడు లేడు. వాఁ డొక్కడే తనకు ప్ర

ర్థి. వానిని వశముఁ జేసికొన్నచో, నీ మంత్రాధి దేవతయైన పురుషుఁడు
వకు వానిని వశపరచినచో నీ సమస్య తీర్మానమగును. అందుచేత
మఱల మంత్రాధిదేవతామూర్తిని పిలువవలయును. అప్పటికి రాత్రి
ర్ధ్దెంత గడచెను. సామాన్యముగా రాత్రి రెండు జాములు మొదలు
మూడవ జామువరకు మధ్యనున్న కాలములో నీ భూత సంబంధమైన
మంత్రములు, క్రియలు ఫలవంతములగును. తా నెంత సేపు జపములో
నున్నాడో పరాశరశాస్త్రికిఁ దెలియలేదు. లేచి రాత్రి యెంత గడిచినదో
లెక్కగట్టుటకు నారంభించెను. ఉత్తరపు దిశకు చూచెను. సప్తర్షి మండ
లము కుబేర దిశయందు గనిపించెను. మూడు నక్షత్రములు పైకి తిరిగి
యుండెను. నాలుగు నక్షత్రములు క్రింది కుండెను. బాగుగా క్రిందికి దిగి
యుండెను. మండలము వాయవ్య దిశాభిముఖముగా నుండెను. తెల్లవారఁ
బోవుచుండెను. జరిగెడిదేమియో ఇదివఱకే జరిగియుండెను ఏమి జరి
గెనో తనకుఁ దెలియదు. అయినను తాను నగరపు పొలిమేరకడకుఁ బోయి
చూడవలె ననిపించెను. వెంటనే బయలుదేరెను. మూడవఁజా మింకను
పూర్తికాలేదు. పరాశరిశాస్త్రి తాము నడచుచున్నానని తా ననుకొనలేదు.
తనకే చిత్రముగా నుండెను. తన యింటినుండి యూరి పొలిమేరకు
ఎంత తొందరగా నడచినను రెండున్నర మూడు గడియలు పట్టును. తా
నరగడియలో పొలిమేరకు వచ్చెను. అచట నిలుచుండెను. ఇది యొక
చిత్రము. తా నెప్పుడు నట్లు జరుగునని యనుకొనలేదు. అట్లుండునని
యనుకొనలేదు. పొలిమేరవద్దఁ బది తోడేళ్ళు, వంద నక్కలు మహా
భయంకరాకృతులు నిలుచుండి యుండెను. ఎవఁడో దూరమునందు జారిపోవు
చుండెను. వాఁడు దూరముగాఁ బోయి మఱియొక దెసనుండి వచ్చుటకు
ప్రయత్నించగా నివి యన్నియు మఱల నచ్చటనే సిద్ధమైనవి. ఇట్లెంత
సేపటినుండి యతని పుర ప్రవేశము నా వృక జంబుకములు నివారించు
చున్నవో తెలియదు. ఏదో లీలగా నా పురుషుని యీ ప్రయత్నము చివరి
దశలో నున్నట్లు తెలిసెను. వాఁడు సర్పాకృతియై నేలను త్రవ్వికొని
ప్రవేశించగలడు గదా ! అట్లే జరుగుచున్నది. ఇంత చీఁకటిలో నిది

యంతయు తన కెట్లు కనిపించుచున్నది ? ఈ కనిపించుటకు వెం గక్కఱలేదా ? దవ్వు — దగ్గఱ యన్న విషయ మిచ్చటఁ బట్టదా ? పురుషుఁడు సర్పాకృతియయ్యెను. నేలలోఁ జొరబడెను. ఈ నక్క లన్నియు ముట్టెలతో త్రవ్వి నేలయందుఁ బ్రవేశించెను. అతఁడు కని చుట లేదు. నక్కలు కనిపించుటలేదు. మట్టిలో నేమి జరుగుచున్న యనుకొన్న పరాశరశాస్త్రికి మట్టిలో నేమి జరుగుచున్నదో కనిపించెను. పామెచ్చట మట్టిలో దూరెనో యెచ్చట దొచ్చుకొనిపోవుచుండెనో అచ్చ నెల్ల జంబుకముయొక్క దంష్ట్రా భయంకర ముఖము ప్రత్యక్ష మగుచు దెను. ఈ జంబుకమా పామును బట్టికొని రెండుగాఁ జీల్చివేయు నన్న దెను. చీల్చివేయుట క్షణంతో సులభము. జంబుక ముఖదర్శనము గలి నంతనే పాము వెనుదిరిగి పోవుచుండెను. ఈ జంబుకములా పాము పట్టికొని యేల చంపవు? సాహసించి యా సర్పమేల లోనికి జొరబడిరా చివరకు విఫల ప్రయత్నమై సర్పము మఱలిపోయెను. ఇంతలో దూర నందుండి యా పురుషుఁడు వెనుదిరిగి పోవుచున్నట్లు కనిపించెను. వా వెనుదిరిగి పోవుటయే చమత్కారముగా నుండెను. పాముగా, ఒక్క పలుచని పురుషుడుగా, సన్నవి ధూమరేఖగా. మబ్బుచారికగా, దూరాకా మున నంతరించెను.

౧3

మరునాడు మగపెండ్లివారు మేళతాళములతో, రథ, గజ, తుర పదాతులతో నాడు పెండ్లివారిని కలిసికొనుటకు పొలిమేరకడకు పోయి పొలిమేరవద్దఁ బెండ్లివారు లేరు. వారందరకు సందేహము కలిగెను వారికిఁ గోపమువచ్చి వెడలిపోయినారేమో యనుకొనిరి. పరాశరశా "వారు వెడలిపోరు. ఇంతదూరము వచ్చి వెడలిపోవుదురా ? మన క్రోసెడు దూరమైనను పోనిచో మనము వారి మర్యాద వారి కిచ్చినట్ల కాదు. ఇంత మర్యాదయైనను మనము చేయకున్నచో మనవలన వా పొందనిచో వారి గౌరవము వారు దక్కించుకొన్నట్లు కాదు. వారిం లొంగివచ్చిరి. మనము కొంచెము లొంగవలదా ? అందుచేత మన

క్రోసెడు దూరమును బోయి వారిని తీసికొని రావలయును. అని నచ్చ చెప్పి రాజోద్యోగులతో రాజవంశ వృద్ధులతో బయలుదేరి యా క్రోసెడు దూరమునుఁ బయనించుటకే నిశ్చయపరచెను. ఇంతలో పరాశరశాస్త్రి కొక యూహ వచ్చెను. రాజవృద్ధులతో నిట్లనెను. "క్షత్రియ వృద్ధులారా ! రాజకుమార్తె వెంట నామె తల్లి వచ్చియుండదు. మన మందఱము పురుషులము. మన వెంటఁ గొందఱు పరిచారిక లున్నమాట నిజమే. పట్టి పరిచారికిలు కాబోవు స్నుషను స్వీకరించుటలో నౌచిత్య మేమికలదు ? రాణిగారు వచ్చినచో నెంతయో బాగుగా నుండును. రేపటినుండి కోడలిని రాణిగారు వచ్చినచో నా రాజ కౌఁగిలిలో పెట్టుకొనునామె యామె కదా ! రాణిగారు వచ్చినచో నా రాజ సహిత యా పెండ్లికూతురు తానుగా నిన్నాళ్ళనుభవించిన మనో దైన్యము సులభముగా నివారితమగును. ఆమె మనస్సులో నున్న కళంకము మాయును. తల్లిదండ్రులను వదలి వచ్చితినన్న దిగులు మాయును. యువ రాజునకు చెల్లెండ్రు లేరు. అప్పగార్లు లేరు. ఒక్క వేదమరీచి యున్నది. ఆమె తన రాజ్యము తాను పాలించుకొనుటకుఁ బోయినది. ఇచట నాడు దిక్కు లేదు. రాణీగారు తప్ప పెండ్లికూతును పరామర్శించుటకు యోగ్య రాలైన స్త్రీ సమీప రాజబంధువన్నది లేదు. అందుచేత రాణీయే రావలెను" అట్లనగా నిద్దఱు వృద్ధ రాజబంధువులు పరాశరశాస్త్రితో గలిసి రాణివద్దకు పోయిరి. ఆ యిద్దఱు వృద్ధ క్షత్రియుల భార్యలతో కలిసి రాణి బయలు దేరెను. పరశరశాస్త్రి చెప్పెననగా రాణి బయలుదేరుటయే. అందఱును కలిసి జాము ప్రొద్దెక్కువరకు నాడు పెండ్లివారు విడిసిన చోటికిఁ జేరిరి. ఆ విడిసిన ప్రదేశము కళాకాంతులు లేక యున్నది. తేజోవిహీనముగా నున్నది. అందఱు నెవ్వరి కొఱకో ప్రతీక్ష సేయుచున్నట్లు కనిపించు చున్నది. వీరు మగపెండ్లివారు. ఎదురుకోలు నడుపుటకు వచ్చినారన్న వార్తే వారికి గలుగలేదు. ఏదో సైన్యము తమమీదికి దండెత్తి వచ్చు చున్నదని వా రనుకొనిరి. వారు ప్రతినిమేషము బయలుదేరవలయు నన్నట్లు కూర్చున్నారు. వెనుకనున్న రథ గజ పదాతులు ముందునకు ముందునకు వచ్చి నిలచియుండెను. వారు యుద్ధమునకు సిద్ధపడిరి. రాజ వృద్ధులు పరాశరశాస్త్రితో నిట్లనిరి. "ఇది యేమయ్యా ? వీరు పెండ్లివారు

కానట్లున్నదే. ఆంధ్రరాజ సైన్యము మన మీదికి దండెత్తి వచ్చిన
వారికి పది యేనుగులు, వంద గుఱ్ఱములు, వంద రథములు, ఐదా
వందల సైనికులు కలరు. మన మంతమందిమి రాలేదే. మనము నా
గేనుగులతో వచ్చితిమి. పాతిక గుఱ్ఱాలతో వచ్చితిమి. వందమం
సైన్యముతో వచ్చితిమి. వీరిచేత సంహరింపబడుటకు మనము చాలన
రాణీగారినికూడఁ దీసుకొని వచ్చితిమి. ఇది యేమి యన్యాయము?"
అనఁగాఁ బరాశరశాస్త్రి నవ్వి యిట్లనెను. "వారికిఁ దెలియదు. మనము
బెండ్లివారమని వా రనుకొనుటలేదు. రాణీగారును, వృద్ధ క్షత్రియ స్త్రీలు
నేనును ముందు పోవుదుము. అప్పుడు వారికిఁ దెలియుననెను. అ
రాణీగారి పల్యంకికయు, వృద్ధస్త్రీల పల్యంకికలును, తదుచిత పరిచారికలు
ముందు నడువగా వారిముందు పరాశరశాస్త్రి నడచి యాడు పెండ్లివా
విడిది కభిముఖముగా సాగిరి. వారును నివ్వెరపోయిరి. ముందుతీర్చియు
సైన్యము పాయలిచ్చెను. వీరు లోనికిఁబోయిరి. వంకజాబిల్లి కూర్చు
పల్యంకిక దానియందు రచింపఁబడిన యధిక చిత్ర సన్నివేశముచే, రత్న
పై డూర్యాది మణులయొక్క కాంతిచే, పట్టుకుచ్చులచే, బంగారపు పని
విస్పష్టముగాఁ దెలిసికోనయ్యెను. రాణి యప్పటికిఁ బోయెను. వృ
స్త్రీలును, పరాశరశాస్త్రియు ననుసరించిరి. పల్లకిపద్దకుఁ జేరినంతనే పరా
శరశాస్త్రి ముందేగి రాజదుహితనుఁ జూచెను. చిత్రములోఁ జూచిన ప్రతి
కృతి యీమె సౌందర్యమునకుఁ బ్రతికృతియా! ఈమె నిజముగా దేవ
స్త్రీ. ఆమె వంకరగాఁ జూచుచుండెను. ఆమె ఫాలము చందురుని విది
నాఁటి వెండి సన్నని కొదవలితనమును వెలార్చుచుండెను. ఆమె నేత్ర
ములు వంకజాబిల్లి క్రిందనున్న రెండు నక్షత్రములవలె నుండెను. అవి
నక్షత్రములు కావు. బృహస్పతియు శుక్రుఁడును వచ్చి నాసారేఖకు ని
దెసల గాపుండినట్లు గనిపించుచుండెను. ఆమె శిరోజములు వినీల మ
మధుకర గరుదంచల నవీన శోభాసనాథములై భాసించుచుండెను. ఆమె
పెదవులు ముద్దమందారమువలె నుండెను. ఆమె చెక్కిళ్ళు పండిన కేత
పాండుర పత్ర సుషమాభిరామమ్ములై యుండెను. ఆమె శరీరము ల

లతా కిసాలయ మసృణచ్ఛవి సముపేతముగాఁ దనరారుచుండెను. ఆమె
కట్టిన చీర సంధ్యాసమయ బాలసూర్యప్రభా విసంవాదిగా నుండెను. ఆమె
సౌందర్యమును చూచి పరాశరశాస్త్రి వెనుకాడెను. ఆయన వెనుకాడుటలో
రాణి తన కోడలినిఁ జూచెను. ఆమెయును దిగ్భ్రాంతిచెంది వెనుకాడెను.
ఆ వెనుకాడుటలో వృద్ధ క్షత్రియ స్త్రీలును రాజదుహితృ సౌందర్యరేఖా
తాడితలై వెనుకాడిరి. అప్పటికిఁ బరాశరశాస్త్రి తట్టుకొని ముందునకు
వచ్చెను. తక్కినవారును ముందునకు వచ్చిరి. పరాశరశాస్త్రి యిట్లనెను:
"అమ్మా! నేను రాజ పురోహితుఁడను. ఇంతవఱకుఁగాదు. నేటినుండి
రాజ పురోహితుఁడను. ఈమె చంద్రమతీదేవిగారు మీ యత్తగారు.
నిన్ను ప్రేమతో తన యంతఃపురమునకు దీసికొనిపోవుటకు వచ్చినారు.
నీ మనస్సులోనున్న కాలుష్యమును కడిగివేయుటకు వచ్చినారు. నిన్నుఁ
బ్రసన్నురాలిని చేసుకొనుటకు వచ్చినారు. నీకు జరిగిన యవమానపంకము
క్షాళితము చేయుటకు గంగాదేవివలె వచ్చినారు. నీవు పల్యంకికనుండి దిగి
వచ్చి యత్తగారి పాదాభివందనము చేయుము". అనగా వంకజాబిల్లి పరా
శరశాస్త్రి వంకఁ జూచెను. 'ఇతఁ డెవరు? ఆ గురువెందుకు రాలేదు?
ఏమైనాడు? అతని కొఱకు స్కంధావారమంతయుఁ బ్రతీక్షించుచున్నది.
అతడు రాలేదు. అతని శక్తి వారణాసీ నగరముమీద లేదు. ఉన్నచో
మగపెండ్లివారే తరలి వచ్చెడివారు. ఆ శక్తి యీ నగరముమీఁద నెందుకు
లేదు? ఈయన మూలముగా లేదా? ఈయన తా నిదివఱకు రాజ పురో
హితుడను కాననుచున్నాడు. ఇప్పటినుంచి యగుదుననుచున్నాడు. ఆ
పురుషుఁడు, ఆ గురువు, ఈ బ్రాహ్మణుని ముందు నిలువలేకపోయెనా?
ఇతఁ డతనిని విఘాతమహిముని జేసెనా? కానిచో నతడు వచ్చెడివాఁడే.
ఇతఁ డిచ్చట నున్నాడని యతనికిఁ దెలియదా? తెలిసికూడ సాహసము
చేసి వచ్చెనా? సాహసము ఫలింపలేదా?" వంకజాబిల్లి పల్యంకికనుండి
దిగి రాణిగారి పాదములకు నమస్కరించి వృద్ధ క్షత్రియ స్త్రీలకు నమస్క
రించి పరాశరశాస్త్రి వంకఁ జూచుచు నిలుచుండెను.

౧౪

చిత్రశిఖండి గిరివ్రజపురమునకుఁ బోయెను. శిశునాగుని వివాహము జరుగుచున్నదని వేదమరీచికి నామె తండ్రియైన నందివర్ధనునకును జెప్పి వేదమరీచిని నిస్సందేహముగా వివాహమునకు దీసుకొని రావలయునని చంద్రమతీదేవి యాజ్ఞ. చిత్రశిఖండికి నేటికొక విషయము తెలియుచున్నది. చంద్రమతీదేవి యాజ్ఞ యనగా పరాశరశాస్త్రియు నామెయుఁ గలిసి చేసిన యాలోచన యని. ఆ యాలోచన సర్వమును శిశునాగుఁడు మాఱిపోయిన రాత్రినాఁటి సన్నివేశమునకు సంబంధించినదని. చిత్రశిఖండి వారిలోనివాఁడైనను, రాణియుఁ బరాశరశాస్త్రియు సర్వమునుఁ జిత్రశిఖండికి చెప్పుటలేదు. చిత్రశిఖండి రాజ సేవకుఁడుగా మాత్రమే ఎక్కువ పనిచేయుచున్నట్లు, అతనిచేత పనిచేయించుచున్నట్లు వానికిఁ దోచెను. చిత్రశిఖండియు నిట్లనుకొనెను. ఒక పని చేయుదుము. ఆ పని మనది కాదు. పరులది. ఇచ్చట పరులనగా తన రాజ కుటుంబము. ఈ పని యెందుకు చేయుచుంటిమనగా చేతయందు శ్రద్ధ యధికముగా గలిగెడు మాట నిజమే. మనకు దానివలనఁ బ్రయోజనము లేనప్పుడు తాదృశమైన శ్రద్ధాధిక్యము సంపాదించుటకు దాని హేతు పరిజ్ఞానము కావచ్చును. మన మా పనిచేయుట మన భృత్తి కొఱకు. నుయ్యి త్రవ్వు మన్నాడు. సేవకుడు త్రవ్వుచున్నాడు. జలము పడును. పడదు. వానికేమి ? త్రవ్వినందుకు వాని కింత యని యిత్తురు. వా డిచ్చెడి ధనమును వాంఛించి వీడు చేయుచున్నాడు. అతఁ డిచ్చుచున్న ధనమే యితనికి శ్రద్ధా హేతువు. చిత్రశిఖండి తానుకూడ నటివాఁడేనా ? తానీ వ్యవహారములో దిగకపోయినచో నతనికి మాసికముగా వచ్చెడు భృతికి లోపమేమి కలదు ? అయినను ఈ వ్యవహారమును త్రవ్వినవాఁడు తాను. అందుచేత తద్ధేతు పరిజ్ఞానమునందు తాను భాగస్వామి కావలయును. తన్నా జ్ఞానమునుండి పరిహరించుటలో రాణికిఁగాని, పరాశరశాస్త్రికిఁగాని వ్యతిరేకభావ మున్నట్లు తనకుఁ దొడకట్ట లేదు. ఈ వివాహము తత్పూర్వ పరిస్థితులు వీనియందు వారిద్దరు తన్ను బాహిరించినట్లే చిత్రశిఖండి యనుకొనెను. ఇది పట్టి పెండ్లికి పిలచి రమ్మనుట. ఇందులోఁ బ్రాధాన్య మేమి యున్నది ? ఉన్నదేమో ! లేనిచో తన్ను పంపుట యెందులకు ? నిజముగా వారు తన్నీ వ్యవహారమునుండి వెలిపెట్టలేదేమో ! తా నడుగలేదు. వారు చెప్పలేదేమో ! పెండ్లికుమార్తె వచ్చెను. వచ్చిన తరువాత రెండు మూడు దినములలో వివాహము జరుగవచ్చును. కాని తాను గిరివ్రజపురమునకుఁబోయి తాను మఱలివచ్చి వారు వివాహమునకు వచ్చుటకు సామాన్యముగా నొక మాసమైనను పట్టును. ఈ వెలనాళ్ళ వివాహము జరుగదా ? మఱియును ఈ నెలలో నీ పక్షములో నీ తిథినాడు వివాహమని చెప్పవలయునని తనతోఁ జెప్పలేదు. తా నడుగలేదు. పోయి పిలిచిరమ్మనిరి. తన తెలివి యేమైనది ?. ఈ సంగతి యింటిదగఱ నడుగలేదేమి ? తన కీ యూహ గిరివ్రజపురములోనా రావలయును ? వివాహ మెప్పుడయ్యా ! ఎప్పటికి రావలయునని వారడిగినచోఁ దానేమి సమాధానము చెప్పును. గ్రుడ్లు మిటకరించునా ? నాలుక వెళ్ళఁబెట్టునా ? ఇప్పటికైనను మాటాడకుండ వెనుకకుఁ దిరిగిపోయినచో నేమగును ? పిలచితివా యని వారడుగగా నీ కారణముచేతఁ బిలువలేదనగా ఆ కారణము నిచ్చటనే తొలుత నిర్ణయించుకొనలేకపోయితివా యని వారనగా దారపుపోగులేని యాసులోని కండెవలెఁ దా నటునిటు తిరుగుటయా తన పని ? తన తెలివి యేమైనది ? బయలుదేరువేళఁ దనకేదో మైకము గ్రమ్మినది. పరాశరశాస్త్రి గ్రమ్మంచినాడా ? ఈ ప్రయోగము తనమీద కూడఁ జేయవలయునా ? ఏది ఎట్లు జరుగునో అది యట్లు జరుగును. వివాహలగ్నము తరువాతఁ బెట్టి వార్త పంపించవచ్చును. వివాహము జరుగుచున్నదన్న విషయము వారికిఁ దెలియవలయునుగదా ? అందుకని పంపించియుందురు. గిరివ్రజపురమునకుఁ జిత్రశిఖండి చేరెను. రాజ ద్వారము సమీపించెను. తాను కాశీనగర రాజోద్యోగినని చెప్పెను. వేదమరీచితోఁ జెప్పివత్తునని దౌవారికుఁడు పోయెను. చిత్రశిఖండి యచ్చటనే కూర్చుండెను. చాల సేపు కూర్చుండెను. దౌవారికుడు చిట్టచివరకు వచ్చి రాజదుహిత వేఱే పనిమీఁదనున్నదని యానాడు చూచుటకు వీలులేదని చెప్పెను. చిత్రశిఖండి "ఇది చాల ముఖ్యమైన వార్త. మా రాణీగారు —

చంద్రమతీదేవిగారు మీ రాణిగారైన వేదమరీచిగారితో వెంటనే యీ వార్తనుఁ జెప్పవలయునని నా కాజ్ఞాపించిరి. నే నాగుటకు వీలులేదు. మఱలఁ బోయి విన్నపము చేసిరమ్మని యనగా నా దౌవారికుఁడు చెప్పి వత్తునని వెళ్ళి మఱల వచ్చి రేపు ప్రొద్దున చూడవలయునేగాని యీనాటికి వీలులేదని చెప్పెను. చిత్రశిఖండికి నొక విడిది యేర్పాటు చేసెను. ఆ విడిది రాజసౌధము నంటియుండెను.

ప్రొద్దు గ్రుంకెను. చీకటి పడెను. ప్రొద్దుపోయెను. అంతయు నిశ్శబ్దముగా నుండెను. మేల్కొన్న ప్రాణీ రాజాంతఃపురములం దున్నట్లు కన్పించలేదు. చిత్రశిఖండికి నిదుర వచ్చుటలేదు. తన కేర్పాటైన మంచముమీదఁ బరుండి యుండెను. ఆ మంచమునకు దగ్గరగా నొక పెద్ద పీట యున్నది. దాని కానుపీట యున్నది. దానిమీద పట్టుపరుపుల వేసి యున్నవి. ఆ యాసనముయొక్క స్థితి చిత్రశిఖండి ప్రొద్దుట నుండియు చూచుచునే యున్నాడా? ఇప్పుడా యాసన మచ్చట నూత్నముగా వెలసినదా? చిత్రశిఖండి నిదుర రాకున్నను కనులు మూసుకొని పరుండియుండెను. ఒకసారి కనులు తెరచెను. ఆ యాసనము కనిపించెను. ఇదివఱకా యాసన మచ్చట నున్నదని తానేల గుర్తించలేదు? ఇది యతిథుల కేర్పడిన విడిది. అతిథులు విశ్రాంతి తీసుకొనుటకై యా యాసన మచ్చటనే వుండి వుండవలయును. తా నన్యమనస్కుడై దానిని చూడలేదు. అతఁడు మఱలఁ గన్నులు మూసికొనెను. కొంత సేపటికి మరలఁ గన్నులు తెరచెను. ఆ యాసనముమీద నొక స్త్రీ కూర్చుండి యుండెను. ఆమె నిదివరకు తా నెఱిగినట్లుండెను. అతనికి నిదుర పట్టఁబోవుచుండెను. ఆ సమయములోఁ గన్నులు తెరచెను. ఆమె వేదమరీచి యని తెలుసుకొనుటకు వానికి రెండు లిప్తల కాలము పట్టెను. ఆ రెండు లిప్తల కాలము రెండు నిమేషముల కాలమువలె నతని బుద్ధికిఁ దోచెను. వెంటనే లేచి నిలుచుండి నమస్కారముచేసి "అమ్మా! తమ దర్శనము రేపు ప్రొద్దుటఁగాని కలుగదని చెప్పినారు. నా యందలి మీ యనుగ్రహము చేత నీ యర్ధరాత్ర సమయమునఁ దమరే వచ్చి నాకు దర్శన మిప్పించి

...రు. అనగా వేదమరీచి నీవు తెచ్చిన వార్త యెట్టిది? ఏమని? చెప్పుము ...నెను.

చిత్రశిఖండి యిట్లనెను. "యువరాజునకు వివాహము కాబోవు ...న్నది. ఆంధ్రదేశపు రాజు తన కూతు నిచ్చుచున్నాడు. పెండ్లికూతురు ...ప్పు కాశీనగరముననే యున్నది. లగ్న మింకను నిర్ణయింపబడలేదు. ...రితోఁ జెప్పవలసినదని నన్నుఁ బంపించిరి. తమరు వచ్చిన తరువాత ...గ్నమును నిర్ణయింతురేమో! ఊరకే యీ వార్తమాత్రమే మీకుఁ జెప్పి ...మ్మనిరి." వేదమరీచి "ఎవరు చెప్పుమనిరి? శిశునాగుడా? రాణిగారా? ...నెను. చిత్రశిఖండి యిట్లనెను. "తల్లీ! రాణిగారే చెప్పుమనిరి. మీ ...వు నున్నప్పుడు మీ రెఱుఁగని యొక బ్రాహ్మణుడు నేడు సర్వ రాజ ...ములయందుఁ బ్రాముఖ్యము వహించి యున్నాఁడు. ఆయన పేరు ...శరశాస్త్రి. ఆయన చెప్పుమన్నాఁడు."

వేదమరీచి "నీవు తెల్లవారకముందే లేచి పొమ్ము". అనుచుండగా ... వేదమరీచి లేదు. ఒక మహా దుఃఖ మూర్తి కుప్పకూలియున్నది.

౧౫

నలువురును వింధ్యపర్వతమునందున్న యిరువది దుబ్బులనుఁ గోసి ... మూటకట్టి, దుంపలనుఁ బెల్లగించి వానిని వేఱ మూటఁగట్టికొని ఖడ్గ ...లై ఇద్దఱు నిదురపోవుచున్నప్పు డిద్దరు మేల్కొని యుండుచు, ...యత్నము లేకుండనే యాహారము లభించినదానినే భుజించుచు, ...క్కడు ప్రత్యేకముగా దొలగిపోవలసి వచ్చినచో నల్వురును గలిసియే ...వుచు, నిన్ని యిబ్బందులు పడిరని చెప్పుటకు వీలులేక వారి తీవ్రమైన ...పమును, దీక్షమైన పట్టుదలయు, జేతులలోని కరవాలములును నీ

మూడు సాధనములుగా నెలనాళ్ళకుఁ గాశీనగరమునుఁ జేరిరి. వారు [illegible]
నగరపు పొలిమేరకుఁ జేరువేళకు రాత్రి రెండు జాములైనది. [illegible]
ద్వారములు మూసి యుండును. ఆ యర్ధరాత్రమునందు నగర ప్రవే[illegible]
నకు వీలులేదు. వారి నెలనాళ్ళ ప్రయాణము చేసిన సమయములో [illegible]
రనుభవించిన యిక్కట్టులు మఱల నీయొక్క రాత్రియందే అన్నియు [illegible]
సమీపించునా యన్నంత భయము వారికి వేసినది. తత్పూర్వము [illegible]
దినములా శ్మశానమున రక్షగా నుండుట, కొన్నాళ్లు వింధ్యపర్వతము[illegible]
ప్రయాణము చేయుట, ఆ ప్రదేశమును వెదకి కనుగొనుటకుఁ గొన్నా[illegible]
పట్టుట, ఈ ప్రయాణము కొన్నాళ్ళు, వారు నల్వురునుఁ టిక్కి [illegible]
ములై యున్నారు. వారి స్వభావములోనున్న తీవ్రత్వ మొక్క[illegible]
మొక్కవోనిదిగా నున్నది. పూర్వము పదిమంది వచ్చి వారి నెదిరించి[illegible]
వారిని పదిమందిని వీరు నల్వురును సులభముగా ఖడ్గములతో [illegible]
యుందురు. ఇప్పుడు నల్వురకు నల్వురు వచ్చినచో వారు తట్టుకొ[illegible]
గలరా? ఇంతకు వారిని మనుష్యులైనవారు వచ్చి యెదిరింతు[illegible]
సందేహము లేదు. ప్రొద్దు గ్రుంకినంతనే యిన్నాళ్ళను వారు నడచి[illegible]
మేర వారి చుట్టునుఁ దోడేళ్ళను, నక్కలు సంచరించుచునే యుం[illegible]
పగలు వానిపొడ కన్పించుటలేదు. రాత్రులందు నిద్ర పోవలయునన్న[illegible]
వారికి భయము వేసినది. ఇద్దఱు మేల్కొనియున్నను వీని నెవరో ద్రొ[illegible]
లించుక పోదురన్న భయము. అందుచేత వారు పవళ్ళ నిద్రించు[illegible]
రాత్రులందుఁ బ్రయాణము చేయుటయుఁ జేసిరి. ఆ కారణముననే [illegible]
నగరపుఁ బొలిమేర చేరునప్పటికి యర్థరాత్రమగుట. వారి కెట్లు తెల్ల[illegible]
వలయును? వారు నడచుచుండినఁగాని వారికి నిద్రరాకుండ నుండు[illegible]
నడువవలసిన ప్రదేశము లేదు. తెల్లవారువఱకు మహానగరము చు[illegible]
తిరిగి వచ్చినచో నెట్లుండును? వా రట్లే నిర్ణయించిరి. అందులో వా[illegible]
డిట్లనెను. 'దీనియం దేదైన దోషమున్నచో నా దోషము కాశీనగర[illegible]
సరములయందు పుంజీభవించియున్నది. నన్నడిగినచోఁ జెల్ల [illegible]
మనము వచ్చిన మార్గమునందే వెనుకకుఁ దిరిగిపోయి తెల్లవారిన [illegible]

[illegible] నగర ప్రవేశము సేయుదము. ఈ మహానగరము చుట్టును, ఈ
[illegible]సౌధము చుట్టును, రెండువైపుల గంగానది నంటుకొన్నంత మేర నేమి
[illegible]న్నదో, ఏ విరోధులున్నారో మనకుఁ దెలియదు. మన మీ ప్రయాణము
[illegible]న సమయములో మన వెంటబడి వచ్చుచున్న తోడేళ్ళను చూచితిమి.
[illegible]ముకములను చూచితిమి. ఒక కాలసర్పము మనల వెన్నంటుకొని వచ్చు
[illegible]న్నట్లు మనకు తెలియును. దూరముగా నెవడో పురుషుడు మనముందు
[illegible]చుచున్నట్లు మనకు తెలియును. అతని నాగుమని పలుసార్లు పిలిచితిమి.
[illegible] డాగలేదు. ఆ పాము మన వెంట వచ్చుచుండుటయేకాని మనల
[illegible]మియుఁ జేయలేదు. మనుజులను చూచి పాఱిపోవలసిన నక్కలును,
[illegible]డేళ్ళను మనయందుఁ బద్ధానురాగులవలె వచ్చుచునే యున్నవి. ఇది
[illegible]ంతయు మనము మోసుకొని వచ్చుచున్న దుబ్బులయందు, దుంపల
[illegible]ందు గల ప్రేమమేకాని మన యందలి ప్రేమ కాదు. వానికి మనలను
[illegible]చినచో భయము. మనము కత్తులతో నరకుదుమని. నిజముగా నా పది
[illegible]డేళ్ళను నక్కలును మనమీద నొక్కసారి పడినచో మనము వాని నేమి
[illegible]యగలుగుదుము? మానవులకు సంఘీభావజ్ఞానము కలిగినట్లు జంతువు
[illegible] లేదు కనుక మనము సురక్షితముగా వచ్చితిమి. ఇవి తోడేళ్ళను
[illegible]క్కలును గనుక సరిపోయినది. రేచుకుక్కలైనచో నవి మనల వింత
[illegible]వ్వ రానీయవు". అనగా తక్కిన ముగ్వురిలో నొకడు "బిగ్గరగా నన
[illegible]ము. ఆ దూరమున నడచుచున్న పురుషుడు వినునేమో! విని రేచుకుక్క
[illegible]ఁ బంపునేమో! అపుడు పరాశరశాస్త్రిగారికి మనము చేయుచున్న
[illegible]పకారము వ్యర్థమగును." అనెను. మఱియొకఁ డిట్లనెను. "వాఁడు
[illegible]క్కలకు గురువు. తోడేళ్ళకు స్నేహితుఁడు. రేచుకుక్కలకు వానికి
[illegible]బంధము లేదు. ఓయీ! రేచుకుక్కలనగా నేమి? వానికి స్వపర
[illegible]ము లేదు. అవి మనలను తిన్నచో వానినిఁగూడ దినును. పది రేచు
[illegible]క్కలే మన వెంట వచ్చినచో మన కింత యలసటయే లేదు. అవి
[illegible]వలను తినును. ఈ తోడేళ్ళను తినును. ఈ నక్కలను తినును. ఆ
[illegible]ప్పమును తినును. ఆ మనుజునికూడ వెన్నాడి తినును. వాని యాకలి
[illegible]ంతయని చెప్పుటకు వీలులేదు. ఒక రేచుకుక్కనుఁ బట్టుకొనుము.

దాని గొంతుకలో నొక గొట్టము పెట్టి యొక మహారణ్యములోని
జంతువులను చంపి ఆ సర్వరక్తము దాని గొంతులో బోయుము.
మంతయు త్రాగిన తరువాత నది యేమనునో తెలియునా ? ఇంకొక
ణ్యము లేదా ? ఆ యరణ్యములోని జంతువులనుఁగూడ చంపి యా
మునుఁగూడ నా గొంతులోఁ బోయుమనును. రేచుకుక్క యనగా
అనగా వామనుడు "ఓయీ ! రేచుకుక్కలు గుంపులు గుంపులుగాఁ ది
గాని యొకడొక్కడు తిరుగవు. నీవు రేచుకుక్కను పట్టుకొనలేవు.
నోరు తెరువలేవు. అది దాని నోటిలో గొట్టము పెట్టనీయదు. అడ
నున్న సర్వ జంతువులను చంపువఱకది యాగదు. తెలిసినదా' య
ఆ పూర్వుడు మఱల నిట్లనెను. "ఓయీ ! యడవిలోని రేచుకుక్క
పట్టుకొనుట కష్టమే. కాని రేచుకుక్కలకు చెందిన యొక జాతి క
రేచుకుక్కలకు నూరకుక్కలకు నెప్పుడో సంబంధము కలిగి
జాతికుక్క పుట్టును. ఊరకుక్క యాడుది. రేచుకుక్క మగది.
కుక్కల గుంపులలోనుండి యొక కుక్క విడివడి యడవులకు సమీ
పందున్న పల్లెలలో నట్టి సంఘటనము జరుగును. ఆ యూరకుక్క పి
లను బెట్టును. నాలుగైదు పిల్లలను పెట్టును. అవి యన్నియు బ్రతు
ఒకటి బ్రదుకును. ఇట్టి కుక్కలు చాల చెదురుగా నుండును. అది
టకు నూరకుక్క. స్వభావముచేత రేచుకుక్క. వేటకాండ్రు దాని నుప
గించుకొందురు. దాని స్వభావమే చిత్రము. దానికి కోపము పచ్చి
రాలేదో నీకుఁ దెలియదు. అది దారిలోఁ బండుకొని యుండును. నీ
సామాన్యపు కుక్క యనుకొని దానిని ఛీ పొమ్మని యదిలింతువు.
దారినుండి లేచిపోవును. కాని నీ వెంటనే వచ్చుచుండును. ఎక్క
దానికి వీలైన ప్రదేశమునందు నిన్నుఁ బట్టికొని యది నీ ప్రాణ
పోవువఱకు నిన్ను వదలదు. రేచుకుక్కలు పులినిఁ బట్టికొనును.
యాకాశములో మూడు నాలుగు గజముల యెత్తెగురుచు గెంతుచు
వేగముతో నడవిలోఁ బరుగెత్తుచుండును. ఆ వేగములో నా యెగురు
నా క్రిందఁ బడుటలో దానిని పట్టుకొనిన కుక్కలు కొన్ని చావవల

గాని పట్టు వదలవు. రేచుకుక్క యనగా నది. దానికిఁ బుట్టిన ఈ యూర కుక్క సరిగా నట్టిదే రేచుకుక్కకుఁ దెలివి యుండదు. దీనికిఁ దెలివి యుండును. ఇంతే భేదము."

౧౬

చిత్రశిఖండి వచ్చెను. రాణియుఁ బరాశరశాస్త్రియు నిద్దఱు కూర్చుండిరి. చిత్రశిఖండి జరిగినదంతయుఁ జెప్పెను. వారిద్దఱును నివ్వెరపోయిరో పోలేదో తెలియలేదు ? వారిట్లే వేదమరీచి నటించునని యిదివఱ కనుకొని తాను చెప్పగా మనమనుకొన్నట్లే జరిగినదని వారనుకొన్నట్లు వారి మొగములలోఁ గనిపించినదా ? తెలియదు. వారు చిత్రశిఖండితో మఱల నేమియు ననలేదు. చిత్రశిఖండియే యిట్లనెను. "రాణిగారు నన్ను వివాహమునకుఁ బిలిచిరమ్మని పంపితిరి. లగ్న మిప్పుడని చెప్పలేదు. ఆమె నన్నడుగలేదు; గనుక సరిపోయినది. అడిగినచో నేనేమి యైయుండెడి వాడను. అనగాఁ బరాశరశాస్త్రి 'యోయీ ! యువరాజునకు వివాహము జరుగుచున్నదనగా వేదమరీచికి నంత దుఃఖ మెందుకయ్యా ! ఆమె యంత దుఃఖపడుచున్నదని నీకుఁ దెలిసినది. కనుక సరిపోయినది. మఱి యింకొకరికిఁ దెలిసినచో మన మర్యాద యేమగును ? ఈ సంగతి తెలియఁదగిన వాఁడవు నీవు దప్ప మఱి యింకెవ్వరు ? ఆమె నీకుఁ బట్టపగలు దర్శన మేల యీయలేదు ? అర్ధరాత్రమున నీవున్నచోటి కెందుకు వచ్చెను ? నీ వేమి వార్త తెచ్చితివో తెలియదు. ఎట్టి వార్తయో తెలియదు. నలుగు రున్నప్పుడు నీవీ వార్త యామెతోఁ జెప్పితి వనుకొందము. ఆమె యంతటి దుఃఖితురాలయ్యెడిదికదా ! శిశునాగునకు వివాహమగుచున్న దనగా నామె యంత దుఃఖించినచో యచట నున్నవా రందఱు జేమను కొందురు ? కనుక నీవు తీసుకొని వెళ్ళిన వార్తా స్వరూప మామెకుఁ దెలియదు కనుక తెలియని వార్త యిట్టిదని నిర్ణయించుటకు వీలులేదుకనుక నా వార్త యొకవేళ చెడ్డది యైనచోఁ దనకు మర్మఘాతియైనచో నలు

పురిలోఁ దానట్లగుట విపరీతముగాఁ గనిపించును గావున నర్ధరాత్రమున నీ వద్దకు వచ్చెను. ఆమె పడ్డ యనుమానము నిజమైనది. ఆమె యా మాట విని యట్లయినదని నీకుఁ దప్ప మఱి యెవ్వరికిఁ దెలియదు. నీవు మాతోఁ జెప్ప వచ్చును. ఆమె అంతటి దుఃఖములో నుండి మఱచిపోయినదిగాని లేనిచో నీతో నిట్లు చెప్పెడిది. "ఓయీ! చిత్రశిఖండీ! నే నిట్లయితినని చంద్రమతీదేవితోఁ జెప్పకుము. పరాశరశాస్త్రితోఁ జెప్పకుము.' అని." అనగాఁ జిత్రశిఖండి "శాస్త్రిగారూ, మిమ్మామె యెఱుఁగనే యెఱుగదు కదా! మీతోఁ జెప్పవద్దని యెట్లు చెప్పును?' అనగాఁ బరాశరశాస్త్రి నవ్వి చిత్రశిఖండీ! నామాట వినుము. నే నీ వ్యవహారములోనికి దిగుటకు హేతువు నీవు. రాజకుమారుఁ డేదియో యాపదలో నిరుకుకొన్నాడని గుర్తుపట్టినది నీవు. నిన్నుఁబట్టి నే నిందులోనికి దిగితిని. నీ నుండియు దాచవలసిన వ్యవహార మేమియు నిచట లేదు. ఎప్పుడు నీ సాహాయ్యము కావలయునో యప్పుడు నేను ని న్నర్థింతును. నీవు లేకుండ నే నొక్కఁడును జేయగల పని యిది కానేకాదు. ఇంతటి రహస్యమునకు నిన్నుఁ బంపించితిని. తెలిసినదా! అనవసరముగాఁ గోపమును పెట్టుకోకుము. నా పేరు నీవు వేదమరీచితోఁ జెప్పితివి. అందుచేత నా పేరామెకుఁ దెలియును. తెలిసినదా?" యనగాఁ జిత్రశిఖండి నివ్వెఱపోయెను. 'స్వామీ! రాజవంశ మేదో యాపదలో నున్నదనియు నది భౌమము దివ్యము కాని నడిమి మేరలోనున్న వ్యవహారమనియు నచ్చముగా భౌమములైన మా శక్తులు దీనికిఁ జాలవనియు దివ్యమైన శక్తులు గలతమరే దీనిని సాధింప గలరనియు మిమ్ము నేను వచ్చి యర్థించితిని. అర్థించినందుకు నే నిపుడు విచారించుటలేదు. ఈ పరమ రహస్యములన్నియు నాకు మీరు చెప్పుట లేదని నా మనస్సులోఁ గొన్ని యూహలు వచ్చినమాట నిజమే. ఆ సంగతి మీకుఁ దెలిసెను. మీ రచ్చట నామెతోఁ జెప్పితినని మీకుఁ దెలిసెను. ఇట్టి దివ్యశక్తులు గలవారు కనుకనే మీరీ యాపదఁ గడువఁ బెట్టఁ గలరనియు, నోపి శుభంబైన దాని నొడఁ గూర్పగలరనియు నా యాశ. నే నింక సందేహపడను. కాని వేదమరీచి యువరాజుగారియొక్క వివాహ

వార్త విని యెందు కట్లుండిపోయినది? నాకుఁ దెలియలేదు." అనగాఁ బరాశరశాస్త్రి "ఆమె దుఃఖమునుండి తెప్పరిల్లు వఱకు నీ విచట నుండ లేదు. నీవు రాజభృత్యుడవు. రాజవంశీయులు దుఃఖించుచోట సుఖించుచోట యథార్థమైన రాజభృత్యుడు నిలువడు. అందుచేత నీవు వచ్చితివి. ఎట్లును వచ్చితిమిగదాయని దారిఁ బట్టితివి. ఓయి చిత్రశిఖండీ? నీ యౌదాత్త్య మిచ్చటనే యున్నది. రాజుగాని రాణిగాని యువరాజుగాని రాజ దుహితలుగాని దుఃఖించుచుండగా నందుండరాదన్న ధర్మము తెలిసిన రాజ సేవకు లెంతమంది యుందురు? నీ రాజసేవక లక్షణ మట్టిది. కనుకనే నేను నీ ధైర్యము చూచికొని యిందులోనికి దిగితిని. వేదమరీచి యట్లెందుకు దుఃఖించినదని నీవు నన్ను ప్రశ్నించుచుంటివి. అట్లు ప్రశ్నించెడివాడు నీవంటి వాఁడేయగును. ఇంకొకడు ప్రశ్నించడు. ఎందుకు దుఃఖించెనో వానికి వెంటనే తెలిసిపోవును. నీకుఁ దెలియలేదనఁగా నీ జన్మలోని యౌదాత్త్యమట్టిది. నీ మనసులోని యౌదార్య మట్టిది. ఇపుడు యువరాజు వివాహము చేయవలయును. వధువు వచ్చి కోటలో నున్నది. ప్రతిక్షణ ప్రతీక్షపరాయణురాలుగా నున్నది. ఆమె వచ్చి ఇరువది దినములైనది. నే నామె వద్దకుఁ బోలేదు. మాటాడలేదు. నీవు వచ్చిన తరువాతఁగాని నేను మాటాడుటకు వీలులేదు. ఆమె కిచట నన్ని సదుపాయములు జరుగుచున్నవి. రాణిగారు ముప్పొద్దులు పోయి కన్నబిడ్డను చూచినట్లు చూచుచున్నది. ఓయి చిత్రశిఖండీ! ఆమె యువరాజ వధువు. లోకోత్తర సౌందర్యవతి. నీ వామెను చూడలేదు. ఆమె సౌందర్య మిట్టిదని చెప్పుటకు వీలులేదు. పూర్వ మామె చిత్రము చూచిన యువరాజున కామె మహా సౌందర్యవతియని తెలియును. ఆయన యువకుడు. తన్ను పెండ్లాడుటకు రాజకుమార్తె వచ్చి తన కోటలో నున్నది. ఆమెను తాను చూడవలయునన్నచో నభ్యంతర మేమియు నుండదు. అభ్యంతరములున్నను వానినిఁ దొలగించుకొని దొంగచాటుగా నామెనుఁ జూచుటకు యువకుఁడైన యెట్టివాడైనను ప్రయత్నము చేయును. యువరాజీవిషయములోఁ జేయుచున్న ప్రయత్నమే లేదు. ఆమెను చూడవలయునన్న కోర్కెయే లేదు'

ఇది యాశ్చర్యకరమైన విషయము కదా!" అనగాఁ జిత్రశిఖండి మఱి వివాహము చేసికోననునేమో! యనగాఁ బరాశరశాస్త్రి చేసుకొందునని వాగ్దాన మిచ్చినాఁ డనెను. చిత్రశిఖండి 'యెందు కిచ్చెను? తాను ప్రేమించని స్త్రీని తా నెందుకు వివాహ మాడవలయును'. అనగాఁ బరాశరశాస్త్రి "సరేనయ్యా! తాను ప్రేమించలేదు. తన్నుఁ బ్రేమించి మూఁడువందల యామడల దూరమునందుండి యొక రాజకుమార్తె వచ్చెను. ఆమె నెవడు తిరస్కరించును?' అనగాఁ జిత్రశిఖండి 'ఆమెనుఁ జూడవలయునని యెవ డారాటపడఁడు?' అనగాఁ బరాశరశాస్త్రి "అతడు వివాహము చేసుకొనునని తెలియగా నొక స్త్రీ యంత దుఃఖించినా అతఁ డారాటపడడు" అనెను. చిత్రశిఖండి నివ్వెఱపోయెను.

౧౩

పరాశరశాస్త్రి పంకజావిల్లి వద్దకు వెళ్లెను. "అమ్మా! మీరు వచ్చి నెలనాళ్ళయినది. ఇంతవఱకు మీ దర్శనమే చేయలేదు నేను. మేము మీ యాశ్రితులము. తమరు రేపు రాణీ గాఁబోవుచున్నారు. మీ దయ సంపాదించుట మా జీవితములోఁ బ్రధానమైన విషయము. ఇన్నాళ్ళు తమ దర్శనము చేయనందులకు నన్ను మన్నించవలయును" అని పరాశరశాస్త్రి యొక పీఠముమీద నాసీనుఁ డయ్యెను. పంకజావిల్లి యాయనవంక పొలిమేర దగ్గఱ తొలుతఁ జూచినప్పు డెట్లు చూచెనో అట్లే చూచెను. పరాశరశాస్త్రి గుర్తు పట్టెను. అత్తగారి చరణములకు నమస్కరించి వృద్ధ క్షత్రియ స్త్రీలకు నమస్కారముచేసి అప్పుడు పంకజావిల్లి తనవంకఁ దిరిగి నిలుచుండెను. ఆమె చేతులు నమస్కారము చేయుటకు జోడించి యుండలేదు. చేయఁబోవుచున్నట్లు నుండలేదు. వృద్ధ స్త్రీలకు నమస్కరించి యా నమస్కారము చేసినప్పటి జోడింపు వదలఁబోవుచుఁ దనకు నమస్కారము చేయ వలయునా? వలదా? యన్న స్థితిలో నా చేతులు యుంచుట

జరిగినది. అత్తగారికి నమస్కరించినపుడు కన్నులలో భక్తి యున్నదేమో తెలియదు. వృద్ధ స్త్రీలకు నమస్కరించినపుడు కన్నులలోఁ గొంత గౌరవమున్నట్లు కనిపించినది. తనవంకఁ జూచినపుడు గౌరవము లేదు. భక్తి లేదు. భయములేదు. ప్రేమ లేదు. ఏదో యొకానొక యాశారేఖ కనిపించు చుండెను. తా నేదో యొక విచిత్రమైన పరిస్థితులలో నున్నట్లునుఁ దన్నా పరిస్థితులలోనుండి రక్షించువా రెవరా యనుకొనుచున్నట్లును తన్ను జూచినంతనే తానా యాధార హేతువైన పురుషుడు కాదగునా యన్న యాశాంకురము వంకజావిల్లి కనులలోఁ గనిపించెను. ఇప్పుడును సరిగా నామె యట్లే నిలుచుండెను. తాను కనిపించినంతనే వంకజావిల్లి లేచి నిలుచుండెను. ఆ చేతు లట్లే పెట్టెను. ఆ నిలుచున్న వైఖరి యట్లే యుండెను. ఆ కన్నులలోని ప్రతీక్షాభావము మఱల నిప్పుడు తెచ్చికొన్నదా? నెలనాళ్ళనుండి యా భావ మాలోచనములయందట్లే మిగిలియున్నదా? అత్తగారు ముప్ప్రొద్దుల వచ్చుచున్నది. కడుపున గన్న బిడ్డనువలెఁ జూచుచున్నది. ఇంకను పెండ్లి కాకపోయినను యువరాజు భార్యకే మర్యాదలు జరుగవలయునో యా మర్యాదలన్నియు వంకజావిల్లికి జరిపింపఁబడుచున్నవి. ఆమె కనుసన్నల ననుసరించి యామె సర్వ వాంఛలును కొనసాగింపఁబడు చున్నవి. ఆమె తన భర్త కాఁబోవువానిని చూడవలయునని యడుగలేదు. ఆమె యడిగినచోఁ జంద్రమతీదేవి యువరాజు నామెవద్దకుఁ బంపించి యుండెడిదే. ఇంత ప్రేమగానున్నను వంకజావిల్లి యత్తగారిని నమ్ముటలేదు. ఒక్క కుటిలమైన రహస్యమైన వ్యూహములోఁ దాను తగుల్కొన్నాననియు, యా వ్యూహములోని బహ్వాంశములలోఁ దన యత్తగా రొక్కర్తుక యనియు నామె యూహ. అట్లే పరాశరశాస్త్రియు కావచ్చును. ఇతఁడు కాదేమో యన్న యాశ. ఇట్టి స్థితిలో వంకజావిల్లి యున్నది. నిస్సహాయురాలు. ఆమె స్థితి పరమ దుర్భరముగా నున్నది. ఆ దుర్భరత్వముయొక్క లక్షణ మిట్టిదని చెప్పుటకు వీలులేదు.

పరాశరశాస్త్రి యా చిన్నరాణినిఁ గూర్చుండ నియమించెను. ఆమె కూర్చుండెను. అతఁ డిట్లనెను. "అమ్మా! నీది యొక విచిత్రమైన

భాగధేయము. ఏ గురువు మిమ్ము మా పొలిమేరవద్దకుఁ దీసుకొనివచ్చె
వాడు తిరిగి రాలేదు. అతడు మీతో గలిసి యీ రాజనగరమునుఁ ప్ర
శింప నెంచినాడు. వాడు మీతోఁబాటు వచ్చినచో నీ జీవితము మఱియు
గ్లిష్టసమస్య యైపోయెడిది. నేను వానిని రానీయలేదు. వాఁడు గురువు
నీ తండ్రి నగరమునందు నెలకొనెను. నీ తండ్రిని మంత్రులనుఁ దక్క
రందఱనుఁ దనకు దాసులుగాఁ జేసుకొనెను. వాడు గీసినది గీత. వ్రా
నది వ్రాతగా వాడు వ్యవహరించెను. నీవు వాని కెదురు తిరిగితివి.
మియుఁ జేయలేకపోయెను. నీ తండ్రి మాటపడ నీవు వినలేదు.
సతని కధికారము లేకపోయెను. నీ విచ్చటికి వచ్చితివి. ఇచ్చటికి బయ
దేరుటకుఁ బూర్వము నాలుగు దినములవఱకు నీ వంగీకరించనే
నీ వెంత బాధపడితివనగా నీకు నంతఃపురములో నిద్రయే పట్టలేదు. కొ
రాత్రులు నీవు నిద్రలేకుండ గడపితివి. ఆనాఁ డుద్యానవనములోఁ బ
టివి. నీకుఁ దెలియకుండ నీకు నిదుర వచ్చెను. నిదుర మేల్కాం
మేల్కన్నంతనే నీ గర్భగోళమునం దేదో నీకు బరువుగాఁ దో
ఏదో సన్నని త్రాడు వంద చుట్లు చుట్టికొని నీ కడుపులో నున్నట్లు
భాసించెను. నీ మనస్సు నీ స్వాధీనములో నున్నది. నీ యూహ
తొల్లిటివలెనో యున్నవి. కాని యప్పటినుండి నీవు నీ తండ్రియు
గురువును జెప్పిన మాటలను గాదనలేకపోయితివి. వారు నిన్ను కాశీ
యువరాజునకు భార్యనుఁ జేయుదుమనిరి. నీ కిష్టములేదు. నీవు మాట
లేదు. ఈ కథయంతయు విపరీతముగా జరిగెను. నిన్ను బయలుదే
దీసిరి. నీయంతట నీవైనచో విసము త్రావి చచ్చెడిదానవు. కాని బయ
దేరితివి. నీ జగన్మోహనమైన సౌందర్యమునకు, నీకు గల స్వాతంత్ర్య
నకు, నీకుఁగల తుచ్ఛ భావములయందలి ద్వేషమునకు, నీకుఁగల జ్ఞాన
నకు, నా గురు వెవడో మాయావి, నాస్తికుడు, దుర్జనుడు, నా తం
వీని వలలో పడిపోయినాఁడన్న యభిజ్ఞ చెడిపోకుండ పట్టికొని రాఁగ
నంత విస్పష్టమైన జ్ఞాన తరంగము నీ మనస్సులో నిలచియున్నది. అ
నీకు భగవంతుఁ డిట్లు వ్రాసినాఁడు. తల్లీ ! కాలము చమత్కారమై

ంటి స్త్రీని పూర్వయుగములలో భగవంతుఁడు సృష్టించియున్నచో
కు యోగ్యుడైన పురుషునిఁగూడ సృష్టించియుండెడివాడు. ఒక పరమే
శ్వర భావసహితమైన, పరమ ధర్మానుష్ఠాన యోగ్యమైన, యధర్మ విధ్వం
సకమైన, ధర్మ ప్రతిష్ఠాపనా పరాయణమైన యొక సంతానము మీ సంయో
గము వలనఁ గలిగియుండెడిది. శకుంతలా దుష్యంతుల సమాగమము
వలన భరతు డుదయించునట్లు. కాలము మారినది. నీవంటి పరమోత్తము
రాలైన స్త్రీని బ్రహ్మ సృష్టించకుండ నుండలేడు. అట్లే పరమోత్తముడైన
పురుషునిగూడ సృష్టించును. అట్టి యిద్దఱను దంపతులుగా చేయుట ఈ
యుగమునందు బ్రహ్మ శక్తి కతీతమైన విషయము. కాని నిన్నుఁగూర్చి
నీవెక్కువ దిగులు పడనక్కఱలేదు. నే నున్నాను. నీ కాపద రాని
యను. నీ బ్రతుకు వృథా పఱచను. కాని నా చేతనైనది స్వల్పమైనది.
అంతకు నేనుఁ బ్రయత్నింతును. నీతో నొక్కమాట చెప్పవలయును.
ఇల్లీ లోకమునందు జనులందఱు నున్నారు. అందఱును శరీరధారులు.
శరీరము వేఱు. లోనున్న జీవుడు వేఱు. ఎప్పుడో తజ్జీవ సంస్కారాను
రూపమైన శరీరము రెంటికి యోగ్యమైన భాగధేయములను గలుగు
చుండును. ఒకడు పరమ సౌందర్యవంతుడు. వాని భార్య కురూపి యగును.
ఒకడు గాయకుడు. వాని భార్య కంఠస్వరము గార్దభస్వరము. భర్త విద్యా
వంతుడు. భార్య వట్టి పశువు. భార్య అట్టిది కావచ్చును. భర్త యిట్టివాడు
కావచ్చును. ఇది కలికాల లక్షణము. రాముఁ డున్నప్పుడు సీత యున్నది.
నలు డున్నప్పుడు దమయంతి యున్నది. సత్యవంతుఁ డున్నప్పుడు సావిత్రీ
యున్నది. రుక్మిణీదేవి యున్నప్పుడు కృష్ణుఁ డున్నాడు. సుభద్రార్జును లేక
కాలమందు జన్మించిరి. ఇప్పుడట్లు జరుగదు. కలియుగము ప్రవేశించి
యిదునొకండు వందల యేండ్లు జరిగినది. కొన్ని లక్షల సంవత్సరములు
జరుగవలయును. అప్పటి కెట్లుండునో తెలియదు. ఒక్కటి మాత్రము
చెప్పగలము. నీవంటి స్త్రీలు ధారుణిలో జన్మింపరు. నావంటివా రుండరు.
నావంటివా రున్నారన్నచో విశ్వసించెడివారే యుండరు. నీ యీ స్థితి నా
కెట్లు తెలియును ? అంతయునుఁ గన్నులతో చూచినట్లు చెప్పుచుంటిని
కదా ! ఎట్లు చెప్పగలుగుచున్నాను ? నేను మంత్రానుష్ఠాన పరుఁడను. ఆ

మంత్రాధి దేవతలు నాకు సర్వమును విశదీకరింతురు. మంత్రము
వని, తదధిదేవత లుందురని, లౌకికము కాని యొక స్థితి యున్న
భూత ప్రేత పిశాచము లున్నవని, మనుష్య శక్తి కతీతములైన క్రి
లును క్రియా పరిణామములును సంభవించునని, కలి పోను పోను
సించదు. పాంచభౌతికమైన విషయములకంటె భిన్నములైనవి, యతీత
లైనవియు నుండుననియు వానివలన వచ్చిన యాపదలు మంత్రశ
ద్వారా నివారింపబడఁ గలవనియు వారు విశ్వసింపరు. అందుచేతఁ ప్ర
త్నము చేయరు. చేసిన వారిని విశ్వసించిన వారిని మూర్ఖులందురు.
విశ్వాసము కలవారందురు. అని యిట్టి యాపదల ననుభవింతురు.
భూత మావేశించును. పిశాచము పట్టుకొనును. వైద్యుడు వచ్చి
బరీక్షించును. రోగమే యుండదు. నాడీపరీక్ష తెలియని వైద్యులు
దురు. నాడీ పరీక్ష తెలిసినచో భూత నాడి యని యాడుచుండును.
విష్టుని నాడియొక్క లక్షణము వేరు. వారి కది తెలియదు. వీడు
లేదనును. వానిని మృత్యువు గ్రసించును. తమ మానవ జ్ఞానము
జ్ఞానమునకు దాటిన విషయ మందురు. అవి వానికి దాటిన విషయ
లున్నవని యంగీకరింపరు. ఎప్పుడో పుట్టబోవువారి మాట మనకెందుక
ఇప్పటి నీ స్థితి యెట్లున్నదనగా సామాన్యమైన రాచకూతురువలె నటిం
చున్నావు. అత్తగారన్నచో గౌరవమున్నది. ఎవరియం దెట్లు ప్రవర్తి
వలయునో యట్లు ప్రవర్తింతువు. మనస్సులో నీ వివాహము నీ కేమి
నిష్టములేదు. ఇష్టము లేదని నోటితో ననలేవు. వివాహ విషయ
మాత్రము నీ శరీరము నీ యదుపులో లేదు. నీకు వివాహ మగును.
సంతానము కలుగును. అంతవరకు నిస్సంశయము. నీవు నీ భర్త
ప్రేమింతువో, అతఁడు నిన్ను ప్రేమించునో యెవ్వరికిని తెలియని
యము. ఈ మాటలు నీతోఁ జెప్పుటకే వచ్చితిని. వివాహము జరుగు
ఇది తప్పదు గనుక నీవు మనస్సును కష్టపెట్టుకొనకుము. ఏది
జరుగునో అది యట్లు జరుగును. పరమేశ్వరుఁ డది యట్లు జరుగవల
నని వ్రాసియున్నాడు. దానిఁ గూర్చి మన మేమియుఁ జేయలేము."

అంత వంకజాబిల్లి చేతులు కనులమీఁద నుంచికొని యేడువ నారంభించెను. ఏడ్చుచుండెను. పరాశరశాస్త్రి యామె నోదార్చలేదు. ఎదురుగా నట్లే నిలుచుండెను. కొంతసేపైనతరువాత నామె కనులమీఁదినుండి చేతులు తీసివేసి కన్నీళ్ళు తుడిచికొనెను. పరాశరశాస్త్రి యిట్లనెను. "అమ్మా ! నీ వేడువవలయునని నెలా పది దినములనుండి కోరుచుంటిని. ఏడుపు వచ్చుచు నుండెను. బయటకురాదు. ఈ బాధ యిన్నాళ్ళు పడితివి. ఎవరిని చూచి యేడ్తువు ? ఎవరిని చూచి యేడ్చినచో మన దుఃఖ మపనయించునో వారు నీ కింతవఱకుఁ గనిపించలేదు. నేను కనిపించితిని. నేను కనిపించుట కాదు. నన్నుజూచి యేడ్వవచ్చునని నీకు బోధించితిని. నీ దుఃఖము వెలికి వచ్చెను. నేను దీనినే వాంఛించితిని. యువరాజుతో వివాహము జరుగకముందు నీ యీ గుండె బరువు దిగవలయును. ఆ గుండె బరువుతో నీవు వివాహమాడినచో నతనియందు సంతానము కన్నచో కలిగెడి సంతానము తా నెట్టిదగునో ? ఇప్పుడు కలిగెడి సంతానముకూడ విలక్షణమైనదే యగును. కాని అంత ముంచుకొనిరాదు. అని యనుకొనుచున్నాను. ఓ తల్లీ ! నీ సౌందర్యమేమి ? నీ గర్భమునం దా దుష్టుడు ప్రవేశపెట్టిన ధూమరజ్జు సంతానమేమి ? నీవు నిదురపోవుచుండగా నిన్నింకొక రీతిగా తనవైపునకు త్రిప్పుకోలేనివాఁడై వాడు నీ గర్భమునం దొక నాస్తిక ధూమరేఖా రజ్జు సంతానమును ప్రవేశ పెట్టినాడు. నీ కా సంగతి తెలియదు. నిదుర లేచిన తరువాత నీకు వానిని గాదను శక్తి పోయినది. అనగా వాడు నిన్ను శరీరమునందు బంధించినాడు. నీ మనస్సునకు, నీ శరీరముమీద నధికారము లేకుండఁ జేసినాడు నీ మనస్స్వాతంత్ర్యము నపహరింపలేక పోయినాడు. నీ తండ్రియొక్కయు, నీ భర్తయొక్కయు మనస్స్వాతంత్ర్యములనుకూడ హరించినాడు. వారి జీవులకంటె నీ జీవుఁ డుత్తముడు. అధిక స్వచ్ఛత కలవాడు. ఎక్కువ వెలుగు కలవాడు. అందుచే నీ మనస్సు వానికి స్వాధీనము కాలేదు. కాకపోవుట వలన నొక లాభమున్నది. నీ సంతానము వా డనుకొన్నంత తుచ్ఛమైనది కాదు. నీకు కుమారుఁ డుదయించును. వానికి కుమారు డుదయించును. ఆ మనుమనికి కొడుకును, మనుమడు నుందురు. ఇట్లు పది తరములు

సాగును. పదిమందియు విచిత్రమైన మనోలక్షణములు కలిగియుందురు.
రెండు మూడు తరములవఱకు నష్టములేదు. తరువాతివారు నాస్తికు లగు
దురు. నాస్తికులైనను నీ యీ మనోలక్షణముచేత వారి నాస్తికత్వము
నీ గురువు వాంఛించిన నాస్తికత్వముకాదు. వాఁడు వాంఛించినది యొకటి.
జరిగెడు పరిణామ మొకటి. వాని పని సగముమేర ఫలించును. వైదిక
మతమునకు వాడు విరోధి. వైదిక కర్మమునకు వాడు విరోధి. ఆ విరో
ధము మాత్రము సాగును. వాఁ డాత్మ లక్షణములను నిర్మూలించలేడు.
దయ, అహింస, శమదమములు, వైరాగ్యము మొదలైన యాత్మ లక్షణ
ములను వాడు చెఱపలేక పోవుచున్నాడు. దానికిఁ గారణము నీ మనస్సం
చ్ఛృత. నీ జీవసంస్కార విశేషము. శ్రౌత కర్మాభిరతి, వేద కర్మాభిమా
నము, నివి తత్సాధకములైన బహిరంగములు. వానిని వాడు నీ గర్భ
కోశమునందు తద్దుష్టధూమమును వ్యాపింపఁజేసి నీ సంతానమునందు
లోపించెడునట్లు చేసినాడు. ఇది జరిగినపని. నీవు భగవంతుని ధ్యానిం
చుండుము. కృష్ణధ్యానము చేయకుము. శివధ్యానము చేయుము. కృష్ణుఁడు
నిన్ను రక్షించలేడు. నీ స్థితి కృష్ణశక్తి కలితమైనది. సంసార దుః
నిమగ్నులు కృష్ణుని ధ్యానించవలయును. జ్ఞానమును కోరినవారు సంతా
పము నుండి విముక్తి పొందదలచినవారు శివధ్యానము చేయవలయును.
నీ శరీరముమీద నీ కధికారము లేకుండ చేయఁబడినది. నీ మనస్సుమీద
నీకు గల నధికారము నెవ్వడు నపహరించలేడు. అందుచేత నీవు శివు
నారాధింపుము. విష్ణువు స్థితి హేతువు. లోకమునకు నాయనకు సంబం
ధము. ఆ స్థితి కలికాలమున గాడి తప్పిపోవును. శివుడు లయ హేతువు.
లయమనగా జ్ఞానము. అది గాడితప్పి యెప్పుడును పోదు. శివధ్యానము
నకు భంగములేదు. నీ కడుపున నెవడు పుట్టినచో నీ కేమి? నీవు శివుని
యందు భద్రాకృతివి కమ్ము".

౧౮

ఒకనాటి ప్రొద్దుట వామనాదులు నల్వురు పరాశరశాస్త్రి వద్దకు
వచ్చి రెండు మూటల నచ్చట నుంచిరి. పెద్ద మూట దుబ్బులు. చిన్న
మూట దుంపలు. దుబ్బులను రుబ్బించి గంగలోఁ గలిపించెను. దుంప
లున్నవి. ఏమి చేయవలయును? వామనుడు "స్వామీ! వీని నేమి
చేయుదు" రనెను. పరాశరశాస్త్రి "వాని మాట తరువాత చూతము. మీరు
మార్గ మధ్యమున నేమేమి యిబ్బందులు పడితిరో మీకు జరిగిన యనుభ
వము లెట్టివో సర్వమును నాకు నొక్క యక్షరముకూడ వదలకుండఁ
జెప్పవలయును" అనగా వా రన్నిటినిఁ జెప్పిరి. పరాశరశాస్త్రి "ఈ దారి
పొడుగునను పొలిమేర వద్దను యర్ధరాత్రమున బొలిమేర వద్దకు వచ్చి
మఱలఁ గొంత వెనుకకుపోయి మఱలఁ దిరిగి వచ్చితి మంటిరిగదా! ఆ
సమయమునం దనుకొన్న మాటలు కూడ మీకు వచ్చిన యూహలుకూడ
నాకుఁ దెలియవలయును." అని యడుగగా వామనుఁ డిట్లనెను. "స్వామీ!
వానివలనఁ దమ కేమి ప్రయోజనము?" అనగాఁ బరాశరశాస్త్రి యిట్లనెను.
"ఒక మరుభూమి కలదు. అచ్చట వృక్షము లెందుకు మొలవవు? వృక్ష
ములు మొలచెడి యొక స్థలమున్నది. అనేక ప్రదేశము లున్నవి. అన్ని
ప్రదేశములయందు నన్ని వృక్షములునేల మొలవవు? ఒక చోట తాళవనము
మొలుచును. మఱియొకచోటి రసాలములే మొలచును. తాటిచెట్టు మఱి
యొకచోట పాతినచో నది పెరుగదు. మామిడి చెట్టింకొకచోట వృద్ధి
పొందదు. ఎందుచేతననగా నచ్చటి భూమి, యచ్చట గాలి, యచ్చట నీరు
నివియన్నియు నొకటే లక్షణములు కలవి కనుక భిన్న లక్షణములుకలవి
యచటఁ బుట్టవు. అచట పెరుగవు. ఇది ఈ ధాత్రీమండలములోని వైల
క్షణ్యము. ఈ వైలక్షణ్యము సస్యాదులనుఁగూర్చి ప్రదేశములయం
దున్నట్లే, భిన్న భూభాగములయం దున్నట్లే, భిన్న భూఖండములయం
దున్నట్లే భావములుకూడ వాని వానికిఁ దగిన ఖండాకాశములను మనో
జగత్తునందు భిన్నాలక్షణ వంతములైన యేక దేశములను నిర్మించుకొని

యుండును. ఆ భావజగత్తు ప్రత్యేకమైనది. అది యున్నప్పటి కాలమ
స్థితి వానికవి ప్రత్యేకములైనవి. అ సమయములయందు దాని లక్షణము
కల భావములే సముద్భవించుచుండును. అప్పుడు నీ కొక యూహ పుట్టి
నచో నా యూహకు నా భావ పరంపరకు నభేద ప్రతిపత్తి యని యర్థము
ఇదికూడ యొక వైలక్షణ్యము, మీ రీ దుంపలను మోసుకొని వచ్చు
నుంటిరి. ఈ దుంపలను గూర్చిన యొక లక్షణమేదో తదనుబంధి భావ
జగత్తునందున్నది. మీ రీ దుంపలను మోసుకొని వచ్చుచుండిరనగా వా
భావ జగత్తులో నుండిరని యర్థము. ఆ భావజగత్తు మిమ్మాశ్రయించి
యున్నది. అపుడు మీ పూర్వమైన యూహా ప్రపంచకము తద్భావ సంబం
ధిగా నుండును. అప్పుడు మీకు వచ్చిన యూహలు నాకు జెప్పినచో వా
యూహలలో నేది చేసినచో నీ దుంపలను మద్భావానుకూలముగాఁ బరిణ
మింపఁ జేయగలుగుదునో నాకు స్ఫురణ కలుగవచ్చును. అందుకని
చెప్పుమంటి" ననెను. వారు తమకు తమకు నప్పుడు తోచిన యూహలు
ననుకొనిన మాటలు జ్ఞాపకము చేసుకొని యొక్కటి వదలకుండఁ జెప్పి
చెప్పుచుండఁగా రేచు కుక్కలను గూర్చి వా రనుకొన్న మాటలు పరాశర
శాస్త్రి వినుచున్నవేళ నాయన కనుబొమలు సన్నగా కదలిన సంగతి వారిలో
వామను డొక్కడే గ్రహించెను. తరువాతఁ బరాశరశాస్త్రి వారిని పంపిం
చెను. వారిని వెళ్ళుమనగాఁ దక్కిన ముగ్గురును వెళ్ళిరి. వామనుఁడు
వెళ్ళలేదు. పరాశరశాస్త్రి నీ వేల పోలేదనెను. వామనుఁ డిట్లనెను.
"స్వామీ! అట్టి కుక్క యెచ్చట నున్నదో నాకుఁ దెలియును. అది మీకు
చెప్పి వెళ్ళవలయునని యుంటి ననెను. పరాశరశాస్త్రి "దానిఁ దీసుకొని
రాగలవా? ఆ కుక్క వయస్సెంత? అది యచ్చముగా రేచుకుక్కకు
పుట్టినదా? రేచుకుక్కకు పుట్టినదానికి పుట్టినదా? ఈ సంగతులన్నియు
నీకుఁ దెలియునా" యనగా వామనుడు రేపు ప్రొద్దుటికిఁ దమ కన్నియు
మనవిచేయుదుననియు, నది యచ్చముగా రేచుకుక్కకే బుట్టినచో, దాని
కేడాది దాటనిచో, నేను దానిని వెంటనే తీసుకొని వచ్చెదననియు, నది
"స్వామీ! తమరు నిష్ఠాపరులయిన బ్రాహ్మణులు. దాని నెచ్చటఁ గట్టె

దరు? కట్టివేయక పోయినచో దానివలన నాపద గలుగును." అనగా
శరశాస్త్రి 'వామనుఁడా! నీవు గొప్ప యూహాశాలివి. ఇప్పుడే చెప్పు
న్నాను. ఆ కుక్క విషయములో నీవును నేనును గలసి ప్రవర్తించ
లయును. దానిని నీవు రక్షించుచుండవలయును. పోయి తీసుకొని
మ్ము" అనగా వామనుడు "క్షమించవలయును. మన మిద్దఱము దానియం
క భావులము గనుక సమానమైన బాధ్యత కలవారము కాబోవుచున్నాము
నుక నాకీ విషయమును తమరు చెప్పవలయును. ఈ దుంపలకు నా
క్కకు సంబంధమేమి?' అని యడుగగా పరాశరశాస్త్రి నీకుఁ దెలియ
ండ నది జరుగదు. ఆ కుక్క సాక్షాత్తుగా రేచుకుక్కకే పుట్టినచో
ని వయ సేడాది దాటనిచోఁ దీసికొని రమ్మని పంపెను. వామనుడు
డలిపోయెను. మరునాటి ప్రొద్దుటికి కుక్కను తెచ్చెను. పరాశరశాస్త్రి
న యింటికి సంబంధము లేకుండఁ బ్రహరీ లోపల విడిగాఁ దాను జపము
సుకొను గదికి పూర్వము పంచాది లేదు. కుక్క వచ్చెడు నప్పటికి నా
ది ప్రక్క వసారా దింపించుటయు దానికి చుట్టును గోడ పెట్టించుటయు
పల దృఢమైన కట్టుకొయ్య పాతుటయు, ఆ కుక్క నీళ్ళు త్రాపుట
క తొట్టెయు, పండుకొనుటకు మెత్తని గడ్డిపరపును, మెడకొక గొలు
సు సర్వమును సిద్ధముచేసి యుంచెను. కుక్క వచ్చినంతటనే తానొక
ల్లపుగడ్డ తీసుకొని కుక్క ముందు వేసెను. అది తినలేదు. వామనునితోఁ
నుమని చెప్పుమనెను. వామనుడు చెప్పెను. అది తినెను. శాస్త్రి దానిని
సుకొనిపోయి దాని గదిలో దానినుంచెను. ఇద్దఱును దాని వద్దఁ గూర్చుండి
దో యేదో మాటాడుకొనిరి. తన యజమానులు వీరిద్దఱు నని కుక్క
గ్రహించెను. దానికి విశ్వాసము కలిగెను. వామనునికంటెగూడ శాస్త్రి
రే తన యజమానియని నాలుగు దినములు శాస్త్రియే దాని కన్నపానా
లు జరుపుటచేత పూర్తిగా గ్రహించెను. శాస్త్రి దానిని బట్టుకొనుటయు
రు తెరుచుటయు దాని నోడిలోఁ బండుకొనఁ బెట్టుకొనుటయు నిట్టి
మాటలచేత దానికి విశ్వాసము పూర్తిగా కల్పించెను. ఇరువది దుంపల
మము దాని నాసా రంధ్రములలోని కెక్కించుట యెట్లో శాస్త్రి పూర్వము

చూచెను గదా ! ఈ కుక్క నిదురపోవలయును. మేల్కొని యున్న ధూమము నిది గ్రహించునా ? ప్రయత్నము చేసెను. తొలుత నది రించునట్లు కనిపించలేదు. కాని తరువాత పందొమ్మిది దుంపల ధూమము ముకుగోళ్ళతో నోటితో పానముఁ జేసెను. శాస్త్రి మిగిలిన దుంపయొక్క ధూమము వేఱొకచోట వీధిలోని యొక కుక్కను దెచ్చి దానిచేతఁ జెను. మఱునాఁడు వీధిలోని పది కుక్కల నొకచోట ప్రోగుచేసి వాని నీ యేక కాష్ఠ ధూమపానము చేయించిన కుక్కను వానిలో వదలిపెట్టెను. ఈ రేచుకుక్కను మెడ గొలుసుతో వీధిలోనికిఁ దీసికొనిపోయి వదలి పెట్టెను. ఈ కుక్క యొక్క గంతున నన్ని కుక్కలలోనున్న కుక్కనే యేఱి దాని మెడ కసిక్కొని కొఱికి దాని నెత్తురు పీల్చి వెను తిరిగి వచ్చెను. శాస్త్రి "వామనా ! నే ననుకొన్నట్లు జరిగినది. దుంపలు వృథా కాలేదు. వాఁడీ చుట్టుపట్లకు రాలేడు. కాని రెండు స్థలములను రక్షించవలయునోయీ ! అది చాలా దుర్ఘటనమైన ప్రయత్నము ఏమగునో తెలియదు. ఈ కుక్కను నే నింకను స్వాధీనము చేసుకొనవలయును. దీనికి నెత్తురు పీల్చుటయం దమిత వాంఛ. ఆ వాంఛ తీరుగులేదు. ఆ వాంఛ తాను తీర్చుకొనగలిగిన ప్రదేశమునుండి దాని మళ్ళించుటే యసాధ్యము. అట్టి రక్తము గలిగిన రెండు ప్రదేశముల యందు దీని కీ వాంఛ గలుగకుండ, గలిగినయెడల నిది వైముఖ్యము భజించునట్లు చేయవలయును. పరమేశ్వరి నిర్మితమైన యీ లోకములో పరిస్థితులు వానియంతట నవి యచ్చముగా దోషరహితములుగా నుండవు. సర్వథా నిరపాయములుగా నుండవు. సూర్యదేవుఁ డున్నాఁడుగదా ! అయన వెంట ఛాయ యున్నది. నా కప్పుడప్పుడు నవ్వు వచ్చును. బ్రహ్మ యెట్టివాడో సూర్యుఁ డట్టివాడు. తననుండి సముద్భవించిన సరస్వతిని బ్రహ్మ పెండ్లాడెను. తననుండి సముద్భవించిన ఛాయాదేవిని సూర్యుడు పెండ్లాడెను. ఇది పెండ్లియాడుట కాదు. వారు భార్యాభర్తలుగా నొక్క సారిగా కలసి సముద్భవించుట. శివపార్వతుల సంబంధముకంటె నీ సంబంధము మిపుల విశిష్టమైనది. శివుడు పార్వతి నంగీకరించినాడు. అమె తపస్సు చేసినది. వారి యిద్దఱి సంయోగము తపోలోకములందు జరిగినది.

తపోమయమైన వివాహము సృష్టికి సంబంధము లేనిది. ఆ లక్షణము ంత యున్నను సరస్వతీ విరించులయు, ఛాయా సూర్యులయు సంబంము దానికంటె విలక్షణమైనది. వీరి సంబంధముయొక్క లక్షణము సృష్టియందున్న భావములయం దభివ్యాపించి, నీ వేభావమునైనఁ దీసికొని చూడుము. ఆ భావము సూర్యునివలెఁ బ్రకాశించుచున్నచో దాని వెనుక ఛాయ కనుపించును. ఆ భావము బ్రహ్మవలెఁ బరమ వైదికముగా నున్నచో లౌకికముగా వాగ్రూపముగా నుండును. వాగ్రూపముగా నుండు న్నచో వాక్కునకు వేదశాస్త్ర పురాణములు మాత్రమే నివాస స్థానములు వు. బహుధా వ్యభిచరించుచున్న సర్వలౌకిక వాక్కు కూడ స్థానమే. తద్దోషము నిత్య సన్నిహితమై వర్తించుచున్న వాగ్దేవి బ్రహ్మతో నున్నది. వగా నేమియో తెలియునా ? సర్వ నాస్తికులు, సర్వ దుర్జనులు, సర్వ జేలురు, బ్రహ్మహత్యా పాతకులు నందఱకును, వాగ్విలసన మున్నది. వాగ్విలసనము జీవునినుండి సముద్ధారముఁ గాంచుచున్నది. ఆ జీవుఁడు ష్ట సంస్కృ్రియాసంపుటి. ఆ సర్వ సంస్కారములను క్రియా రూపముగా ణమింపఁ జేయుటకుఁ జాలిన తెలివి జ్ఞానము. వెనుకనున్న బ్రహ్మ ర్థముయొక్క కాంతిచేత నీ జీవసంపుటి ప్రకాశించుటచేత ప్రతిబింబించుట చేతఁ గలుగుచున్నది. చూచితివా ! బ్రహ్మకు సరస్వతి భార్యయగుట ని దోషము. సూర్యునకు ఛాయాదేవి భార్య యగుటలోని దోషము. వగా నీ సృష్టి గుణదోష సంకరమైనదని యర్థము."

౧౬

గిరివ్రజపురమున రాజసౌధములో రహస్య మందిరమున నొకనాఁటి లుసంజవేళ వృద్ధరాజు నందివర్ధనుడును, రాజ స్థానీయురాలు వేద రీచియు, వృద్ధమంత్రి మయూరశర్మయు, నజాతశత్రుడను పేరు గల క రాజకుమారుడును గూర్చుండిరి. అందఱును తలలు వాల్చి కూర్చుం

డిరి. అంతకు మున్నే యే రహస్యాలోచనమో జరిగినట్లు వారి
వలనఁ దెలియుచున్నది. అజాతశత్రుడు మాళవ రాజకుమారుఁడు.
వంశీయుడు కాడు. సుక్షత్రియ వంశీయుడు. అతని వయసు
యేండ్లు. అతడు పది యేండ్ల క్రింద మగధ రాజవంశపు కొలువు
చేరెను. అతని తలిదండ్రులు చిన్నప్పుడే చనిపోయిరి. పినతం
పెదతండ్రులు లేరు. జ్ఞాతు లతని సిరిసంపదలను కైవశముఁ జేసుకొ
యితనిని దేశమునుండి వెడలగొట్టిరి. ఇరువదియేండ్ల క్షత్రియ కుమా
రుడు ఖడ్గసహాయుఁడై దేశము వెడలి వచ్చెను. అతని తాత తండ్రు
గొప్ప రాజోద్యోగములలో నుండినవారు. అతనిని వెడల నడచిన
బంధువులు రాజాశ్రయమునుఁ బలుకుబడియుఁ గలవారు. అతఁడు సా
న్యోద్యోగములోఁ దన దేశమున నుండవచ్చును. కాని అంత గొప్పయిం
బుట్టి తాను సామాన్య రాజసేవకునివలెనో సామాన్య రాజభటుని వ
యుండుటకు మనసొప్పకొనక తన తండ్రి యదివఱకు వాడుచున్న
శ్వముపై తన చేతిలోని పడుచుకత్తితో బయలుదేరి వచ్చెను. ఆనా
సర్వ వీరులు తమ బాహుపరాక్రమమును వెల్లడించి గొప్ప పదవు
గొప్ప స్థితికి రానెంచినవారు, మగధ సామ్రాజ్యము తమ యాశ
దోహదప్రాయమని వీరుల కా రాజ్య మొరిపిడి రాయియని గిరివ్రజపు
చేరుచుండిరి. ఈతఁడట్లే చేరెను. మయూరశర్మ దర్శనము చేసె
మంత్రి రాజదర్శనము చేయించెను. కుఱ్ఱవాడు, స్ఫురద్రూపి,
బొమ్మవాడు, కన్నుల తళతళ గలవాడు, మృదు మందహాసము
వాడు, వినయవంతుడు, సత్తమకుల సంజాతుడు, నిరాశ్రయుడు,
యీ యజాతశత్రువును వృద్ధరాజు చూచి సంతోషించెను. తన కొలువు
నుంచుకొనెను. తన శరీర రక్షణకు నియోగించెను. ఎవరిమీద నంది
నుడు సర్వాశలు పెట్టికొని బ్రదుకుచుండెనో ఆ యేకైక దుహిత
మరీచి యెన్ని వార్తలు పంపినను వారణాసీ నగరమునుండి రాకపోవు
రాజు మనస్సు దుఃఖితమై యామె స్థానమును సమాక్రమించు వ్యక్తి
యీ యజాతశత్రుఁ డా స్థానమును పూరించుటచేత నతడే కుమా
డన్నట్లు మనసులో ననురాగమును వెడల గ్రక్కుచుండెను. అ య్యజా

శత్రునకు రాజ్యముయొక్క సర్వ పాలన విషయములు సువ్యక్తము లగు
చుండెను. అతడును మయూరశర్మయొక్క వాత్సల్యమునకు పాత్రుడై
రాజునకుఁ గుడిబుజమై రాజ్యమునందు వేదమరీచి వచ్చినను సర్వాధికార
మజాతశత్రుడే కొనసాగించునన్నంత ప్రజల యొక్క యభిప్రాయములకు
స్థానభూతుడై యుండెను. ప్రజలలో నిప్పుడు నిరు తెగలవా రుందురు.
కొందఱ జాతశత్రుని యీ స్థితికి సంతసించెడివారు. మఱికొందఱతఁ
డెవడో యాకాసి పోకాసివాఁడు వానికిని రాజ్యమునకు సంబంధమేమి ?
యనుకొనెడివారు. కోటలోని యతని ప్రవర్తన యతఁడే సర్వాధికారిగా
నుండును. అతని యీ నడక నంగీకరించనివారు మంత్రులలో సేనాపతు
లలో మహోద్యోగులలో సగానికి సగము కలరు. పోయి వేదమరీచిని
తెచ్చినది వారే. వేదమరీచి గిరివ్రజపురమునకు వచ్చి సుమారు రెండు
మాసములైనది. ఆమెకుఁ బట్టాభిషేకముఁ జేయవలయుననియు యువరాజ
స్థాన మామె యాక్రమించవలయుననియు నందివర్ధనుని తరువాత యామెయే
తమకు రాణి కావలయుననియు నా పక్షమువారి యాశ. వారి వాదన.
వారి ప్రయత్నము. రెండవ పక్షమువారు వేదమరీచి స్త్రీ కనుక నామె
రాజాస్థానీయురాలు కాకూడదనియు, నామె యువతి యగుటచేత నామె
పెండ్లి యాడవలయును. ఆమె కడుపునఁ బుట్టిన మగశిశువు రాజ్యాధికారి
కావలయుననియు, నీ మధ్యకాలమున నామె మంత్రుల సాయముతో రాజ్య
వ్యవహారములు చూడవచ్చుననియు. నామెయే రాజుగా వ్యవహరించవలసిన
యవసరము లేదనియు, నామె వృద్ధురాలయినచో రాజ్యము నరాజకమైనచో
నప్పు డామె రాజువలెఁ బ్రవర్తించినచో బ్రవర్తించవచ్చును. ఇపు డంత
యవసరము లేదు. ఆమె యిరువదియేండ్ల బాలిక. వృద్ధరాజుఁ బ్రతికియే
యున్నాడు. ఆయన చాలుననుండి రాజకీయ వ్యవహారములు నేర్చికొన
వచ్చును. కొన్నాళ్ళ కామెకు సర్వమును విశదమగును. తగిన యువకునిఁ
బెండ్లాడినచో నతని పక్షమున తాను రాజ్యము చేయుచుండవచ్చుననియు,
వారు వాదింతురు. అందఱు నంగీకరించకపోయినను కొందఱు మాత్ర
మజాతశత్రుఁడు వేదమరీచికి యోగ్యుడైన భర్తగా నుండుననియు నతఁడు
సర్వ రాజ్య కార్యదక్షుడగుటచేత మగధరాజ్య సర్వ రాజకీయ విషయ పరి

జ్ఞాత యగుటచేత, సుశీలుఁ డగుటచేత, మృదు ప్రకృతి యగుటచేత, ననన్యాశ్రయుఁడగుటచేత నతఁడు వేదమరీచికి భర్తయగుటయే యెంతయో సమంజసమనియు తలంచుచుండిరి. వేదమరీచి యిరువదియేండ్ల స్త్రీ — బాల కాదు. ఆమె నెవ్వరికో యిచ్చి పెండ్లి చేయుట సుకరము కాదు. ఆమె యజాతశత్రునియందు ప్రేమ కలిగి వర్తించుటకు వారి యిరువురి నడుమ ప్రేమ సమావిర్భవించుటకు రెండు నెల లేమి చాలును? వేదమరీచి గిరివ్రజపురము వచ్చెడు వఱకు నామె కజాతశత్రుఁడని యొకఁడున్నాఁడని తెలియదు. అతఁడు తన తండ్రికి కుడిభుజముగా నుండెననియుఁ దాను వెళ్ళిన తరువాత తన తండ్రియొక్క రక్షణయందు తన తండ్రికిఁ జేయవలయు సాహాయ్యమునందుఁ దనకు మించిన పరిజ్ఞానము గల పరిచయముగల, చనవుగల యొక వ్యక్తి తన ప్రతిస్పర్ధివంటివాఁ డచ్చట యుండెననియు నామెకుఁ దెలియనే తెలియదు. ఆమె వెళ్ళిన మొదటి దినముననే నితనినిఁ జూచి యాశ్చర్యపడెను. రక్త సంబంధము లేనివాఁడు, గొప్ప రాజవంశమునకు చెందనివాఁడు, యువకుఁ డొకఁడు మగధ సామ్రాజ్య చక్రవర్తివద్ద తద్వంశజుడైన సమీప బంధువుకంటె నెక్కువ పరచితితో స్వాతంత్ర్యముతో మెలగుట తత్పరిచయ స్వాతంత్ర్యములు సహజముగా వెలయించదగిన మఱియొక వ్యక్తికి కంటగింపుగా నుండదనుటకు వీలులేదు. అటి భావములు వేదమరీచికి కలిగెను. కాని యజాతశత్రువు పరమ సుకుమారములైన మనోభావములయొక్క పరిజ్ఞానము కలవాఁడు. తన యునికి వేదమరీచికి నసూయా జనకముగా కించిత్కోప హేతువుగా నుండవచ్చునని యతనికిఁ దెలియును. తొలినాళ్ళలోఁ దాను రాజు పిలిచినగాని వెళ్ళెడువాఁడు కాఁడు. వేదమరీచి యనుజ్ఞ యిచ్చినగాని రాజకార్యములఁ బరామర్శ చేసెడివాఁడుకాఁడు. ఆమెయే రాణియైనట్లు తాను భృత్యుడైనట్లుఁ బ్రవర్తించెడివాఁడు. కాని యతని మనస్సులో నతఁడీ రాజ్యముయొక్క సర్వ విషయ పరిజ్ఞాతయనియు, రాజునకు విశ్వాసపాత్రుఁడనియు, మంత్రికి వాలభ్యస్థానమనియు, నతనికిఁ దెలియును. వేదమరీచి క్రొత్తది. ఆమె కేమియునుఁ దెలియదు. సర్వ విషయములకు దనపై నాధారపడి యుండవలయును. ఆ యహంకారము మనుష్యుఁడైన

వానికి నెంత తొలగించుకొందుమన్నను సాధ్యమైనది కాదు. అన్నిటికంటె మానవుని యొక్క యాశ చాల విపరీతమైనది. సహజముగా నాశ యనునది యిచ్చటఁ బ్రవర్తింపవచ్చును. ఇచ్చటఁ బ్రవర్తింపరాదన్న వివక్ష లేకుండ మానవజాతియొక్క హృదయాంతరాళములయందు నెలకొనియుండు వస్తువు. యజ్ఞ యాగాది క్రతువులు చేయుటవలననో, మహా కీర్తిమంతుఁ డగుటవలననో యుద్ధమునం దప్రతిహత శౌర్యుఁడై మరణించుటవలననో యే రంభా సంభోగము కలుగునో తద్రంభా సంభోగమును నీచుడు, దుర్బుద్ధి కుటిలుడు ననామకుడైనవాడు కూడ వాంఛించును. పరమ సౌందర్యవతియైన యొక రాచకూతురు రథమునుండి యవరోహించుచుండును. తెర తొలగి యామె నిమేషకాలము పరిదృశ్యమానాకృతి యగును. వీధి నూడ్చువాఁడు దన్నిమేషమున నామెవంక జూడకుండ నుండలేఁడు. ఇది స్త్రీ పురుష సంబంధమైన పిపీలికాది బ్రహ్మ పర్యంతమభివ్యాప్తమైయున్న లైంగిక దుర్భావనా విలసనము. అట్టి స్థితిలో నజాతశత్రుఁడు దాను సుక్షత్రియ వంశజాతుడై పదియేండ్లు రాజునకు నండగా నుండి వ్యావహారికముగా నచటి సర్వ విషయములయందు తాను లేకుండ నవి కొనసాగుటకు సాధ్యముకాని పరిస్థితులలో నొక స్థితి యేర్పఱచికొనియుండి తాను రాజవంశమునకుఁ జెందకపోయిననుఁ జెందినవానివలె వ్యవహరించుచు తన యచ్చటనున్న స్థితిచేత తక్కిన సర్వ విషయములు లేకున్నను సంపాదితములై భాసించుచున్నట్లుగా నుండి వివాహ యోగ్య వయస్క, సౌందర్యవతి, రాజకీయ విషయ పరిజ్ఞానహీనురాలు, జన్మతోమాత్ర రాజ్యాధికార యోగ్య భూమియైన బాలిక, యువతి, వచ్చినచో నామె యందతనికిఁ గోర్కి యుండదని యెట్లు చెప్పనగును? ఉన్న పరిస్థితులన్నియు వారిద్దఱికి సమాగమము కలుగుటకు భగవంతు డుద్దేశించినట్లే యేర్పడ్డవా యన్నట్లుండెను. తాను వీరుఁడు. యువకుడు. సర్వకార్యదక్షుడు. తన్ను మించి యోగ్యుడైన వరుఁడు వేదమరీచి కెట్లు దొరుకును? అతఁడిన్నాళ్ళు వేదమరీచి పేరు విన్నవాడేగాని యామెను జూచినవాడు కాడు. స్త్రీ భావము చమత్కారముగా నుండును. సర్వ స్త్రీలను పరమ సౌందర్యవతులనియే యువకులు భావించుదురు. తద్దర్శనా

నంతరమున నెంతయో యనుకొన్నది యింతయు కాకపోవుట సంభవిం
చును. అప్పుడు మనస్సు పెడమఱలునుగాని తత్ప్రత్యంతము ప్రతీక్ష
సుకుమారముగానే యుండును. వేదమరీచి విషయమునందు తాదృశప్రతీక్ష
సౌకుమార్యము రహస్యముగా దాచికొనియున్న యజాత శత్రుని దృష్టికి
వేదమరీచి పరమ సౌందర్యవతిగా భాసించెను. ఆమె సౌందర్యవతికాదు.
అతనికిఁ దెలివి వచ్చినప్పటినుండియు తన దేశమునుఁ బరిత్యజించి పోవు
వఱకు జ్ఞాతులతోడి విరోధము, మహాధికారుల ద్వారములచుట్టు తిరుగు
టయుఁ, తన బ్రతు కెట్లు వెడలునని విచారించుటలు, శత్రుమధ్యమున
నుండుటచేత ధనుర్విద్యా ఖడ్గవిద్యాభ్యాసనమును, రాజనీతినిగూర్చి చదివి
కొనుటయు మొదలైన వానితోడనే. స్త్రీలు, యువతులు, సంగీతము, సుకు
మార విద్యలు, యువతులతోడి విలాసములు తదనుకూల మధుర ప్రసంగ
ములు మొదలైనవాని పరిజ్ఞానమే యతనికిలేదు. ఇచ్చటికి వచ్చినతరువాత
కూడ నట్టి ప్రసక్తియేలేదు. పరిచారికలను, మహానగరమునం దితరస్త్రీలను
జూచుచునేయుండెనుగాని వారి సౌందర్య విచారణ తా నెప్పుడు చేయలేదు.
వచ్చినప్పటినుండియు వేదమరీచి మాట వినుచునేయుండెను. ఆమె వచ్చిన
తరువాత తనస్థితి యేమగునో యనుకొనుచుండెను. నడుమ నడుమ నిరాశు
డగుచుండెను. తదా తదా పునః పునరుదితాశుఁడు గూడ నగుచుండెను.
ఏండ్లు గడచినకొలది తా నచట పాతుకొన్నకొలది నా యాశకు దార్ఢ్యము
సమకూరుచుండెను. వేదమరీచిని తాను ప్రేమించుచున్నానని యెవరితో
జెప్పవలయును ? తా నచ్చట నుండుట యిష్టములేని ప్రజలు గిరివ్రజ
పురమున నున్నారని యతనికి దెలియును. తన యజమానుఁడైన నంది
వర్ధనునితో నాకు వేదమరీచి నిచ్చి పెండ్లిచేయుడు. మీ రాజ్యము నాకు
దక్కును. నా కిమ్మని యడుగునా ? భృత్యుడు యజమాను నట్లడుగ
వచ్చునా ? ఆ భృత్యు డెంతటి విశ్వాసపాత్రుడైనను వానితో నెంత యవ
సరమున్నను వాడు మఱునిమిసమున ఛిన్న శిరస్కుఁడగును. మయూర
శర్మతోఁ జెప్పునా? ఏదో పైకిరాతగిన పిల్లవాడన్న జాలి యా మహామంత్రి
కున్నమాట నిజమే. క్షీరకుంభము నొక్కసారి విషకుంభమునుజేసికొన్నట్లు
తన ప్రేమ వేదమరీచితోఁ జెప్పవలయునా ? ఆమె వయసులోనున్న స్త్రీ.

ఆమె మనస్సిదివఱకే ఏ రాజకుమారునియందు లగ్నమైయున్నదో తెలియదు.
తా నీ మగధసామ్రాజ్యమున కుత్తరాధికారిణి. ఆమె వివాహము చేసికొన
కుండ జీవితమంతయు వెడలబుచ్చవలయు ననుకొనుచున్నదేమో! తా
నెవడు ? తన కోర్కె యేమి ? ఇట్టి స్థితిలో నజాతశత్రుఁ డుండెను.

ఇట్లుండఁగా రాజ్యమునందలి పెద్దలందఱు వేదమరీచి వివాహము
చేసికొనవలయునని తత్సంతానమునకు రాజ్యార్హత కలుగుననియు భావింప
నారంభించిరి. ఈ రెండునెలలలో నా యభిప్రాయము బలిసి బలిసి మయూర
శర్మతో వృద్ధక్షత్రియ వంశీయులు నున్నతాధికారులు నితర మంత్రులు
గౌరవనీయులైన కొందఱు పౌరులు మాటిమాటికి విన్నవించుటచేత మహా
మంత్రి రాజుతో మనవిచేయుటచేత రాజు తన కూతు నడుగకుండఁ దా
నేమియు నా సందర్భమున ముందడుగు వేయలేనని చెప్పి యానాఁటి
సాయంకాలమునఁ దానును మయూరశర్మయు వేదమరీచితో నీ విషయము
మాటాడవలయునని నిర్ణయించుకొని యా రహస్యాలోచన మందిరమున
సమావిష్టులైరి. అచట నజాతశత్రు డుండవలయునా యుండకూడదా
యన్న ప్రశ్నయు తొలుత సముద్భవించినది. రాజునకు మయూరశర్మకు
నిద్దఱకు నతనియం దభిమానము కలదు. కావున నతఁ డించుమించుగా
రాజవంశీయుఁ డన్నట్లే ప్రవర్తించుటచేత నామె యభిప్రాయము చెప్పు
టలో నజాతశత్రుని యొక్క యచ్చటి యునికి పెద్ద బాధాకరము కాదని
యెంచి యాతనినిఁగూడ నచ్చట నుండనిచ్చిరి. అతఁడు నచ్చట నుండుట
మిక్కిలి వాంఛించినవాడు. తన యిన్నాళ్ళ కోరికకు వేదమరీచి మాటలలో
నేదైన కొంత యాశపడుట కానుకూల్యముండునేమో యన్న తహతహయే
యతని మనస్సు నావరించియున్నది. ఆమె వివాహమున కంగీకరించును.
ఏ రాజకుమారునైనఁ దెచ్చి చేయుదురా ? ఒకవేళ రాజే వేదమరీచి
యజాతశత్రుని నేల చేసికొనరాదనునేమో ! ప్రసంగము లేదో యొక
మార్గమునుఁబట్టి తన మీఁదకు మఱలునేమో ! రాజును మంత్రియు నిద్దఱు
తన కనుకూలురే. ఈ యానుకూల్యమునుబట్టి వేదమరీచియు నంగీకరించ

వచ్చును. అంగీకరించినచో సర్వమును సులభమగును. ఎవఁడో రా కుమారునకు నీమె నిచ్చినచో వాఁడు వచ్చి వీరియింట నిల్లరిక ముండ కదా! ఆమె సర్వథా యిచటనే యుండుట పొసఁగదుగదా? భర్త వద్ద పోవుచుండవలయును — వచ్చుచుండవలయును. అతని కీమె యం గలిగిన సంతానము మగధ రాజ్యమును పాలించవలయును. అతని స్వంత రాజ్యమునకు నధికారు లెవరు? అతడు వేఱే వివాహము చేసుకొని యా సంబంధమునకుఁ గలిగిన సంతానమును తన స్వంత రాజ్యమునకు రాజ నుంచవలయునా? ఇచ్చటనే యుండిపోయెడివాఁడు. తనకు వేఱే రాజ్య లేనివాఁడు, వీరుఁడు, సుక్షత్రియుఁడైనవాఁడు వేదమరీచినిఁ బెండ్లియాడిన సమస్యా పరిష్కారమగును కాని మఱియొక విధముగాఁ గాదు, ఈ స్థితులలోఁ దనకంటె యోగ్యత కలవాఁడు మఱియొకఁడు లేఁడు. ఈ దృష్టితో నజాతశత్రుఁ డచ్చటికి వెళ్ళెను. వేదమరీచియొక్క వివా ప్రస్తావన రాజు చేసెను. వేదమరీచి తాను వివాహ మాడ నని యనెను. అ కున్నచో నెట్లు? నీ వున్నన్నినాళ్ళు రాజ్యమును పాలింతువు. నీ తరువా రాజ్య మేమి కావలయును? అని తండ్రి యనెను. ఆమె దానికి సమా నము చెప్పలేదు. తండ్రియు మంత్రియు వివాహమున కభిముఖురాల కమ్మని యెంతయో బలవంతపెట్టిరి. ఆమె యేడ్చుచుఁ గూర్చుండెను. వారి కర్థము కాలేదు. ఈ సన్నివేశము చిత్రశిఖండి వచ్చి వెడలిపోయి మఱునాఁడు జరిగినది. తత్పూర్వమైనచో మఱికొన్నాళ్ళకైనచో నేమి జరి గెడిదో తెలియదు. ఆనాఁడు జరుగుటచేత నామె యేడ్వనారంభించుట నామె దుఃఖ కారణము తెలియక తండ్రి లాలించుటయు బతిమాలుటయు మొదలైన వెన్నియో జరిగెను. ఆమెకుఁ దండ్రి లాలన యెట్టిదో తెలి యదు. ఈ నెలనాళ్ళనుండి తన తండ్రియొక్క లాలన యామె నే చేసినదనగాఁ దన తల్లియే బ్రదికియున్నచో నామె తన్నెంత ప్రేమించి యుండెడిదో ఇంచుమించుగా పదునేను సంవత్సరములుగా నిట్టి తండ్రి యొక్క ప్రేమ వాత్సల్యముల ననుభవించలేని దుర్దశయందు తా నుండి ననిపించెను. తాను మంచముపైనుండి నిదుర లేచినదా లేవలేదా యన్న విషయము ప్రతిదినము తండ్రి వచ్చి కనుగొనుచుండెను. తల్లి కా

కృత్యములను నిర్వర్తించినదా, స్నానపానాదులైనవా, ఆమె కది కావలయు నిది కావలయును, ప్రతిక్షణము తాను తండ్రికి గనిపించుచుండవలయును. తాను నడచుటయు, నవ్వుటయు తాను మాటాడుటయు సర్వము తన తండ్రికి పరమ వాత్సల్య సంజనకములైన విషయములుగా నుండెను. తాను ప్రక్క లేకుండ తండ్రి భోజనము చేయఁడు. తాను వచ్చుట యాలస్యమైనచో నన్నము ముట్టుకొనకుండ కూర్చుండును. ఆ తండ్రి యొక్క ప్రేమకు మొదలు తుదియని కనిపించుటలేదు. తా నిరువది యేండ్ల యువతి. తండ్రి తనను కౌఁగిలించుకొనును. ముద్దాడును. తొడ మీద కూర్చుండబెట్టుకొనును. తాను రాజకార్యముమీద నెచ్చటికో పది యడుగులు పోవలసినచో "తల్లీ! వెళ్ళిరానా!" యని యడుగును. ఈ రెండు నెలలలో తన యొడలినిండ రత్నాభరణములను నింపెను. ఇరు వది యేండ్లు పెట్టెలోఁబెట్టి పూజించుచున్న చీరలు నగలు తనకు వశపఱ చెను. ఆ చీరలు నగలు వానియొక్క సర్వ వృత్తాంతము తండ్రికిఁ గంఠపాఠముగా నుండెను. ఒక వంద చీర లున్నవి. ఏ చీర యే రంగో, ఏ చీర యంచెట్టిదో, ఏ చీరకు రత్నములు కుట్టియున్నవో, ఆ రత్నములు కుట్టినపని మయూరమువలె నున్నదో, శుకమువలె నున్నదో? రాజహంస వలె నున్నదో, యంచు సర్పాకృతిగా నున్నదో, లతాకృతిగానున్నదో యాయనకు నధ్యయనపరునకు వేదములోని పనస లెంత జ్ఞాపకమో యంత జ్ఞాపకము. నగలనుగూర్చి యంతే. తా నొక చీర ధరించును. తా నొక నగనుఁ బెట్టికొనును. ఇది కాదమ్మా అది యనును. దానిని వర్ణించును. ఆనాఁటి వారము చెప్పి యా వారమునందు నా నగయే ధరింప వలయునని, యా చీరయే ధరింపవలయునని, తన తల్లి యట్లే ధరించు చుండెడిదని యిరువదియేండ్ల తరువాత నీనాఁడు తన తల్లి నాఁనాడు తన తండ్రి యెంతగాఁ బ్రేమించెనో, యెంతగా నామెయే లోకముని బ్రదికెనో, తరువాత తన బ్రదు కెంత తత్ప్రేమ సంబంధ భావనా పరమార్థ భూత ముగాఁ బ్రదుకుచున్నాడో వేదమరీచికి నీ సర్వ భావములు నా తండ్రి ప్రేమయు, కంఠదఘ్నములు, పుక్కిలింతలు, తలమున్కలు నగుచుం

డెను. ఆ తండ్రిని తాను ప్రేమించుటయని యొక భావ మున్నదా? ప్రేమించుట యన్న యొక కార్యము జరుగుచున్నదా? ఆ తండ్రియే తా నైనట్లుండెను. ఆయనతో నిది చెప్పవచ్చును నిది చెప్పరాదన్నది లేదు. అతడే తాను, తానే యతడుగా నున్నది. ఆయన తన్నీపని చేయుమని బతిమాలవలసిన యవసర మున్నదా? అతనిని బతిమాలుట వఱకు తీసికొని రాఁగలదా? అతడే బతిమాలినచోఁ దన స్థితి యెట్టిది? ఆయనచేత బతిమాలించుకొనుట యొక దోషమో కాదో తెలియదు గాని యట్లు జరుగుట తా నోర్చికొనలేదు. ఓర్చికొనుట యన్న మాట కిచ్చట నర్థము వేఱు. ఒక యితరమైన శక్తి తనమీఁదకు వచ్చి వాలినపుడు దానిని సహించుట పే రోర్చికొనుట. ఇచ్చట తానొక వ్యక్తి తండ్రి వేఱొక వ్యక్తి. ఆయన తన్ను బతిమాలుచున్నాడు. ఇట్టి పరిస్థితియే లేదు. ఆయన యడుగుటయు తాను చెప్పుటయు. అడుగకుండనే చెప్పవలయును. చెప్పవలయుట కాదు. చెప్పును. ఇట్టి స్థితి యుండగా వేదమరీచి మనస్సులోఁ దన తండ్రికికాని, తన తండ్రియొక్క యీ ప్రేమకు యోగ్యముకాని, తన తండ్రియొక్క యాదాత్మ్యానుభూతి కర్హత లేని, ఇంత వాత్సల్య సముద్రాంభస్సులను నుక్కిరి బిక్కిరి గాకుండ క్రొత్తది యనిపించకుండ ననుభవించగల తనలోనున్న యే పరమ కాంత రమణీయమైన జీవలక్షణము కలదో యా జీవలక్షణముకంటె భిన్నమైనది, పరకీయమైనది. యొక యణువై తనలో నేదో విజాతీయమైన వస్తు వున్నట్లు నిత్యమును భావించుచుండెను. ఆ విజాతీయమైన వస్తువు తన యునికిని దాను నిలద్రొక్కుకొనునా? తన రహస్యమును దాను పాలించుకొనునా? తానీ ప్రేమసాగరమునకు భిన్నముగా నుండునా? ఈ సముద్రము తరగలెత్తి దానిని ముంచదా? ఈ సాగరము ఫెడేలుమని దానినిఁ గొట్టినచో నది బ్రద్దలుకాదా? ఇదిగో నే నిట్టిదాననని తనంతన తాను వచ్చి సముద్రముతోఁ జెప్పికొనదా? ఇట్లున్నది వేదమరీచి మనస్సు. ఆయన బతిమాలుచుండెను. వేదమరీచి దుఃఖించుచుండెను. మయూరశర్మ కర్థము కాలేదు. అజాతశత్రు వనభిజ్ఞాత జీవలోక రహస్యుడై తల్లడిల్లి పోవుచుండెను. ఆ కూతుయొక్క దుఃఖోల్బణము దాని హేతువు నేమై

యుండునన్న విచారములేని యచ్ఛమైన ప్రేమవాహిని నందివర్ధనుని గుండెలోఁ బ్రవహించుచుండెను. ఆకసములో నాశ్వయుజమాసపు సర్వ కాలుష్యము, సర్వ మాంద్యము, సర్వ సాంద్రతయు, పడిసిపోయిన పరిలఘు తుషార సమూహాంకభూతమైన తెల్లని మబ్బునుండి జాఱి నేలకుచేరని చినుకులయొక్క యచ్ఛదనము కలిగిన జలబిందు సందోహ మధురమైన కాలువ యతని దుహితృ ప్రేమ. ఆ కాలువలోని యొక్క నీటిలోని స్వచ్ఛత్వ మెట్టిదనగా దానిలో నొక మాలిన్యము శోషితము చేయవలయునని వెదలినవాని ప్రాణములు నవి నిజముగా ప్రాణములైనచో జివ్వున లాగును. ఆ కాలువలోని కొంతమేర యా కాలువకుఁ దెలియకుండ వేఱె పడియకట్టి యందులోని విదితమై, పరప్రేరితమై, యనభిజ్ఞమై యొక మాలిన్యము చేరినచో నా కాలువ పొంగి ప్రక్కనున్న తన పడియనుఁ దనలోనికిఁ దీసుకొనినపుడు మాలిన్యమది యా కాలువయందు కలిసిపోవునపుడు కలిపినవాఁడెవడు? వాని ప్రాణములు జివ్వున లాగుట యనునది యెట్లుండును? ఆ పడియ యట్టిది. దానికి స్వతంత్రత లేదు. ఆ కాలువలోననే యెప్పుడైననుసరే కలువవలయును. అమ్మా! నే నిచ్చట పడియ కట్టితిని. నాలో నితరమైన కాలుష్యము సమకూడినది. నేను నీలో నెట్లు కలియుదును? నీవు పొంగివచ్చి నన్ను నీలో ముంచికొనకుము. అని కాలువతోఁ జెప్పగల యెడము పడియకు లేదు. పడియ వచ్చి కౌగిలించుకొన్నది. ఆ కాలువకు ఆ పడియయొక్క మాలిన్యము తెలిసినది. దెలిసినదో తెలియలేదో మాలిన్యమౌనో కాదో దానితోఁ గలసియే యా కాల్వ మరలఁ బ్రవహించుచున్నది. ఇంతకు పూర్వము ప్రొద్దుటివేళ ఱెక్కలు విఱిచికొని ప్రాతఃకాలపు టెండల తెల్లదనమును దువాళించుచున్న మల్లెపూవుల కాంతి విరజిమ్ముచు ప్రవహించుచున్న యా కాలువ యీ పడియ కలిసినమేర నా మల్లెపూవులయొక్క తొడిమల కాంతితో నుండెను. ఆ తొడిమలు వడిలినవి. నల్లవడినవి. కాని యా మల్లెపూవులకుఁ దనక్రింద నట్టి తొడిమ లున్నవన్న యభిజ్ఞయే లేదు. ఆ తొడిమల లక్షణము నందివర్ధన మహారాజు తలవాంచి కూర్చున్న స్థితిలో నుండెను. మయూరశర్మ నివ్వెఱపోవుచుండెను. అజాతశత్రువు తానేదో నూర్ధ్వలోకములం దుంటి

ననుకొన్నవాడు "ఛీ ! నీ కిక్కడ తావు లేదుపో ! యని యింద్రుడు వివి లింపగా నేలఁ బడబోవుచున్న త్రిశంకునివలె నుండెను. వేదమరీచి దుఃఖము నాపివేసెను. ఆమె కనులవెంట నీళ్ళు లేవు. తత్పూర్వమునందు నామె యెంత దుఃఖమూర్తియో యిప్పు డంతటి యుదాసీనమూర్తి. ఆ రహస్యము తన నోటివెంట వెలుపడువఱకు నామె సైర్చుండలేకపోయెను. మాటాడలేకపోయెను. తండ్రివంకఁ జూడలేకపోయెను. ఆ రహస్యము తాను పట్టుకొనలేక యెప్పుడు తనకుఁ దెలియకుండ తన వెలికి సముద్భవించెనో యితరులకుఁ దెలిసిన విషయమయ్యెనో యా నిమేషమందే యామె హృదయ సర్వభారము తొలగిపోయినట్లయ్యెను. తాను తన తండ్రియొక్క ప్రేమ ప్రవాహములో నేకదేశమని యనుకొని తా నా మాట చెప్పెను. చెప్పిన తరువాతఁ దా నేకదేశ మగుదునో కానో యన్న సందేహము సముద్భవించెను. ఆ సందేహ సమయమునఁ దాను ప్రేమ వాహినిలో లేదు. జలము వాహినీ లక్షణము. తా నేకదేశమందు లేనపుడు తన నేత్రములయందు జల ముద్భవిల్లుటలేదు. నీ వీ వాహినిలోనిదానవే యని తండ్రి యన్నచో నప్పుడు మఱల నామె కన్నులవెంట నీళ్ళు రావచ్చును. లేనిచోఁ దానొక యెడారి. అక్కడ వానకూడ కురియదు. ఎంత లోతు త్రవ్వినను చెమ్మ యుఱుకదు.

అట్లు నల్వురును కూర్చున్నవారు కూర్చున్నయట్లు కూర్చున్నసే పెంతయో తెలియకుండ కూర్చుండి చివరకు రాజు లేచెను. ఆయన వెంట మయూరశర్మ లేచెను. మయూరశర్మకంటె ముందే యజాతశత్రుఁడు లేచెను. లేచి నిలుచుండనిది వేదమరీచి. ఆమె తల వంచికొనిలేదు. ఆమె కన్నుల రెప్పలు పడుచున్నవో లేదో తెలియదు. ఆ కన్నులలో గాంతియున్నదోలేదో తెలియదు. ఆమెలో బ్రాణమాడుచున్నదో లేదో తెలియదు, అదియొక పచ్చ కర్పూరపుబొమ్మయేమో ! నందివర్ధనమహారాజు కూతువంక జూచెను. రాజు బొడ్డులో కైజారున్నది. అజాతశత్రు వేమనుకొనెననగా నందివర్ధన మహారాజు కైజారుతీసి కూతును పొడిచి చంపుననుకొన్నాడు. మయూరశర్మ కూతుతో మాటాడకుండ రాజు వెడలిపోవు ననుకొన్నాడు. రాజు వేద

మరీచిని కౌగిలించికొనెను. అమ్మా ! ఏడ్వుమనెను. అన్నంతలో వేదమరీచి తండ్రి బుజముపై వ్రాలి యొక్కపెట్టున నేడ్చెను. తండ్రి తొడిగిన యంగీ యతని వీపుమీద నెంత తడిసిపోయెననగా మహాగ్రీష్మకాలమున నొంటరిగా మండుటెండలో కాలినడకమీద పది యామడ నడచి వచ్చినవాని యంగీ యెంత తడియునో యంత తడిసెను. అట్లు కౌగిలించి కొనియున్న తండ్రి కూతులను మంత్రియు నజాతశత్రుడునుఁ జూచుచుండిరి. మంత్రి కన్నులనిండ నీళ్ళుబికెను. అజాతశత్రుని కన్నులలో నీటిబొట్టులేదు. ఆశ్చర్యము భాసించుచుండెను. కొంతసేపటికి రాజిట్లనెను. "ఈ రహస్య మచ్చట నెంతమందికిఁ దెలియునో నాకుఁ దెలియదు. అచట నతని కొక్కనికే తెలియుననుకొనుచున్నాను. తరువాతనా ! పరమపావన నగరమునఁ జిత్ర చిత్రములైన సన్నివేశములు జరిగినపనియు, రాజు వ్యాధిగ్రస్తుడై పడియుండెననియు, భూత ప్రేత పిశాచముల కా రాజ్యము తావలమయ్యెననియు వార్తలు వచ్చినవి. అవి మీ యిద్దఱకుఁ గూడ తెలియును. అచట భూత ప్రేత పిశాచము లెందుకు స్థావరము చేసుకొనవు. పోనిండు. ఇచట నీ రహస్యము మన నలువురికే తెలియును మహామంత్రీ ! నీవు నీవు కావు నేను, ఈ వేదమరీచి నీ కడుపునఁ బుట్టినచో దాని తల్లిని నేను ప్రేమించినట్లు దీనిని నీవు ప్రేమించినచో నిప్పుడు వచ్చి యీ కథయంతయు నీ కీమె చెప్పినచో నీవును నావలెనే యీమెను కౌగిలించుకొనియుందువు. పెడత్రొక్కుట యన్న యూహ నా కెట్లు రాదో నీకు నట్లు రాదు. ఈ కుబ్జవాడు కలడు. ఇతడు నన్ను పదేండ్లు సమాశ్రయించియున్నాడు. ఇతనికి నేనే తల్లినైతిని. నేనే తండ్రినైతిని. నేనే రాజునైతిని. నేనే అన్నదాతనైతిని. ఇతని లౌకికమైన జాగ్రత్తయు, చాకచక్యమును విశ్వాసపాత్రతయు నాకుఁ దెలియును గాని వీని యాత్మలక్షణము నాకుఁ దెలియదు. ఈ రహస్యము నితఁడు రక్షించునో రక్షించడో, రక్షించగలడో రక్షించలేడో, ముం దెట్లు జరుగునో, ఏది యెట్లు పరిణామము పొందవలసియున్నదో, అప్పటప్పటికి సమకూడిన పరిస్థితులనుబట్టి తత్తత్కాలమందలి తత్తద్వ్యవహారములను బరిష్కరించుకొనవలయునేగాని యిప్పు డెట్లు చేయవలయునని చెప్పుటకు

వీలులేదు. నే నధికారిగాఁ గనిపించుటలేదు. ఓయి మహామంత్రీ! నీ కంటె బుద్ధిమంతుఁ డెవ్వఁడు? నీకంటె నీ సృష్టి రహస్య పరిజ్ఞాత యెవ్వఁడు? నీకంటె సర్వజ్ఞుఁ డెవ్వఁడు? నీకంటె సమదృష్టి యెవ్వఁడు? నీ కంటె శాంతుఁ డెవ్వఁడు? నీకంటె వైరాగ్యవంతుఁ డెవ్వఁడు? నే నేమియుఁ జెప్పనక్కఱలేదు. అది యట్లు జరిగినది. ఎందుకు జరిగినది? మనకుఁ దెలియదు. పరమేశ్వరుఁడైన కాలము దాని నట్లు జరిగించినది. కార్తాంతికులును గాలజ్ఞులును జెప్పుచున్న మాటలు నీకును నాకును దెలియును. ఈ ప్రద్యోత వంశము నాతో నంతమగుననియు మఱి యేదో వంశము వచ్చి యీ రాజ్యము నాక్రమింతురనియు వదంతి కలదు. నే ననుకొంటినికదా నా యీ కూతు కడుపున నెవఁడో పుట్టును. వాడు రాజగును. వానిది వేఱే వంశమేకదా యనుకొంటిని. పరమేశ్వరుఁ డట్లను గ్రహించలేదు. ఆయన యింకొకరీతిగా దయఁజూచినాడు. ఇప్పుడేమి జరుగునో మనము చెప్పలేము. వేదమరీచినిఁ బెండ్లియాడుమని నే నెట్లడుగుదును? నేను వృద్ధుడ నైపోయినాను. నాలో శౌర్యభావము పోయినది. వాడు నాకు దగ్గఱి బంధువు. నేను పోయి కత్తి బుచ్చికొని వానిని రెండుగా ఖండింతునా? ఖండించి యేమి ప్రయోజనము? ఈ నా కూతును కైజారు పెట్టి పొడుతునా? పొడిచి నేను పొడిచికొనవలయును. ఈ రాజ్య మెవరో వచ్చి యాక్రమించనక్కఱలేదు. ఏ జీవునియొక్క సంస్కార విశేష మెట్టిదో మనకుఁ దెలియదు. భగవంతుఁ డెవనియందు దయా పరిపూర్ణుఁడగునో వానికి భగవంతుడు కష్టములు తెచ్చిపెట్టును. అవైదికమైన యొక మాట యనుచున్నాను. పూర్వ మెప్పుడో యజ మహారాజు ప్రేమ తపస్వి. నేను మరియొక ప్రేమ తపస్విని. దానికి ఫలిత మిట్లే యుండును. ఆయన కొడుకు పుత్రవియోగముచేతఁ జనిపోయెను. నా కూతురు పుత్రసంతాన యోగ్యతా విరహితమైన వట్టి బీడై పోయెను. నేను నిష్క్రియుడను. దినములు గడువనిండుఁ అది యెట్లు పరిణమించునో యట్లే పరిణమింపనిండు. మనము కదలవద్దు. మెదలవద్దు. తొణకవద్దు. ఉబుకవద్దు. వేదమరీచి వివాహమున కనభిముఖురాలన్న విష

యమే సర్వజనులకుఁ దెలియవలయును. ఈ రహస్యము మన నలువురకే తెలియును. ఈ రహస్యము మన నల్వురికిఁ గాక నింకొకరికిఁ దెలిసినచో నజాతశత్రునివలన నది బయట కుబికెనని నే ననుకొందును. అతనిని నేను కడుపులోఁ బెట్టికొంటిని. అప్పుడితఁడు నా కడుపునకు బయటవాఁ డగును. పరమేశ్వరుఁ డెప్పు డెవనిచేత నేమి చేయించునో చేయించడో నాకు తెలియదు.”

౨౦

వంకజాబిల్లికి శిశునాగునకు వివాహము జరిగెను. ధనవంతుల యిండ్లలోని పెండ్లిండ్లు తప్పకుండ మహా వైభవముగా జరుగును. ఆ వైభవము వధూవరుల మనస్సులలో నుండునో యుండదో తెలియదు. బయటనున్న బాజా భజంత్రీలకు ముద్దు ముచ్చటలకు వధూవరుల యెడఁదలలోనున్న ప్రేమ భావము మూలభూతమై యుండవలయును. ఆ ప్రేమయే ఇదిఁగా బరిణమించవలయును. లేదా యా ప్రేమకు దీనికి సామరస్య ముండవలయును. అట్టి సంబంధము లేకుండ వారి మనస్సులు మనస్సులే. బయటి యుత్సవ ముత్సవమే యన్నట్లు జరుగును. వారి వివాహ మట్లు జరిగెను. వివాహమైన తరువాత నొకనాటి రాత్రి శుభ ముహూర్తము చూచి వారిద్దఱి నొక సౌధమునందు నుండున ట్లేర్పాటు చేసిరి. శిశునాగుఁడు వంకజాబిల్లితో మాటాడడు. పలుకరించడు. ఆమె వంకనే చూడడు. వంకజాబిల్లి యతనివంకఁ జూచును. పలుకరించదు. అతని దగ్గఱకుఁ బోదు. ఇట్లు దినములు గడువ నారంభించెను. రాత్రులును గడువ నారంభించెను. వారిద్దఱికిఁ బరస్పరము సంబంధములేదని పరిచారికలకుఁ దెలియును; వృద్ధ క్షత్రియ స్త్రీలకుఁ దెలియును. చంద్రమతీదేవికిఁ దెలియును. ఇట్లే కాలము గడువఁజొచ్చెను.

ఒకనాఁటి ప్రొద్దుగ్రుంకువేళఁ గాశీనగరమునకు నజాతశత్రువు వచ్చెను. అతడు వచ్చుచున్నాడన్న వార్తయే లేదు. నిజముగా నట్టివారు వచ్చునపుడు మునుముందుగా వార్త రావలయును. కొన్ని గుఱ్ఱములతో కొందఱు పదాతులతో రావలయును. అజాతశత్రువు పలుచోట్లకు రాజ పక్షమున వెళ్ళును. రా జెంత పరివారముతో వెళ్ళునో యంత పరివారముతో వెళ్ళును, రా జెచ్చటికినిఁ గదలడు. సర్వ స్థలములకు నితఁడు రాజ ప్రతినిధిగాఁ బోవును. అందుచేత నతఁ డొంటరిగా వెళ్ళుట యెవ్వరును చూచియుండలేదు. అతడు వచ్చుచున్నచో మగధ రాజ్యమునందంతటను రాజే వచ్చుచున్నాడని యనుకొందురు. అట్టి యజాతశత్రువితా నొక్కఁడు గుఱ్ఱముమీదఁ గాశీ నగరమునకు వచ్చెను. అతనిని మహా నగర ద్వారపాలకులు లోనికి రానీయలేదు. అతడు తాను యువరాజుతో నొక వార్త చెప్పవలయుననియు, యా వార్తను వేదమరీచి పంపించెనుదనియు వారితోఁ జెప్పి యీ సంగతి పోయి యువరాజుతో మనవిచేయురండు. ఆయన యంగీకరించిన నే పోయి వార్త చెప్పెదననెను. వేదమరీచి పేరు చెప్పినంతనే వా రతనినిఁ బోనిచ్చిరి. క్రమముగా నతఁడు దజాతశత్రుడని నలుగు రైదుగురికిఁ దెలిసెను. మగధ రాజ్యమున దజాతశత్రువుయొక్క ప్రాధాన్యము చాలమందికిఁ దెలిసినదే. అందుచే నతనిని కొందఱు మిక్కిలి గౌరవించి యతనికి విడిది మొదలైనవి యేర్పాటు చేయుటకుఁ బ్రయత్నింప నారంభించిరి. అజాతశత్రువు తా వార్త యువరాజుతో చెప్పి వెంటనే వెడలిపోవలయుననియు నా రాత్రి యచ్చట నుండుటకు వీలే లేదనియుఁ జెప్పగా నతనిని శిశునాగుని వద్దకు దీసుకొనిపోవుటయే ప్రధానముగా భావించి శిశునాగుని కడకు నతని రాకను గూర్చి వచించుటకు వెళ్ళిరి. అజాతశత్రుఁ డిట్లొంటరిగా నేల వచ్చెను? అతడు గిరివ్రజపురము కోటయే యిల్లుగాఁ గలవాడు. అతనికి వేరె దిక్కులేదు. తల్లిదండ్రులు లేరు. మాళవ దేశమునఁ బినతండ్రులున్నారు వారికి నితనికి సంబంధములేదు. నేను పోయి నా తల్లిదండ్రులను చూచి వత్తుననిగాని మా దేశము వెళ్ళివత్తుననిగాని యతడు రాచకొలువునందు సెలవు తీసుకొనవలసిన యవసరములేదు. నందివర్ధన మహారాజుతో

నతడు తనకుఁ బది దినములు సెలవిప్పించవలయునని యడిగెను. రాజున కాశ్చర్యము వేసెను. ఏమి చేసెదవనెను. ఎక్కడికి పోయెద వనెను. అనారోగ్యముగాఁగూడ లేవుకదా! రాజకార్యములయొక్క బరువు నీ మనస్సునకు నోపరానిదిగా నున్నచో నూరకే యుండుము. పది దినములు పనినిఁ బట్టించుకొనకుము నీ యిష్టము వచ్చినట్లుండుము. నగర పరిసరములందున్న పుష్పోద్యానములలో విహరింపుము. ఓయీ! నీ కిచ్చట విహరించరాని స్థల మేమున్నది? పూర్వము నా మనస్సులో నున్నదానిని నీతోఁ జెప్పుచున్నాను. ఆ యూహ విఘటిత మైపోయినది. వేదమరీచి కిచ్చట నెంత యధికారము కలదో నీకు నంత యధికారము కలదు. ఈ రాజ్యము నీదియు, వేదమరీచిదియు ననుకొంటిని. ఇప్పుడట్లు కాలేదు. కాకపోయినంత మాత్రాన నీవు యథేచ్ఛముగా నిచట తిరుగుటకు నభ్యంతర మేమియు లేదు. నీ యాహార విహారములయొక్క స్వేచ్ఛకు వేదమరీచి యడ్డమురాదు. నీకు పది దినములు సెలవెందుకో? మహానగరమును వదలిపోవుట యెందులకో? అని యెంత చెప్పినను అజాతశత్రువు తన మనస్సు బాగుగా నుండలేదనియు నూరకే దేశముమీదఁ దిరిగి వచ్చినగాని తన మనస్సుకు శాంతి యేర్పడదనియుఁ జెప్పి రాజు నొప్పించెను. పది దినములలోఁ దప్పకుండఁ దిరిగి వత్తునని రా జతనివద్ద వాగ్దానముఁ దీసుకొనెను. వేదమరీచితోఁ జెప్పి పొమ్మనెను. అజాతశత్రువు రాజుతో సరే యనెను. కాని యాతలకు వచ్చిన తరువాత వేదమరీచితోఁ జెప్పి వెళ్ళుటకు తన మనస్సంగీకరించలేదు. అతనికి నందివర్ధనుడు తల్లియుఁ దండ్రియు దైవమును. ఆయనతో చేయుదునన్న పని యతడు చేయకుండ నుండుట యెన్నడును లేదు. వేదమరీచితోఁ జెప్పిపోదునని యాయన దగ్గఱ ననెను. అనునప్పు డాలోచించి యనలేదు. ఈతలకు వచ్చిన తరువాత నది యాలోచించి యనలేదని యతనికిఁ దెలిసెను. అనకపోయినను జేయక తప్పదే. తనకు రాజు నందివర్ధనుడు కాని శత్త్రాసనమునందు వేదమరీచి లేదే. రాజనిన మాటలలో రెండు వాక్యములు తత్పూర్వమైనచో నతనిఁ దీసుకొనిపోయి స్వర్గలోకమునందుఁ గూర్చుండ బెట్టెడివే. ఇప్పువా

మాటలు తన కధిక వ్యధాజనకములే యగుచున్నవే. అట్టి వేదమరీచి
యిప్పుడు తనకు నెచ్చటికైనఁ బోవలసినచోఁ జెప్పిపోవలసిన స్థితిలో
నున్నదా ? అప్పుడు మాత్ర మట్టి స్థితిలో నుండదా ? అజాత శత్రువు
తాను వేదమరీచికడకే పోయెను. ఆమె కెదురుగా నిలుచుండెను. ఆమె
రహస్యము నాడు సాయంకాలమున విన్న ముగ్గురిలో నితఁడొకడు. తరు
వాత మూడు నాలుగు దినములు గడచెను. ఈ నాలుగునాళ్ళలోఁ దాను
మయూరశర్మనుఁ జూడలేదు. తన కజాతశత్రువు గనిపించలేదు. వా
రిద్దఱు నేమనుకొనుచుండిరో ? మఱలఁ గలిసినప్పు డేమి మాటాడవల
యునో యన్న స్థితిలో నున్న వేదమరీచి కెదురుగా నజాతశత్రువు నిల
చుండెను. ఇందుకు వచ్చితినని యతఁడు చెప్పవలయునా ? ఎందుకు
వచ్చితివని యామె యడుగవలయునా ? కొంతసే పిద్దఱు నొకరినొకరు
చూచుకొనుచన్లే యుండిరి. ఒకరి నొకరు చూచుకొనుచుండిరి. చూచుచు
చూచుచున్న యజాతశత్రుని కన్నులనిండ నీళ్ళు వచ్చెను. అతని కన్నీళ్ల
చూచుచున్న వేదమరీచి కన్నులనిండ నీళ్ళు పొంగివచ్చెను. అతడు తన
యూహలనుఁ బట్టుకొనలేక పోయెను. అతని బొమ్మ నియమింపబడిన
దుఃఖముచేత నుబుకుచుండెను, వ్రాలుచుండెను. ఆమెకూడ తన దుఃఖ
మును నిలుపుకొనలేకపోయెను. ఇట్లియిదాఱు నిమేషములు జరిగెను.
అజాతశత్రుఁ డిట్లనెను. శిశునాగుడు పెండ్లియాడినాడు. తమరికిది తెలి
యునా ? వేదమరీచి తెలియునన్నట్లు తల యాడించెను. అజాతశత్రు విట్ల
నెను. "తమ రతనినే ప్రేమించుచుంటిరా ?" వేదమరీచి కాదన్నట్లు తల
యాడించెను. వేదమరీచి రహస్యమేమో యజాతశత్రునకుఁ దెలియలేదు.
అతనినిఁ బ్రేమించుటలేదు. ఇది యేమి సంబంధము ? అతఁడీమె జీవి
తము నిట్లేల యధోగతి పాలుజేసెను ? ఎందుకు చేసెను ? మగధరాజ్య
మున కీమె యొక్కతెయే వారసురాలు. ఈమె నిట్టి పాప క్లేశ సంబంధ
మున బిగించియుంచినచోఁ దా నీ రాజ్యము నాక్రమించుకొనవచ్చునని
చేసెనా ? ఇది యేమి యూహ ? ఇది యెవడో రాక్షసుడో పిశాచమో
చేయవలసిన యూహ. అంతలో నజాతశత్రునకుఁ గోప ముబికి వచ్చెను.

ఇట్లనెను : "నాకు శిశునాగుఁ డాజన్మ శత్రువు. అతనిని నేనో, నన్నతడో
సంహరించినగాని యీ రాజ్యమునందు శాంతి లేదు. సమస్త భారతదేశ
మునఁ బ్రసిద్ధులైన కటారికాండ్రలో శిశునాగుఁ డొకడు. నా పేరు కూడ
గొప్ప కటారికాండ్రలోఁ జెప్పికొందురు. నా తండ్రి యాస్తి నా జ్ఞాతు
లపహరించినపుడు పదేండ్లు నేవేళ యెట్టిదోయని యాయుధ విద్యలం
దధిక పరిశ్రమఁ జేసితిని. అప్పుడు పలుమంది కటారికాండ్రతో యుద్ధము
చేసితిని. చాల గెలుపులు గెలిచితిని. మీ నాయనగారు నాయం దింతటి
యనుగ్రహము చూపించనిచో నా బ్రదుకు కటారికాని బ్రదుకయ్యెడిది.
ఈ పదియేండ్లు నాకు కత్తి విద్య యభ్యాసములో నుంచుకొనుటకే వీలు
లేక పోయినది. నేను పేద కటారికాడుగా బ్రదుకుట మానివేసి యిచట
రాజపురుషుడిగా బ్రదికితిని. నేను మఱలఁ గొన్ని యేండ్లు దినదిన మభ్యా
సముఁ జేసినచో నా తొలివిద్య నాకు వచ్చును. దానిని పదిరెట్లభివృద్ధి
పఱచుకొనగలను. అట్లు చేసెదను. శిశునాగునితో నేను విరోధించితిని.
అతనికి నేను బలవచ్ఛత్రువను. నేను కాశీనగరమునకుఁ బోవుచున్నాను.
ఆ యువరాజుతో నీ మాట చెప్పివత్తును. ఈ మాట మహారాజుతోఁ
జెప్పలేదు. తమతోఁ జెప్పి మఱియు వెళ్ళుమని నాయనగా రన్నారు.
మీరు రాజ్యాధికారిణీ పదమునం దున్నారు గనుక నేను మీ భృత్యుడను
గనుక మీతోఁ జెప్పియే పోవుటకు నా మనస్సు సంగీకరింపఁ జేసితిని.
అనగా వేదమరీచి యిట్లనెదు. "ఓయి ! అజాతశత్రూ ! నేను నిన్నిన్నాళ్ల
గౌరవించితిని. ఏకవచన ప్రయోగము చేయలేదు. నేటినుండి నిన్ను గౌర
వము చేయను. నీవనియే మాటాడుదును. నీవుకూడ నన్ను రాజ్యాధికారిణి
గా చూడవద్దు. తమరు మీరు మొదలైన మర్యాద శబ్దములు వాడవలదు.
నీ వనియే వాడుము. దాని కంగీకరించినచోఁ దరువాత చెప్పెదను."
అనగా నజాతశత్రువు తా నంగీకరించితి ననెను. అపుడు వేదమరీచి
యిట్లనెను. "నీవు శిశునాగునివద్దకుఁ బోయి యతనికి నీకు విరోధమని
చెప్పకుము. అది యిప్పుడే చెప్పనక్కఱలేదు. అతడు రాజుకాడు. యువ
రాజు. నీవును యువరాజ స్థానమునందే యున్నావు. మీ యిద్దఱు సమా
నులు. వారి నగరమునకుఁబోయి నీ వీ సంగతి చెప్పుట నీ మర్యాదకు

నష్టము. కాని నీ పెట్టును వెళ్ళుచున్నావుకదా! అతనితో నొక మాట చెప్పుము. వేదమరీచి పెండ్లియాడబోవుచున్నది. నీతోఁ జెప్పిరమ్మన్నది అన్న మాట చెప్పి వచ్చివేయుము. ఇది నా యాజ్ఞ. నేను నిన్నాజ్ఞాపించుటకు నాకున్న యధికారము నేను రాజు కూతురు నగుట కాదు. నీవు నన్ను నీవని పిల్చుటకు నీ విప్పు డంగీకరించితివే ఆ చనువు కారణము" అని వేదమరీచి యనగా నజాతశత్రువు తన ప్రక్క వ్రేలాడుచున్న ఖడ్గము నొరనుండి తీసి వేదమరీచి పాదములపైఁ బెట్టి మఱలఁ దీసికొని పోవుచుండెను. వేదమరీచి యతని మణికట్టు తనచేతఁ బట్టికొని యతని కన్నులలోఁ జూచెను. ఆ చూపులు విచిత్రముగా నుండెను. పైనుండి జల ప్రవాహము కొండ యంచువఱకుఁ వచ్చును. అది జలపాతము. క్రింద సామాన్యముగా జలపాతమగుచోట నఖాతమై యుండును. ఒకానొక జలపాతము జరుగు స్థలమున నొక యెత్తయిన మహా శిల యుండును. ఆ శిశిర జల స్తబకము రాతిమీదపడి శిథిలమై శీర్ణమై రాతిక్రిందికిఁ దొరలిపోవును. ఆ మహాశిలయొక్క చుట్టునున్న ప్రదేశమంతయుఁ దటాకముగా గట్టును. ఆ తటాకాభమైన యా జలమునకు నడుమ నీ రాయి పైకెత్తుగా నుండును. మహా క్షేత్రములయందుఁ బుష్కరిణి యుండును. దాని నడుమ మండపమొకటి కట్టియుండును. ఆ రాయి యా మండపము వలె నుండును. ఆ చుట్టునున్న తటాకాభమైన జలము నదిగా దిగువకు బ్రవహించి పోవుచుండునుగాని లేనిచో నా శిలను ముంచివేయును. ఆ ప్రవాహము సముద్రగామియై పోవుచుండును. ఇచట నిలువ యుండదు. నీరు పొంగదు. శిలను ముంచదు. ఆ శిలమీఁద నా శిశిర జలగుచ్ఛములు తపేలున పడుటయు, చిద్రుపలగుటయు, విరిసిపోవుటయు మాత్రమే నిత్యము జరుగుచుండును. ఆ స్థితి వారి యిద్దఱి దృక్ప్రసారమున భాసించెను. ఆమె చూపులు జలపాతమువలె నుండెను. అతని కన్నులు శిలవలె నుండెను. ఎంత శిలయైనను, ఎంత తజ్జలమును తనమీద నిలుపుకొనలేక పోయినను, తనమీద పడిన నా జలము నెంత చిద్రుపలు వేసినను తచ్ఛిలా ప్రదేశము నిత్యస్నపిత మగుచుండును. దానియొక్క యార్ద్రితకు మొద

లు తుదయు లేవు. అజాతశత్రువు తన ఖడ్గమును తాను తీసుకొని వెనుదిరిగి చూడకుండ వెడలిపోవుచుండెను. వెనుకనుండి యొక సన్నని యేడుపు కూనరాగముగా నెవడో వేటకాఁ డపహరించుకొనిపోయిన తన పిల్లలను వెదకి వెదకి కనిపించక నిశావేళ తన గుహకువచ్చి ముంగాళ్లు చాచి దానిపైన తన తల యొరిగించుకొని నిస్సహాయమైన స్థితిలోనుండి దుఃగపడుచున్న తల్లి పులి నోటివెంట గర్జన కానిది, యఱపు కానిది, తానరుపవలయునని యనుకోనిది, వట్టి దుఃఖము తనంతట తాను తనకుఁ దెలియకుండఁ దన ప్రయత్నము లేకుండ యొక సన్నని ధ్వనిగా వెడలి వచ్చునట్లు వేదమరీచి గొంతులోనుండి వచ్చినది. ఆ ధ్వని యజాతశత్రుని శ్రవణగోచర మయ్యెను. మఱియొక్కఁడైనచో వెనుదిరిగి చూచెడివాడే. అతడు చూడలేదు. ఏలయనగా నా ధ్వని వచ్చి యతని మనస్సులోనున్న కోపాగ్ని నినుమడింపఁజేసెను. ఆ సన్నని దుఃఖభారము తన పని తాను చేసి యతనిచేత వెనుదిరిగి చూడనీయలేదు.

అజాతశత్రువు శిశునాగుని యనుజ్ఞ కొఱకుఁ జాలసేపు ప్రతీక్షించి యుండవలసివచ్చెను. చివరకు రమ్మని యాజ్ఞ యైనది. శిశునాగుఁడున్నది పంకజాబిల్లి యొక్క సౌధము. అచ్చట శిశునాగుఁ డుండగా నెవ్వరును శిశునాగుని పద్దకు బోయి యేమియుఁ జెప్పరు. ఈ వచ్చిన యజాతశత్రువుయొక్క మగధరాజ్యమునందలి ప్రాముఖ్యము నెఱిగినవారు వీని వార్త చెప్పక తప్పదనుకొనుచు చెప్పవలయునా వలదా యనుకొనుచుఁ దొలుత మహారాణి యనుజ్ఞ కావలయును. ఆమె యంగీకరించినఁగాని చెప్పుటకు వీలులేదు. వేదమరీచి పంపిన వార్త వెంటనే చెప్పవలయుననియు వెంటనే వెడలిపోవలయుననియు యజాతశత్రుఁడు కూర్చుండెను. పోయి రాణితోఁ జెప్పిరి. రాణి యాలోచించెను. ఏమి వార్తయైయుండును? పరాశరశాస్త్రికి వార్తఁ బెట్టెను. ఆయన వచ్చెను. యువరాజునకును యువరాణికిని సంబంధములేదని సర్వజనులకుఁ దెలియును. పరాశరశాస్త్రి యాలోచించెను. ఇంతకన్నఁ జెడిపోవునది లేదుగదా! అ వార్త యెట్టిదో

తమకు తెలియదుగదా ! ఎట్లైన నేమి ? ఆ వార్తాబలము వలన శిశునాగుని మనస్సు మాఱునేమో ! మాఱనిచో నష్టములేదు. మాకీపాటి లాభమేగదా ? అని శాస్త్రియు రాణియు నూహించి యజాతశత్రునకు శిశునాగుని దర్శనముఁ జేయించిరి. యజాతశత్రుడు తాను శిశునాగునితో మాటాడుచున్నప్పు డచ్చట నెవ్వరు నుండరాదనెను. అందఱు వెడలిపోయిరి. శిశునాగుఁ డజాతశత్రు నెఱుగడు. అతడు వచ్చి తన్నుఁ జూడ నని దౌవారికుడు చెప్పగా శిశునాగుడు విని యూరకుండెను. అజాతశత్రువు వచ్చెనన్న మాటయే శిశునాగుఁ డెఱుగడన్నట్లు యువరాజు తలవంచుకొని కూర్చుండెను. అజాతశత్రున కర్థముకాలేదు. అందఱు పోయిన తరువాత నజాతశత్రుఁ డిట్లనెను. "నన్ను వేదమరీచి పంపినది. నే నచట రాజోద్యోగిని. నీతో నొకమాట చెప్పుమన్న" దనగా శిశునాగునకుఁ గోపము పొరలివచ్చినది. జొడ్డులోని కైజారు తీసెను. కన్నులు విప్ప యజాతశత్రునివంకఁ జూచెను. అజాతశత్రుడు నవ్వెను. ఇట్లనెను. "నేను నిన్ను నీ వనుటకు యధికారము వేదమరీచి నా కిచ్చినది. ఆమెను నేను నీ వనియే వ్యవహరింపవలయునని యామె కోరినది. అందుచేత నేను నిన్ను గూడ నీవనవచ్చును. ఇంకను మనసులో నంతటి గౌరవము మిగిలి యున్నదా ? గౌరవమునకును నీకును సంబంధమేమి ? నా చేతిలో నీ వున్నది. మన మిద్దఱము యుద్ధము చేయుటకు నా కభ్యంతరములేదు. ఇది నీ రాజ్యము. నన్ను పట్టించి జెయిలోఁ బెట్టించెదవా ! పది దినములలో మగధ సైన్యములు వచ్చి నీ సైన్యమునకు నామరూపములు లేకుండ చేయును. ఓయీ ! మగధరాజ్యము నపహరింపవలయుననికదా నీ యూహ. నీవు నన్నిట్లు జెయిలో బెట్టినచో నా యూహ మొదటనే త్రుంచికొనిపోవును. అగగల యోపిక యున్నచో నాగుము. వేదమరీచి నీతోఁ జెప్పుమన్న మాటలు రెండున్నవి. అవి చెప్పి నేను వెడలిపోవుదును. ఈ లోపుగా నేను నీతోచెప్పవలసిన మాటలు రెండున్నవి. అవి చెప్పిన తరువాత గాని వేదమరీచి చెప్పిన మాటలు చెప్పను. నా పే రజాతశత్రువు. పేరే కాదు. నేను నిజముగా నజాతశత్రువను. నా తండ్రి యా

కౌంగిలించిన వారితోకూడ నేను శత్రుత్వముఁ బూనలేదు. నీ యొక్కని మూలమున నేను జాతశత్రువనైతిని. ఒక్కటియే మాట. నీకుఁ బరమ విరోధి యొక్కడు గిరివ్రజపురమున నున్నాడని మరచిపోకుము. వాని చేతిలో నీవో, నీ చేతిలో వాడో చావవలయును. నీవు భారతదేశమునందు ప్రసిద్ధి వహించిన కటారికాండ్రలో నొకడవు. అట్టి కటారికాండ్రను గుఱించిన వార్తలు నీవుగూడఁ దెలిసికొంచు నున్నవాడ వైనచో నా పేరును నీవు వినియుండవచ్చును. వీడు నీకు పట్టి విరోధి కాదు. వేదమరీచి నీతోఁ జెప్పుమన్న మాట యేమనగా నది యొక్కటే మాట. అమె యొక్క వివాహము సిద్ధమైనది. ఆమె పెండ్లి చేసుకొనఁబోవుచున్నది. నీతో నీమాట చెప్పుమన్నది" అని యజాతశత్రువు చరచర నడచిపోయెను. రాజద్వారము దాటెను. నగర ద్వారము దాటెను. దుర్గ ద్వారము దాటెను.

శిశునాగుఁడు కొంత సేపట్లు కూర్చుండెను. కొంత సేపు మహాగ్నివలె మండెను. కొంత సేపు విపరీతముగా నవ్వెను. ఇంతలో నతనికి వంకజాబిల్లి కనిపించెను. ఆమెను హఠాత్తుగా కౌగిలించుకొనెను. విపరీతముగా ముద్దాడెను. తగులబడిపోయిన మన్మథుడు మఱల బ్రతుకువేళ దహనవేళా దశా పరిణామము వెనుకకుఁ దిరిగి మఱల నా దశలనుఁ బొందినగాని రూపము కట్టుట జరుగనిచో భస్మమైన దశకుఁ బూర్వము ధూమ దశ. తత్పూర్వదశ జ్వాలాదశ. తత్పూర్వదశ సాగ్నికాష్ఠదశ. ఇట్లు వెనుక వెనుక దశలు నిర్మించుకొన్నచో భస్మదశకు వెనుకనున్న ధూమదశయు, దాని వెనుకనున్న యగ్నిమత్కాష్ఠదశయు నీ రెండు దశలనుఁ గలసి మన్మథుడు పునరుజ్జీవింపబోవుచున్నట్లు భాసించెను.

౨౧

తరువాత నాల్గయిదేండ్లకు మయూరశర్మ చనిపోయెను. చనిపో

యిన తరువాత నందివర్ధనుడు నేను మాత్ర మెందుకు బ్రతికియుండవలయు ననుకొనెను. ప్రజలలో రాజు తరువాత రాజ్య మెవరు చేయవలయునన్న ప్రశ్న మిక్కిలిగాఁ దీవ్రత వహించెను. నందివర్ధనున కా సంగతి తెలియును. అజాతశత్రుడును వేదమరీచియు వివాహమాడినచో యీ ప్రశ్న సన్నగిల్లిపోవును. ప్రజలు వేదమరీచిని రాణిగా నంగీకరింతురు. వారి సమస్య యంతయు —— వారికి సంతానము కలుగును. ఆ సంతానమున కుత్తరాధికారము కలుగునన్న యాశమీఁద నిలిచియుండును. కాని వారిద్దఱు వివాహమాడుట యెట్లు ? తన కూతును వివాహమాడుమని తా నజాతశత్రునితో నేమని చెప్పును ? ఈ రహస్యము తెలిసినది నలుగురే. తెలిసినది నలుగురన్న పేరేగాని నలుగురు నొక్కటియే. అయినను శరీరములు భిన్నములగుటచేత నలువు రనుకొనక తప్పక వచ్చెను. ఇప్పుడు ముగ్గురే. తానుగూడ మరణించినచో నా యిద్దఱే యగుదురు. ఆ యిద్దఱిమధ్య నీ రహస్యము రహస్యమేకాదు. తన యూహ యెంతవఱకు ఫలించునో తనకుఁ దెలియదు. తా నిది నోటితో ననెడిదికాదు. సూచనగా నజాతశత్రునితో నాలుగేండ్ల క్రిందనే చెప్పెను. ఒక బాలిక యున్నది. ఆమె కేమియుఁ దెలియదు. ఒక కుత్సితుఁ డామెను వంచించెను. ఆ బాలిక జీవిత మేమి కావలయును ? ఆ పాపమునకు నా బాలిక యెంత వఱకు బాధ్యురాలు ? బాలిక యైనప్పుడుకూడ నూహయు సుఖాశయు నుండునే కదా ? లోకజ్ఞానము లేనప్పుడు పసివాండ్రుగా నున్నప్పుడే వయసు రాబోవు సంధికాలమునందే జీవికి సుఖాశ యుండును. అది లోకమునుబట్టి చిత్రవిచిత్రములుగా నుండును. లోకజ్ఞానము లేనప్పు డొక పనిచేయును. లోకజ్ఞానము కలిగిన తరువాత దాని ఫలితము లనుభవింపవలసి వచ్చును. అజ్ఞానదశలో బాలదశలో జరిగిన కొన్ని సన్నివేశములకు పెద్దయైన తరువాత జ్ఞానదశలోఁ జేసిన కార్యములకు నా మానిసి యెంత వఱకు బాధ్యుడుగా భావింపబడునో యంతవఱకు బాధ్యుడుగా వానికిగూడ బాధ్యుడుగా భావింపఁబడుట న్యాయముకాదు. ఇందులో నొక భేదమున్నది. వాడు పసివాడే. వానికి బుద్ధి రాలేదు. వాఁ డవివేకముతోఁ జేసిన పనికి

వానిని బాధ్యునిఁ జేయుచున్నాము. అనగా జీవుఁ డొక్క శరీరమునందుఁ బ్రవేశించినంతనే వాడొక వ్యక్తి. వాడు వాడు — ఆ శరీరముతో జరిగిన సర్వ కార్యములకును వానికిని సంబంధము — ఆ రెంటికి నవినాభావ సంబంధము. ఈ విషయముకూడ మానిసియొక్క పూర్వజన్మ సంస్కారము, దానినిబట్టి వీడు జన్మించుట, వాని జీవితమంతయు దానిమీద నాధారపడి యుండుట, నిర్ధారితమగుచున్నది. దీని యర్థ మేమనగా నొక క్రియ జరుగుటలో జరుగుటకే ప్రాధాన్యముగాని యది యెందుకు జరిగిన దనుటకుఁ బ్రాధాన్యము లేదు. ఆ క్రియకు కర్త వాడు. కర్తృత్వము వానియందున్నది. కర్తృత్వ జ్ఞానము వాని కున్నదా లేదా యన్న ప్రశ్న లేదు. వాడు పసివాడైనను వాని నా కార్యమునకుఁ గర్తగా లోక మెంచుటవలన తత్కర్తృత్వాభిమానము వాని జీవలక్షణమునం దున్నదని లోక మంగీకరించుచున్నది. లోకము జీవుని నంగీకరించుచున్నది. లోకజ్ఞానము క్రమముగా వచ్చును. రాదు. కర్తృత్వజ్ఞానము జీవనిష్ఠమై యున్నదన్నమాట. అయ్యో ! వానికి లౌకికజ్ఞానము కుదురకముందే వానియం దీ కర్తృత్వము నారోపించుట న్యాయము కా దనగా లోకజ్ఞానము కుదురకముందే వానియందు సౌఖ్య భావన దుఃఖభావనయు నున్నదిగదా ! వాడు భావించు సౌఖ్యము వానికి లోకజ్ఞానము రాకముందే భావించుచున్నాడుఁగదా ! లోకమునందు చేసెడి కార్యములకు సుఖ దుఃఖములు ఫలితములు. కార్యమునందలి కర్తృత్వాభిజ్ఞానము తెలియకముందే తత్కార్య ఫలితమైన సుఖాశ యెట్లు కలిగినది ? ఇది ప్రశ్న. అందుచేత జీవుడు తాను చేసెడు పనికి తాను బాధ్యుడు వాడు తెలిసి చేయవచ్చును. తెలియక చేయవచ్చును. అనగా లోకమునందు కర్మకుఁ బ్రాధాన్యమున్నదని యర్థము. ఇట్టి స్థితిలో వేదమరీచియందు దోషము లేదని చెప్పుట యెట్లు ? ఉన్నది. తత్కర్తృత్వము తజ్జీవగతమై యున్నది. అది బాల్యదశ. అందుచేత నామెను దూషించరాదన్నచో బాల్య యౌవన కౌమారములు శరీర దశలు. శరీరమునన్న యీ దశలనుబట్టి జీవుడు వర్తించునా ? జీవుడు తా నెప్పుడు శరీరమును స్వీకరించెనో దానికి సహజమైన దశలను దత్తత్కాలములయందుఁ జేసిన కార్యములను సర్వము నంగీకరించెననియే యర్థము.

ఇట్టి యాలోచనలతో నందివర్ధనుడు తరువాత రెండు మూడే
డ్లలోఁ జనిపోయెను. తండ్రి చనిపోయినంత నే రాజ్యమున కుత్తరాధికా
యెవరన్న ప్రశ్న మఱియును బలిసెను.

ఒకనాఁ డజాతశత్రుడు వేదమరీచివద్దకు వచ్చెను. నీవు వివా
హము చేసికొనక తప్పదు. లేనిచో ప్రజ లూరకుండ" రనెను. వేద
మరీచి :- ఎవరినినిఁ జేసికొమ్మందువు ? అజాతశత్రువు :- నీ యిష్టము
వచ్చిన వానిని. వేద :- నా కిష్ట మెవ్వరిమీదను లేదు. అజా :- నీవు
చేసుకోవలసిన యవసర మున్నది. వేద :- చేసుకొందును. ఎవరిని
అజా :- మఱల నదే ప్రశ్నయా ? ఎవరినినో యొకరిని ! వేద :- అట్ల
యినచో నిన్నే చేసుకొందును. నీవు చేసికొందువో లేదో నాకు తెలియదు.
నన్నుఁ బెండ్లియాడుటకు నీ వొక్కఁడవే తగుదువు. ఇది పెండ్లి కాదు.
పెండ్లి కాదని యెవనికిఁ దెలియునో వాడే తగును. ఇది పెండ్లి యని
యెవ డనుకొనునో నేను వానిని పెండ్లి చేసుకొనుట సంభవించదు. వే
నట్టి వానిని వివాహమాడినచో వాని భవిష్యజ్జీవితమును నాశనముఁ చేయు
టయు ప్రజలను మోసగించుటయు జరుగును. కనుక నన్ను నేను మోస
గించుట ప్రజల కొఱకు చేయవలయును. నాతోపాటు నా యందు దయ
గలిగి నాయందొక ప్రేమ యుండి, వాని జీవలక్షణము, నా జీవలక్షణము
సమానమైనవై యభారతీయమైన యొక ప్రేమ భావము కలిగియుండి
నేను నన్ను మోసగించుకొన్నట్లే మరియొకఁ డెవడో నా కొఱకుఁ దన్ను
తాను మోసగించుకొన నెంచివాఁ డున్నచో నేను వానిని వివాహమాడెదను.
ప్రజలు తృప్తులగుదురు. కాలము గడచును. పదేండ్లు గడువ వచ్చును.
ప్రజలు నాకును నన్నారీతిగాఁ బెండ్లాడిన వానికిని సంతానము గలుగ
ననియు, వాడు రాజ్యమున కధికారి యగుననియు ననుకొనుచుందురు. ఆ
యాశమీద పది పండ్రెండేండ్లు జరుగవచ్చును. పాతిక యేండ్లు జరుగ
వచ్చును. మే మిద్దఱము కలసి యొక పిల్లవానిని దత్తతఁ చేసుకొన
వచ్చును, వాడు రాజ్యాధికారి యగును. నా పాపము నాతోడను, నన్నట్లు
ప్రేమించినవానితోడను నశించిపోవును. నన్నట్లు పెండ్లాడెడువాఁ డెవడు

అజాతశత్రూ ః మనస్సు చాల చిత్రమైనది. ఒక పాపకార్యము పాపకార్య
ముగా నొకప్పుడుగా భాసించి మఱియొకప్పుడు భాసించదు. తారయుఁ
జంద్రుడును సంసారముఁ జేసిరి. ఆ తార కన్న బుధుని చంద్రునికిచ్చి
తెచ్చికొని బృహస్పతి మఱల తారను తన యింటిలో బెట్టుకొనెను. అట్లే
నా రహస్య మెఱిగినవాడు నన్ను మాగధ ప్రజలమీద గల ప్రేమతో నా
యందు గల సానుభూతితో నిప్పుడు వివాహమాడి రేపు ప్రొద్దున నే నిట్టి
దానినని తెలిసికూడ నాయందు కామభావము కలిగి నాయందు సంతానముఁ
గనవలయునన్న వాంఛ వెలార్చినచో నేను దాని కంగీకరించను. నే నత
నికి భార్యగా నుందును. పెండ్లి చేసుకొందును. నాకు నతని కేమియు
సంబంధము లేదు. ఒక్క గదియందే పరుందుము? ఏక శయ్యాగతుల
మైనను కావచ్చును. కాని మా యిద్దరకుఁ శరీర సంబంధమనునది
యుండనే యుండదు. పాతిక యేండ్లు ముప్పదియేండ్లు గడచిన తరువాతఁ
బ్రజలకు సత్సంతానమునం దభిలాష కలిగినచో మేమిద్దఱ మెవనినో
దత్తత చేసుకొందుము. ఈ నియమము లంగీకరించి నన్నెవఁడు వివాహ
మాడును ? ఎవ్వడు నాడడు ?" అనగా నజాతశత్రువు "ఎవఁడో
యొక్కఁడు వివాహ మాడి తీరవలయును. లేనిచో నీ మగధరాజ్య మే
మగును ?" అనగా వేదమరీచి "ఈ మగధరాజ్య మేమి కావలయునన్న
దిగులు వేనికి గలదో వాఁడే పెండ్లియాడును" అనెను. అజాతశత్రువు
"సరే ! నేనే పెండ్లియాడుదును. నీ నియమము లన్నియు నే నంగీక
రించితిని. శిశునాగునితో నే నెప్పు డంతటి విరోధము పెట్టికొంటినో
అప్పుడే నాకుఁ దెలియును. అంతటి విరోధము నా కతనిమీద నెందుకు
కలిగెను ? ఈ రీతి పాపము సంభవించని వేదమరీచిని నేను ప్రేమింతును.
అట్టి వేదమరీచిని ప్రేమించుటకు నామెనుఁ బెండ్లాడుటకు నితఁ డడ్డు తగి
లెను. ఇతఁ డా సుఖమునుండి నన్ను బాహిరింపించెను. అందుచేత నతని
మీద నేను విరోధము పట్టితిని — వేదమరీచీ ః ఇదియొక చమత్కారము.
తండ్రి యున్నాడు. అతనికిఁ బెద్ద యాస్తి యున్నది. అత డాస్తినంతయు
బాడుచేసెను. కొడుకు దరిద్రుఁడై నాడు. వీని చిన్నతనములోననే యా

తండ్రి చనిపోయెను. వీడు బ్రదికియున్నన్ని దినములు నా తండ్రికి శ్రాద్ధము పెట్టుచునేయుండెను. ఆ తండ్రి నెఱుగడు. అతఁడితని కపకారి. ఆ తండ్రికి శ్రాద్ధమెందుకు పెట్టవలయును ? అతడు తండ్రియన్న భావమున్నది. ఆ భావముచేతఁ బెట్టుచున్నాడు. అట్లే నేను నీవు నాకు భార్యవై యుండెడిదానివన్న భావముచేత శిశునాగునితో విరోధము పెట్టికొంటిని. చూచితివా ? యెట్లున్నదో — ఇప్పుడు నీవు భార్యవు కావు. నేను భర్తను కాను. మన యిద్దఱి యీ సంబంధము మన మిద్దరము కలిసికొనకమునుపే తెగిపోయినది. తెగిపోకముందీ భావ మున్నదా ? ఉన్నదో లేదో తెలియుదు. అట్టి భావము పుట్టుటకు వీలులేని సమయములో మనము కలిసికొంటిమి. కలిసికొన్న సమయములో నట్టి భావము పుట్టుటకు వీలులేదని నాకుఁ దెలియదు. ఆ భావము నాకుఁ గలిగినది. ఈ భావముయొక్క బలము చూచితివా యెట్టిదో ? అది కలుగనే కలుగకూడని పరిస్థితులలోఁ దత్పరిస్థితుల పరిజ్ఞానములేక కలిగిన తద్భావమునుగూర్చి యొక బలవద్విరోధ మేర్పడుట దానికిఁ గారణము. నిజముగా నేమందువు ? ఈ మగధ రాజ్యమునకును నాకును నేమియు సంబంధములేదు. మీ నాయనగారు నన్ను గాలికిఁ గొట్టుకొనిపోవుచున్నవానిని తెచ్చి యొకచోట పాతిపెట్టి నీళ్ళు పోసెను. ఇది యభిమాన హేతువు. నే నింకేమి చెప్పుదును ?"

అనగా వేదమరీచి "ఐనచో మన వివాహ మెంత తొందరగా జరిగినచో నంత మంచిదిగదా ? ప్రజలకు మనయం దధిక విశ్వాసము కలుగును. మగధరాజ్యముమీద నీ కధికార మిదివరకే గలదు. ఆ యధికారమునకు గంటగించుకొనువారు నేటినుండి యే మాటయు ననుటకు వీలులేదు. నీవే రాజ వగుదువు. నీవు వేఱే పెండ్లిఁ జేసుకొని సంతానము కనవలయునని నీకున్నచో ఆ సంతానమునకు రాజ్యము రాదు. మన మిట్లే యుండి చివరకు దత్తతఁ జేసుకొన్నచో నొక యేబది యేండ్లలో నిది పరిష్కరింపఁబడును" అనెను.

అజాతశత్రువును వేదమరీచియుఁ బెండ్లియాడుచుదన్న వార్త గిరిప్రజ పురమంతయు వ్యాపించుటకు రెండు దినములు పట్టలేదు. ఊరంతయు మాఱుమ్రోగిపోయినది. మేళ తాళములతో నానక దుందుభులతో కాహళారవములతో దిశలన్నియు మాఱుమ్రోగిపోయినవి. ఆతే దేండ్లుగా నీ వివాహము జరుగునని యెదురుచూచిన పలుమంది సంతసించిరి. మన కిష్టము లేకపోయినను నీ వివాహ మెప్పుడో జరుగక తప్పదని యనుకొన్నవారు శిరఃకంపము చేసిరి. వారి మనఃపంకము మఱియు బిగిసెను. అజాతశత్రు వేదమరీచి వివాహము శిశునాగునకుఁ దెలిసెను.

౨౨

ఈ వార్త శిశునాగునకుఁ దెలిసినప్పుడు తన కొడుకుతో నాడుకొనుచుండెను. ఆ కొడుకున కాఱేండ్ల వయస్సు. వానిపేరు కాకవర్ణుడు. గుణ నిరూపణముచేసి పెట్టిన పేరు కాని యూరకే పెట్టినది కాదు. పిల్లవాడు కాఱునలుపు. రాజవంశములో నట్టివాఁ డెట్లు పుట్టెనో యెవ్వరికినిఁ దెలియదు. తల్లి యప్సరః స్త్రీ. అట్టి స్త్రీ గర్భమున నింత కురూపియైన బాలుఁ డెట్లుదయించెను ? తండ్రినిఁబోలి పుట్టెననగా తండ్రి నలకూబరుఁడు కాకపోవచ్చును. జయంతుడు కాకపోవచ్చును. నల మహారాజు కాకపోవచ్చును. నకులుడు కాకపోవచ్చును. ఎట్టనివాడు. రాజలక్షణము మొగమునఁ దాండవించుచున్నవాడు. సర్వ భారత చక్రవర్తి కాఁదగిన లక్షణములు గలవాడు. కాకవర్ణుడు కాకపోయెనా, పిల్లవాని కన్నులాకర్ణాంతములు. ఆ నేత్రములయొక్క కాంతివలన పరమ వికారమైన వాని మొగము దర్శనీయముగానే యుండును. మొగమును చూచుటతోడనే యొక వెగటు తోచును. కాని యా రాజకుమారుడు కన్నులను విప్పి నీవంకఁ జూచినచో నాఱేండ్ల పిల్లవాఁడు. నీవంక నొక మహారాజు చూచినట్లు చూచును. పిల్లవాఁడు మహారాజు కాదు. అందుచేత నీకు వానియందొక యనురాగము పుట్టును. అందమైన పిల్లవాడే యనిపించును. తరు

వాత నీ వనుకొందువు కదా ! అంత అందపు వికారియైన బాలు డుండును కాని వాని కన్ను లేమి కన్నులు ? సర్వ భారతదేశమును పరిపాలించు కన్నులు అనుకొందువు. ఆ పిల్లవానియందంతేకాదు. వాని శరీరావయవ ములయందుఁ జక్రవర్తి లక్షణములుఁ గనిపించును. పిల్లవాని కాళ్లేంతే కాని వాని తెలివితేటలు వాని తీవియు వాఁడు మాటాడెడి లక్షణములను వాఁడు చూచుటలోని గాంభీర్యమును సర్వ ప్రజలకు నతఁడు సర్వ భారత దేశ చక్రవర్తి యగు ననిపించును. అట్టి కొడుకుతో శిశునాగుఁ డాను కొనుచుండెను. పిల్లవా డెప్పుడును తండ్రివద్దనే యుండును. వంక జాబిల్లికిఁ గాకవర్ణునిమీద ప్రేమ యున్నదో లేదో చెప్పలేము. ఆమె యా సుతుని కన్నప్పటినుండి తత్పూర్వపు వంకజాబిల్లి కాదు. తత్పూర్వము వంకజాబిల్లి ముద్దరాలు. మాటాడెడిదికాదు. ఆమె కేమియు నక్కఱలేదు. ఏది యెట్లయినను సరే. తా నచ్చటి కెందుకు వచ్చెనో యామెకుఁ దెలి యదు. పిల్లవానిని కన్న తరువాత పురుడు వెళ్ళిన తరువాత వంకజాబిల్లి పరాశరశాస్త్రినిఁ బిలిపించెను. ఆయనతో నిట్లనెను. "శాస్త్రిగారూ ! ఆ గురువు నన్నిచ్చటికి నాలుగు దినములకుఁ బంపించుననగా నాలో నేదో ప్రవేశించినది. నా తెలివితేటలన్నియుఁ బోయినవి. నా పట్టుదల యంతయు బోయినది. ఈ పిల్లవాడు నా గర్భమునం దుదయించినాడు. ఈ పది దిన ములనుండి నేను పూర్వపు వంకజాబిల్లి ననుకొనుచున్నాను. ఇప్పుడు నా కున్న తెలివి యీ కడచిన సంవత్సరమంతయు దేనిచేతనో సమావృతమై యుండెను. ఈ పిల్లవాఁడు తొమ్మిది నెలలక్రింద నా కడుపునఁ బడలేదు. తత్పూర్వమే కొన్ని నెలలక్రింద బడినట్లున్నాడు. వాడు బయటపడి నాఁడు. నా ప్రాణము తేలిక యిచ్చినది. నా ప్రాణము తేలిక యిచ్చుట గాదు. నా జీవము తేలిక యిచ్చినది. ఈ పిల్లవాఁ డెవ్వడో ? వీడు నా గర్భములో నెట్లు ప్రవేశించినాడు ? పన్నెండు పదమూడు నెలలు కడు పులోనుండి నా జీవలక్షణమున కింత బరువెట్లు కలిపించినాడు ? వీడు నా బిడ్డయేనా ? ఈ యువరాజునకు నాకు సంబంధమేమి ? నా యాత్మమీదఁ నా కదుపు లేనప్పుడు నా శరీరముమీదఁ నా కధికారము లేనప్పుడు నేను శిశునాగునకు భార్యనైతిని. అతనికి నేను సంతానముఁ గంటిని. నేను నిజ

ముగా నతనికి భార్యనగుదునా ? వీఁడు నాకు సంతానమగునా ? ఓయయ్యా ! ఇది చాల సూక్ష్మముగా నున్నది. శిశునాగుడు నాకు భర్త కాఁడు. అవి జ్ఞాతమైన యొక మనోదశయం దనుస్యూతముగా నున్న శరీరముయొక్క యప్పటి యిప్పటి యొకటే యునికిచేత నతఁడు భర్త యనిపించు చున్నది. ఇతఁడు కొడుకనిపించుచున్నాడు. నన్నేమి చేయమందురు ?" అనగాఁ బరాశరశాస్త్రి పకాలున నవ్వ నారంభించెను. యువరాజు భార్యకుఁ గోపము వచ్చెను. పరాశరశాస్త్రి యిట్లనెను. "అమ్మా ! కోపముఁ దెచ్చికొనకుము. నా నవ్వునకు హేతువు వేఱే కలదు. నిన్నగౌరవ పరచుట కాదు. నీవు చెప్పిన మాటలలోని సర్వార్థము నీ మాటలలోననే యున్నది. పెదవి కదిపి మాటాడి యెఱుగని నీవు నాతో నిన్ని మాటలు మాటాడితివి. అసలు నీకు తెలివితేటలు కలవో లేవో యని సందేహము కలిగించుచున్న నీ మాటలతో నీ వివేకము పరము నిశితమైనదని తెలియుచున్నది. ఇంతటి వివేకవంతురాలవు గనుకనే నీ జీవలక్షణము నందంతటి వివేక మున్నది గనుకనే వాడు నిన్ను నీ జాగ్రదవస్థయందు నావేశించలేకపోయినాడు. నీ నిద్రావస్థయందు నిన్నుఁ బ్రతారించినాడు. ఓసి తల్లీ ! నాకు విచారిం చగాఁ బరమేశ్వరుఁడు దేని నెట్లు నడుపవలయునని భావించునో యది యట్లే నడచును. ఆ నీ కుత్సితుఁడైన గురు వేమియుఁ జేయలేడు. జయద్రథుఁ డేమియుఁ జేయలేఁడు. పరాశరశాస్త్రి యింతకుముందుఁ జేయ లేడు. ఒక ప్రవహించుచున్న నదికి దారిలో నొక పర్వత మడ్డుతగిలె ననగా నా ప్రవాహము ప్రక్కగా తిరిగి యింకొకచోటి పొలమును సస్య వంతములనుఁ జేయవలసిన గీత వ్రాసి యుండుటవలన నా పర్వత మడ్డు వచ్చినది. ఒక వరుసగానున్న పొలముల కా యోగ్యత లేదు. ఈ పర్వ తముల కెగువనున్న పొలములకు. ఆ పర్వతమునకు దిగువఁ బెడగానున్న పొలములకు నా యోగ్యత కలదు. నీ వింత వివేకవంతురాలవగుట నా కున్న బరువు తొలగినది. మీ యత్తగారి యాత్మభారము తగ్గినది."

నాటినుండి వంకజాబిల్లి యువరాజు భార్యకాదు. చంద్రమతీదేవి కంటె నధికురాలయ్యెను. రాజభవనమున శిశునాగుని మాటకు వెలలేదు.

పరాశరశాస్త్రికి దిక్కులేదు, అనాఁడు పరాశరశాస్త్రితో నిట్లు మాటాడిన వంకజాబిల్లి నాలుగేండ్లు గడచునప్పటికిఁ బరాశరశాస్త్రినిఁ బిలిచి "శాస్త్రి గారూ! మీరీపని నిట్లు చేయవలయు" నని చెప్పుచుండెను. కోడలు గీచిన గీటు చంద్రమతీదేవి దాటలేదు. తదాది మఱల శిశునాగునకు వంకజాబిల్లికి సంబంధములేదు. శిశునాగుఁ డామెయొక్క దయను సంపాదింపవలయునని చేసెడు ప్రయత్నముల కవధిలేదు. శిశునాగునివంక నామె కన్నెత్తిచేసి చూచును. శిశునాగుడు వణికిపోవును. తా నెందుకు వణకిపోవలయునో యాలోచించుకొను శక్తికూడ శిశునాగునకు లేకపోయెను. శిశునాగుని మాయ సమాపరించి యుండెను. వంకజాబిల్లిలోనుండి మాయ వినిర్గమించెను. ఆ యచ్ఛమైన వివేకముముందు కలుషితమైన యీ వివేకము నిలువలేకుండెను. శిశునాగుఁడును కాకవర్ణుడును నిరంతర మెడఁబాసి యుండలేని తండ్రి కొడుకులు. కాకవర్ణునకుఁ దల్లిమీదఁ బ్రేమయే లేదు. రాజవంశ మర్యాదగాఁ బరిచారకులు కాకవర్ణుని తీసుకొనిపోయి తల్లికిఁ జూపించి వత్తురు. అదియొక యాచారము. ఆచారము నిర్వహింపబడును. నలువురు చూచి యేమైన ననుకొందురేమో యని వంకజాబిల్లి కొడుకును ముద్దాడును. ఒక్కొక్కపుడు యువరాజును తన సౌధమునకు రమ్మని వార్తబుచ్చును. ఆయన వచ్చును. అతఁ డొక్కొకపుడు నిశాభాగ మంతయు వంకజాబిల్లి సౌధమునందే గడపును. ఇద్దరు నొక గదియందే యుందురు. వారికి సంబంధము లేదు. ఈ సంగతి యెవ్వరికిని దెలియదు. తెల్లవారలు వా రిద్దరు మేల్కనియే యుందురు. ఆమె యేదో యేదో మాటాడును. ప్రాతఃకాలమున నెఱ్ఱని కన్నులతోఁ గనిపించు యువరాజును వంకజాబిల్లియుఁ బరిచారికలకుఁ గలిపించెడు నంత భ్రాంతి నిజమైన కామినీ కాముకులనుఁ గలిపించరు. రాజ్యము చిన్నదికాని యది సామ్రాజ్యమైనచో సర్వ భారతదేశమునకు వంకజాబిల్లి పట్టమహిషియైనచో నామెయొక్క వివేకమునకు రాజ్యమునందు వెలయింపఁజేయవలసిన ధర్మమునకు సరిపోయెడిది. శిశునాగుడు వంకజాబిల్లి ముందు పిట్ట. శిశునాగుని మనస్సులో మాత్రము నేదోయొక కోపము, నొక ప్రతీకారవాంఛ, నిత్య

సన్నిహితమై యున్నట్లు భాసించుచుండెను. అతని కన్నులలోఁ గాంతి యున్నది. మాలిన్య మున్నది. ప్రేమ యున్నది. ద్వేషమున్నది. అధికార మున్నది. నిస్సహాయత యున్నది.

వేదమరీచి పెండ్లివార్త శిశునాగునకుఁ దెలిసెను. ఆ వార్త చెప్పిన దెవరు? వంకజాబిల్లి. వంకజాబిల్లి యెందుకు చెప్పినది? ఆమె కిది తెలియు నిది తెలియదన్న విషయము లేనట్లున్నదే? ఆమె యీ విషయము నూహించగల దీ విషయము నూహించలే దన్నట్లు లేదే. శిశునాగుడు వంకజాబిల్లి వంక మొగిలులోని జాబిల్లివలెఁ జూచెను. ఆమె యిట్లనెను. "మన వివాహ మెట్టిదో ఆ వివాహము నట్టిదే. మన వివాహమున కీ పిల్లవాడు ఫలితము. ఆ వివాహమున కిట్టి ఫలితముకూడ నుండదు. కారణమేమియో తెలియునా? నేను నీ వలె నా గురువుయొక్క మాయాగ్ని ధూమమును బుద్ధిపూర్వకముగా ననుభవించినదానను గాను. నీ వా ధూమపానము చేసితివి. వాడు శిలవుడై యీ ధూమపానము నా చేత నా నిద్రలోఁ జేయించెను. వారిద్దఱును ధూమపాన సంబంధము లేని వారు. వారికి శతవిధముల సంబంధమే యుండదు. ఉన్నను సంతానము కలుగదు. నీ గురువు రాడు. ఆ గురువుయొక్క స్థానమును నేనే వహించుచున్నాను. నేను నీచేతనే యీ ప్రతీకారము చేయించెదను. నీ జీవితముయొక్క పరమార్థ మీ ప్రతీకారమే కదా."

అనగా శిశునాగుడు నివ్వెరపోయి నిలుచుండెను. ఆనాఁటనుండి తన కేమియు నర్థముకాని యీ భార్య యిప్పు డర్థమయ్యెను. ఆ గురువు పిశాచము. ఈమె దేవత. తన్ను పిశాచ శిష్యునిగానే పాలించుట కీమె నిశ్చయించెను.

౨3

కాకవర్ణునకు పదమూడేండ్లు వయస్సు వచ్చినది. అతఁ డప్పటికే యాజానుబాహుఁడు. వ్యూఢోరస్కుఁడు. వృషస్కంధుఁడు. పరిచిత వ్యాయాముఁడు. అశ్వారోహణ విద్య నేర్చినవాడు. శిశునాగుఁ డతనికిఁ దన నేర్చిన ఖడ్గవిద్య యంతయు నేర్పెను. ధనుస్సు చేబూని లక్ష్యము భేదించుటలో నతని గుఱియు, నతని నేర్పును పూర్వజన్మ సంస్కారా త్ములుగాని నేటి జన్మలో నేర్చినవి కావు. అతడు యుద్ధవీరుల ప్రశంసా పాత్రము, సవయస్కులైన రాజపుత్రుల కసూయా హేతువుగా నుండెను. అతడు కాబోవు రాజు కనుక నసూయకు స్థానములేదు. కాని యతడు సామాన్య రాజపుత్రుడైనచో జీవితమునందలి బలవద్విరోధము లేర్పడుటకు యోగ్యమైన యాయుధ విద్యాకౌశల మతని కేర్పడెను. వంకజాబిల్లి కొడుకునుఁ బ్రేమించును. ప్రేమించదు. ఆమె కొడుకును ముద్దాడుట యెన్నడునుఁ జేయలేదు అతని కేండ్లు వచ్చిన కొలంది తల్లియుఁ గొడుకును మాటాడుటయేలేదు. ఇతఁ డెప్పుడో యొకసారి పండుగలవేళ — పబ్బములవేళ నూత్న వస్త్రధారణములవేళ తన విద్యా ప్రదర్శనమునందు ప్రశంసలు పొందినవేళ తండ్రియు నాయనమ్మయు వృద్ధ క్షత్రియులును వానినిఁ బోయి తల్లికి నమస్కారము చేసిరమ్మందురు. అతడు వెళ్ళును. పాదాభివందనము చేయును. తిరిగి వచ్చును. అతఁ డెందుకు పాదాభివందనము చేసెనో కూడ యామె పట్టించుకోదు. ఆ కొడుకుతో నొక్క మాట మాటాడదు, కాని యా కొడుకు నొక్క మాట యనదు. అతని పరాక్రమాదులను గూర్చి యతని విద్యా నైపుణ్యమును గూర్చి తా నెవ్వరి నడుగదు, గాని యెంతమంది వచ్చి యెన్నిసార్లు చెప్పినను వినుచునే యుండును. ఇదివఱకు నేను విన్న సంగతియే యనికూడ యనదు. కుమారునకు మఱి యైదేండ్లు వచ్చినగాని యౌవరాజ్య పద మందుటకు తగిన వయస్సు రాదు. అయినను సర్వ విద్యా నిపుణుడైన తన కొడుకు నేడే యువరాజుకావచ్చును. ఈకోరిక ఆమెహృదయాంతరాంతరములలోనున్నది.

ఆమె యేమి యూహించుచున్నదో బ్రహ్మదేవునకుఁ దెలియదు. వంకజాబిల్లి వయస్సిప్పుడు ముప్పది సంవత్సరము లుండవచ్చును. పదియేండ్లనుండి యామెకా రాజనగరమున జరిగిన పరిస్థితులలోఁ దెలియని దేమియు లేదు. తత్పూర్వము జరిగినవియు నన్నియుఁ దెలియును. ఆమె కెన్ని తెలియునో యితరులకుఁ దెలియనే తెలియదు. ఒకప్పు డత్తగారివద్దనుండి మఱియు నొకప్పుడు చిత్రశిఖండి వద్దనుండి, పరాశరశాస్త్రినుండి నాలుగు శ్మశానముల నడుమ కాపుండి వింధ్యపర్వతములకుఁబోయి దుంపలు త్రవ్వి తెచ్చిన యా నలువురినుండి, ప్రత్యేకముగా నా నలువురిలోని వామనుని నుండి, బాల్యమున శిశునాగునిఁ బెంచిన దాదినుండి, రాత్రులందు శిశునాగుని యింటిముందు మేల్కొనియున్న రాజభటులనుండి, దౌవారికులనుండి యామె నేర్వని సంగతి లేదు.

ఒకనాడు వంకజాబిల్లి తన మామగారి వద్దకు బోయెను. ఏకాంతముగా బోయి యామె మున్నెన్నియోసార్లు జయద్రథునితో మాటాడుచుండెను. జయద్రథుఁడామెను విశ్వసించినంత మఱి యెవ్వరిని విశ్వసించడు. ఆనాడు జయద్రథునితో నిట్లనెను. "నీవీ రాజు శరీరములో నింకెన్నాళ్ళుందువు ?" జయ :- రా జెన్నాళ్ళు బ్రతికియుండునో యన్నాళ్ళుందును. వంక :- రా జిదివఱకే చనిపోయెను. నీవు వదలి వెళ్ళినంతనే రాజు చనిపోవును. జయ :- ఆ సంగతి నీ కెట్లు తెలియును ? వంక :- నీ వాయన శరీరములోనుండి విడిచి యొక గడియసేపు దూరముగా నుండుము. నీకే **తెలి**యును. జయ :- నేను మాటాడకుండ నూరకున్నపుడు రాజు తాను **తాను**గా మాటాడుచుండెనుగదా, అతడు బ్రతికియున్నట్లే లెక్క. వంక :- అట్లుకాదు. ఒక యింటిలో దీపము పెట్టుదుము ఒక కొంత ప్రదేశము మాత్రము ప్రకాశము గలిగియుండుటకుఁ బెట్టుదుము. ఆ వెలుగు తత్ప్రదేశమునకు వెలిగా నున్నచోటఁగూడఁ గనిపించును. రాజు రాజుగా వ్యవహరించు చున్నాఁడనగా నీ చైతన్య మా శరీరములో నున్నది. ఆ వెలుగున్నది. నీవు నీపని చేయనపుడు రాజు యొక్క శరీరమునందు నీ వెలుగు భాసించుచుండును. జయ :- నేను

పరమేశ్వరుఁడనన్న మాట. వంక :- ఎంతమాట యన్నావు. పరమేశ్వరు
నితోడి విరోధంపడిగదయ్యా యిట్లయితివి. పరమేశ్వరునకు [illegible]
యధికశక్తి కలదని యొప్పుకొనుచున్నావు. తీవ్రమైన విరోధముచేతనైన
హిరణ్యకశిపాదులవలె భగవంతునితోడి సాయుజ్యముఁ బొందవచ్చును
నీ వీ శరీరమును వదలి పోలేవు. పోయినచో నెచ్చట నుందువు? [illegible]
టకు వీలులేక నీ విచ్చటనే కూర్చున్నావు. నిన్ను చూచినచో నాకు జాలి
యగుచున్నది. జయ :- నన్ను చూచి జాలిపడు వ్యక్తి నీ వొక్కడవే
వంక :- ఒక పురుషుఁ డిచ్చటికి రావలయుననియు వానిలో నీవు ప్రవే
శింపవలయుననియు రా జప్పుడు చనిపోవుననియు నీవు శిశునాగుని
గురువువై మగధ రాజ్యముమీద దండెత్తించి యా రాజ్యమును నీవు [illegible]
పరచుకొనవలయుననియుఁ బెద్ద యెత్తు లెత్తితివి. పరాశరశాస్త్రి నీ [illegible]
ప్రయత్నమును వ్యర్థపరచెను. కాని నీ ప్రయత్నము వ్యర్థము కా[illegible]
ఏ పరమేశ్వరునకు నీవు విరోధివో ఆ పరమేశ్వరుడు నీ వేది కో[illegible]
చున్నావో యది సంఘటించుటకు తనంతట తానే యన్నియు సమకూ[illegible]
నాడు. ఇప్పుడా పురుషుడు రానక్కఱలేదు. నీవు వానిలోఁ ప్రవే[illegible]
నక్కఱలేదు. శిశునాగుఁడు మగధరాజ్యమును దండెత్తఁబోవుచున్నా[illegible]
ఆ పురుషుడు నా గర్భమునందు [illegible] ప్రవేశపెట్టినాడు. [illegible]
కాకవర్ణుడిగా జన్మించినాడు. ఈ కాకవర్ణుడు మగధ సామ్రాజ్యము[illegible]
జక్రవర్తి యగును. వీని సంతానము మగధ రాజ్యమును పాలిం[illegible]
కాకవర్ణుని వంశము మూడువందల యిరువదియేండ్లు పాలించును. మఱి
తరువాత నిట్టివారే మఱల రెండువందల ముప్పదియేండ్లు పాలింతు[illegible]
అనగా నింక నాఱువందల యేండ్లవరకు నీ వాంఛ యవిచ్ఛిన్నమ[illegible]
సాగునని యర్థము. ఈ యాఱువందల యేండ్లు నొక నాస్తిక మ[illegible]
విజృంభించును. శూన్యవాదము వృద్ధిపొందును. నీవు పదుమూడువంద[illegible]
యేండ్లు చేసిన తపస్సు ఫలించును. జయ :- నీ కెట్లు తెలియును
వంక :- తెలిసికొన్నచో తెలియును. మధురానగరమున నొక బ్రాహ్మ[illegible]
డున్నాడు. ఆయన కాలజ్ఞానము కలవాడు. మహా పండితుడు. పరా[illegible]

[illegible]స్త్రినిఁ బంపించి యాయననుఁ బిలిపించితిని. ఆయన నా కివి యన్నియు
[illegible]ప్పెను. జయ :- ఆయన కెట్లు తెలియును? వంక :- ఆయన కాల
[illegible]నము కలవాడని చెప్పితిని గదా! జయ :- కాలజ్ఞాన మనగా నేమి?
[illegible]క :- మ్లేచ్ఛ విద్యలుకావు. మత్స్యపురాణము, వాయుపురాణము,
[illegible]విష్యపురాణము మొదలైన గ్రంథములు మన దేశమునందు యుగ యుగ
ములుగా నున్నవి. ద్వాపరాంతమందు వ్యాసమహర్షి వానిని మరల గుంఫిం
చెను. ఆ గ్రంథములు తొలినాటినుండి కొన్ని బ్రాహ్మణ వంశములయం
దున్నవి. ఆ వంశమువారు వానిని పరంపరగా రక్షించుకొనుచు వచ్చు
చుండిరి. ఈ దేశములో సర్వవిద్యలు సృష్ట్యాదినుండి నేటివఱకు నట్లే
రక్షింపబడుచు వచ్చుచున్నవి. కొన్ని బ్రాహ్మణ కుటుంబములు, కొన్ని
క్షత్రియ కుటుంబములు, కొన్ని వైశ్య కుటుంబములు, వారి వారి కసూ
బానముగా పరంపరగా వచ్చుచున్న యనేకములైన విద్యలను రక్షించు
చున్నవి. ఈ కాలజ్ఞానమునకు సంబంధించిన పురాణములు కొన్ని బ్రాహ్మణ
వంశముల సొత్తు. ఈ బ్రాహ్మణు డట్టి వంశములలో నొక వంశము
వాడు. ఆయనకు సృష్ట్యాదినుండి సృష్ట్యంతమువఱకు స్థూలముగా నెప్పు
డెప్పు డే రాజు లెచ్చటెచ్చట పాలింతురో, ఏ వంశము మాఱి ఏ వంశము
వచ్చునో, ఆ వంశములో నెంతమంది రాజు లెన్నెన్ని సంవత్సరము
లొక్కొక్కడు పాలించునో, ఆ వంశపు రాజు లందఱు కలిసి యెన్ని
యేండ్లు పాలింతురో, వారి నామధేయము లెట్టివో సర్వమును తెలియును.
జయ :- అతనికిఁ దెలియున దేమున్నది? గ్రంథములలో వ్రాసియే
యున్నదంటివికదా! వంక :- ఔనయ్యా! కొన్ని పురాణములలో వ్రాసి
యున్నది. భాగవతములోఁగూడ వ్రాసియున్నది. జయ :- నీ కొడుకు
కాకవర్ణుడు కదా! అతని కుమారుని పేరేమి? వంక :- వరుసగా నందఱి
పేర్లు చెప్పుమందువా? నీకు గావలసినది చెప్పెదను. నా కుమారుని మని
మనుమడు బింబిసారుఁడు. వాని కాలములో నీ కోరిక పూర్తియగును.
సర్వ భారతదేశమును భగవంతుడు లేడను సిద్ధాంతము వ్యాపించుటకుఁ
దగిన యొక మహాపురుషుడు బింబిసారుని కాలములో నుదయించును. ఆ
బింబిసారుని కుమారుఁ డజాతశత్రువు. అప్పటినుండి సుమారైదువందల

...ేండ్లు మగధరాజ్యము నాస్తికులే పాలింతురు. అప్పటికి కొంత మా...
...ను. నీకు సరిగా లెక్క గావలసినచో శ్రీకృష్ణదేవుడు చనిపో...
...మునసే కలి ప్రవేశించును. కలి ప్రవేశించిన తరువాత నేటికి ...
...కండు వందల యేఁడేండ్లు గడిచినది. అనగా యుధిష్ఠిర యుగమ...
...కొండు వందల నలుబది మూఁడేండ్లు గడచినది. మగధ రాజ్యము
...క్క చరిత్రముఁ బూసగ్రుచ్చినట్లు బ్రాహ్మణుఁడు చెప్పగలడు. మగ...
...జ్యము తొట్టతొలుత బార్హద్రథులది. వారి పూర్వుని పేరు కురు...
...వినుండి యేడవవాడు పరిచరవసువు. ఎనిమిదవవాడు బృహద్రథుఁడు...
...వేఁడవవాడు జరాసంధుడు. అతనినే కృష్ణ భీమార్జునులు పోయి వధి...
...రి. జరాసంధుని కొడుకు సహదేవుఁడు. అతఁడు మహాభారత యుద్ధ...
...వ వధింపఁబడెను. అతని కొడుకు సోమాధి. ఆ రాజు లిరువది...
...ద్దరు. వారిలో చివరివాడు రిపుంజయుడు. యుధిష్ఠిర యుగము...
...యూ రేండ్లు గడచిననాటికి రిపుంజయుని రాజ్య మంతరించి ప్రద్యో...
...శము గిరివ్రజపురమున రాజ్యము చేయనారంభించెను. ప్రద్యోత వం...
...లో నైదుగురు రాజులు. వా రైదుగురును నూట ముప్పదియెనిమిదేండ్లు
...జ్యము చేసిరి. చివరివాడు నందివర్ధనుడు. ఆ యేడాదితో ప్రద్యో...
...శ మంతరించును. శిశునాగ వంశము మగధ రాజ్యాధికారమును సంపా...
...ను. వీరు పదిమంది. వీరు మూఁడువందల యిరువది యేండ్లు
...లింతురు. అనగా యుధిష్ఠిర యుగమునందు పదునేనువందల నా...
...ది వచ్చువరకు నీ శిశునాగవంశము మగధరాజ్య చక్రవర్తి పదమునం...
...వలె యర్థము. జయ :- ఇంత రహస్యము నాతో చెప్పుచున్నా...
...క :- ఓయీ ! నీ శక్తి యుడిగిపోయినది. నీ శక్తి కాలమునందు
...క్షమించినది. నీ వీ రాజ శరీరమునందు వదలిపోయినచో నీ కా...
...ము లేదు. పైగా నీ జీవశక్తిలోని తీవ్రత్వము సన్నగిల్లినది. నీవే
...పొందుకొనుము. నేను పరమేశ్వరుఁడనా యని యడిగితివిగదా !
...వచ్చబడిపోయితివి. నీ వలనఁ గాదగిన పని యేమియు మిగుల...
...నీతో నాకే కొంచెము పనియున్నది. పదునాలుగేం డ్లీ రాజ శరీర...

...న చాల నిరకట పడితివి. నీకు విముక్తి నిత్తును. నేను చెప్పినట్లు
...సినచో నీకు విముక్తి వచ్చును. జయ :- నాకు విముక్తి యక్కఱలేదు.
...వను నా కెట్లు విముక్తి సంపాదింతువు ? వంక :- ఏ పురుషుఁడు
...చ్చినచో నీవు వాని శరీరములోఁ బ్రవేశింప నెంచితివో వాని నిచ్చటికిఁ
...త్తును. వాఁ డిచ్చటికి రాకుండ పరాశరశాస్త్రి యష్ట దిగ్బంధనము
...సెను. ఆ బంధనము తొలగించెదను. జయ :- నీకది చేతగాదు. వంక:-
...కుఁ జేతగాకపోవుట కాదు. నీకుఁ బరాశరశాస్త్రియనఁగా నున్న భయ
...టువంటిది. జయ :- అతఁడన్నచో నీకు భయములేదా ? వంక :-
...యన యన్నచో నెవ్వరికిని భయ మక్కఱలేదు. జయ :- అతడు చని
...యెనా ? వంక :- నీవు నేను చెప్పినట్లు చేసినచో, చేయుదునన్నచో
...తడు చనిపోవునట్లు నేను చేయగలను. అతడు చనిపోయినంతనే యతడు
...సిన దిగ్బంధనము వదలిపోవును. జయ :- నీవు చండ ప్రచండురాలవు.
...దుమూడేండ్ల నుండి చూచుచుంటినికదా ? నీ వేమి చేయుమందువో
...ప్పుము. వంక :- ఆ పురుషుడు వచ్చును. నీవా పురుషునిలోఁ బ్రవేశిం
...పుము. మా మామగారు చనిపోదురు. శిశునాగుఁడు రాజగును. ఆయన
...చేత నేను మగథరాజ్యముమీద దండయాత్ర సాగింపింతును. నీ వా పురు
షునిలోఁ బ్రవేశించినతరువాత నీవు మగధరాజ్యమున కేగుము. ఇప్పుడా
రాజ్యమున కధికారిణి వేదమరీచి. ఆమెకు భర్తకానిభర్త యొకఁడున్నాఁడు.
వానిపే రజాతశత్రువు. వాఁ డెంత చెప్పినచో వేదమరీచి యంత చేయును.
నీవు వారిద్దఱను నీ వశములోఁ బెట్టుకొనవలయును. వేదమరీచి యెంత
చెప్పునో యజాతశత్రు వంత చేయునట్లు మార్చవలయును. మేము
దండెత్తి వత్తుము. సర్వము మా కనుకూలముగా వేదమరీచిచేతఁ జెప్పించ
వలయును. నీ వంగీకరించినచో నిన్ను గిరివ్రజపురమునకుఁ బంపించెడి
నాడు వదకములోనున్న సర్వమైన యంశములు నీకు బోధింతును. అట్లు
చేసినచో నీ వేయేండ్ల తపస్సు ఫలించును. నీ వెత్తిన పది పదకొండు
జన్మల సారాంశము సిద్ధించును. జయ :- తరువాత నేను నిన్ను మించి
పోయినచో నీ వేమి చేయుదువు ? వంక :- తరువాత నీవు నన్ను మించి
పోలేనట్లు చేసియే నిన్నిచ్చటినుండి పంపితును. జయ: నా కర్థము కాలేదు.

పలక :- ఓయి ! జయద్రథా ! నీవు వేయేండ్లు భగవంతుని ప్రార్థింపవలయునని యెత్తిన ప్రతి జన్మయు మ్లేచ్ఛ విద్యలే నేర్చితివిగాని వైదిక విద్యలు నేర్వలేదు. వైదికవిద్యలలో నున్న శక్తి మ్లేచ్ఛ విద్యలలో నెచ్చట నుండవచ్చును ? వెలుగునకున్న ప్రకాశము చీకటి కుండునా ? చీకటిలో నొక వస్తు వింకొక వస్తువుగాఁ గనిపించును. ఆ వస్తు వేమి యని తెలియకుండ ప్రతీకార మెట్లు చేయనగును ? చేసిన ప్రతీకార మన్యవస్తువునకు సంబంధించును. అసలు వస్తు వట్లే యుండును. అందుచేత వైదిక జ్ఞానమునకున్న వెలుగు మఱియొకదానికి లేదు. జీవుడు సామాన్యముగాఁ బ్రయాణము చేయుచుండును. ఒకానొక జీవునియొక్క కామక్రోధములు పట్టరానంత యుండి వాఁడు పిశాచముగా మాఱును. స్వభావసిద్ధముగా పిశాచముగా నుండడు. వంద యేండ్లు రెండు వందల యేండ్లు — తరువాత వాని పిశాచ లక్షణము గాలిలో కలిసిపోవును. నీ జీవశక్తిలో నున్న బలము తగ్గిపోయినది. నీ వింక కొన్ని నెలలే యిట్లుందువు. ఈ లోపుగా నీ యిష్టమైనది యీ పని. నాకీ సాహాయ్యము చేసి పొమ్ము.

జయ :- నీ మాటలు నా యనుభవమునకు తగులుచున్నవి. సరే.

౨౪

ఆ మరునాడు పంకజాబిల్లి పరాశరశాస్త్రినిఁ బిలిపించెను. ఆయన వచ్చి యెదురుగాఁ గూర్చుండెను. నమస్కారము చేసి తన పని తాను చేసుకొనుచుండెను. అంత పరాశరశాస్త్రియు నేమి యనుటకు వీలులేదు. ఆమె యేదో రాజకార్యములనుఁ జూచుచుండెను. అట్లు నిమగ్నురాలై యుండి నడుమ నడుమఁ బరాశరశాస్త్రితోఁ బ్రసంగ మారంభించెను.

పంక :- శాస్త్రిగారూ ! ఇందుమతీదేవి చనిపోయినపు డజ మహారాజు ప్రయాగ క్షేత్రమున త్రివేణీ సంగమమునఁబడి చనిపోయినారని చెప్పితిరి గదా ! అట్లు మరణించినవారు తా మే కోర్కెతో మరణింతురో యా కోర్కె వారికి మఱుజన్మలో సిద్ధించునని మనవారు విశ్వసింతురు. నాకు మోక్షమునందు మిక్కిలి కోరికయున్నది. నేను త్రివేణీ జలములలోపడి మరణించవలయునని యున్నది.

పరా :- శాంతం పాపం. తల్లీ ! యిది యేమి కోరిక ? మఱియుఁ ద్రివేణీ సంగమమునందు మోక్షవాంఛతోఁ బడి చచ్చినచో మోక్షము వచ్చునన్న నమ్మకములేదు. లౌకికమైన వాంఛతో నధిక విద్యలు సముపార్జించవలయునన్న వాంఛతో, ననంత భోగము లనుభవించవలయునన్న వాంఛతో మరణించినచో నవి మాత్రమే సిద్ధింపఁగలవు.

పంక :- అట్లనా అండి. నా బ్రతుకు చూచితిరికదా ! నాకు మగఁడున్నాడు. మగడు కాడు. కొడుకున్నాడు. కొడుకు కాఁడు. తండ్రి యున్నాఁడు. తండ్రి యున్నన్నఁడో కాడు. నేను లేనిచో నీ రాజ్య మేమయ్యెడిదో ? నేను బరువు మోయలేకుండ నున్నాను. నాకు మోక్ష మొక్కటియే కావలయును. తమరికి మఱుజన్మలో నసాధ్యములైన విద్యలు సాధించవలయునన్న కోరిక కలదు. నా కదియు లేదు."

అని పంకజాబిల్లి తన పనులు తాను చూచుకొనుచుండెను. పరాశరశాస్త్రి "తల్లీ ! నీ యాజ్ఞ యట్టిదైనచో నట్లే చేసెదను. నీ నోటినుండి వచ్చిన మాట నా కాజ్ఞ వంటిది. నే నుండి ప్రయోజనములేదు. నే నీ రాజవంశమును రక్షింపవలయునని యిన్నాళ్ళునుఁ బ్రయత్నము చేసితిని. నీవు వచ్చిన తరువాత నాలుగయిదేండ్లు గడచినంతనే నా యవసరము లేదని నాకుఁ దెలిసినది. సర్వ భారమును మోయగల రాణివి నీ వుండగా నాతోఁ బ్రయోజన మేమి కలదు ? నన్నెప్పుడు పొమ్మన్నచో నప్పుడు పోదును.

పంక :- అయ్యో ! శాస్త్రిగారూ ! అవి యేమి మాటలు ? నేను మిమ్ము త్రివేణీ సంగమములో నురుకుమంటినా ?

పరా :- కాదు తల్లీ ! ఉరుకుదును. ప్రస్తుతము నావలన ప్రయోజనములేదు. అధిక విద్యలు సంపాదించి మఱల నన్నెన్నియేండ్లకు జన్మించు మందురు ? చెప్పినచో జన్మింతును. అప్పటికి నేను మఱల జన్మించవలయును. నా కిట్టి సిద్ధులు కావలయునన్న కోర్కెతోఁ ద్రివేణీ సంగమమున నురుకుదును." అనగా పంకజాబిల్లి పకపకా నవ్వి "శాస్త్రిగారూ ! నేను మీకు శిష్యురాలను. మీరు చెప్పినట్లు చేయవలసిన దానను నేనుగాని, నేను చెప్పినట్లు మీరు చేయ

వలసిన పనిలేదు. పైగా మన శక్తులు మఱి యాఱువందల యేండ్లు పఱకు పనిచేయవు. అప్పటికిఁగదా మీరుగాని నేను గాని తిరిగి జన్మమెత్త వలసినది ? ఇప్పటికి కలియుగ మారంభమై పదునొకండు వందల యేబది యేండ్లు గడచినది. ఇంక నేడువందల పది యేండ్లు గడచినఁగాని వైదిక మతమునకు మఱల నౌజ్జ్వల్యము రాదు. ఈ యేడువందల యేండ్లయిన మనము పుట్టినచో మఱల నప్పుడు పుట్టవలయును. అందుచేతఁ దొందర లేదు. పరా :- అట్లుకాదమ్మా ! నీ సిద్ధాంత మొకఁడున్నది కదా ! ఏదేని యొక కోరికతో భూత ప్రకృతిలో నుండుచుఁ దిరుగుటకూడ యొక తపస్సు చేయుటయే యన్న సిద్ధాంతము. అట్లెంత తపస్సు చేసినచో జన్మించినప్పటి ఫలితమంత దృఢముగా నుండును. నేను పెద్దవాడనై పోయినాను. చిన్నప్పుడు నేను నేర్చిన దుష్ట మంత్రములచేత నేను మూడుసార్లు వివాహ మాడినను ముగ్గురు భార్యలును మరణించిరి. రెండవ భార్యకు కలిగిన సంతానముకూడ నశించెను. నేను పట్టి మొండి కట్టెవలె నున్నాను. ఆర్ష మంత్రములు నేర్చికొని లోకమున కుపయోగ పడుచు నా పాపమును పరిక్షాళనము చేయుటకై యొక విధమైన జీవితము గడుపుచుండగా నీ రాజవంశమునకు నొక యాపద వచ్చెను. మఱల దుష్టమంత్రములలోనికి దిగితిని. నా యవసర మిప్పుడు లేదు. సూర్యుడు వెలుగుచుండగా దివ్వెటీ లెందుకమ్మా ! నీవు వద్దనినను నేను పోవుటకే నిశ్చయించుకొన్నాను. వంక :- తమరు వెళ్ళుట నా కేమియు నిష్టము లేదు. మీరు వెళ్ళినచో నాకు గురువధ చేసినంత పాపము కలిగించి పోవు దురు. ఈ యూహ నేను మీ కందిచ్చినట్లయినది. పరా :- ఎన్నటికిని కానేకాదు. నే నిదివఱకే యనుకొనుచుంటిని. రేపే బయలుదేరి పోవు దును" అనగా వంకజాబిల్లి లేచి నిలుచుండెను. ఆమె కన్నుల వెంట రెండు నీటి బొట్లు పడెను. పరాశరశాస్త్రి "తల్లీ ! నా కొఱకు దుఃఖపడ వలయునా" యనెను. వంకజాబిల్లి "స్వామీ ! నేను మిమ్మాపలేను. మీ ప్రకృతి నాకుఁ దెలియును. మీరు వెళ్ళకముందు నాకేదైనఁ జెప్పిపోవలసి యున్నచోఁ జెప్పిపొండు". అనగాఁ బరాశరశాస్త్రి నవ్వి "ఓ యమ్మా ! నీ వెంతటి దానవు ! రాజ్యములు నిర్వహింపఁగలవు. భర్తను, కొడుకును

నిరాదరించగలవు. వారి యభ్యుదయమునుగూర్చి యాలోచించగలవు. పాలించగలవు. గురువునకు మరణోపదేశము చేయగలవు. ఆ గురువు చనిపోవుచున్నాడని దుఃఖించగలవు. పిశాచములకు మోక్ష మిప్పించఁ గలవు. అనంతకాలము నందలి కొన్ని ఖండములను పాలించగలవు. రేపు ప్రొద్దుట నీవును నీ కుమారుడును నీ భర్తయు నా పూరిగుడిసెకు రా వలయును. నేను చెప్పెడిదేమో చెప్పిపోయెదను." అని పరాశరశాస్త్రి వెడలిపోయెను.

మఱునాడు ప్రొద్దున వంకజాబిల్లియొక్క యాజ్ఞ ననుసరించి శిశు నాగుడును కాకవర్ణుడునుఁ బరాశరశాస్త్రి యింటికిఁ బోవుచుండిరి. కాక వర్ణుడు తండ్రితో నిట్లనెను. "నాయనగారూ ! మన మొక బ్రాహ్మణుని యింటికిఁ బోవుట యేమి ? ఆయన మన యింటికి రావలయునుగాని" అనగా శిశునాగుడు "నాకుఁ దెలియదయ్యా ! మీ యమ్మగారు మన యిద్దఱి నచ్చటికి రమ్మని వార్త పంచినది. మనము వెళ్ళుచున్నాము" అనగాఁ గాకవర్ణుడు "తమరి యాజ్ఞ మా యమ్మ పాలింపవలయునుగాని యామె యాజ్ఞ తమరు పాలించుట యేమి ?" యనెను. శిశునాగుడు మాటాడలేదు. ఇద్దరునుఁ బరాశరశాస్త్రి యింటికి వెళ్ళిరి. వంకజాబిల్లి పూర్వమే యచ్చట నుండెను. భర్త వచ్చినంతనే వంకజాబిల్లి లేచి నిలు చుండెను. తండ్రి కొడుకులు కొంత దూరముగానే యున్నారు. శిశునాగుడు కొడుకు చెవిలో నిట్లు చెప్పెను. "చూచితివా ! మీ యమ్మగారికి నే నన్నచో నెంత గౌరవమో ! ఆమె యే పని చేసినను నీ నా క్షేమమును కోరియే చేయును. ఆమె యాజ్ఞను నిరాకరించరాదు" అనెను. అదివఱకే శిశునాగ కాకవర్ణులకు నచ్చట రెండు పీఠములు వేయబడి యుండెను. వా రిద్దఱు వచ్చినప్పటినుండియు నొక కుక్క యదేపనిగా మొఱుగుచుండెను. ఆ కుక్క యెచ్చటనున్నదని చూడగా నదియొక పెద్ద గది. అది యొక్క టియే గది. దాని చుట్టును కొంత విడిప్రదేశ మున్నది. చుట్టును ప్రాకా రపు గోడ యున్నది. ఆ గదిలో నొక మూల పెద్ద యినుప కంబము

నాటఁబడియున్నది. దానినుండి యొక దృఢమైన గొలుసు వ్రేలాడు
చుండెను. ఈ కుక్క యా గొలుసునకు బిగింపఁబడి యుండెను. ఆ
కుక్క పెద్ద యెత్తయినది కాదు. పొట్టిది కాదు. మొగమును వదలిపెట్టి
నచో నూరకుక్కవలె నుండును. మొగము మాత్రము పులి మొగమును
కుక్క మొగమును కలిసియున్నది. ముట్టె కుక్కమూతివలె ముందునకుఁ
ద్రోసికొని వచ్చెనో దాని కన్నులును దాని కోరలును సింహపు కన్నులు
సింహపు కోరలు. ఆ శ్వానము వీరిద్దఱి వాసన వాకిటిలోనుండి వచ్చినప్పటి
నుండి యఱవ నారంభించెను. వీరు కనిపించి గొలుసు లాగికొనుచుండెను.
దానినిఁ బట్టుకొనుట కష్టముగా నుండెను. పరాశరశాస్త్రి నడుమ నడుమ
యేదో పెదవు లాడించుచు దాని నోటికేదో యందిచ్చుచున్నాడు. అది
తాత్కాలికముగా శాంతించుచున్నది. తండ్రి కొడుకు లచ్చటి కేగుసరికి
నచట నొక్క ప్రొయ్యి దానిపైన నొక మూకుడు. ప్రొయ్యి మండు
చున్నది. రెండు చెఱకుగడ లచ్చట నున్నవి. వానినుండి రసము తీయుట
కొక యంత్ర మేర్పఱుపబడి యున్నది. పెద్ద యంత్రము కాదు. క్రింద
నొక బండరాయి యున్నది. దానిపైన నేదైన నూరినచో నా రసము
క్రిందఁ బెట్టిన పాత్రలో పడుటకు రాయిమీఁద పల్లముగాఁ జేయబడి
యున్నది. వేఱే గుండ్రాయి యున్నది. పరాశరశాస్త్రి తండ్రి కొడుకు
లిద్దఱినిఁ బిలిచి తాను జెప్పినట్లు దయచేసి చేయవలసినదని ప్రార్థించెను.
శిశునాగుడు వంకజాబిల్లి వంకఁ జూచెను. ఆమె కనులు వాల్చి తన యంగీ
కారమును సూచించెను. ఇద్దఱు చెరియొక చెఱకుగడను తీసుకొనిరి.
కుక్కకు వాసన చూపించిరి. కుక్క పెడమొగము పెట్టెను. పరాశర
శాస్త్రి మఱల పెదవు లాడించుచు కుక్క మొగమును ఇక్షుఖండముల
వైపునకు మఱలించెను. అదియూ చూచెను. తండ్రి కొడుకు లిద్ద ఱెవరి
చెరుకుగడను వారు ముక్కలు ముక్కలుగా నరికిరి. ఎవరి ముక్కలను
వారు గుండ్రాతితో నా రాతిమీఁద మర్దించి యిక్షురసమును విడివిడిగా
రెండు పాత్రలయందు సేకరించుకొనిరి. ఒకరి తరువాత నొకరు తమ
తమ యిక్షురసములను మూకుడులోపోసి వంట చేసిరి. ఇక్షురసము క్రాగు
చుండగాఁ బరాశరశాస్త్రి యది బెల్లపుగడ్డ యగుటకు కొంత సున్నము

వేయించెను. ఆ రెండు వంటకము లగుపఱకు ప్రొద్దు తిరిగెను. యువ
రాజును వంకజాబిల్లియుఁ గాకవర్ణుడును ప్రొద్దుటినుండియు భోజనము
చేయలేదు. వాకిటిలో రాజభటులు నిలుచుండి యుండిరి. వంట పూర్తి
యైన తరువాత రెండు రసములను రెండు చిన్ని చాపలలో నచ్చులుగాఁ
బోసిరి. ఆ రసము బిగిసి యెండి యచ్చుగా కట్టుటకు చాలసేపు పట్టెను.
అవి చల్లబడుటకుఁ బరాశరశాస్త్రి శైత్యదోహద ప్రక్రియలను నెఱపెను.
అచట సూర్యుఁ డస్తమించుచున్నాడు. ఇచ్చట బెల్లము చల్లబడినది.
రాజభటులు నాలుగు దివ్విటీలు లోనికిఁ దెచ్చిరి. తొలుత శిశునాగుఁడు
తన బెల్లపుటచ్చును కుక్కముందు బెట్టెను. కుక్క తాకలేదు. కాని
మొఱుగుట మానివేసెను. పరాశరశాస్త్రి బెల్లపుముక్క త్రుంచి కుక్క
నోటి కందిమ్మనెను. కాకవర్ణుఁడు "కుక్క కఱచునేమో ! తండ్రిగారిని
కఱచినచోఁ గత్తితో దానినిఁ బొడిచి చంపుదు" ననెను. పరాశరశాస్త్రి
"బాబూ ! అది మన కుపకారము చేయఁబోవుచున్న కుక్క. మనము దాని
చేత పని చేయించబోవుచున్నాము. రాజు భృత్యులచేత పని చేయించి
కొనును. వాఁడు కుటిలుఁడు కావచ్చును. వానిచేత మన పని చేయించి
కొని, తరువాత వానిని సంహరించినచో సంహరింపుము. ఇది రాజనీతి"
యనెను. కాకవర్ణుడు మరల మాటాడలేదు. శిశునాగుఁ డందిచ్చిన బెల్లపు
ముక్కను కుక్క స్వీకరించెను. దానికిఁ బ్రొద్దుటినుండియు నాహారము
లేదు. దానికి దొక్క మాడుచుండెను. కొంత బెల్లము శిశునాగుఁ డందిం
చినది శ్వానము స్వీకరించిన తరువాత కాకవర్ణుని పాకము కట్టిన బెల్లపు
టచ్చులోనుండి కాకవర్ణునిచేతఁ గూడఁ బరాశరశాస్త్రి కుక్క కందింపిం
చెను. కుక్క స్వీకరించెను. తరువాత కుక్క కానాటి యాహారమును
శాస్త్రి తెప్పించెను. వంకజాబిల్లి యా యాహారమును తాను పెట్టెను.
కొంత మాంసము, సేరు పాలు, నివి దాని యాహారము. మొదట వంక
జాబిల్లి యాహారము నందీయబోగా శ్వాన మంగీకరించలేదు. పరాశర
శాస్త్రి దూరముగాఁ గూర్చుండి నవ్వుచుండెను. కుక్కకుఁ దెలిసెను. నేటి
నుండి దన కాహారమిచ్చెడిది యామెగాని శాస్త్రిగారు కాదని.

అంతయు నైనఁదరువాత శాస్త్రి వారి ముప్వురిని కుక్క కంచు జాటులో నున్న మేరలో దిరుగుచుండుడని చెప్పెను. ఆ కుక్క వంకజాబిల్లి తన వద్దకు వచ్చినపు డూరకుండుచుండెనుగాని, తండ్రి కొడుకులు దగరకు వచ్చినపుడెల్ల గుఱ్ఱుమనుచుండెను. అన్నప్పుడెల్ల శాస్త్రి వారిని తమ చేతులలోనున్న బెల్లపు గడ్డల నందించుచుండుడని చెప్పెను. రాత్రి రెండు జాములైనది. అప్పటికిఁ దండ్రి కొడుకులు దగరకు పోఁగా వా కుక్క గుఱ్ఱు మానివేసెను. వారు ముప్వురును యథేచ్ఛముగా కుక్క వద్దకుఁ బోవచ్చును. శశినాగునిచేత శాస్త్రి దాని మెడ పట్టెడ యూడ తీయించెను. కాకవర్ణునిచేత బిగింపించెను. ఇట్లు నాలుగయిదుసార్లు చేయించెను.

ప్రొద్దుటినుంటి నకనకలాడుచున్న కడుపులతో నా ముప్వురును కుక్కను వెంటఁ దీసుకొని రాచనగరుకు బోయిరి. కుక్కను వంకజాబిల్లి తన సౌధములో గట్టివేసెను.

మఱునాఁడు ప్రొద్దున వంకజాబిల్లి పరాశరశాస్త్రి యింటికి వచ్చెను. ఆ ఇల్లు పాడుపడియుండెను.

౨౫

గిరివ్రజపురమున జరాసంధుడు చండీపూజ చేయుచు సర్వ రాజులను జయించి వారినిఁ దీసుకొనివచ్చి దినదిన మొక్కొక్క రాజును దేవికి బలిగా నర్పించునప్పటినుండియు నా మహానగరమున శాక్తేయులు, బైరాగులు, పాషండులు, కాపాలికులు మొదలైనవారు వచ్చి యచ్చట నుండుట యించుమించుగా నప్పటి పన్నెండు వందల యేండ్లనుండి యాచారము. రాజభవనమునకు దగ్గరగా నొక సత్ర మున్నది. అది వీరి మఠము. ఇది

యంతఃప్రాకారములో నుండును. బహిః ప్రాకారములో నంతకంటె పెద్ద మఠ మున్నది. అంతఃప్రాకారములో నుండెడు బైరాగుల సంఖ్య నాలుగైదు వందలుండును. బహిః ప్రాకారములోని సత్రమువారి సంఖ్య కొన్ని వేలుండును. అప్పుడప్పుడు కొందఱు రాజులు సన్యాసుల నందఱను సైనికులుగా మార్చుటయుఁ గలదు. ఆ బైరాగులకు రాజ్యమే యన్నముఁ బెట్టును. వారందఱు మహానగరమున యథేచ్ఛముగాఁ దిరుగుచుందురు. వారు భిక్ష మెత్తుదురు. వారికి బిచ్చముఁ బెట్టుట తత్పౌరుల విధి. అది యొక మర్యాద. వాకిలికి వచ్చిన బైరాగినిఁ బొమ్మనరాదు. వారి కన్నము రాజుగారి సత్రములోనే పెట్టుదురు. వారికిఁ జిలుము మొదలైన యభ్యాసము లుండును. వానికి ద్రవ్యము కావలయును. అందుచేత బిచ్చ మెత్తుదురు. అంతః ప్రాకారములోని శాక్తేయులు బిచ్చ మెత్తరు. వారు రాచకీవి నెఱపుదురు. వారు ధరించెడు దుస్తులే తళతళ లాడుచుండును. ఉదారాకృతులై పుష్టిగల శరీరము గలవారై కావిరంగు పట్టుబట్టలు శరీరములయందు భాసింపగా దీర్ఘములైన జటలు భుజములయం దుదరములయందు నల్లత్రాచులవలె వ్రేలాడగా వారు సర్వజనుల గౌరవమును చూఱగొనుచుందురు. అచ్చటి శాక్తేయులును, పాషండులును, పెర సన్యాసులను రానీయరు. వారి సంఖ్య పెరుగనీయరు. క్రొత్తగా నొక సన్యాసి వారిలోనికి వచ్చెననగా నా సన్యాసి మహా మహిముఁడని యర్థము. అచటి కాపాలికులతని శక్తులకు లొంగిపోయిరని యర్థము. అట్టి సన్యాసి యొక డంతఃప్రాకారమున రాజభవనమునకు సమీపమునసున్న సత్రములోనికి వచ్చెను. రాజభవనమంతయు గుప్పుమన్నది. అతని మహిమలనుఁగూర్చి వేయిమంది చెప్పనారంభించిరి. అన్నిటికంటె నతడు ప్రస్తుతము రాజ్యము చేయుచున్న ప్రద్యోత వంశపు ప్రథమ నరపాలుడైన ప్రద్యోతుని గురించి నాఁటి మంత్రియైన మునీకుని గుఱించి తత్పూర్వ ధరావతియైన రిపుంజయుని గుఱించి రిపుంజయుని భార్యయైన మాహేశ్వరిని గుఱించి వందలు వేలు కథలు చెప్పగలడు. ఆ కథలన్నియు జరిగి నూట ముప్పదియేండ్లు మాత్రమే గడచెను. ఆ కథలు చాలమందికి తెలియును. ఆ కథలు గిరివ్రజ

అంతయు నైనఁదరువాత శాస్త్రి వారి ముప్పురిని కుక్క కంచె జాటులో నున్న మేరలో దిరుగుచుండుడని చెప్పెను. ఆ కుక్క వంక జాబిల్లి తన వద్దకు వచ్చినపు దూరకుంచుచుండెనుగాని, తండ్రి కొడుకులు దగరకు వచ్చినపుడెల్ల గుఱ్ఱుమనుచుండెను. అన్నప్పుడెల్ల శాస్త్రి వారిని తమ చేతులలోనున్న బెల్లపు గడ్డల నందించుచుండుడని చెప్పెను. రాత్రి రెండు జాములైనది. అప్పటికిఁ దండ్రి కొడుకులు దగరకు పోగా వా కుక్క గుఱ్ఱు మానివేసెను. వారు ముప్పురును యథేచ్ఛముగా కుక్క వద్దకుఁ బోవచ్చును. శిఖనాగునిచేత శాస్త్రి దాని మెడ పట్టెడ యూడ తీయించెను. కాకవర్ణునిచేత బిగింపించెను. ఇట్లు నాలుగయిదుసార్లు చేయించెను.

ప్రొద్దుటినుంటి నకనకలాడుచున్న కడుపులతో నా ముప్పురును కుక్కను వెంటఁ దీసుకొని రాచనగరుకు బోయిరి. కుక్కను పంకజాబిల్లి తన సౌధములో గట్టివేసెను.

మఱునాఁడు ప్రొద్దున పంకజాబిల్లి పరాశరశాస్త్రి యింటికి వచ్చెను. ఆ ఇల్లు పాడుపడియుండెను.

౨౯

గిరివ్రజపురమున జరాసంధుడు చండీపూజ చేయుచు సర్వ రాజ లను జయించి వారినిఁ దీసుకొనివచ్చి దినదిన మొకొక్కొక్క రాజును దేవి బలిగా సర్పించునప్పటినుండియు నా మహానగరమున శాక్తేయులు, బైరా గులు, పాషండులు, కాపాలికులు మొదలైనవారు వచ్చి యచ్చట నుండు యాచారము ఒంచుమించుగా నప్పటి పన్నెండు వందల యేండ్లనుండి యాచార రాజభవనమునకు దగ్గరగా నొక సత్ర మున్నది. అది పీరి మఠము. ఇది

య్యంతఃప్రాకారములో నుండును. బహిః ప్రాకారములో నంతకంటె పెద్ద మఠ మున్నది. అంతఃప్రాకారములో నుండెడు బైరాగుల సంఖ్య నాలు గైదు వందలుండును. బహిః ప్రాకారములోని సత్రమువారి సంఖ్య కొన్ని వేలుండును. అప్పుడప్పుడు కొందఱు రాజులు సన్యాసుల నందఱను సైనికులుగా మార్చుటయుఁ గలదు. ఆ బైరాగులకీ రాజ్యమే యన్నముఁ బెట్టును. వారందఱు మహానగరమున యథేచ్ఛముగాఁ దిరుగుచుందురు. వారు భిక్ష మెత్తుదురు. వారికి బిచ్చముఁ బెట్టుట తత్పౌరుల విధి. అది యొక మర్యాద. వాకిలికి వచ్చిన బైరాగినిఁ బొమ్మనరాదు. వారి కన్నము రాజుగారి సత్రములోనే పెట్టుదురు. వారికిఁ జీలుము మొదలైన యభ్యా సము లుండును. వానికి ద్రవ్యము కావలయును. అందుచేత బిచ్చ మెత్తు దురు. అంతః ప్రాకారములోని శాక్తేయులు బిచ్చ మెత్తరు. వారు రాచ ఠీవి నెఱపుదురు. వారు ధరించెడు దుస్తులే తళతళ లాడుచుండును. ఉదా రాకృతులై పుష్టిగల శరీరము గలవారై కావిరంగు పట్టుబట్టలు శరీరముల యందు భాసింపగా దీర్ఘములైన జటలు భుజములయం దుదరములయందు నల్లత్రాచులవలె వ్రేలాడగా వారు సర్వజనుల గౌరవమును చూఱగొనుచుం దురు. అచ్చటి శాక్తేయులను, పాషండులను, పెర సన్యాసులను రానీ యరు. వారి సంఖ్య పెరుగనీయరు. క్రొత్తగా నొక సన్యాసి వారిలోనికి వచ్చెననగా నా సన్యాసి మహా మహిముఁడని యర్థము. అచటి కాపాలికు లతని శక్తులకు లొంగిపోయిరని యర్థము. అట్టి సన్యాసి యొక దంతః ప్రాకారమున రాజభవనమునకు సమీపమునను్న సత్రములోనికి వచ్చెను. రాజభవనమంతయు గుప్పుమన్నది. అతని మహిమలనుఁగూర్చి వేయి మంది చెప్పనారంభించిరి. అన్నిటికంటె నతడు ప్రస్తుతము రాజ్యము చేయుచున్న ప్రద్యోత వంశపు ప్రథమ నరపాలుడైన ప్రద్యోతుని గురించి నాఁటి మంత్రియైన మునీకుని గుఱించి తత్పూర్వ ధరాపతియైన రిపుం జయుని గుఱించి రిపుంజయుని భార్యయైన మాహేశ్వరిని గుఱించి వందలు వేలు కథలు చెప్పగలడు. ఆ కథలన్నియు జరిగిశ నూట ముప్పదియేండ్లు మాత్రమే గడచెను. ఆ కథలు చాలమందికి తెలియును. ఆ కథలు గిరివ్రజ

పురమున విస్మరింపబడలేదు. ఆ కథలలోని సూక్ష్మ సూక్ష్మాంశము లితడు చెప్పును. అతనికి రాజభవనములోనున్న ప్రతి మూలయు తెలియును. ఈ వార్త వేదమరీచికి నందగా నామె యా యోగిని తన వద్దకు బిలిపించుకొనెను. ఆ చావడిలో నా మూల నా వస్తువున్నదని యతడు చెప్పును. అంతఃపురములోఁ బది గదులున్నచో నే గదికి గవాక్షము కలదో, నే గవాక్షము క్రిందగా త్రాడు వేసుకొని యొక తాడిలోతున పర్వతము [illegible] పూర్వ మెవడు లంఘించెనో యతడు చెప్పును. అతడు చెప్పిన సర్వ ప్రదేశములు నతడు చెప్పినట్లే యున్నవి. అతఁడు వేదమరీచి క్రమముగా దినదినము సాయంకాలముల పిచ్చపాటి మాటాడుకొనుటకు తత్పూర్వ కథాశ్రవణముచేత వినోదపడుటకు ప్రధాన సాధనమైనాఁడు. అతనికి వేదమరీచియొక్క సర్వ వృత్తాంతముఁ దెలియును. అజాతశత్రుని సంగతి తెలియును. ఎప్పు డేమేమి జరిగినవో సర్వము నతడు చెప్పగలడు. వేదమరీచి యతనితో నేకాంతముగా నున్నప్పుడు వేదమరీచి శిశునాగుల రహస్యమే యతడు వెల్లడించెను. అతనికిఁ గాశీనగర రాజ్యమున రాజభవనమున జరిగిన వార్తలు సూక్ష్మాంశములతో తెలియును. వేదమరీచి కతడు గురువై పోయెను. ఏపని చేయవలసినను వాడు చెప్పవలయును. చేయవలయును. అజాతశత్రువునకు వానియందు తొలుత నిరాదరణ, తరువాత నప్రత్యయము, తరువాతఁ గోపము, మఱియుఁ దరువాత వాని నేమి చేయుటకు వీలులేక వానినిఁ బరిహరించుటయు, నింకను దరువాత వేదమరీచితో వాడు దుష్టుఁడు మోసగాడు కితవుఁడు దుష్టశక్తులు గలవాడు వాని వలన రాజ్యమున కపకారము జరుగును. వానినిఁ బరిహరించుమని చెప్పుటయు నామె యంగీకరింపకపోవుటయు, క్రమక్రమముగాఁ దా నెంత చెప్పినచో నంత చేయు వేదమరీచి వాడు చెప్పినది చేయుటయు, తాను రాజని సాగుచున్న యాజ్ఞా మర్యాదలు సన్నగిల్లుటయు, వేదమరీచియే రాణీ, తన నడుమ నామె నడుమ వివాహము జరిగిన యెనిమిదేండ్లకు పూర్వము తా నెట్టి భృత్యుడో నేఁడు నట్టి భృత్యుడే యయినట్లు భాసించుటయు, మరియు మాటాడినచోఁ దమ వివాహము వివాహము కాదని తనకు నామెకు సంబంధమే లేదని ప్రజల నిన్నాళ్ళు తాము మోసగించితి

మని యీ వార్త ప్రకృతి జనులకు సైన్యాధిపతులకు నామె విస్పష్టము చేయునో యన్న భయము కలిగించునంత నిరాదరణము తనయందు వేదమరీచి నెఱపుటయు జరిగెను. ఒక్క యా సన్యాసి విషయమునఁ దక్క తక్కిన సర్వ విషయములయందుఁ దానే రాజు తానే ప్రభువు. తన మాటకెదురులేదు. తన యిష్టము వచ్చినట్లుఁ జేయవచ్చును. కాని యా యోగి తా ననుకొన్నదానికంటె వేఱైనది చెప్పినచోఁ దన మాట యేమియు సాగదు. సాహసించి తాను వానికి వ్యతిరేకముగాఁ బ్రవర్తించినచో వేదమరీచి స్వయముగా వచ్చి తాను చేసిన పనిని కాదని యింకొకరీతిగా చేయించును. ప్రజలు, నుద్యోగులు, నధికారులు, సైనికులు, సర్వజనులు వేదమరీచి చెప్పిన మాటయందే యధిక గౌరవము చూపింతురు. ఆమెకు భర్త యగుటచేతఁ దాను రాజుగాని తాను నిజముగా రాజు కాఁడు. తా నొక పెద్ద రాజుయొక్క కొడుకు గూడ కాడు. భృతి కొరకు కడుపు చేతిలో పట్టుకొని యిరువది యేండ్ల క్రింద వచ్చినవాఁడు. ఇచ్చట నాశ్రయము దొరికినది. తక్కినపుడు రాజుగానే యుండును. గడ్డు సమస్య వచ్చినపుడు యవసరమైన వ్యవహారము వచ్చినపుడు, ముఖ్యమైన రాజకార్యము వచ్చినపుడు సర్వాధికారులు వేదమరీచి మాటకే వెలకట్టుదురు. అది యీ యెనిమిదేండ్లనుండియు జరుగుచునే యున్నది. ఇప్పుడది కొంత సుంకుతేలినట్లు గనిపించెను. కాని సర్వరాజ్య వ్యవహారములు నా యోగి చెప్పినట్లు చేయవలసినవిగూడ వేదమరీచి యజాతశత్రునితోఁ జెప్పియే చేయును. తనంతట తాను జేసినచోఁ బోనిమ్ము. కొన్నిఁటినిఁ దనచేతఁ జేయించును. కాశీనగరమున వృద్ధరాజు చనిపోయెను. చంద్రమతీదేవి వేదమరీచిని వచ్చి చూచిపొమ్మని వార్త పెట్టెను. అజాతశత్రుఁడు వేదమరీచినిఁ బొమ్మనెను. అచ్చటి రాజ రహస్యములు తెలుసుకొని రావచ్చునని యతని యూహ. ఆ యోగి వేదమరీచి వెళ్ళుటకు వీలులే దనెను. వేదమరీచి వెళ్ళలేదు. తమ యిద్దరి దాంపత్యము నిజమైనది కాదని కాశీనగరములోఁ దెలియునని యా యోగి చెప్పెను. శిశునాగుని భార్య వంకజాబిల్లి చండప్రచండురాలు. ఆమె మగధరాజ్యమును కైవసముఁ జేసు

కొనుటకుఁ బ్రయత్నించు చున్నదని తనకుఁ దెలిసిన వార్త యజాత శత్రుడు చెప్పెను. అట్టి దేమియు లేదని యోగి చెప్పెను. కాశీనగరమునఁ రాజభవనమున జరిగిన సూక్ష్మ సూక్ష్మాంశములు తెలిసిన యోగికి నజాత శత్రునికి వచ్చిన వార్తలకంటె నెక్కువ తెలియును. అజాతశత్రుఁ డొక్క దినమున వచ్చి వేదమరీచితో నిట్లనెను. శిశునాగుడును వాని భార్యయు మన దేశము మీదికి దండెత్తి వత్తురు. నాకు విస్పష్టముగాఁ దెలిసిన దనెను. యోగి పకాలున నవ్వెను. "కాశీనగర మెంత ? వారి సైన్య మెంత ? మగధ సామ్రాజ్య మెంత ? సామ్రాజ్యము సేన యెంత ? శిశు నాగుడు దండెత్తి వచ్చుటయేమి ? అజాతశత్రునకు మతి పోయినది. వృద్ధరాజు చనిపోగా బంధుత్వ మర్యాదగా వచ్చి చూచిపొమ్మన్న రాజ వంశములోనుండి తమ మీదికి దండయాత్ర వచ్చునా ?" యని యోగి యనఁగా నతని మాటలలో సామంజస్య మెక్కువ భాసించెను. ఇట్లు గడచుచుండెను. అజాతశత్రునకు యోగికిని బద్ధ విరోధ మున్నట్లుండెను. ఒకనా డజాతశత్రుడు వేదమరీచి లేనపుడు యోగి యొంటరిగా కొలువు సావడిలో కూర్చున్నపుడు పోయి యోగితో నేవో యడ్డదిడ్డాలాడి కోప ముతో నౌచిత్యముకూడ పాటించక కత్తి దూసెను. ఆ యోగి యెచ్చట నుండి లాగెనో యొక ఖడ్గమును లాగికొని కూర్చున్నవాడు మోకరించి యొక విలక్షణమైన యొడుపుతో నజాతశత్రుని చేతిలోని కత్తిని దూరముగా విసరెను. తక్కిన కాపాలికులు దృఢ శరీరులు, మల్లుర వంటి వారు. ఇతఁడు శవప్రాయుడు. అతని యొడలిలో నోపిక యున్నదియో లేదో యన్నట్లుండెను. వానికి దెలిసిన యీ ఖడ్గవిద్యలలోని యొక మెల కువకు నజాతశత్రుఁడు తలక్రిందైపోయెను. వీడు వట్టి యోగి కాడు. పూర్వ మితఁడెవడో మహా యోద్ధ. రాజనీతి దురంధరుడు. ఇరువది యేండ్లనుండి తాను మగధరాజ్యమున ప్రధాన రాజకీయ వ్యవహర్తయై సర్వ రాజ్యములయందలి వార్తలు సంగ్రహించినవాడు. ఎచ్చ టెచ్చటి రాజనీతి విశారదులు, ఖడ్గవిద్యా నిపుణులు, తమ దేశములనుండి వెడలి పోయినవారు, పరస్థలములయందు నివసించుచున్నవారు, వారి యందటి

చరిత్రయు నజాతశత్రునకుఁ దెలియును. ఇతడు వారిలో నెవ్వడును గాడు. ఏ దేవడు ? వీని వయస్సెంత ? ఇతడు రెండు మూడు వందల యేండ్ల నుండి జీవించుచున్నాడేమో ? తత్పూర్వపు కటారికాంద్రలో నొకడేమో ! ఇన్ని యేండ్లు బ్రదికినవారు కలరు. అజాతశత్రుఁ డేమి సేయును ? తల వంచికొని తన కత్తి తీసుకొని వెడలిపోయెను. అ సంగతి యోగి వేద మరీచితో చెప్పునేమో యని యజాతశత్రుఁ డనుకొనెను. నాలుగు దిన ములు గడచినను వేదమరీచి తనతో నీ ప్రస్తావన సేయలేదు. ఆ యోగి చెప్పలేదన్నమాట. వా డంత గడుసరి. తా నన్నచో నేమియు లెక్కచేయని వాడు. వీడు తనకును మగధరాజ్యమునకును సంబంధము లేకుండఁ జేయు టకు వచ్చినాడు. వేదమరీచిని మోసము చేయుటకు వచ్చినాడు. ఆలో చించగా వీని శిశునాగుడు పంపించి యుండును. శిశునాగునకు వీఁడెక్కడ లభించెను ? అజాతశత్రునకు కర్ణాకర్ణిగా లీలగా గాలివార్తలు కొన్ని వచ్చెను. కాశీనగర రాజకుటుంబమును పరాశరశాస్త్రి యన్న యొక మంత్ర వేత్త కొన్ని భూత ప్రేత పిశాచ శక్తులనుండి రక్షించుచున్నాడన్న వార్త. వీఁడొక భూతము. వీఁ డొక ప్రేతము. వీఁడొక పిశాచము. వీనిని రాకుండఁ బరాశరశాస్త్రి కాశీనగర రాజ్యము రక్షించెను. వీనికి శిశునాగున కేమి సంబంధము ? అజాతశత్రున కేమియు నంతుపట్టలేదు. ఇట్లుండగాఁ గాశీనగరమునుండి వార్తలు వచ్చుచునే యుండెను. వృద్ధరాజు చనిపో యిన తరువాత శిశునాగునకుఁ బట్టాభిషేకము జరిగెను. శిశునాగుని కుమా రుడు పదుమూడేండ్ల వాడట. వానికి యౌవరాజ్య పట్టాభిషేకము జరిగెను. దానికి దీనికిని రమ్మని గిరివ్రజపురమునకుఁ బిలుపులు వచ్చెను. చంద్రమతీ దేవికి వేదమరీచిని చూడవలయునని చాల యున్నదట. వేదమరీచి తన చిన్నప్పుడు కాశీనగరముననే పెరిగినదట. ఆమెనుఁ జూడవలయునని వంకజాబిల్లి కెంతయో యున్నదట. ఆమె సామ్రాజ్యాధికారిణియే కావ చ్చును. మేము పేదవారము కావచ్చును. బంధుత్వ మున్నదికదా ! వచ్చి చూచిపోవలయునని నిష్ఠురములతోడి వార్తయు వచ్చెను. అజాతశత్రువు వేదమరీచి నచ్చటికిఁ బొమ్మనును. యోగి వలదనును. నీవు సామ్రాజ్యాధి పత్యము కలదానవు. వారికి నిన్నుఁ జూడవలయునని యున్నచో వారే

వత్తురు. నీవు వెళ్ళినచో వంద యేనుగులతో, వేయి గుఱ్ఱాలతోఁ బోవు యుదు. వారు వచ్చినచో పాతిక యేనుఁగులతో, మూడు నాలుగు వందల గుఱ్ఱాలతో రావచ్చును. వారు వచ్చుట మీకు మర్యాదగాని మీరు వెళ్ళుట మీకు మర్యాద కాదనెను. అజాతశత్రునకింకొక సందేహము కలిగెను. ఈ యోగి వేదమరీచి కేదో మందు పెట్టెనో, మంత్రోపదేశము చేసెనో మైకము క్రమ్మించెనో వేదమరీచి మొగము చూచినచోఁ దొలుతటి కళ లేదు. తొలుతటి వివేకము లేదు. తొలుతటి యుత్సాహములేదు. తొలు తటి సౌందర్యముకూడ భాసించుటలేదు. తాను నిస్సహాయుడుగా నున్నాడు.

ఇట్లుండఁగాఁ జంద్రమతీదేవియు వంకజాబిల్లియు శిశునాగుని బయలుదేరి వేదమరీచిని చూచుటకు వచ్చుచున్నారని వార్త వచ్చెను. వారు నలుబది గజములతో, నాలుగువందల గుఱ్ఱాలతో, వేయిమంది భటులతో వచ్చిరి. దుర్గ ద్వారము తన యనుజ్ఞ లేకుండ తెఱువరాదని యజాత శత్రుని యాజ్ఞ. వారు ద్వారమువద్ద నెంతోసే పుండిరి. లోన నజాతశత్రు నకు వేదమరీచికి పెద్ద వాగ్యుద్ధము జరిగెను. వేదమరీచి స్వయముగా దాను దుర్గ ద్వారమువద్దకుపోయి తలుపులు తీయించి వారినిఁ దెచ్చెను.

౨౬

బంధువులవలె చూచిపోవుటకు వచ్చిన శిశునాగుని కుటుంబము పదునేసు దినము లుండవచ్చును. నెలనా ళ్ళుండవచ్చును. రెండు నెలలు గడచినవి. వారు వెళ్ళెడి జాడ కనిపించలేదు. దిన దిన మొకొక్క చమ త్కారము జరుగుచుండెను. ఎవఁడో మాగధుడైన యుద్యోగికి శిశునాగుని వెంట వచ్చిన యొకానొక పురుషునకు సన్న వాగ్వాదము జరుగును. మాగధుడు వీని నగౌరవ పఱచును. వేదమరీచియొక్క యాజ్ఞచే నా మాగ ధుడు తొలగింపబడి వీఁ డా యుద్యోగమునందుఁ బ్రవేశించును. రెండు నెలలలో గిరివ్రజపురమునందలి ప్రధానములైన దుర్గ రక్షణకు ముఖ్యమైన

యుద్యోగములన్నియు కాశీనగర సైనికులలో నెవ్వరికో యొకనికి వచ్చి నట్లు కనిపించెను. అంతఃప్రాకారమున మాగధుల బలముకంటె శిశునాగుని సేన యొక్క బలము మిక్కిలిగా నుండెను. అజాతశత్రుఁ డొకనాడు వేదమరీచితో నెంతయో ప్రయత్నముచేసి యేకాంతత్వము సంపాదించికొని యీ సరిస్థితి యంతయుఁ జెప్పెను. ఆమె యతని మాటల నంగీకరించ లేదు. వా రంతగా నున్నచో నింకొక రెండు నెలలుందురు. వారి దారిని వారు పోదురు. అంతఃప్రాకారముననున్న దుర్గమును వారు వశము చేసి కొందు రందము. వారు బయటికి వెళ్ళవలదా ? బహిఃప్రాకారమున నున్న సర్వసేనలు మనవే. మాగధ సైన్యము లక్ష యున్నది. వారేమి చేయకల రనెను. దిన దినమునకు నజాతశత్రునకుఁ గ్రొత్తక్రొత్త వార్తలు వచ్చు చుండెను. మాగధ సైన్యాధిపతులలోఁ గొందఱకుఁ గొందఱకు పడుట లేదు. వారును వారునుఁ బోరాడుకొనుచుండిరి. నందివర్ధనుని మహా రాజుగా విశ్వాసముతోఁ గొలిచిన పెద్దపెద్ద సేనాపతులు, మహామంత్రులు సంహరింపఁ బడుచుండిరి. ఒక్కొక్కపుడు తులాయుద్ధములు, ఒక్కొ క్కపుడు రహస్యముగా జరిగిన మరణములు. వేదమరీచి లోనుండి కద లదు. అజాతశత్రువు నగర మంతయు తిరిగెడివాఁడు. అతనికొక విష యము సంపూర్ణముగాఁ దెలిసెను. పూర్వము తాను నగరమునందు వెళ్లుచో దనకు రాజమర్యాదలు జరుగుచుండెడివి. ఇప్పుడు జనమంతయు తూష్ణీం భావమును వహించినట్లు కనఁబడుచున్నారు. రహస్య చారులవలనఁ దనకు తెలిసిన విషయ మేమనగా వేదమరీచి తనకు భార్య కాదనియుఁ బ్రజలను మోసగించుటకు నజాతశత్రు వీ నాటక మాడెననియు, వారిద్దరు భార్యా భర్తలే యైనచో నీపాటికే మగధ రాజ్యమునకుఁ జక్రవర్తి కాఁదగిన సంతానము కలిగెడిదనియు, నజాతశత్రుడు దుర్మార్గుడు, మోసకాడు, వేదమరీచిని తన చేతిలో పెట్టకొని యాడించుచున్నాడు. మొదలైన వార్తలు ప్రతిదినము నజాతశత్రునకు వచ్చుచుండెను. ఇంతటి ప్రచార మెవరు చేయుచున్నారు ? శిశునాగుని సేన వేయిమంది వచ్చెను. అతని యేనుగులే ద్వార రక్షణ సేయుచుండెను. అతని గుఱ్ఱములే మహానగరమునందు

సంచరించుచుండెను. మాగధ సైన్యముయొక్క యధికారము మహా ప్రా
రమునందు కనిపించుటలేదు. మాగధ సైన్యమునందు సేనాపతు లెవ్వరును
బూర్వపువారు కారు. శిశునాగుడే రాజ్యము తనది యన్నచో నెవ్వరు
నోరెత్తుటకు వీలులేదు. తిరుగుబాటన్నది జరుగదు. సైన్యాధిపతులు
మాటాడరు. వచ్చి శిశునాగునిఁ జక్రవర్తిగా నంగీకరించి వేడికోళ్ళు చెల్లి
కొందురు. రెండు నెలలలో రాజ్యమంతయుఁ దాఱుమాఱై పోయెను. ఈ
నీతి యంతయు శిశునాగునిది కాదని యజాతశత్రునకుఁ దెలిసెను. ఈ నీతి
యంతయు వంకజాబిల్లిది. మఱియు నజాతశత్రున కొకటి దెలిసెను. వంక
జాబిల్లినిఁ జూచినచో నీ మాయా యోగికి భయము. వంకజాబిల్లి యొక్క
ప్రతిభ సాగిననాడు మొదట మాయయోగి రాజనగరమున నెచ్చటనో పేరు
లేకుండ నివసించుచుండెను. ఒకప్పుడు మాయ యోగి తాను సత్రము
లోనికిఁ బోదునన్నట్లు వంకజాబిల్లి నివారించినట్లు, వేదమరీచియు నేమియు
చేయలేనట్లు పరిచారకులనుండి యజాతశత్రువు దెలిసికొనెను. వంక
జాబిల్లికి వేదమరీచిమీద నంత యధికార మెట్లు వచ్చెను ?

ఇంక నొకదినమున నజాతశత్రునకు మరియొక వార్త దెలిసెను.
అజాతశత్రువు తాను వేదమరీచి భర్త కాడని ప్రజలలోఁ దెలిసిపోవుటచేత
వేదమరీచినిఁ దా నేదో మాయోపాయమున సంహరించి రాజ్య మపహ
రింప నేదియో కుట్ర పన్నుచున్నాడనియు, శిశునాగుడు దుర్గమునందుండుట
చేత నతని కది సాధ్యమగుట లేదనియు, జనము చెప్పికొనుచున్నట్లుగా
నతడు వినెను. ఈ విడ్డూరమేమి ? తాను వేదమరీచిని సంహరించుట
యేమి ? శిశునాగుఁ డడ్డుపడుట యేమి ? తన కర్థము కాలేదు. అజాత
శత్రువు శిశునాగునివద్దకుఁ బోయెను. "ఏమయ్యా ! నేను వేదమరీచినిఁ
జంపి రాజ్య మపహరింపఁ జూచుచున్నానా ? నీవు వేదమరీచి కాత్మ బంధు
వవా ? ఈ వార్త నెవ్వరు పుట్టించిరి ? పదుమూడేండ్ల నుండి నేను నీతో
బలవద్విరోధము వహించియున్నాను. ఆ విరోధము కొనసాగించుకొన
వలసిన యక్కఱ నేడు వచ్చినది. ఈ యపనింద నీవు నామీద వేసినావు.
కత్తితో సమాధానము చెప్పు" మనెను. శిశునాగుఁడు నివ్వెఱపోయెను.

నే నట్టి నిలద నారోపించలేదన్నచోఁ బౌరుషహీనమైన మాట. మాటాడ
కుండ నూరకున్నచోఁ దా నట్లు చేసినట్లంగీకరించుట. అవునో కాదో
యతఁడు తనకు బలవచ్ఛత్రువు. అతనిమీద తనకు శత్రుత్వము లేదు.
తనమీద వాని కున్నది. వాఁ డెప్పుడో చెప్పెను. ఇప్పుడు చెప్పుచున్నాడు.
వానితోఁ గత్తియుద్ధము చేయవలయును. శిశునాగుఁ డిట్లనెను. "చివరకు
నీవును నేనును మిగిలితిమి. నీవు వేదమరీచికి భర్తవు కావు. నీవు లోక
మునుఁ బ్రతారించుచున్నావు. నీవన్న హేతువుచేత కానిచో నీ యందలి
యీ దోషముచేత శిక్షార్హుడ వగుచున్నావు. నిన్ను సంహరింతును" అనెను.
అజాతశత్రు విట్లనెను. "ఓయీ ! నీవు మహా పాపివి. కలిపురుషుడు నీ
యందు ప్రవేశించినాడు. నిన్ను వధించి యీ కలి దోషమును నివారిం
తును." ఇద్దఱు నొకరి నొకరు దూషించుకొని యుద్ధమునకు సిద్ధపడిరి.
అప్పుడచ్చటికి వంకజాబిల్లి వచ్చెను. ఆమె యిట్లనెను. "మీ రిద్దఱు
రాచసావడిలో యుద్ధమాడుదురా ? తులాయుద్ధము చేయుటకుఁ దగిన గరిడీ
ప్రదేశములున్నవి. చేసినచో నచ్చట చేయవలయును. దుర్గాంతః ప్రాకా
రము నంటికొని పట్టణములోనికిఁ బ్రవేశించుటకు వీలైనచోట నా గరిడీ
స్థలమున్నది. రేపు రాత్రిరికి మీ రిద్దఱు యుద్ధమాడవచ్చును. తులా
యుద్ధమునందు మధ్యవర్తు లుండవలయును. ఆ మధ్యవర్తి ఖడ్గవిద్యా
నిపుణుడై యుండవలయును. వేదమరీచి గురువైన యోగి గొప్ప ఖడ్గ
విద్యా నిపుణుడు. నాకుఁ దెలియును. అతనిని మధ్యవర్తిగా నుంచుదును.
రేపురాత్రికి మీరు యుద్ధము చేయుదురు." అని వంకజాబిల్లి వెడలి
పోయెను. శిశునాగుఁ డామె వంక నివ్వెరపోయి చూచుచుండెను. అజాత
శత్రుడు వంకజాబిల్లిని సంహరించవలయు ననుకొనెను. ఆమె యాటదియై
పోయెను. కాదని యతఁ డామె మీఁదికి కత్తి దూసి పోయినచో శిశునాగు
డడ్డము వచ్చును. తా నే రాజవంశముయొక్క యుప్పు తిని తన శరీర
మునుఁ బోషించుకొనెనో యా రాజవంశముయొక్క రాజధానియైన నగర
ములో రాజకుటుంబము నివసించు నిండ్లలో, రాజులు సుఖించిన సావడు

లలో వారి పవిత్రాత్మలు విహరించుచున్న స్థలములోఁ దా నొక యా
మీఁద కత్తితీసి పోవుటయు, మఱియొకనితో నచటఁ గత్తియుద్ధ మా
యునా — అజాతశత్రువు వెడలిపోయెను. అతఁడు తన రాజభవ
నకుఁ బోయెను. ఇన్నాళ్ళు నతడే రాజు. ఈనాఁడు కాదన్నట్లు తో
ఒకరో యిద్దరో సేవకులుండిరి. తక్కినవారెవ్వరు లేరు. అచటను
యిద్దరునుఁ గ్రొత్తవారు. వారు తాను చెప్పిన పనులు చేయుటలేదు. త
బయటకు పోనిచ్చుటలేదు. రాణిగారి యాజ్ఞ లేదనుచున్నారు. రా
యెవరు ? వేదమరీచియా ? వారి నడిగెను. ఎవరురా రాణి ? వేదమ
యేనా ? వారు సమాధానము చెప్పలేదు. కత్తి దూసి వారిని వధించుట
బోయెను. వారు పాఱిపోయిరి. కొంచెము సేపటిలో వందమంది సైనికు
వచ్చిరి. ఆ సేనాధిపతి యిట్లనెను. "అయ్యా ! రేపు రాత్రి మీరు కత్తి
యుద్ధము చేయవలసినవారు. అంతవఱకు మిమ్మిచ్చటనుండి కదలనీయ
వద్దని మా రాణిగారి యాజ్ఞ. మా రాణిగా రెవరో మీకు తెలియ వ
యునా ? ఆమె పేరు వంకజాబిల్లి. మీ మీఁద పెద్ద యభియోగము కలదు.
మీరు వేదమరీచిని సంహరించితిరి. మీకు నిజముగా శిరచ్ఛేదము చేయవ
యును. రేపు మీరు శిశునాగునితో యుద్ధము చేయుదురు. మీరు గెలిచి
రేని రాజ్యము మీది. వేదమరీచిని సంహరించిన మీకు రాజ్యము వచ్చు
న్యాయ్యముకాదు. న్యాయమని యున్నచో శిశునాగుఁడే మిమ్ము సంహరిం
చును. మీకుఁ దగిన శిక్ష జరుగును. అనవసరముగా సేవకులనుఁ జంప
బోకుడు. మిమ్ము మర్యాదగాఁ జూచుచున్నాము. మరల నిట్టి వార్త వచ్చి
నచో మిమ్ముఁ జెఱసాలలో నుంచఁబడిన వానివలెఁ జూడవలసి వచ్చును."

అనఁగా నజాతశత్రువునకుఁ బై ప్రాణములు పైనఁ బోయెను. అతనికిఁ దెలిసెను. వేదమరీచినిఁ జంపివేసిరి. ఆ చంపినవాఁడు తానని యప్రతిష్ఠ పుట్టించిరి. ఈ కల్పన విచిత్రముగా నున్నది. తా నెంతటి నిస్సహాయుఁ డై పోయినాడు. అయ్యో ! వేదమరీచీ ! నిన్ను గుఱించి

యే మనుకొనుటకును నాకుఁ వీలులేదు. నీవు నా భార్యవు కావు. నా రాణివి. నీ తండ్రియందలి గౌరవముచేత నీ రాజ్యము రక్షింతు ననుకొన్నాను. ఛీ ఛీ ! ఈ మగధ దేశమునందలి ప్రజలు ప్రజలు కారు. వీరు మనుష్యులు కారు. పశువులు రాజద్రోహులు. కృతఘ్నులు. ఈ రాజ్యమున కిట్లే కావలయును.

మరునాడు రాత్రి కత్తియుద్ధము జరుగు వేళవఱకు రెండు దినములు నొక్క రాత్రియు నాహారమును నిద్రయు లేని యజాతశత్రువు తాను చెడ్డీ కట్టి వీరవేషమును వేసికొని కత్తిఁబుచ్చుకొని తన వెంట నిద్దఱు రక్షకభటులు వచ్చుచుండగా గరిడీశాలవద్దకుఁ బోయెను. అచట శిశునాగుఁడు యుద్ధమునకు సిద్ధముగా నున్నాడు. యోగి ఖడ్గమును చేతబూని నిలుచుండియున్నాడు. వంకజాబిల్లి గరిడీ ప్రదేశమున యొక్క యంచున నిలుచున్నది. ఆమె ప్రక్కన నొక కుక్క యున్నది. ఆ కుక్క యొక్క మొగము మహా భయంకరముగా నున్నది. ఆ కుక్క యోగివంకనే చూచుచున్నది. దాని మెడ గొలుసు డుస్పినచో యోగిమీదఁబడి వాని గొంతు నెత్తురు పీల్చునన్నట్లున్నది. అజాతశత్రువు వేఱే మాట లేదు. వెంటనే శిశునాగునిమీఁదకు దూఁకెను. ఇద్దఱును కత్తియుద్ధ మారంభించిరి. అజాతశత్రువు నిత్య ఖడ్గ విద్యాభ్యాసము చేసెను. కొడుకునకు నేర్పుచున్న శిశునాగుడుకూడ నభ్యాసమున కొఱవడి యుండలేదు. వారిద్దఱొకరి నొకరు సాధించుకొనవలయునని బిట్టు ప్రయత్నము చేయుచుండిరి. శిశునాగున కీ యుద్ధ మెందులకు జరుగుచున్నదో తెలియదు. అజాతశత్రునియొక్క మనస్సు పట్టరానంత కోపాగ్నిచేత దందహ్యమానముగా నున్నది. అతనికి బ్రతుకవలయునన్న యాశ లేదు. బ్రతికి ప్రయోజనము లేదని తెలియును. ఒకవేళ శిశునాగునిఁ దాను సంహరించినను వెంటనే కత్తిపెట్టి పొడిచికొని చచ్చిపోవలయునని వచ్చెను. ఆ పని నిన్ననే చేసెడువాఁడు. వందమంది సైనికులు వచ్చి సేనాపతి తనతో నట్లు మాటాడినపుడు వా రందఱును

తన కత్తి వాదరకు బలులు పెట్టెడివాఁడు. ఆ వంద మంది తన ముందు నిలువలేరు. నేటి కత్తియుద్ధము కొఱకు నిన్నఁ దానట్లు చేయలేదు. అంతటి యజాత శత్రుని ముందు నెంతటివాఁడైనను శిశునాగుడు నిలువలేడు. శిశునాగుడు దెబ్బలు తినుచునే యుండెను. శిశునాగుని యొడల నెత్తురు స్రవించుచునే యుండెను. దెన్నాళ్ళ యుపవాసముచేత నజాతశత్రుడు కుబుసము విడిచిన త్రాచువలె నుండెను. మఱియొక గడియకూడ శిశునాగుడు నిలువలేడు. వంకజాబిల్లి యిద్దఱి నాగుఁడనెను. ఇద్దఱు నాగలేదు. ఆమె పోయి నడుమ నిలుచుంద మనుకొనెను. అజాతశత్రుడు తన్ను సంహరించునని తనకుఁ దెలియును. అందుచేతఁ దాను నడిమికి పోరాదు. ఆమె మఱల నిట్లఱచెను. "ఓయీ! అజాత శత్రూ! ఈ శిశునాగునితో నీ కేమి విరోధము? చెప్పి మఱల కత్తిని విసురు" మనెను. ఆ కేకకు నజాతశత్రుడు నిలచిపోయెను. అతఁ డిట్లనెను. "ఇతడు వేదమరీచిని చిన్నప్పుడు మోసము చేసెను. ఆమె జీవితమును నాశనము చేసెను. అది విరోధమునకు మూల కారణము. రెండవదియు మిక్కిలి ముఖ్యమైనదియు నేమనగా నేను వేదమరీచిని సంహరించి యీ రాజ్యము నపహరింప నెంచుచున్నానని వదంతి పుట్టించి రాజువలె నున్న నన్ను యీ కోటలో భృత్యునికంటె కనాకష్టముగాఁ జేసినాడు. అది ప్రస్తుత కారణము. ఇంక రావయ్యా శిశునాగా!" అనఁగా వంకజాబిల్లి "ఒయి పిచ్చివాఁడా! నీ వేది ముఖ్యకారణ మనుచున్నావో అది చేసినది నేను. నాకు ఖడ్గవిద్య రాదు. నా పక్షమున నీ యోగి నీతో యుద్ధ మాడును" అనుటయేమి, శిశునాగుడు తొలగుటయేమి, యోగి కత్తి పుచ్చుకొని బరిమీద కురుకుటయోమి, యా యోగి ముందు తాను నిలువ లేనన్న విషయ మజాతశత్రుని మనస్సులో మెఱుపువలె మెఱయుటయేమి, యోగి వచ్చుచునే కొట్టిన కత్తి దెబ్బను తా నొడ్డుకొనుటకు తనకుఁ బ్రాణములు కడబట్టినంత పని జరుగుటయేమి, యొక్కసారి యయ్యెను. ఆ యోగి యజాతశత్రునితో లీలగా యుద్ధమాడుచుండెను. ఏ లిప్తలోనైనను తా నజాతశత్రుని సంహరించగలడు. అజాతశత్రునియొక్క యాయుస్సును

వాడు లిప్తలిప్తగాఁ బొడిగించుచు వచ్చెను. అజాతశత్రుని కొక్క యూహ తోచెను. వాఁడు తన్ను సంహరించకపూర్వము వంకజాబిల్లిని సంహరింపవలయునని. వానిని తప్పించుకొనుట మిక్కిలి కష్టము. తనకీ యూహ కలిగినదని వానికిఁ దెలియకమున్నే యా పని చేయవలయును. ఎంతసేపటికి తనకు వాని దెబ్బలు తట్టుకొనుటయే కష్టసాధ్యముగా నున్నది. వీఁడు శవమా? వీని శరీరములో నింత శక్తి యెక్కడిది? వీఁ డేదో పిశాచము. ఇదంతయు నా పిశాచశక్తి. ఒక దెబ్బ తాను తప్పించుకొనెను. అపుడు యోగి కత్తి నేల వ్రాలెను. అజాతశత్రువు వంకజాబిల్లి మీఁది కొక్క లంఘనము చేసెను. చేసినంతలో నతఁ డాశ్చర్యపోయెను. తన కత్తిదెబ్బకు పంకజాబిల్లి తన చేతిలో నింతసేపు కనిపించని ఖడ్గముతో నా దెబ్బ నడ్డుకొనెను. "ఓయీ! నాకు తెలియును. నీవు శిశునాగునితో యుద్ధము చేయుచుండి నా మీఁదికి రావు. యోగితోఁ జేయుచున్నప్పుడు వానిని నీ వేమియుఁ జేయలేవు. ఆ కోపము మరియొకనిమీదికి మళ్ళును. ఆ మఱలుట నామీదకాక మరి యెవరిమీద మఱలును" అనుచు నామె యజాతశత్రుని కత్తి దెబ్బల నొడ్డుకొనుచుండెను. ఇంతలో యోగి వచ్చి యజాతశత్రుని సంహరించెను.

౨౮

మఱునాఁడు గిరివ్రజపురమంతయు నట్టుడికినట్లుడికిపోవు చుండెను. ఎవరినోట వినినను "అజాతశత్రుఁ డింత దుర్మార్గుడా? వానికిఁ దగిన శిక్ష జరిగెను. వేదమరీచిని చంపి తాను రాజ్య మపహరించెను. ఎంత నాటక మాడినాడు? లేనిచోఁ దినుటకు తిండిలేని యాగమ్మ కాకిని వీనిని వేదమరీచి పెండ్లియాడునా? ఆమెను మోసము చేసినాడు. మన మదృష్ట

వంతులము గనుక వేళకు శిశునాగుఁ డిచ్చట నున్నాడు. లేనిచో నతడే రాజయ్యెడివాడు. అకాసి — పోకాసి వాడు. వానికిని మన రాజ్యమున కేమి సంబంధము?" అన్న మాటలే సర్వత్ర వినిపించుచుండెను. వేద మరీచియొక్క శవము పట్టపు గజముమీద పూవులతో, రత్నాలంకారములతో, మేళతాళములతో ఊరేగింపఁబడుచుండెను. అజాతశత్రుని శవము దాని వెనుక వచ్చుచుండెను. ఎఱ్ఱని పూవులు గుడ్డలు పొడి చేసిన బొగ్గుతో గీయఁబడిన గీతలు గల యొక శకటముమీద నతని శవము వచ్చుచుండెను. గాయములకు వేసుకొనిన పట్టీలతో శిశునాగుఁడు పట్టపు గుఱ్ఱముమీద వచ్చుచుండెను. కత్తులు కటారులు పూని ముందు నాలుగువందలమంది సైన్యము నడచుచుండిరి. వెనుక నాలుగు వందలమంది నడచుచుండిరి. పవలంతయు నీ యూరేగింపు సాగుచునేయుండెను. సాగినంతమేర వేదమరీచికి జోహారులు, నజాత శత్రువునకు శాపములు శిశునాగ మహారాజునకు జయ, మగధ సామ్రాజ్య రక్షకునకు జయ, భావి మగధ సామ్రాజ్య చక్రవర్తికి జయ! యన్న నినాదములతో నూరేగింపు సాగెను. ప్రొద్దు గ్రుంకునప్పటికి ప్రజలయొక్క హృదయాంతరాళముల యందు తమ చక్రవర్తి శిశునాగుఁడన్న ముద్ర వేయఁబడెను. అది తొలగించ రాకుండ నుండెను.

ప్రొద్దు గ్రుంకెను. చీకట్లు వచ్చెను. మహానగర మంతయు విషాదభావముచేత దానితోఁ గలిసియున్న సంతోషభావముచేత సగ మటు సగ మిటుగా నుండెను. రాత్రి ప్రొద్దుపోయినది. వంకజాబిల్లి యొక్క యాజ్ఞచేత నంతః ప్రాకార ద్వారమును బహిః ప్రాకార ద్వారమును తెఱవఁబడి యుండెను. అచట ద్వార రక్షకులకు నాజ్ఞ యీయఁబడెను. యోగి వచ్చినచో నతనినిఁ బోనీయవలయును. తరువాత నొక వేటకుక్క వచ్చును. దానినిఁబోనీయవలయును. ఆ తరువాత రెండు ద్వారములును బంధింపబడవలయును.

రాత్రి రెండు జాములు దాటెను. సర్వజనులు నిద్రించుచున్నారని చెప్పుటకు వీలులేదు. ఆ రాత్రిపూట నా మహానగరమున నిద్రించిన వారెవ్వరు? వంకజాబిల్లి యోగివద్దకు వెళ్లెను. యోగి వంకజాబిల్లిని చూచి లేచి నిలుచుండి "ఏమిచేయమందు" వనెను. వంకజాబిల్లి మెడ గొలుసు చేతపుచ్చుకొన్న కుక్కతోడనే వెళ్లెను. యోగికి దూరముగా నిలుచుండెను. యోగి మఱల నిట్లనెను. "అబ్బో! నీ వెంతటి దానవు? అజాతశత్రుడు నీపై కురుకునని తెలిసినదానవు. నా వద్దకు కుక్క లేకుండ వత్తువా? నేను కొంతదూరము పోయిన తరువాత కుక్కను వదలిపెట్టుము. అన్ని ద్వారములు తెరచియుంచితి ననుకొందును. నేను నడచిపోవలయును. నేను దుర్గ బహిర్ద్వారము దాటిపోయితి నన్నప్పటి వేళకు కుక్కను వదలిపెట్టుము. తొందరపడి వదలిపెట్టకుము. నే నెచ్చట నున్నను శ్వానము రాఁగలదు. అది వాసనను బట్టియేగదా వచ్చును". అనగా వంకజాబిల్లి యిట్లనెను. "ఓయీ! నీ విట్టి భ్రాంతిలో పడెదవని నాకుఁ దెలియును. నీవు జయద్రధుడవు. ఈ శరీరమునకు నీకును సంబంధము లేదు. ఈ శరీర మెవనిదో తుచ్ఛుఁడైనవానిది. ఈ కుక్కకు వాని శరీరము వాసన గాని నీ వాసన దానికి తెలియదు. నీవు కోటయొక్క బహిర్ద్వారము దాటిపోయిన తరువాతనే కుక్కను వదలిబెట్టెదను. నీ వొక్క పని చేయవలయును. వీడు మిగులరాదు. కుక్క మిగులరాదు. నీ వెట్లు చేయుదువు?" అనగా జయద్రథుడు కుక్క వీని కంఠమునందలి నెత్తురు పీల్చుచుండగా నేను దానిని కత్తితో పొడిచి చంపెదననెను. వంకజాబిల్లి యిట్లనెను. పొరపడకుము. ఇది క్లిష్టమైన కార్యము. నీ యాత్మను నీవు వేఱే తీసికొనిపొమ్ము. ఇంక నీవు మఱల జన్మ మెత్తవు. ఎత్తెడు వాంఛను విసర్జించుము. చనిపోయెడువేళ నీ కా యూహ స్థిరముగా నున్నచో నీవు మఱల జన్మింపవు. స్థిరము చేసుకొనిపొమ్ము. ఈ కుక్క నిస్సంశయముగా చావ

వలయును. జ్ఞాపక ముంచికొమ్ము. దీని మాంసమతినెడి కాకులు, గ్రద్ద రామబంధువులు నెట్టివగునో తెలియదు. దానిని మన మాపలేషు వెళ్ళుము" అనగా యోగి తాను బయలుదేరి కోట బహిర్ద్వారము దాటిపో చుండెను. వెనుకనుండి ప్రళయకాల కుపిత శంకర పరావతార కాలభైర కంఠ విగళిత కహాకహారావ బంధురిత మంథర విచిత్ర భౌభౌ మహారావ ములు వానికి వినిపింపఁ జొచ్చెను. తన్మహారావములచేత వాయువీధుల తల్లడిల్లిపోవుచుండెను. ఆకాశము దద్దరిల్లిపోవుచుండెను. వృక్ష పత్ర ముల సందులలోనున్న యాకాశమునకు మిక్కిలి నిరకటమయ్యెను. అ కార బంధురిత వియన్మధ్యమున చెదురుగాఁ దిరుగుచున్న తీతువుల కలకు తద్విశ్వ కద్రూ భౌ భౌ మహారావములు పౌనఃపున్యము లయ్యెను. దివాంధముల కూతలకు నా భౌ భౌ మహారావము లామ్రేడితములయ్యె. అవి కొండలు. ఆ కొండలు తన్మహా ధ్వానములకు ప్రతిధ్వానము లిచ్చు చుండెను. ఆ యోగి గిరివ్రజపుర పర్వతములలో సందు గొందులందుఁ దప్పించుకొనుటకుఁ బ్రయత్నించుచుండెను. అతడు దారినఁబడి పోయి నచో కుక్క వానిని నిముసములో సంహరించియుండును. అతఁ డెం మెలికలు తిరిగినను కుక్క వానినిఁ బట్టికొననే పట్టికొనెను. ఆ కుక్క నోటినుండి రెండు ధ్వను లొక్కపెట్టుగా వచ్చెను. ఒకటి యది నెత్తురు పీల్చుచున్న ధ్వనియు, రెండవది డొక్కలో నెవడో పొడువఁగా నో వెం వచ్చిన మరణబాధా సూచక ప్రథమ కంఠరావమును.

నాలుగవ సవల "నందోరాజా భవిష్యతి".